ॐ

DHANURVIDYĀVILĀSAMU

CRITICALLY EDITED WITH INTRODUCTION

BY

Sri VETURI PRABHAKARA SASTRY,
Reader in Telugu
Sri. Venkateswara Oriental Institute, Tirupati. (Chittoor Dt.)

V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.
10118

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

1950

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10118

Price Rs. 4-14-0

894.8271
DHA

Printed
at the
Rathnam
Press,
Madras.

AOUA10'5 B130

INTRODUCTION

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like philosophy, Medicine, Science, etc., early in May 1948. Important Manuscript Libraries in the Madras presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication. The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Sarasvathi Mahal Library, Tanjore, alone complied with this request. This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts Library, were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made. The Government in their Memorandum No. 34913/48-10, Education, dated 4-4-1949, constituted an Expert Committee with the Curator of the Government Oriental Manuscripts Library, Madras, as the Secretary, for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publication.

The following are members of the Committee:—

1. Sri T. M. Narayanaswami, Pillai M.A., B.L.,
2. ,, R. P. Sethu Pillai, B.A., B.L.,
3. ,, C. M. Ramachandra Chettiar, B.A., B.L.,
4. ,, R. Krishnamoorthy, (Kalki)
5. Dr. N. Venkataramanayya, M.A., Ph.D.,
6. Sri M. Ramanuja Rao Naidu, M.A., L.T.,
7. ,, V. Prabhakara Sastri.
8. ,, N. Venkata Rao, M. A.,
9. ,, H. Sesha Ayyangar.
10. ,, Masthi Venkatesa Ayyangar, M.A.,

11. Sri M. Mariappa Bhat, M.A., L.T.,
12. Dr. C. Achyuta Menon, B.A., Ph.D.,
13. ,, C. Kunhan Raja, M.A., D. Phil.,
14. ,, A. Sankaran, M.A., Ph.D., L.T.,
15. Sri P. S. Rama Sastri.
16. ,, S. K. Ramanatha Sastri.
17. Dr. M. Abdul Haq, M.A., D.Phil. (Oxon)
18. Afzul-ul-Ulama Hakim Khader,
19. Sri P. D. Joshi,
20. ,, S. Gopalan, B.A., B.L.
21. ,, T. Chandrasekharan, M.A., L.T.,

The members of the Committee formed into Sub-Committees for the various languages, Sanskrit, Tamil, Telugu, Kannada, Malayalam, Mahrathi and Islamic Languages. They met during the month of May, 1949, at Madras and Tanjore to examine the manuscripts and make a selection. The recommendations of the Committee were accepted by the Government in G. O. No. Mis. 2745 Education, dated 31-8-1949 and they decided to call these publications as the "MADRAS GOVERNMENT ORIENTAL SERIES," and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras, as the General Editor of the publications.

The following manuscripts have been taken up for publication during the current year :

"A" FROM THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

TAMIL

1. Kappal Śāttiram.
2. Anubhava Vaidya Murai
3. Āttānakōlāhalam
4. Upadēśa Kāṇḍam
5. Cōḷan Pūrva Paṭṭayam

6. Koṅga Dēśa Rājākkal
7. Sivajñāna Dīpam
8. Sadāśiva Rūpam, with commentary.

TELUGU

1. Saṅgītaratnākaramu
2. Auṣadha Yōgamulu
3. Vaidya nighaṇṭuvu
4. Dhanurvidyā Vilāsamu
5. Yōga Darśana Viṣayamu
6. Khaḍga Lakṣaṇa Śirōmaṇi

SANSKRIT

1. Viṣanārāyaṇīyam
2. Bhārgava Nāḍikā
3. Hariharacaturaṅgam
4. Brahmasūtravṛtti—Mitākṣarā
5. Nyāyasiddhānta Tattvāmṛtam

MALAYALAM

1. Garbha Cikitsa
2. a. Vāstulakṣaṇam
   b. Śilpaśāstram
   c. Silpaviṣayam.
3. Mahāsāram
4. Kaṇakkusāram
5. Kriyākramam

KANNADA

1. Lōkōpakāra
2. Raṭṭamata
3. Dīkṣābōdhe
4. Aśvaśāstram
5. a. Auṣadhagaḷu
   b. Vaidyaviṣaya
6. Saṅgītaratnākara
7. Sūpaśāstra.

ISLAMIC LANGUAGES

1. Jamil-Al-Ashya
2. Tibb-E-Faridi
3. Tahqiq-Al-Buhran
4. Safinat-Al-Najat

"B" FROM THE TANJORE MAHARAJA SERFOJI'S SARASVATHI MAHAL LIBRARY, TANJORE

TAMIL

1. Śarabhēndravaidya Muṟai (Diabetes)
2. Do (Eyes)
3. Agastiyar 200
4. Koṅkaṇarśarakku Vaippu
5. Tiruccirrambalakkōvaiyār with Padavurai
6. Kālacakram
7. Tāḷasamudram
8. Bharatanāṭyam
9. a. Pāṇḍikēli Vilāsa Nāṭakam
   b. Pūrūrava Cakravarti Nāṭakam
   c. Madana Sundara Vilāsa Nāṭakam
   d. Percy Macqueen's Collection in the Madras University Library on Folklore.
10. Rāmaiyan Ammānai
11. Tamil Pāḍalkaḷ including paṭṭiṇattār Veṇbā and Vaṇṇaṇkal

TELUGU

1. Kāmandakanītisāramu
2. Tāḷadaśāprāṇapradīpika
3. a. Raghunātha Nāyakābhyudayamu
   b. Rājagōpāla Vilāsamu
4. Rāmāyaṇamu by Kaṭṭa Varadarāju

MAHRATHI

1. Nāṭyaśāstra Saṅgraha
2. a. Book of Knowledge
   b. Folk Songs.
   c. Dora Darun Veṇi Paddhati
   d. Aśvasa Catula Dumani
3. a. Pratāpasimhendra Vijaya Prabandha
   b. Śarabhēndra Thirthāvaḷi
   c. Lāvaṇi
4. Dēvēndra Kuravañji
5. Bhakta Vilāsa
6. Ślōka Baddha Rāmāyaṇa

SANSKRIT

1. Aśvaśāstra with Tricolour Illustrations
2. Rājamṛgāṇka
3. Cikitsāmṛtasāgara
4. Āyurvēdamahōdadhi
5. Gīta Gōvinda Abhinaya
6. a. Cōḷacampū
   b. Sāhēndra Vilāsa
7. Dharmākūtam - Sundara Kāṇḍa
8. Jātakasāra
9. Viṣṇutattvanirṇaya Vyākhyā
10. Saṅgīta Darpaṇa
11. Bījapallava

It is hoped that the publication of most of the important manuscripts will be completed within the next four years.

Some of the manuscripts taken up for publication are represented by single copies in the Library and consequently the mistakes that are found in them could not be corrected by comparing them with other copies. The editors have, however, tried their best to suggest correct readings. The wrong readings are given in round brackets and correct readings have been sugges-

ted in square brackets. When different readings are found, they have been given in the foot-notes except in the case of a few books, in which the correct readings have been given in the foot-note or incorporated in the text itself.

The Government of Madras have to be thanked for financing the entire scheme of publication although there is a drive for economy in all the departments. My thanks are due to the members of the Expert Committee who spared no pains in selecting the manuscripts for publication. I have also to thank the various editors, who are experts in their own field, for readily consenting to edit the manuscripts and see them through the Press. The various Presses that co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the corrections made in the proofs.

The present work Dhanurvidyā Vilāsamu is a treatise regarding the Science of Archery. There are nearly forty-four topics described in the work as follows :—

1. Gurusankīrtana (Salutation to Guru)
2. Śiśyaṛaṇa
3. Vidyāprabhāsūchena
4. Sakhandākhanda Kōdanḍadwaya-nāmōddēśa.
5. Dhanurnirmāṇa-pramāṇapramūkuha-viśēśavinibhaga
6. Mārgaṇaparigaṇaṇa-préṇana
7. Thadvīdhānamāna-praśamsa
8. Punyōpasankhyāna
9. Paksaparimaṇāpra-śamsa
10. Nishangaracaṇāpra-vacana
11. Mourvidhānakadhana
12. Anguḷithrāṇaprakīrtana
13. Jyārōpaṇaprōkaraṇa
14. Dhanurūrdvādhara-béāgavinibhāga

15. Musṭiprakaraṇa
16. Sthānōpasankhyna
17. Śaragrahaṇahastapratipādana
18. Sandhānakramavivaraṇa
19. Ākarśaṇahasta Prastavana
20. Bāṅahaśtaksetra
21. Dṛsṭilakśaṇānvīkśaṇa
22. Dhanurākarśaṇa kowśala
23. Śaravyāpārayōgyatidhivāratārākakaraṇa
24. Khuraḷikāranga
25. Rangapravēśa
26. Dhanuśśarapūjāyōyena
27. Gurupraṇāma
28. Śaraśarāsanagrahaṅa paryātocona
29. Pousyaparya
30. Lakśyaśuddhi
31. Lakśyavēdika
32. Nārācamōcena
33. Citralakṣyabhēdhanōpāya
34. Śabdalakṣyaśarādbyāsa
35. Muṣtyangūḷaniyamanalaksananveksana
36. Duranikatosthalalakṣanalaṣkya
37. Radharohaṇa
38. Gazarōhapṇasaratirayōga
39. Hayarohana
40. Śarābyāsa
41. Dūrāpāti
42. Śaraprayōgasamayāsamaya
43. Śaragamanaguṇadōṣa
44. Divryāstramantratantraprayōga
45. Vistaraprastāvana

There are two manuscripts of Dhanurvidya vilasamu in this Library.

1. D. 2672, Paper, complete, size $13\frac{1}{4} \times 8\frac{1}{4}$ inches pages 159. lines 17 on a page. Mode of writing good. condition good.

2. D. 2995, Palm-leaf, complete, size 20 1/8 × $1\frac{3}{4}$ inches. pages 99. lines 8 on a page. character Telugu, condition slighty injured. Appearance old. Mode of writing fair and free from mistakes.

The present edition in based on the above two manuscripts.

Sri N .S. Sundaresvara Rao, Telugu Pandit of the library is to be thanked for his co-operation in going through the proofs.

Govt. Oriental Manuscripts Library, Madras.

T. Chandrasekharan,
General Editor,
Madras Govt. Oriental Series.

పీఠిక.

ఆంధ్రదేశమున నధీశ్వరులై వెలసినవారు ప్రాచీనులు నర్వాచీనులును ధనుర్విద్యలో నద్భుతప్రజ్ఞతో నారితేరి మగలమగలై గండరగండండై) సమరనిశ్శంకులై సంగరకిరీటులై యుండిరనుట చరిత్రపరిశోధకులు చక్కగా నెఱిగినవిషయమే.

అంతకుఁ బూర్వపు వారివార్త లట్లుండగా చరిత్రసుపరి జ్ఞాతులయినవారు సాతవాహనులు, ఇక్ష్వాకులు, సాలంకాయనులు, పిష్ణుకుండులు, పల్లవులు, చాళుక్యులు, కాకతీయులు (వారిసేనానులు డెబ్బదేడు గోత్రాలవారు) వెలనువారు, రెడ్డివారు, కమ్మవారు, బలిజెవారు, కోటవారు, సాగివారు, పూసపాటివారు, వత్సవాయివారు, మందపాటివారు, తెలుగుచోళులు, వెలనాటిచోళులు, విద్యానగరాధీశులు, సాళ్వవారు, దాట్లవారు, మట్లవారు, గజపతులు, జగపతులు, తంజావూరు, మధుర, పుదుకోట, నాయకులు, నిటీవలివారనేకులు జమీనుదార్లు నింక నెందఱెందఱో

'కదనమె బొమ్మరిల్లు చెలికత్తెలు వీరజయాంగనామణుల్!
మదకరి మస్తకుంభములు మాటికి దొంతులు సంగరస్థలిన్
గుదిగొని పడ్డరాహుతుల క్రొవ్వులు గజ్జనఁగూళ్లు భాపురే!

అన్న ప్రశస్తి గన్నవారే, వారట్టివారగుటకు గట్టిగా ధనుశ్శాస్త్రమున జితశ్రములగుట ముఖ్యహేతువు.

ఆయామహీపాలుర యేల్బళ్లలో ధనుర్విద్యాభ్యాస రంగములు చాలఁగా వెలసి యుండెడివనుటను ప్రాచీనగ్రంథములు ప్రఖ్యాతపఱచుచున్నవి. నేటికిని ధనుర్విద్యావిశులగు కోయ చెంచు సవరాది జాతు

లవారికి వెన్నతోఁ బెట్టిన విద్యగాఁ బరిచితమయి యుండుట యెల్లరు నెఱిఁగిన విషయమే.

ఇర్వదేండ్లకు ముందు వినుకొండప్రాంతగ్రామవాస్తవ్యులు కలి యుగార్జునబిరుదాంకులు అప్పారాయాభిధాను లొకపు ధనుర్విద్యలో నద్భుతనైపుణ్యము ప్రదర్శించుట నే నెఱుఁగుదును. నేడును వారు తద్విద్యానిపుణులై నెగడుచున్నారట ! తాలింఖానాలు వస్తాదుల కుస్తీపట్లు నేఁడును పలుచోట్ల సాగుచున్నవి. సంస్కృతాంధ్ర గ్రంథములఁ జదివి నేర్చుట తగినదేమో కాని వానిలోవిషయములు తొలుతఁ బ్రాకృతమున నిటీవల ఉర్దూలో పారిభాషిక పదములతో వెలసి వ్యవహారరూఢి గనుట ఆయాగ్రంథార్థము లనుభూతిలో నస్వితములయి నిన్న మొన్నటిదాఁక ననేకుల కందుబాటులో నుండుట దెలియ వచ్చుచునే యున్నది.

ప్రస్తుతమగు ధనుర్విద్యావిలాస విషయములు ధనుర్విద్యావిశారదుఁడగు తురకపండితుని (మహమ్మదజాఫర్ గురుని) యుపదేశముచొప్పున నేర్చి గ్రంథరచనా ప్రేరకుఁడు, రేపల్లెవాఁడు తిరుపతి రాయ ప్రభుఁడు వివరించు చుండగా విని వాని పద్యకావ్యరూపమున కృష్ణమాచార్యుఁడను కవి రచించె నట ! పాశ్చాత్య యుద్ధశాస్త్ర శిక్షలు పెంపొందిన పిదప తుపాకులు ఫిరంగులు మొదలగునవి వెలయుటచే ధనుర్విద్య కంతగాఁ బ్రాముఖ్యము లేదయ్యెను. తుపాకులు మొదఁగు నాయుధ తంత్రములుగూడ బాంబులు, విమానములు, సబ్‌మరైనులు, మైనులు, రాడార్లు, ఆటంబాంబులు ప్రబలిన తర్వాత వెనుకఁ బడఁజొచ్చినవి గదా ! నిజముగా సత్యదయాజ్ఞాన ధీరుల యాయుధమగు నహింసా ప్రయోగము బలయునేని ఆటంబాంబులదాఁకను బెరిగిన యుద్ధతంత్ర మెల్ల నిరర్థకమే కాఁగలదు.

సృష్ట్యాది నుండి నేటి దాఁక వీరాధివీరు లనిపించు కొన్న మహాపురుషుల యుద్ధతంత్రము లెల్ల గంధివిరుని ధీరతావీరతల ముందు నిలువనేరక నిర్వీర్యములే యయినవి గదా. ప్రపంచము నందలి హింసా

తంత్ర సారమెల్ల దనమీఁదికిఁ దెచ్చుకొని యీయన హింసాపక్షమును నిర్వీర్యమొనర్చి నాడు. అహింసాపక్షమునకు సర్వాంతర్యామియై విజయముచేకూర్చు చున్నాడు. భారతీయుల మూలమున నిది పరిస్ఫుటమై ప్రజ్వరిల్లిన తర్వాతనే లోకము దీని ప్రాభవమున కు జోహారు లర్పింపఁ గల్గును.

ధనుర్వేదము యజుర్వేదమున కుపవేదమట. చరణవ్యూహమున నిట్లున్నది.

" యథా ఋగ్వేదస్యోపవేద ఆయుర్వేదః చికిత్సాశాస్త్రమ్
యజుర్వేదస్యోపవేదో ధనుర్వేదో యుద్ధశాస్త్రమ్
సామవేదస్యోపవేదో గంధర్వవేద స్సంగీతశాస్త్రమ్
అథర్వవేదస్యార్థశాస్త్రం నీతిశాస్త్రం శస్త్రశాస్త్రమ్
విశ్వకర్మాదిప్రణీత శిల్పశాస్త్రమ్
ఇతిభగవాన్ వేదవ్యాసః స్కందః కుమారోవాఽహ "

విశ్వామిత్రప్రణీతమగు ధనుర్వేదగ్రంథమున నీవిషయ మిట్లు గలదు॥ అథ ధనుర్వేదో నిరూప్యతే, స చ పాదచతుష్టయాత్మకో విశ్వామిత్రప్రణీతః, ఆదా బ్రహ్మణా ప్రజాపతయే రుద్రాయ చప్రోక్తో రుద్రేణ విశ్వామిత్రాయ విశ్వామిత్రేణ మనవే పురుహూతాదిభ్య ఉపదిష్టః స హి పాదచతుష్టయాత్మక ఉపవేదః తత్ర ప్రథమః పాదః దీక్షాప్రకారః. ద్వితీయః పాద స్సంగ్రహః, తృతీయపాద స్సిద్ధ్యాత్మకః, చతుర్థః ప్రయోగ పాదః, తత్ర ప్రథమపాదే ధనుర్లక్షణ మధికారి నిరూపణం చ కృతం, ధనుశ్శబ్దశ్చాపరూ ఢోపి చతుర్థా యుద్ధే ప్రవర్తతే, ముక్తమముక్తం ముక్తా ముక్తం యంత్రముక్తమితీ ముక్తంచేతి అముక్తం ఖడ్గాదిః ముక్తా ముక్తం శల్యావాంతరభేదాదిః, యంత్రముక్తం శరాది తత్రా ముక్తం శస్త్రముచ్యతే. తదపి బ్రాహ్మ వైష్ణవపాశుపత ప్రాజాపత్యాగ్నేయాది భేదాదనేకవిధం, ఏవం సంధి దైవతేషు చతుర్విధా యుద్ధేష్వధికారః క్షత్రియకుమారాణాం తదనుయాయినాం చ సర్వేషాం చతుర్థా పదాతి రథగజతురంగరూపా దీక్షాభిషేక శకున మంగళకరణాదికం చ ప్రథమ

పాదే నిరూపిత మస్తి సర్వేషాం శస్త్రవిశేషాణా మాచార్యాణాం లక్షణ పూర్వకం సంగ్రహణప్రకారో దర్శితః ద్వితీయే గురు సంప్రదాయ సిద్ధానాం శాస్త్రవిశేషాణాం పునః పునరభ్యాసో మంత్రదేవతా సిద్ధికరణ మపి వక్ష్యతే. తృతీయే పాదే దేవతార్చనాభ్యాసాదిభిః సిద్ధానా మస్త్ర విశేషాణాం ప్రయోగః చతుర్థపాదే యుద్ధప్రకారః క్షత్రియాణాం స్వధర్మప్రవిష్టానాం యుద్ధకర్మనిష్ఠానాం స్వధర్మాచరణం యుద్ధం.దుష్టదస్యు చౌరాదిభ్యః ప్రజాపాలనం చ ధనుర్వేదస్య ప్రయోజనం, ఏవం బ్రహ్మ రుద్రప్రజాపతి విశ్వామిత్రప్రణీతం ధనుర్వేదశాస్త్రం సురాసురైః పారం పర్యాదవగతం శ్రీపరశురామద్రోణ భీష్మాదిభిః ప్రభృతం తచ్చ ధనుర్దీక్షాయాం పార్థః, ఉత్తమాధికారీ. బాణాసురో, మధ్యమాధికారీ, సాత్యకి ప్రభృతయః సహస్రార్జునో హీనాధికారీ, గురవధాత్ ఇతి ధనుర్ధర ప్రశంసా॥ ఆ ముద్రితములైన గ్రంథములు శ్రీ మానవల్లి రామకృష్ణకవి ఎం. ఏ, గారి దగ్గఅనున్నవి. వానిని జూచియే నే నాయా భాగములనుదాహరించితిని.

ఈ ధనుర్వేదమును గూర్చి శ్రీ మానవల్లి రామకృష్ణకవి, ఎం. ఏ. గా రిప్పటి కిర్వాది యూనివెండ్లకు ముందు గొప్ప వ్యాసము ప్రకటించిరి. దానినెల్ల నిక్కడ మరలఁ బ్రకటించి దానిపై విశేషార్థ ములు వివరింతును.

" ధనుశ్శబ్దము వింటికి గూఢమైనను ముక్తము అముక్తము ముక్తా ముక్తము యంత్రముక్తము అను చతుర్విధ ప్రహరణముల వర్తించుచు ధనుర్వేదము శత్రుదండరూపమగు సమస్త ప్రయోగ సామగ్రీ తత్త్వ మును బ్రతిపాదించును. ఆది యిరువదివేల శ్లోకములతో నీశానసంహిత యను పేరితో శివునిచేఁ బార్వతి కుపదేశింపఁ బడియె.

అందు

వింశత్సహస్రమానస్తు ధనుర్వేదోపి కీర్తితః
యస్మిన్ నిగద్యతే సర్వలోకతత్త్వం వరాననే
బలాపాదనకాధ్యాయః స్థానాధ్యాయః ప్రమర్దనమ్

భౌతికాపాదనాధ్యాయః సంధినిక్షేపణం తథా
అక్రమోజ్జీవనోధ్యాయః శ్రమప్రాప్తేర్హి లక్షణమ్
ఆయుధగ్రహణం శిక్షా క్రమ స్తత్పరిశీలనమ్
సన్నాహస్థాన చలన మపసవ్యస్థితిక్రమః
ఆశ్లేషోవాంతరాలంబ హస్తాటన పటుక్రియా
ముష్టిబంధస్థానబాధో ధృష్టతాపాదనం తథా
సంగ్రామవిద్యావిజ్ఞానం సర్వాయుధ విలంఘనమ్
సూత్రాధ్యాయః పరీక్షా చ పాదపాయూపఘుట్టనమ్
రథాశ్వేభాద్యవస్థాన లక్షణాధ్యాయ ఏవ చ
(విలుంటనం మోటనం చ భ్రమణం పరిశీలనమ్
ఆయుజ్ఞానం మోహనం చ భిన్నముల్లాసితం తథా)
చాపాదిలక్షణజ్ఞానమస్త్రాణాం కరణం తథా
అస్త్రమంత్రపరిజ్ఞానాధ్యాయో మదవినిర్గమ
ఏవమాద్యా ధనుర్వేదే విద్యాః సంతి సహస్రశః

అను నిరువదితొమ్మిది యంశములు విస్తరింపఁ బడియె. ధనుర్వేదసూత్రములు పరశురామకృతములై శాండిల్యభాష్య వివృతములై కేరళీ దేశమున లభించుచున్నవని తెలియు చున్నది. అది నాలుగు పాదములు గలది. ప్రథమము దీక్షాపాదము. రెండవది సంగ్రహపాదము. మూడవది సిద్ధిపాదము. నాల్గవది ప్రయోగపాదము. ధనుశ్శబ్దము సర్వప్రహరణముల వర్తించు. అది ముక్తాది చతుర్భేదకము. ముక్తమనగాఁ జక్ర వజ్ర వలయ శక్తితోమర కుంత పాషాణాదికము. అముక్తమనగా నంకుశ పాశ క్షురికా అసి గదా ముసల దండాదికము. ముక్తాముక్తమనఁ బాశవాగురా రజ్జు వలయాదికము. యంత్రముక్త మనఁ జాప శతఘ్నిశల్యక మంజుషార్క వర్ణాదికము. మనశాస్త్రానుసారముగా సర్వశస్త్రములలో ధనువు శ్రేష్ఠము. వింటియంగములు బాణము అర్ధచంద్రము శిలీముఖము నారాచము మోచకము మొదలగునవి. అస్త్రము మంత్రాక్షర ప్రతిలోమ పఠితమై యధిదైవత ప్రేరితమై యుండును.

మంత్ర దేవతా భేదముల ననుసరించి, బ్రాహ్మ్యము ప్రాజాపత్యము వైష్ణవము శైవము ఐంద్రము వారుణము ఆగ్నేయము వాయవ్యము సౌమ్యము (చంద్రదైవతకము) ఆదిత్యము దౌర్గము (దుర్గాదైవతకము) గాణేశ్వరము (వినాయకాధిదైవతకము)స్కాందము శాక్తేయము యామ్యం రాక్షసము నాగము గారుడము గాంధర్వము పైశాచము పైత్రము (పితృదైవతకము) పార్థివము ఆప్యము (జలాధి దైవతకము) తైజసము పావనము నాభసము (ఈకడపటి) యైదును బంచభూతముల గ్రమముగా స్తంభింప జేయునట సామ్రదము పార్వతము గాయత్రము త్రైష్టుభ మానుష్టుభము మొదలగు నవిం (కడపటిమూడును ఛందోదైవతకము లగు మంత్రములు ప్రయోగములుగా గలవి). ఈ యాయుధశిక్ష కధికారులు క్షత్రియులును బ్రాహ్మణులును దదనుయాయులును నగుదురు. రథ గజ తురగ పదాతులె వానికధికరణములు, ఈ సూత్రపాఠమునం బ్రథమపాద మున ధనుర్వేదాభ్యాసమునకు దీక్షాభిషేక శకునమాంగల్యకలణాదికము వివరింపఁబడియె. రెండవదియగు సంగ్రహపాదమున సకలాస్త్రశస్త్ర ముల సంగ్రహవిధియు మూఁడవది యగు సిద్ధిపాదమున సంగ్రహించిన యస్త్రములకుం బునఃపునరభ్యాసమున మంత్ర దేవతానియమ జపహో మోపాసనక్రియలును విస్తరింపఁబడియె. మంత్రదేవత సకళ యనియు నిష్కళ యనియు నిఱుదెఱంగులం బరఁగు. అదియు చేతనావత్త్వము, ఇచ్ఛా విగ్రహత్వము, యష్టవ్యత్వము, తుష్టిమత్త్వము ఫలదాతృత్వము అను నైదుగుణములు గల దని పూజాహోమోపాసనాదుల సాధకులు నడపుదురు. షోడశోపచారములచే సిద్ధదైవత మిచ్చు ఫలదానముచే సాధ కుఁ డస్త్రప్రయోగము నొనర్చుట నాల్గవపాదమున విస్తరింపబడియె. శస్త్రగ్రహణమునకు ధనుర్వేదమున నియమముగలదు. సామదానభేదము లచే నసాధ్యుడయి దుర్వినీతుఁ డగు పురుషుని ఁగాని, బహుప్రజా సంర క్షణార్థము తత్పాలకునిఁగాని, దేశకాలానష్ఠోచితముగాఁ గర్తృకరణ శక్తి కనుగుణముగా నాపత్కాలమునను, సర్వదా ధర్మరక్షణమునను, దండము విధేయమని శాస్త్రజ్ఞులు గ్రహించిరి,

ఈ ధనుర్వేదమున ముక్తాముక్తాది చతుర్భేదకములుగాక నియుద్ధ మని పంచమభేదమును దరువాతి శాస్త్రజ్ఞులు గ్రహించిరి.త ద్భేదముల న్నియు మల్లయుద్ధములలోఁ బ్రయోగింపఁ బడునని. నాచనసోమనాథా దులు యుద్ధప్రక్రియల నుత్తరహరివంశాదుల వర్ణించియుండుట యెల్ల రకు విదిత-మే గదా!

ధనుర్వేద దైవత మంత్రస్వరూపముల నైశంపాయనుఁడు తన నీతిప్రకాశికలో నిట్లు వర్ణించుచున్నాడు.

"చతుష్పాచ్చ ధనుర్వేదో రక్తవర్ణశ్చతుర్ముఖః
అష్టబాహుస్త్రి నేత్రశ్చ సాంఖ్యాయన నగోత్రవాన్
వజ్రంఖడ్గోధనుశ్చక్రం దక్షిణే భుజమండలే
శతఘ్నీ చ గదాశూలం పట్టిసం వామబాహుషు
ప్రయోగకోటీరయుతో నిత్యాంగో మంత్రకంచుకః
ఉపసంహారహృదయః శస్త్రాస్త్రోభయకుండలః
అనేకవల్లితాకారభూషణః పింగళేక్షణః
జయమాలా పరిన్నతో వృషారూఢస్తు ఉచ్యతే"

అని స్వరూప ప్రతిపాద నానంతరము—

"తన్మంత్రం చ ప్రవక్ష్యామి వైరిజాలనికృంతనం
ఆత్మసైన్య స్వపక్షాణా మాశ్మన శ్చాభిరక్షకమ్
ఆదౌ ప్రణవ ముచార్య నమ ఇత్యుక్షే తతః
వతేతి భగపూర్వం తు ధనుర్వేదాయ చోచ్చరేత్
మాం రక్ష రక్షేత్యుచ్చార్య మమ శత్రూన్ ఎధేతిచ
భక్షయేతి ద్విరుచ్చార్య హుంఫట్ స్వాహా త్యథోచ్చరేత్
అహమేవ ఋషిశ్చాస్య గాయత్రీ చ్ఛంద ఉచ్యతే
మహేశ్వరో దేవతాస్య వినియోగోఽభినిగ్రహే
ద్వాత్రింశద్వర్ణకమనుం వర్ణసంఖ్యాసహస్రకైః
జపిత్వా సిద్ధి మాప్నోతి రిపూంశ్చాత్యధితిష్ఠతి"

అని మంత్రలక్షణము నుపదేశించెను. ముక్తాదిభేదములు గాక ధనుర్వేదము మతాంతరముగా—

"ఆధానం చైవ సంధానం విమోక్షః సంహృతి స్తథా
ధనుర్వేదశ్చతుష్పేతి వదంతీతి పరే జగుః"

అని బాణము నెత్తుటయు నెక్కుపెట్టుటయు తెగగొని యేయుటయు లక్ష్యవేధము అని నాల్గుక్రియల నుద్ఘోషించు విభాగములు గలవనికొందఱూహింతురు. మఱికొందఱు శస్త్రము ప్రతిశస్త్రము అస్త్రము పరమాస్త్రము అని చతుర్విధముగా విభజించిరి. వసిష్ఠసంహితయు సారంగధరుని వీరచింతామణి, కోదండచతుర్భుజము, కోదండమండనము, హరిహరచతురంగము, రాజవిజయము, వైశంపాయనుని నీతిప్రకాశికయు నిప్పుడు మనకు లభింపఁగలవ్రు. పరశురాము సంహిత, రాజవిలాసము, భోజుని ధనుస్సంహిత, ఈశాన సంహిత విశ్వామిత్ర సంహిత లోహార్ణవము, లోహరత్నాకరము మొదలగునవి యుత్పన్నములయ్యె. సోమేశ్వరుని యభిలషితార్థ చింతామణిలోను కెలది బసవేంద్రుని శివతత్త్వరత్నాకరమునను, వీరమిత్రోదయభాగ మగు లక్షణప్రకాశమున వైష్ణవిలాసమున రాజనీతిఖండమునను అగ్నిపురాణమునను విష్ణుధర్మోత్తరమునను ధనుర్వేదమును గుఱించి విస్తరించు నధ్యాయములుగలవు. ఇవియన్నియు మనకు లభించునవియే. శుక్రనీతిలో గజాశ్వరాజనీతి ఖండములుగాక ధనుర్వేదము విస్తరముగాఁ జెప్పఁబడియె. అందు యవక్షార గంధకాది మిశ్రితమగున స్త్రీ బాణక్రమములు యంత్రముచ్యములు వర్ణింపఁబడియె. ఖడ్గాదినానాయుధ లక్షణము లభ్భుతముగా వివరింపఁబడియె. ఉదాహరణముగా నీపంక్తిఁ జూడఁదగును. ఖడ్గమును బ్రశంసించుచు జమదగ్నికి శుక్రాచార్యుడు —

అసిరేవ పరం శస్త్రం స్వామ్యస్తే నిత్యశోకకృయమ్
అమోఘాకార సదృశం సర్వశత్రుక్షయ ప్రదమ్
ఉత్థానే వాథ కుబ్జేవా బలేసాచీగతే షివా

"సంవిష్టే చోపవిష్టే చ ఖడ్గ ఏవ పరాయణమ్
సంకటేచ విషమే గిరిదుర్గే నిమ్నగర్త సికతాస్థగితే వా
కంటక ద్రుమ వృతేపి చ దేశే ఖడ్గ ఏవ శరణం జనుదగ్నే
ష్టితే రథే వాజిని కుంజరే వా గృహే ద్రుమే నాగరకే ప్రమాదే
సర్వత్ర సర్వస్య చ భార్గవేంద్ర పరాయణం స్యాదసి రేవ నిత్యమ్
ధనురిహ శరపాతా దేవ నై హంతి శత్రూన్
దహతి రిపుసమూహం వాజి వహ్నిర్జవేన
సుభటకరగత స్తుక్షి ప్రభాసమాత్రే
శమయతి రిపుసేనాం పాతయోగేన ఖడ్గ
మతంగ జస్థో రథవాజిగో వా శరక్షయే శస్త్రిగణక్షయేచ
సమస్థితో వా విషమస్థితోవా నరోక్షినా మర్దయతీహ సర్వాన్"

అని సంగ్రహ శ్లోకములు పఠించెను. గదను వర్ణించుచు - గదా లక్షణం వక్ష్యతేసమాహితో నిబోధ తత్రపంచాశ దంగుళాయా మాత్రశ్రేష్ఠా చత్వారిం శదంగు ళాయామా మధ్యమా. త్రింశ దంగుళ యామా నికృష్టా భవేదితి త్రివిధా గదా బుద్ధైరుపదిష్టా పలానా సహస్ర ముత్తమాయా శతాన్యష్టౌ మధ్య మాయా ష్పళ్కతాని కని ష్టాయా ఇతిగదాయాః త్రివిధం గౌరవం భవతి. యస్తు బలదర్పితః సమర్థ గౌరవో దేవదేవ వరాధిష్ఠితః సతాం గృహ్ణాతి తస్యముక్తస్య చదోషాః సంభవేయుః తథా యా గదా లఘీయసి భవతి నసా సంగ్రామే యుద్ధ విశారదైః ప్రశస్యతే తస్మాత్సమా సర్వేషాం ప్రశస్తా భవతి. యాహి ప్రతిచారే ప్రహరే చారికాసుర సంచారమోక్షా సమే త్యభిధీయతే త్ర్యస్రా వృతాశ్రిర్వాసుగాత్రా వ్రణరహితా సువిహితా ప్రియదర్శనా కర్తవ్యా గ్రహే (పిడి) దశాంగు లాయామో దశాంగుల పరిణాహశ్చ త్రయాణాం పురుషాణామ్ మూలతః సుద్రవ్యాణి పద్మగర్భోపమా పూర్ణ చంద్రోపమా వా గ్రహమూలం చిత్రజ్ఞైశ్చిత్రితం భవతి. స్థూలాగ్రా విశిష్టా చతురస్రా మధ్యమా తాలమూలాకృతిర్ని కృష్టా భవతి. తప్త కాంచన పట్టై ర్వా బహుచిత్రిత రూపై ర్మూలమధ్యాగ్ర బంధనై ర్వేచి

త్రీకృతా గదాశ్రేష్ఠా భవతి సర్వాశ్త్రేషు. సాహిప్రియావిధా వవు ష్మతా ద్బలవత్త్వాచ్చ సుఖయోగా భవతి నానాచిహ్నైర లంకృతా సర్వేభ్యః శ్త్రేభ్యశ్చాతియ్యా సాహిగదా శ్త్రశ్రేష్ఠై రాయుధవరే త్యభిధీయతే''

గదను గుఱించి రాజవిజయమున సంగ్రహముగా

''పంచాశ దంగులో దండో దశేష్వర్కాంగుళా గదా
దళాని షోడశైవ స్యుః కలశోంగుళి మాత్రకః''

అని సంగ్రహింపఁ బడియె. శుక్రనీతిలో శక్తి యను నాయుధ మునకు లక్షణ మిట్లు చెప్పఁబడినది.

''వత్స జమదగ్నే శృణు యన్మాం త్వం పరిపృచ్ఛసి ఉత్తమా మధ్యమా కనిష్ఠా చేతి తిస్రః శక్తయోభవంతి తాసాం దండశ్చతుర్విధో నైణవః దారుమయో దండమయ ఆయసశ్చేతి. సుస్నిగ్ధత్వం నిర్వ్రణత్వం పూజితత్వం చేతి దండగుణాః స్యుః తాసు పంచహస్తా ఉత్తమా మధ్యమ ద్వివిత స్తిహీనాత్వధమా భవంతి తాసాం కక్షాద్వయోప ఘటితలక్షణ ఉభయతః ఫలద్వయం భవంతి (ఫలమనఁగా ఖడ్గపు రేకు) హస్తమాత్ర మతితీక్ష్ణం కాయ భేదేన సమర్థ మతిఘనం తచ్చ నిస్త్రింశాకారం కార్యం సంక్షిప్తమధ్యభాగం భవతి మధ్యఫలమితరాభ్యాం కక్షాఫలాభ్యాం యుక్తం శ్రితం వాభవతి. తచ్చ ద్వివిధం మూల యుక్తం మూలశ్రిత ముఖయుక్తం చేతి తచ్చ దండే పత్రభాగాది చిత్రాన్వితం నాగబంధైర్బధ్నీయాత్ అధోత్తమాయాశ్శక్తేః ఫలాగ్రేణ శతఫల వర్ధితంగౌరవం భవతి మధ్యమా యాస్త్వశీతి ఫలం కనిష్ఠాయాః షష్టి ఫలమితి శక్తలక్షణ ముక్తం.''

ఈ యుదాహరణధోరణి గనుగొన్న శుక్రనీతి మూలగ్రంథ మంతయుఁ బ్రాకృతముననో మాగధీభాషనో గాథారూపమున రచిం పఁబడి యుండు నని తోచుచున్నది. పైపంక్తుల లోని యర్థచ్ఛేదమును గమనించి మాగధికి మార్చినచో సులభముగా గాథారూపము చెందు

చున్నది. గాథ యనఁగాఁ బ్రాకృత మాగధీ భాషలలో నార్యావృత్తము వంటిది. ఇది కందపద్యమునందలి రెండవ నాల్గవ పాదముల కొనలో రెండు మూఁడు మాత్రలు తగ్గినట్టి యొకానొకజాతిపద్యము."

శ్రీ కవిగారు పరుశురామ సూత్రములు శాండిల్యభాష్యముతో గేరళదేశమునఁ గలవనిరిగాని యవి యట్లుండుట యింతదాఁకఁ దెలియ రాలేదు. అగ్నిపురాణమున 249 అధ్యాయమునననుండి 252 అధ్యాయము దాఁక ధనుర్వేద వివరణమున్నది. యుక్తికల్పతరువు, అభిలషితార్థచిం తామణి, శివతత్త్వరత్నాకరము, వీరమిత్రోదయము (ఇవిముద్రితములు) చతుష్షష్టి కలాసంగ్రహము ననుగ్రంథములలో యుద్ధతంత్ర వివరణ మున్నది. యామలాష్టక తంత్రమునఁ గవిగా రుద్ధరించిన శాస్త్ర విషయ సంగ్రహసూచీ మాత్రమున్నదిగాని తద్వివరణములు లేవు. ఇవి గాక వైశంపాయననీతి ప్రకాశిక, వసిష్ఠసంహిత, శివధనుర్వేదము, మనుసారము (వ్రాతప్రతిపుజాబు కేటలాగులోనున్నది.) కోదండమండ నము, హరిహర చతురంగము, వీరచింతామణి, శివోక్తధనుర్వేద సంహిత, భారతాదులలోని ధనుర్వేదవిషయములునేఁ జూచిన ముఖ్య గ్రంథములు.

భారతమున:—

విరించి— స్వామ్యమాత్య రాష్ట్రిదుర్గకోశ సుహృద్బలంబులు, నాన్వీక్షికీ త్రయీవార్తా దండనీతులు నరిమిత్రో దాసీనాదిక ద్వాదశ రాజమండలంబును సంధి విగ్రహ యానాస నద్వైధీభావ సమాశ్రయంబు లును మొదలుగా వలయువానికిం బ్రబోధకంబులగు నానావయవం బులుం గలిగి ధర్మార్థ కామమోక్షంబులకు సాధకంబు లయి యుండు నట్లుగా నూఱువేల ధ్యాయంబుల నఖిల లోకహితంబగు నీతిశాస్త్రంబు రచియించి యిది లోకచరిత్ర నిర్మలీకరణంబునకుం గారణం బగునని యనుగ్రహించె. నాలోక పితా మహాలలాటంబున సనాది నిధనుండను విశ్వజగత్కర్తయు సర్వ భూతాత్మండును సనాతనుండును నగు విరూపా క్షుండు విశాలాక్షుండను నామంబున నావిర్భవించి యీగ్రంథం బధిగ

మించి దాని నభ్యసించుటకు మర్త్యుల కాయుర్బద్ధులు సాలవని యుమ్మ
లించి యమ్మహనీయ తంత్రంబు సంక్షేప రూపంబునఁ బదివేల ధ్యాయం
బుల వైశాలాక్షుంబన నిర్మించె.

ఆ. హరునివలనఁ బడసి యాశాస్త్ర మసురేంద్రుఁ
డయిదువేలు సేసె నమరగురుఁడు
తేటపడ నొనర్చెఁ ద్రిసహస్రకాధ్యాయ
రూపసమ్మితముగ భూపవర్య.

దాని శుక్రుండు సహస్రాధ్యాయపరిమితంబు గావించె మఱియు మనుష్యులశక్తి యెఱింగి మునులుక్రమంబున సంక్షిప్తరూపంబులుగా గ్రంథంబులు గావించిరిది నీతిశాస్త్రప్రకారంబు'' (భారతము శాంతి పర్వము 2. ఆశ్వాసము) మఱియు.

''విష్ణుండు దండనీతిశాస్త్రంబు సకలంబునాంగిరసున కిచ్చె నాంగి
రసుం డింద్రమరీచులకు మరీచి భృగునకు భృగుం డనేకమునులకు నిచ్చె''
శాంతి 2. ఆశ్వాసమున '' ఏయజ్ఞంబులును సంగ్రామయజ్ఞంబునకు
సదృశంబులు గావు వినుము వీరమస్తకరాశి వేదికగాఁ గృపాణబాణాది
సాధనంబులు సమిత్స్రుక్స్రువంబులుగా శోణితం బాజ్యంబుగా మాంసంబు
పురోడాశంబుగా వీరవ్రత దీక్షితుండు సమరాధ్వరంబు సలిపి రుధిరజల
పూరయు మస్తిష్కకర్దమయుఁ గేశశైవాలయు నాంత్రఫేనయు భేరీ
మండూకయు హేతిమీనయు గజకళేబరపులినయు నగు సమరపుణ్యనది
నవభృథస్నానంబు సేసి మదీయలోకంబున సుశ్లోకుండై నిత్యస్థితి
నత్యుదాత్తపదవిం బ్రవర్తిల్లుఁ బుణ్యత ముండగుటకుఁ దనువు దొఱంగ
వలయు నని లేదు తెగువతోడి యనివర్తనగతియ చాలు (శాంతి 2.
ఆశ్వాసము.)

వేదములు ప్రధానముగా యజ్ఞతంత్ర ప్రతిపాదకములుగానున్నవి
గాన యుపవేదములు గూడఁ దదర్థానుసారముగా గాంధర్వాదివిద్యల
యజ్ఞతంత్రాత్మకములనుఁగా సమర్థించినవి. అట్లే శైవవైఖానస శాక్త

ద్యాగమములును శివవిష్ణుశక్తి పూజా విధానములును యజ్ఞ తంత్రాత్మకముల గావించినవి. భగవద్గీతలలో మఱింత విపులీకరణముతో జ్ఞాన తపోయజ్ఞాదికల్పనము లున్నవి.

పైవిధమున భారతమునఁ బేర్కొనబడిన ధనుర్వేద గ్రంథములు గానరావుగాని మునులు క్రమంబున సంక్షిప్తరూపముగాఁ గావించిన గ్రంథము లీక్రిందివి గానవచ్చుచునవి.

వశిష్టధనుర్వేదసంహిత

"అథైకదా విజగీషు ర్విశ్వామిత్రో రాజర్షి ర్ధనుం వశిష్ట మభ్యే త్యప్రణ మ్యోవాచ బ్రూహి భగవ ధనుర్వేద్యాం శ్రోత్రియాయ దృఢచేతసే శిష్యాయ దుష్టశత్రువినాశాయచ త మువాచమహర్షి ర్బ్రహ్మర్షి ప్రవరో వశిష్ఠః శ్రుణు భో రాజ విశ్వామిత్ర! యాం సర హస్యధనుర్విద్యాం భగవా సదాశివః పరశురామా యోవాచ. తా మేవ సరహస్యాం వచ్మితే హితాయ గోబ్రాహ్మణసాధు వేదసంరక్ష ణాయ చ యజుర్వేదా ధర్వసమ్మితాం సంహితామ్ తత్రచతుష్టయ పాదాత్మకో ధనుర్వేదః యస్య ప్రథమే పాదే దీక్షాప్రకారః ద్వితీయే సంగ్రహః తృతీయే సిద్ధప్రయోగః చతుర్థే ప్రయోగవిధయః ధనుర్వేద విధి ఆచార్యలక్షణము వేథవిధి చాపప్రమాణము, శుభచాపలక్షణము, వర్జితధనువు గుణ లక్షణములు శరలక్షణములు ఫలలక్షణములు, తత్ఫల ములు శరోపజీవదలేపనము నారాచనాళీకశతఘ్ని వర్ణనములు స్థాన ముష్ట్యా కర్షణలక్షణములు, గుణముష్టి. ధనుర్ముష్టి, సన్ధానము,ధను ర్వ్యాయములు లక్ష్యములు లక్ష్యాభాసము అనధ్యాయములు శ్రమ క్రియ లక్ష్యాస్ఖలనవిధి శీఘ్రసంధానము దూరపాతిత్వము దృఢభేదనము హీనగతి సమూహము బాణాలక్ష్యస్ఖలనగతి సమూహము క్షుద్రగతులు దృఢచతుష్కము చిత్రవిధి కాష్ఠచ్ఛేదనము ధావనలక్ష్యము ధావనవిధి, శబ్దవేదిత్వము ప్రత్యాగమనము అస్త్రవిధి అస్త్రములు వానిమంత్ర సంస్కారము పాశుపతాస్త్రము ఔషధులు ఔషధవిధి ఉపవాసము

సంగ్రామవిధి రుద్రమంత్రజపము వ్యూహాదులతో యుద్ధకరణము దగ్ధ వ్యూహము శకటవ్యూహము పిపీలికావ్యూహము సేనానయము పదా తిక్రమము అశ్వక్రమము హస్తిక్రమము రథక్రమము సేనాపతికరణవిధి శిక్ష హంతవ్యా హంతవ్యోపదేశము పరిశేషప్రకరణము:- అస్త్రనామ ములు:— అసి, అంకుశము అవిద్య, అసిపుత్రిక, అర్ధధార, అంత ర్ముఖము, ఆటీముఖము, ఆర, ఆస్తరము, ఇలి, ఇషువు, ఉత్పత్రపత్రము, ఏషణి, ఏంద్రచక్రము, కవచము, కరపత్రము, కాలచక్రము, కుఠారము, కుంతము, కుఠాలిక, కుండిక, కుద్దాలము, క్రకచము, ఖేటకము, ఖగము, ఖట్వాంగము, గద, గాంధర్వము, గారుడాస్త్రము, గోశీర్షము, చక్రము, చక్రము చాపము, ఛురిక, జంభనము, జింభకాస్త్రము, తులాగుడ, తూణీరము, తోమరము, త్రిశూలము, త్రికూర్చక, దంతకట్వకము, దండచక్రము, దండము, దివ్యాస్త్రము, ద్రధనము, దంతశంఖు, ధర్మ చక్రము, ధనుస్సు నఖశస్త్రము, నారాచము, నాళీకము, నాగపాశము, నాగాస్త్రము, నిస్త్రింశము, నందనము, పరిఘము, పట్టిసము పరశువు, పాశుపతము ప్రశమనము, ప్రస్వాపనము, పినాకము, ప్రాసము, బాణము. వక్రము, వాసి, రరుణము, బ్రహ్మశిరము, వాయ్వస్త్రము. విద్యు బడిశము, బ్రహ్మాస్త్రము, బర్హణము, బ్రహ్మదండము, వేతసపత్రకము, వ్రీహి ముఖము విలాపనము, వృద్ధిపత్రము, భల్లము, భింధిపాలము, భుశుండి, మకరాస్త్రము, మండలాగ్రము, మౌష్టికము, ముసలము, మాదకి, మయూఖ, ముదిక, లఘిత్రము, లగుడము, లఘిత్రము, శరము, శక్తి, శతఘ్ని, శలాకాస్త్ర, శూల, శస్త్రి, శరావీముఖము, శార్జము, శోషణము, సమ్మోహనము, సర్వాస్త్రము, సంతాపనము, సాయకము, సింహ ముఖము, సూచీ సూచీముఖము, సీరము స్థూణము, హయ్యశరము, హేతి, ఠుర, క్రాంచాస్త్రము, కుశపత్రము, క్షేణి, దాత్రము.

శివతత్త్వరత్నాకరము:- ఇది సంధానగ్రంథము, అర్వాచీనము, కెళిది బసవరాజుచే క్రీ. శ. 1691 నుండి 1715 లో సంధానింపఁబడినది, ఇందు 8 వ కల్లోలమున ద్వితీయ, తృతీయ, చతుర్థ తరంగములలో ధనుర్వ్యద్ధశాస్త్ర విషయములున్నవి.

దీనికే వైశంపాయననీతి యని నామాంతరము. ఇది యెనిమి దధ్యాయములు గలది.

తొలుత బ్రహ్మ పృథుచక్రవర్తి కుపదేశించిన ధనుర్వేదమును వైశంపాయనుఁడు జనమేజయున కుపదేశించినట్లు గ్రంథావతారణిక ప్రథమాధ్యాయమున గలదోషములు రాజనీతిమున్నగు విషయములు శత్రుపై దాడివెడలుటకుఁ బూర్వము సంసిద్ధుఁడై యుండవలసిన తీరులు గలవు.

ద్వితీయాధ్యాయమున జయప్రదములైన ధనుర్వేదోక్తములైన యాయుధములు ముక్తక అముక్తక ముక్తాముక్తక మంత్రముక్తకము లని నాల్గు తెఱఁగులనియు ధనుర్వేద ప్రథమ పాదమున సూచితములగు ధనురాది ద్వాదశాయుధములు మొదటిరకములనియు, ద్వితీయపాదమునఁ జెప్పబడిన యిర్వదియాయుధములు రెండవ రకమనియు, తృతీయపాదము నవి మూఁడవ రక పుటాయుధములనియు నవి నలువదినాలుగనియు సోపసంహారములనియునే బదియైదుప సంహారాయుధము లనియు,

చతుర్థపాదమున సర్వశక్తిమంతములగు నారాయుధములు ప్రతి పాదింబడినవనియు ధనుర్వేద విషయము చెప్పబడినది.

తృతీయధ్యాయమున ఖడ్గోత్పత్తి తద్వివరణము తెల్పబడినది.

చతుర్థ పంచమాధ్యాయములలో మొలుతటి రెండురకముల యాయుధము వివరణమున్ను పంచమము చివర కలికాలోపయుక్తము లగు భయంకరాయుధముల విషయము వర్ణింపబడినది.

షష్ఠము సైన్య విషయవివరణము, సప్తమము దండనీతిని గుఱించి, అష్టమమున రాజ్య పరిపాలనా విషయము సామాన్య ధర్మములును ప్రతిపాదింపబడినవి.

కోదండ మండనము — దీనిక ర్తపే రుఱుగరా లేదు.

జ్యాకుండలితకోదండయష్టి ర్యస్య కరే స్థితా
స్థితా తస్య కరేంభోదివేలాకుండలితా మాహీ
ద్రోణభీష్మార్జునాదీనా మద్యాపివ్యా ప్తభారతః
సధనుర్గుణటంకారః స్ఫారః స్ఫూర్జతి భూతలే
యజ్ఞామదగ్న్య భృగుపు రాఘవసూర్యపు త్రా
ద్రోణార్జునప్రభృతిభి ర్జమదగ్నిముఖ్యైః
నీతం యశస్త్రిషు జగత్సు యదద్యతావ
త్కుందేందుధామధవళం సధనుఃప్రభావః
సర్వశాస్త్రాణి సంక్షిప్య కృత్వానుభవ మాత్మనః
సంప్రదాయ ముపాదాయ కుర్మః కోదండమండనమ్
అనాదిబ్రహ్మసంభూత స్త్రివర్గఫలసాధనః
యజుర్వేదోపవేదోయం ధనుర్వేదో నిగద్యతే
మనుష్యో ఽపిమహాధన్వి భోజరాజో ధనుశ్శ్రీమాత్
విద్ధ స్ఫారనారాచైః ధారాయంత్రం కలాయుగే
శ్రీమతో భోజరాజస్య కోంకణానాం క్షయక్షణే
అద్వితీయస్య సాహాయ్యం విదధీత శరాసనమ్

1 అధ్యాయము ధనుర్వేదప్రశంసా 2 శిష్యలక్షణము 3 అధివా
సనాధికారము.

విప్రే భూభుజిభంగభాజి వికలే బాలే వివస్త్రే స్త్రియాం
వృద్ధవ్యాధితముక్తకేశవివశే భగ్నోర్ధ్వబాహుష్వపి
నిశ్శస్త్రే శరణార్థినిక్షితిగతే క్షీణే తవాస్మీతిచ
క్షీబం జల్పతి నత్వయా రణముఖే వ్యాపారణీయం ధనుః

4 ఉపనయనవిధి ధనుర్లక్షణము 6 గుణలక్షణము 8కోదండగుణ
బాణకర్మ 9 యోగాభ్యాసము 10 క్రియాభ్యాసము 11 శలాకాభ్యాసము
12 జ్యాఘాతాభ్యాసము 13 శ్రమకాండము 14 గతిదోషనిర్ణయము

15 గతినిర్ణయము 16 లక్ష్యసాధనము 17 ఆకర్షణము 18 దృఢవేధము 19 దూరాపాతము 20 చిత్రవేధము 21 సమరసంభారము.

యుక్తికల్పతరువు చతుష్షష్టి కలాసంగ్రహము అభిలషితార్థ చింతామణి యనుసంధాన గ్రంథములలో ధనుర్వేద విషయ మత్యల్పమే కలదు.

— హరిహర చతురంగమ్ —

ధనుశ్శాస్త్రప్రకరణమ్

"చతురంగబలం ప్రోక్తం నచ యుద్ధక్రియాక్షమమ్
ధనుర్విద్యాసు నిపుణధానుష్కిణ వినాతతః
ధనుర్వేదం సమాలోచ్య తథై వేశానసంహితామ్
వీరచింతామణిం వీక్ష్య శ్రీకోదండచతుర్ముఖమ్"

"సారసంగ్రహమాలోచ్య ధనుశ్శాస్త్రాంతరాణిచవ వక్ష్యతత్ర ధనుర్విద్యా సారభూతార్థ సంచయం ధనుఃప్రశంస ధన్వి ప్రశంస ధనుర్గుణశ్చ బాణశ్చ గురుశిష్యశ్చ పంచమః ధనుర్విద్యాంగ మేతాని కథ్యన్తేక్రమశ స్సహా" చాపద్రవ్యము చాపభేదములు చాపప్రమాణ ములు చాపదోషములు ధనుఃషడంగములు "అటనీ కర్ణికా శంఖః స్కంధాఃకోట్యంతరేస్థితాఃపల్లవోలస్తకో మధ్యేషడంగం ధనురుచ్యతే" షడంగగుణవివరణము శరద్రవ్యము శరత్రైవిధ్యము తన్మాకము నిందిత శరములు శరసప్తాంగములు "ముఖకర్ణా తథా స్కంధౌ గాత్రంవక్త్రాన నం తథాజంఘూ పుంఖశ్చ విపిజే సప్తాంగా న్యనుకల్పయేత్" పుంఖాష్టవిధత్వము పక్షములు పత్రచ్ఛేదము ఫలపాయనము గురు శిష్యులు అనధ్యాయములు శ్రమము గురుపూజాదికము "శుక్రగౌతమ శాండిల్య జమదగ్ని బృహస్పతీ ధనుర్వేద గురూం శ్చాగ్రా తర్పయే ద్బలికర్మణా ఉపనయనమ్ పూజా ధనుర్గ్రహణమ్ శ్రమఫల లక్ష్యమ్" లక్ష్యదోషగుణములు స్థానదోషములు స్థానములు సంధానదోషములు

చ. పుడమిపుఁడుఁ ధనాఢ్యుఁడును భూరిబలుండు శౌర్యవంతుఁడుఁ
గడుదృఢపాణి (యున్నయినఁగాని) యెడంబడ దశ్వమేధ మెుం
డడరఁగఁ జేయఁ దన్మఖమునందుల పుణ్యఫలంబు నందఁగా
నడుగుడుగశ్వమేధ మగునాజిమొనం జని చావు సేగియే.

సంస్కృతగ్రంథముల యాంధ్రీకరణము లయినను భారతాదుల లోను దేసిరచనలగు కుమారసంభవాదులలోను యుద్ధతంత్రవిశేషములు వ్యూహనామములు ఆయుధనామములు ప్రాకృతరూపములతో నధికముగా నున్నవి. అవి కర్ణాటాంధ్రసమానములుగా నున్నవి. అంతే కాక యుద్ధగణిత భరత నాట్యాది శాస్త్రపారిభాషికపదములు మహారాష్ట్ర ప్రాకృతమున నున్నవి. ఆఱ్ఱూ తెండ్లు నిర్వక్రముగా రాజ్యమేలిన చాళుక్యులనాటనో అంతకు బూర్వము సాతవాహనులనాటనో యవి యట్లు వెలసియుండవచ్చును. సభాపతివచనమున బత్తీసాయుధముల పేళ్లిట్లున్నవి. అసి, ముసల, ముద్గర, రోహణ, కణయ, కంపణ, శిల్లు, భల్లాతక, భిండివాల, కరవాల, కుంత, కోదండ, కఠార, తోమర, పరశు, త్రిశూల, వజ్రముష్టి, గదాతౌది, లాంగూలంబులు, నతళము, వంకిణి, చక్రము, సబళ, యాకేు, యినుపకోల, సెలకట్టె, పట్టెసము, ప్రకూర్మము, నఖమయూరము, దండ, నాసంబులు.

ధనుశ్శాస్త్రవిషయకములైన సంస్కృత గ్రంథముల తీరిట్లుండఁగాఁ ధనుర్విద్యావిలాసముగాక శ్రీ పాకలపాటి రాజగోపాలరాజ ప్రణీతమగు దెలుఁగున నిప్పుడు ప్రసక్తమయిన ధనుశ్శాస్త్రము ఆద్యభ్యాస పరికర వ్యూహ ధర్మఖండములని మైదుఖండములు గలిగి యనేక ధనుశ్శాస్త్ర రహస్యార్థములతోగర్భితమై ముద్రితమై కానవచ్చుచున్నది. కానియందు తుదిఖండమగు ధర్మఖండము గానరాదు. అది యెందుచేతనో ముద్రణ మున కెక్కదయ్యెను. క్రీ. 1811 వ సంవత్సరమున ధనుశ్శాస్త్రమును మందపాటి వెంకటపతి రాజుగారి దగ్గఱ శుశ్రూషించి నేర్చుకొనె నట. ధనుశ్శాస్త్రరహస్యార్థములువారికి స్వయముగ జ్ఞానదృష్టికి గోచరింపఁగా నా గంథమునువారు రచించిరట. ఆ గ్రంథమున ధనుర్విద్యావిలాసము

లోని విషయములు చాలఁగాఁజేరియే యున్నవిగాని ఇంక నెన్నో విశేష విషయాములందు గలవు. దానిలోని విషయసూచియిట్టిది:—

ఆదిఖండము – ప్రథమాశ్వాసము.

1 నిమిభూపాలుఁడు నైమిశారణ్యమున కరుగుట, 2 నీచజనకృత మగు పరిభవము. 3, నారదాగమనము 4, ధనుర్విద్యామహాత్మ్యము. 5, బ్రహ్మాయజ్ఞమున నారాయణుఁడు హయగ్రీవుఁడై యవతరించుట. 6, వేదోప వేదములయుత్పత్తి. 7, టట్టిభబ్రాహ్మణో పాఖ్యానము. 8, నారదుఁడు దివ్యాస్త్ర మంత్రములను శపించుట. 9, పారాశర్యస్తవము. 10, భారతకథాప్రకటనము. 11, పరిక్షిత్సంభవము.

ఆదిఖండము – ద్వితీయాశ్వాసము.

12, అర్జునుఁడు పరీక్షిత్తుకు విద్యాభ్యాస మహాత్మ్యమును బోధించుట. 13, అవక్రీతు చరిత్రము. 14, కుమారభార్గవులు సదాశివునిభజించుట. 15, శక్తిత్రయోత్పత్తి, 15, ధనురాదిసాధన షట్కసంభవము. 17, శక్తిత్రయపూజానిరూపణము. 18, దివ్యాస్త్ర సంభవము. 19, ధనుర్విద్యాసాంప్రదాయము. 20, రాజవంశముల క్రమము. 21, భీషణేతిహాసము. 22, నందరాజయుద్ధము. 23, సిద్ధదర్శనము, 24, ఏకాదశమహాధనుర్ధర చరిత్రము. 25, దండికారకృత విద్యాలాభము.

అభ్యాసఖండము – ప్రథమాశ్వాసము,

1. కృపాచార్యుండర్జుని గృహమున కేతెంచుట. 2, అర్జునుఁడు విద్యాలాభమున్కై పరీక్షిత్తుని కృపాచార్యుని కప్పగించుట. 3, విద్యారంభ పూజావిధానము. 4, షణ్ముఖాదుల సత్యవచనప్రకటనము. 5, గురుశిష్యాభ్యాస రంగలక్షణములు. 6, ముహూర్తప్రకారము, 7. నిబిడాసనవర్తుల ముష్టిలక్షణము. 8, షణ్ముఖలక్షణములు తద్వినియోగములు. 9. ఏకశరాభ్యాస ప్రకారము. 10. చతుర్థశోపాయంబు లెఱింగించుట, 11. వైష్ణవసాచీకృత సన్యాసలక్షణములు. 12, పంచస్థాన

విధానము. 19, జాంగలాది భూనిర్ణయప్రకారము. 20. ఏకవింశతివేణు వుల చాపదండములుగల రాజులనిర్ణయంబులు. 21. శార్ఙ్గాది చాప లక్షణములు.

పరికర ఖండము - ద్వితీయాశ్వాసము

22. శిలీముఖకర్తనము. 23. సెలకట్టియలభేద ముపన్యసించుట. 24. శరోత్పత్తిక్రమము. 25. సెలకట్టియల రాజమార్గంబునంబరచి అందు త్తమసారంబుల సంగ్రహించుట. 26. ధారావక్రంబులు దీర్చువిధము. 27. పుంఖార్హావస్తునిర్దేశము. 28, మయవిశ్వకర్మ సంవాదము. 29. వర్ణ భేదవస్తునిర్దేశము. 30 శిల్పవిద్యాచాతుర్యము. 31. శరములకు లక్కగరులు కట్టుమార్గము, 32. ప్రతిపత్రార్హంబులైన పులుగులనామ ధేయములు, 33. దూరాపాతి, తేజోఘాతి, పాషాణఘాత, లోహఘాతి రచితప్రకారము. 34. అలుకుల రూపప్రకటనము. 35, పంచధారలవలన శరకల్పలప్రకారము. 36. షడ్విధజాతులుంగల కట్టియలకు వినియోగంబు లెఱింగించుట.

పరికరఖండము - తృతీయశ్వాసము

37. ఉపసాధనములు. 38. గోధాలలామంబులు, కనకశ్యంగ శిలా చర్మంబులనిర్మించు విధము. 39. చెకినుల తారతమ్యంబు లేర్పఱించుట 40. ఏకవింశత్యంగుళీత్రాణ నిర్మాణ కౌసలప్రభావము. 41. కనకాంగుళీ గుప్తంబు మూసనుబోయువిధము. 42. హేమచర్మ సంయుక్తాంగుళీ గోపాయితమార్గము. 43. మయగౌతమసంవాదము. 44. వేణుతూణీర ప్రకారము. 45. దారుతూణీర నిర్మాణవిధానము, 46. చర్మనిషంగప్ర కారము. 47. కేకీముకురంబులు తరకసులం బొదువు విధము, 48 తరక సుల వినియోగము.

పరికర ఖండము - చతుర్థాశ్వాసము.

49. గురుస్తవము. 50. భార్గవదత్తమైన గ్రంథప్రకారము. 51. కులమూరిపైశాచ కాశ్మీక ఘోరి కుటిలాభిధానంబులుగల ధను

ద్రోణంబుల ప్రకారము. 52. రథవాహోపాఖ్యానము. 53. షణ్మాళి కుండల పద్మవరాట భుజంగచక్రపంచక లక్షణపలసూత్రంబు లుపన్యసించుట. 54, దివ్యాస్త్రప్రయోగార్హా శరలక్షణములు. తత్పూజాని రూపణంబును. 55 అమోఘాస్త్రసంభవము. 56. ధీయువధ. 57. దివ్యాస్త్ర గర్వప్రకారము. 58. అమోఘాస్త్రము పరంపరాను గ్రహముగా భూలోకంబునకు వచ్చుట.

వ్యూహఖండము – పంచమాశ్వాసము.

1. అక్షౌహిణీసంఖ్య. 2. సమరంబులకు, బయనంబగు సేనాలక్షణంబులు. 3. భటఘోటకరిరథాదుల స్వరూపప్రకటనము. 4. అతిరథ మహారథ సమరథార్ధధలగుణంబులు. 5. రధీజమనోజ్ఞత్వ కౌశలవిశేషంబులుగలసారథులచందము. 6. ఉపసైన్యంబగు బేడుదండున దీపించు తెఱగు. 7. మిత్రవ్యూహనామనిర్దేశము. 8. మహావ్యూహంబు లొడ్డెడు విధము. 9. పోటుమానసు లెక్కటి కయ్యంబులకు జొళ్లుగట్టి పెనంగు మార్గము. 10. అసిచర్మ్మల యుద్ధము. 11. కుంతాయుధులసమరము. 12. మల్లరణము. 13. చక్రాయుధుల కధనము. 14. గదాధరుల సంగ్రామము 15 అశ్వవిద్వేషము. 16. వారణ విరోధము. 17. అర్ధరథ సమరథ మహా రథా తిరధికుల యుద్ధచమత్కారము. 18. అర్ధరథాదుల నైజంబుల ప్రకటనము.

కడపటి దగుధర్మ్మఖండ మిందు ముద్రితముగాలేదు, గాన దాని విషయసూచి యిందు చేరలేదు. ఈ గ్రంథము ధనుశ్శాస్త్ర విషయమున సంస్కృతగ్రంథము లన్నింటిన మించినది. దీనికి మూలమగు సంస్కృత గ్రంథమేదో తెలియరాలేదు. ఇందు ధనుర్వేధ గ్రంథగర్తలపేళ్లు తత్సంప్రదాయాదులు చాల తెఱుబడినవి.

— కృతిపతి —

ఈవని కోదండ రామస్వామి.

కృష్ణానేని తిరుమల మాణిక్యా రాయప్రభుఁడు ధనుర్విద్యా విశేషముల వివరింపఁగాఁ దదాస్థానకవి యగు కృష్ణమాచార్యుఁడు

తెలుఁగున మూడాశ్వా సములప్రబంధముగా కృతిప్రేరకుని యిలవేల్పు యిన యీవనికోదండరామ దేవునకర్పితముగా నీగ్రంథము రచియించి నాఁడు కృతిపతి వెలసియున్న యీవనిగ్రామము గుంటూరు మండలమున తెనాలి తాలూకాలో నున్నది. ఈగ్రంథమునకు,

— కృతికర్త —

కృష్ణమాచార్యుఁడు. ఈతని నివాసగ్రామ మేదో తెలియరాదు. ఈధనుర్విద్యా విలాసమునే కాక శకుంతలా పరిణయ మని మఱొక ప్రబంధమును గూడ నీతఁడు రచించినాఁడు. 1. శకుంతలా పరిణయము నీతఁడు చిఱుమామిళ్ల పాపయ్య ప్రభుఁడని నామాంతరముగల వెంకటాద్రి నాయనింగారి ప్రేరణమున తిరుపతి వెంకటేశ్వరస్వామి కర్పించినాఁడు. అందా పాపయప్రభుని వంశవిస్తర మెల్ల వర్ణింపఁబడినది. చల్లపల్లి జమీందార్లగు నేర్లగడ్డవారికిని, ముక్త్యాల, అమరావతీ ప్రభులగు వాసిరెడ్డి వారికిని చిఱుమామిళ్లవారు దగ్గరబంధువులు. నేఁటికిని నదిసాగుచునే యున్నది. చిఱుమామిళ్లవంశ్యులు, నాయఁడమ్మగారు, పాగోలువాస్తవ్యులుఁ చల్లపల్లి శ్రీశివరామనృపునకుఁ చిన్నతల్లిభర్తయు, ముక్తాల శ్రీచంద్రమౌళీశ్వర ప్రభునకు భావుకుఁడునై వర్ధిల్లుచున్నారు. శకుంతలా పరిణయమున గ్రంథకర్తన్ను కృష్ణకవి యనియు ధనుర్విద్యావిలాసమున గృష్ణమాచార్యుఁడనియుఁ బేరొక్కొన్నాఁడు. శకుంతలా పరిణయమునాఁటి యీతనివైష్ణవత ధనుర్విద్యావిలాసమునాటికి క్రమపాకము పొందినదిగాఁ బోలును. పేళ్లుమార్పునుబట్టి రెండు గ్రంథములకుఁ కర్తలు వేర్వేరువా రగుదురేమో యనిసందేహింపరాదు. ఈనామభేదమేకాని రెండు గ్రంథ ముల గద్యములు సమానముగానున్నవి.

" ఇదిశ్రీమత్కౌసల్యానందన ప్రసాద సమాసాదిత కవితా విచిత్రమైత్రేయసగోత్ర నృసింహగురుపుత్ర కృష్ణమాచార్య ప్రణీతంబైనఁ

1, దీనిని పనప్పాకం శ్రీనివాసాచార్యులుగారు 1894 లో ముద్రించిరి.

శకుంతలాపరిణయము'' శకుంతలాపరిణయ రచనమునకుఁ దర్వాతి రచన ముఁగా బోలును ధనుర్విద్యావిలాసము. ఇందు గద్య మించుక మార్పు చెందినది ''కౌసల్యానందనకటాక్ష వీక్షణపరం పరాసమాసాదిత'' అని. కాని రెండుగ్రంథములందును గురుస్తుతియుఁ కవి కులగోత్ర ప్రశంసయు నొక్క విధమునానే యున్నవి.

క. భూసురసూరి గ్రామణి
భూసురముఖ పంకరుహనభోమణి వినమ
ద్భాసనిచయ చింతామణి
నే సింగర గురుశిఖామణిం గణుతింతున్

మ. నను రామానుజ పాదపద్మయుగళీ నవ్యావ్యయధ్యానపా
వనహృద్భాగవతావతంసపదసేవాస క్తచిత్తున్ మరు
త్తనయారాధన లబ్ధచారుకవితాధారున్ సదారూఢభా
వను నాస్థానకవిన్ నిజాశ్రితునిఁ బిల్వంబంచి పల్కెం గృపన్

క. పాత్రుఁడవై మైత్రేయస
గోత్రుఁడవై నారసింహగురువర్యనకున్
బుత్రుఁడవై వెలయుదు వి
ద్ధాత్రిన్ మాపనుపు సేయుఁదగుఁ గృష్ణకవీ!

రెండు గ్రంథములందును నీపద్యము లున్నవి గావున రెండునొక్క కవిరచనములే యగుట స్పష్టము. ఇవి గాక, ఆంధ్రసాహిత్య పరిషత్తు కేటలాగులోనున్న కొమ్మాలపాటి దండకము, నింకొక యక్షగానము నీతని రచనములని శ్రీనిడదవోలు వెంకటరావుగారు చెప్పిరి. కావచ్చును. పరిషత్తు పుస్తకముల జాబితాలో నాదండకము: కృష్ణ మాచార్య రచనమని కలదు. ఆగ్రంథమును నే జదివిచూడలేదు. ఆకాశ రావణసంహారమని మఱొక పద్యకావ్యము, రసవంతమయినది తెనాలి తాలూకాలోనే మోదుకూరు మొగసాటి మూర్తిరాజుగారను భట్టు రాజుగారి యింటదొరకినది, నేను మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక

శాలకుఁ జేర్చినాను. తద్గ్రంథకర్త యీరుటూరి వెంకటకృష్ణకవి తనగ్రంథ
మునే తద్ధనుర్విద్యావిలాస రచనాప్రేరకుఁ డగు కృష్ణానేని తిరుపతి
మాణిక్యా రాయప్రభునిప్రేరణముననే రచించినట్లు ప్రాసినాడు అదికూడ
(ఈవని) కోదండరామస్వామికే యర్పిత మైయున్నది, కృతిప్రేరకుఁడగు ఆ
తిరుపతిరాయనిగూర్చి ధనుర్విద్యా విలాసములో నున్నపద్యములే ఆకాశ
రావణసంహారమున నున్నవి. ఆకాశరావణ సంహారమున గొన్ని తాటి
యాకు లేయానుపూర్వ్యలేక దొరకినవిగాన దానిని గూర్చి యింతకంటె
హెచ్చువిషయములు గుర్తింపఁగాలేదు. ఆతనిగద్య మిట్టిది. "ఇది శ్రీవిమల
చిత్తముని చరణసేవాధురీణ, రాఘవపాండవీయాది బహుప్రబంధనిబం
ధన ప్రవీణ ఆపస్తంభ సూత్రహరితసగోత్ర వురుటూరి.....ంకశ్లేష
కవితాపితామహోంక సంస్కృతాంధ్ర భాషా చతుర్విధవివిధ కవితా
నిలయ వెంగన మంత్రి తనయవినయవిశంకట వెంకటకృష్ణకవి ప్రణీతం
బైన యాకాశరావణ సంహారంబునందు తృతీయాశ్వాసము."

— కృతిపేరకులు - వెలమవారు —

'వెలమ' యని నేటివ్యవహార మైనను వెలుమ 'వెల్మ' పద
ములే ప్రాచీనవ్యవహార రూఢములు. రెడ్డి, కమ్మ, వెలుమ, బలిజ
జాతులవారు బహుప్రాచీనకాలమున నుండియు నంధ్రదేశమున మహా
ప్రాభవము ననుభవించినవారు. ఇప్పుడు ప్రసక్తులగు వెలుమవారిలో
పద్మనాయకులనువారుఁ (వారికే పద్మవెలుమ లనివ్యవహారము) చాల
సుందరాకారులు, రాచఠీవిగలవారు, ఏల్బడులు నెఱపుచు, వీరాధివీర
లయి చాల విఖ్యాతిగన్నవారు. వారియాచారవ్యవహారములు రాచవారి
తీరు లవి. కాకతీయులనాఁటనుండి నేఁటిదాఁక నవిచ్ఛిన్నమయినరాజ్య
వైభవము ననుభవించుచు వర్థిల్లినవారు. వెలుమవారిలో రావువంశ్య
లగు వెలుగోటి ప్రభువులు. 'వెలుమ' పదము 'వర్మ' పదవికృతి
కావచ్చును. 'వర్మ' పదము వరుమ, వలుమ వెలుమ పదములుగాఁ
గ్రమపరిణామము చెందియుండవచ్చును. 'నందాంతం క్షత్రియకులమ్'
అన్న ప్రవాదముచొప్పున నెన్నఁడో క్షత్రియులు పలువురు చతుర్థ

వర్ణమువాడు గా మాఱియుండవచ్చును. అయినను వారు క్షాత్రధర్మమును వీడనాడక వెలయుచునే యున్నారు. తెలుఁగున వెలుమలే ద్రవిడదేశమున 'వెళ్ళాన్' అనఁబడు వెల్లాలవారు నయిరి. అహనానూఱు అను నతిప్రాచీన ద్రవిడ గ్రంథమున 'వెణ్ణాన్ - వెల్నాన్' వెల్మనుగూర్చి పద్యమొకటి కలదు.

"అహ వునర్ పురన్ద అన్బిన్ కడల్ తొడి నఱవు
మహిళ్ ఐదుకై కొ నన్నన్ వేళ్ళాన్"

వయలై వేలివియలూర్ - 97 పాట్టు

పాటలు నేర్చిన వారిని రక్షించేవాఁడు, ప్రేమగలవాఁడు, వదులు కంకణాలుగలవాఁడు, పానీయశాలలుగలవాఁడు, నన్నన్ అని పేరుగల వాఁడునగు, వెణ్ణని (వెల్మని) బచ్చలి తీగలవృతి (చెఱచ) గల వియలూరు అనుగ్రామము అనిపై నేదోయున్నది. వెణ్ణాన్, వెల్మన్, వేళాలన్, వెల్లాళన్ అన్నీ ద్రవిడమునఁ బర్యాయపదములట *

ఐక్ష్వాకులు మొదలగుక్షత్రియు లంధ్రదేశమునకు వచ్చి రాచఱికము నెఱపి, ద్రవిడదేశమునకును వ్యాపించి (శ్రీరంగనాథస్వామి యిక్ష్వాకులనాఁటి కథలు) యుండవచ్చును. తెలుఁగు దేశమున క్షత్రియులు అల్లే వెలుమవారును క్షత్రధర్మముతో తెలుఁగుదేశమున వర్ధిల్లి ద్రవిడదేశమునకును జేరియుండవచ్చును. బసవపురాణమున వెల్మనికథయొకటి హృద్యమైనది కలదు. అది ద్రవిడదేశపు శివకవియగు సుందరమూర్తినాయనారు నాఁటి కథ. అది తెలుఁగున నున్నట్లు గాక ద్రవిడమున పెరియపురాణమునఁ గొంతభేదముతో నున్నది. వెల్మలను గూర్చిచాటువు.

ఉ. పైకొనువారితో నొరఁగిపాఱరు, నేరరు భంగసంగతుల్
చేకొనఁబూనికాని దొరఁజేరరు కోరరు దుష్టజంతుర

---

* తిరుపతి శ్రీవెంకటేశ్వర రీసర్చి ఇన్‌స్టిట్యూట్ లో అరవరీడరు గానున్న శ్రీపళనియప్ప పిళ్ళగారు రీవిషయము తెల్పిరి.

కాకరణంబు నొండ్లకపకాదులుగా రెపు డప్పుగోరు మం
దాకినితోడబుట్టియు గుణప్రతిభ వెలుమల్ పురంబున.

కాళహస్తి, వెంకటగిరి, నూజీవీడు, పిఠాపురము, బొబ్బిలి, మైల వరము, నరసారావుపేట, పెదపవని, కొల్లాపురము, తిరువూరు రేపల్లె, రాచూరు, ఉల్లిపాలెము. మొదలగు స్థలముల వెలుమవా రిప్పటికిని జమీందారులుగా నున్నారు. అందుమన కిప్పుడు ప్రసక్తులు, రేపల్లె, రాచూరు జమీందార్లగు మాణిక్యారావువారు. వీరితొల్తటియింటిపేరు కృష్ణానేనివారు. వీరు పుణ్యాపలిగోత్రమువారు. తొల్తవీరు తెలుంగాణమున (నైజాం రాష్ట్రమున) నుండిరి. ఇప్పటికిని వీరిబంధువులు, అనుమకొండ దగ్గఱ పెదపెండ్యాలలో 'పొట్లపల్లివారు' అనఁబరగుచున్నారట. వీరికి మాణిక్యారావు వారని బిరుదుపేరు కుతుబ్‌షాహాయిచ్చినాఁడు. జైనులలో. మాణిక్యచంద, మాణిక్యసీన, మాణిక్యదేవాది నామములు మాణిక్య పదఘటితములు గలవు. తెలుఁగాణమున మాణిక్య ప్రభువను యోగీంద్రుఁ డెప్పుడో వెలసెనట. వారి శిష్యపరంపర నేఁడును తెలుఁగాణమునఁ గలదు. ఇది వారిపేర నేర్పడిన బిరుదేమో! ఈ వెలమ ప్రభువు పూర్వుఁడో ఆమాణిక్యప్రభుయోగి పూర్వుఁడో నే నెఱుఁగను.

వీరి వంశవృక్షమిట్టిది, *

పద్మనాయఁకులు డెబ్బదియైదు గోత్రముల వారట. వారిలో కుతుబ్‌షాహాకు ఆశ్రితుడు మాణిక్యారాయఁడు, ఆతఁడు కోవెలకొండ, మెదకు, పెదకొండపల్లి, కొండవీడు, దుర్గములఁ గాచినందుకు కుతుబ్‌షహా, బిరుదులిచ్చినాడు (చూ. 21 నుండి 29 పద్యముదాఁక, ప్రథమాశ్వాసము). ఆతని కుమారుఁడు కొండలరాయడు అబ్దుల్లా పాదుషా కాశ్రితుఁడై బిరుదులందెను. (చూ. 32 పద్యము) ఆతని మునిమనుమని కొడుకు అప్పభూపతి జొరంగజేబునకు ఆశ్రితుఁడయ్యెను (చూ. 32, 33 పద్యములు) తత్పుత్రుఁడు తిరుపతిరాయఁడు, ముర్తుజానగరము పాలించెను. (చూ. 34 నుండి 40 దాఁక పద్యములు), ఈతనికాఱుగురు కొడుకులు. ఆఱవవాఁడగు సీతన్నమాణిక్యరావు (47 నుండి 50 దాఁక

పద్యములు) ఆతని రెండవ కొడుకు తిరుపతియే యేతత్కృతికర్తకుఁడు. ఈతడు క్రీ. 1775 దాకనున్నవాఁడు. (చూ. 56 నుండి 72 దాఁక పద్యములు). వీరి వంశము కృష్ణా, గుంటూరు మండలములందు చిర కీర్తినార్జించినది. దాతృత్వమునందును, శౌర్యమునందును నీవంశము వారు సుప్రఖ్యాతులు. ఈవంశమున నేఁడు వర్తమానులుగా నున్న శ్రీ వెంకటహయగ్రీవరావుగారి తాతగారు వెంకటగోపాలరావుగారు, విలువిద్యలోను అశ్వారోహణకలలోను జితశ్రములని, చాల సౌందర్య వంతులని, సకలకలా రసికులని వారిని ప్రత్యక్షముగా నెఱిఁగినవారు మా నాయనగారు చెప్పఁగా వింటిని. వారిని గూర్చి వింతకథలు, కృష్ణా గుంటూరుమండలవాసులిప్పటికిని జెప్పుకొనుచుందురు. వారి ప్రధాన గ్రామమగు రాచూరి దగ్గఱనే పల్లెకోనగ్రామమున భట్టురాజులు చదువ గా నీ క్రిందిచాటు పద్యముల నీ వంశమువారి యోగ్యతను వెల్లడించు వానిని నేను చాటుపద్యమణిమంజరిలోఁ బ్రకటించితిని

సీ. సుమకూ క్తి కానల్పసు ప్రతీ కంబుతోఁ
గంబుతోఁ బుండరీకంబుతోడఁ
బల్లవకుసుమ సంపాదనై కాంతుత్తో
గంతుతో రోహిణీకాంతుతోడ
నధిగతపరమోగ్రుఁ డైన స్వర్భానుతో
భానునలచిత్రభానుతోడతోఁ
దండిగాండీవకోదండాభిరాముతో
రాముతో నందనారాముతోడ

గీ. నీదుసతీ ర్తి నీమూ ర్తి నీప్రతాప.
దీ ప్తి నీదోర్బలస్ఫూ ర్తి దీటు మిగిలి
యలరె మాణిక్యరాయవంశాబ్ధిసోమ
భాసురగుణాళి భావభూపాలమౌళి.

సీ. ఒకతాత కుతుబుశాప్రకటదక్షిణభుజా
దండుఁడై కోవెలకొండ యేలె

నెలమి రెండవతాత యిభరామునాదుశా
పంపునఁ బెదకొండపల్లె యేలె
మహి మంచు ముమ్మడిమాణిక్యరాయఁడు
వినుతి కెక్కినకొండవీటి నేలె
ర్థణించు రఘుపతి మాణిక్యరాయండు
పరభయంకరవృత్తిఁ బరిఢవిల్లెఁ

గీ. దండ్రికంటెను బెదతండ్రి తండ్రికంటె
తాతముత్తాతలకు నెల్ల ఖ్యాతి దనర
వన్నెగంటి కృష్ణానేని వంశమునను
నిర్మలోపాయ బళిరమాణిక్యరాయ.

సీ. దురములోఁ గదిసినదొరలశిరంబులు
భేదింప బలుదిట్ట నీదుపట్ట
కదనరంగమునందుఁ గదిసినపరరాజ
నిచయంబులను డాఁకు నీదుబాకు
జన్యసంతోషులై చనుదెంచువైరుల
నిమిసంబులో భ్రమింగు నీదు బాంగు
.....
.....

గీ. సోరిది నీడాలు వైరులచుక్కలాలు
బళిర నీపౌరుషం బెన్నఁ దరముగాదు
అవనిమాణిక్యరాజవంశాబ్ధిచంద్ర
రాజవేంకటగోపాలరాయభూప.

సీ. శ్రీకరవిజయలక్ష్మీ విరాజితవైభ
వేంద్రుండు సద్గుణసాంద్రమూర్తి
మాణిక్యరాడ్వంశమందార భూజంబు
పద్మనాయజ మనఃపద్మహేళి

మన్నెకులోద్యాన మధుమాసపైకంబు
కామినీమన్మథాకారవేషు
నలిపుణ్యపతిగోత్ర వితతాబ్ధిచంద్రముం
డర్థిచాతక వార్ష్ణకాంబుదంబు

గీ. అని జనుల్ మెచ్చుఁ గీర్తిచే నలరి తహహా
చరితదేశాంత సత్కవీశ్వరనితాంత
వర్ణితస్వాంత రేపల్లెపూర్ణశాంత
ధీపితాటోప! వేంకటగోపభూప.

వీరనేకదేవాలయములకు భూముల నిచ్చిరి. బ్రాహ్మణుల కనేకులకు వసతులు గల్పించిరి

మాణిక్యారావువారు కల్పించిన దేవబ్రాహ్మణవృత్తులు,

1. పెద్దపూడి :—

ఇదివకసంతు, కూచిపూడి సర్కారు. ముర్త్యజానగరు తాలూకాలోనిది. ఇదిప్రస్తుతము వాసిరెడ్డివారికిపోయినది.

పూర్వము అరణ్యముగానున్న ఈ స్థలములో ఋషులు సోమేశ్వరస్వామిని, వీరు గోపాలస్వామిని ప్రతిష్టించిరి, ౧౦౫౬ శకంలో గజపతాన్వయులు, గణపతి మహారాజులుగారు పరిపాలించిరి. వీరికి ప్రధానులు గోపరాజురామన్న. గ్రామకరణీకపు మిరాశీలు వీరు ఏర్పరచుచు. తెలగాణ్యులు, కౌశికగోత్రులైన పుచ్చరాజువారికి సగభాగంగా యిచ్చినారు. ౧౩౪౦ శకం లగాయతురెడ్డి రాజులు ప్రభుత్వంచేసిరి. వీరికాలములో కొండవీటిసీమ 44 అగ్రహారములు బ్రాహ్మణులకు దానంచేసిరి, వేగినాటివారికి 3 అగ్రహారములు ద్రావిళ్లకు. 5 వెలనాటివారికి 36. ఈగ్రామము వెల్నాటి వారిక్రిందకువచ్చెను. ఈ గ్రామం యెల్లేపద్ది లక్ష్మణదీక్షుతులకు, షడ్దర్శనాల వల్లభసోమయాజులుకు దానంచేసిరి. పైజీర్ణ దేవాయములను మరల ప్రతిష్టించి ఏర్పరచినవసతులు కుం ౦౭౦ శ్రీ సోమేశ్వరస్వామివారికి. కుం ౦౭౦ గోపాలస్వామివారికి. ౧౫౧౦ శకం వరకు చక్కగాజరిగెను. మహమ్మదీయుల పరిపాలనలో విచ్ఛిత్తిగలిగినది, కొండవీటిసమతుబందలు చేసేటప్పుడు, ఈగ్రామం కూచిపూడి సమ

తులో చేర్చిరి. అప్పటికి షడ్దర్శనాలవారు ఖిలమైపోగా తిమ్మరాజువారి పరం చేయబడినది. కొండవీటి సీమవంతుచేసి జమీందార్లకు పంచిపెట్టే టప్పుడు ఈ వంతు ఈగ్రామం రమణయ్య మాణిక్యరావు వంతులో వచ్చి రేపల్లెతాలూకాలో దాఖలు అయినది. ౧౧౨౨ ఫసలీమొదలు ౧౧౩౬ ఫసలీవరకు పరిపాలించిరి. తరుతాత వీరితమ్ములు వల్లన్నగారు వచ్చి ఈ గ్రామానికి పశ్చిమభాగమందు వనంతోటవేయించి శ్రీ వేణు గోపాలస్వామి వారికి దానవ్యయం ఒకకుం ంఒంకుభూమియిచ్చినారు. ఈ వల్లన్నగారు. సీతన్నగారు గోపన్నగారు ౧౧౬౮ వ ఫసలీవరకు ప్రభుత్వం చేశేరు. ౧౧౬౯ ఫసలీలో సీతన్నగారి కుమారులు జంగన్న మాణిక్య రాయలంగారు చాల ధర్మవంతులై రాజ్యము పరిపాలించుచు. శ్రీసోమే శ్వరస్వామివారి ఆలయం పునః నిర్మించి కుంంఒంకు భూమి దానంచేసిరి. మరియువీరు చేయించిన దానముల వివరం. అయితం వేదావధానులు, రాయప్రోలు సూరంబొట్లు. వట్టెం రామలింగ దీక్షితులు, పోతుకుచ్చి పాపంబొట్లు, నేతి తెలగావధానులు. బూరుగుల నిమ్మంబొట్లుగార్లకు ఒకొ క్కరికి కుం ౮౨ చొ॥ దానంచేసిరి వీరు ౧౧౬౯ నుంచి ౧౨దేం ఫసలీ వరకు. ౩౩ సం॥ ప్రభుత్వంచేసిరి. ౧౨ంం లో వీరికుమారులు భావన్న గారు రాజ్యమునకువచ్చిరి. వీరు కూడతండ్రివలె దానములుచేయుచూ రాజ్యంపరిపాలించి ౧౨౧౩ ఫసలీవరకు రాజ్యంచేసిరి. ఆర్థికదుస్థితివల్ల ౨౭ గ్రామాదులు వాసిరెడ్డివారికి అమ్మినటవల్ల పొన్నూరు నగై రాలతో కూడ ఈ గ్రామమువారికి పోయినది, కనుక సదరు ౧౨౧౩ నుంచివాసి రెడ్డి వెంకటాద్రినాయుడుగారు పరిపాలించిరి. ఈ గ్రామమొకట్టు ౩౬కు చ్చళ్ళలోవనంతోటలు ౬టికు వల్లన్నగారుకు ంఒం యెల్లేపెద్ది సుబ్బన్న ౧౨ం ప్రబల పేరుభొట్లు ంఒం జాస్తిభావన్న ంఒం చదలవాడ పట్టాభి రాముడు యీ చదలవాడ రామన్నచేరిఒక ంఒం గ్రామం కవార ంఒం మాలపల్లి ంఒం చెరువ్వాలు 3 టికి. యెల్లేపద్దిసుబ్బన్న చెరువ్వ ంఒం చడలవారమణప్ప చెరువ్వ ంఒం కర్ర తిరుపతి ంఒం - ంఒం జయనిపాడు డొంకలు ంఒం చవుడుభూమి ంఒం యీ యినాములు ంఒం పెరశి రాగిం పోను మిగతాది గుడికట్టు.

(2) వల్లూరు గ్రామం గుడికట్టు కుచ్చెళ్లు ౧౭౦.

ఈ గ్రామం ౧౧౩౫లో రమణయ్య మాణిక్యరాయలంగారు పరిపాలించిరి. ౧౧౬౦ వరకు రమణయ్యగారు వల్లన్నగారు సీతన్నగారు పరిపాలించిన తదువాత నిజాముల్ ములుకు పెద్ద కుమారుడైన నాసర జంగు దీనిని పరాసువారికి యిచ్చినాడు. వారు ౧౧౬౦ నుండి ౧౧౬౮ వరకు ప్రభుత్వం చేసి అపజయులు కాగా సీతన్నమాణిక్యారాయణంగారి అన్న కుమారుడు గోపాలరావు మాణిక్యరాయణింగారు ౧౧౬౮ లో ప్రభుత్వం చేసి సీతన్నగారి కుమారుడైన జంగన్నగారు ౧౧౬౭ ప్రభుత్వానికి వచ్చి ౧౧౭౮ ఫసలీలో మజుకూరి మిరాసదార్లు అయిన వల్లూరి వేంకటాచలం ప్రర్వతాలు. శంకరప్ప, విస్సంరాజు, పునరుద్ధరించిన గణపేశ్వరస్వామి వీరభద్రస్వామివార్ల ఆలయములు శ్రీ పూర్వమున్న చెన్న కేశ్వరస్వామివారి ఆలయము మ్లేచ్ఛులచే విచ్ఛిత్తుచేయబడినది కనుక తన్తానే శ్రీ వేంకటగోపాలస్వామివారిని ప్రతిష్టించి శ్రీ ఆంజనేయ స్వామినికూడ ప్రతిష్టించిరి పై దేవాలయములు శ్రీవారు ఇచ్చినవసతులు.

కు ౧ శ్రీ గణపేశ్వరస్వామి, వీరభద్రస్వామివార్లకు కు ౧ శ్రీ వేణుగోపాలస్వామివార్లకు :

౧౧౭౭ ఫసలీతో కుంఫిణీవారు మృత్తుజానగరుకు ప్రభుత్వానికి వచ్చి ౩ సం॥ పరిపాలించి తిరిగి జమీందార్లు పరం చేసినారు. వీర్లకు మాళ్లు భావయ్య మాణిక్యరావు ౧౨౦౨ లో రాజ్యమునకువచ్చి వీరు పాలించుచుండిరి.

8. కట్టెంపూడి :—

గోపరాజురామన్నగారు ఈ గ్రామానికి తూములింగన్నగారికి యేకభోగముగా మిరాశీ వ్రాసియిచ్చినారు. ఈ తూములింగన్నగారు. గ్రామమునకు దక్షిణభాగమందు కేశవస్వామివారి ఆలయమున్నూ ఉత్తరం శ్రీమల్లికార్జున ఆలయం కట్టించి వీటికి ౦౪౦ మాన్యం ఇప్పించిరి ఇదే ప్రకారం ౧౫౦౦ శకంవరకు జరిగెను తరువాత తురకల పరిపాలనలో ఇది విచ్ఛిత్తు అయినది. అప్పుడు పొన్నూరు సమతులో

నిది. అప్పుడు మాణిక్యరావువారు పాత్రునివారు అలపర్తివార్లు అధికారములోనికి వచ్చినది. తరువాత కొండవీటిసీమ 3 వంతులుగా చేయగా ఈ గ్రామం రమణయ్య మాణిక్యరావు వారికి అప్పచెప్పగా వారు ప్రభుత్వంచేసి ౧౧౩౭ లో సీతన్న మాణిక్యరాయలంగారు ప్రభుత్వానికివచ్చి అచ్చన్నగారికి కు ౦౪౦ మాన్యం ఇప్పించినారు. వీరి అన్న దమ్ములు ఆరుగురు క్రమేణ ప్రభుత్వం చేసి గోపాలమాణిక్యరాయలం గారు ౧౧౬౮ వరకు ప్రభుత్వం చేసిరి. వీరి కుమారులు సీతన్నగారి కుమారులు. జంగన్నగారు ప్రభుత్వానికి వచ్చి ౧౪౦ కుచ్చెళ్ల యీనాములు ఇప్పించిరి, ౧౨౦౧ వరకుప్రభుత్వం చేసిరి. వీరి కుమారులు భావయ్య మాణిక్యరాయలంగారు ౧౨౦౨ లో రాజ్యలకు వచ్చి ౧౧౨౨ ఫసలీ వరకు ప్రభుత్వం చేస్తూవున్నారు. గ్రామంగుడికట్టు కుచ్చెళ్లు౧౭౫

(4) పూండ్ల :— పొన్నూరుతాలూకాలోని రేపల్లెలోని రాజా భావయ్యమాణిక్యరావు సర్కారులోని ౧౨౨౨ ఫసలీ ; ౧౨౦౧ నుంచి గ్రామం గుడికట్టు ౧౨౨ కుచ్చెళ్లు.

(5) ఇనగర్తిపాడు :— పొన్నూరుసంతు రేపల్లె తాలూకా పై మాదిరిగా పరిపాలనలు జరిగెను. ఈగ్రామం విష్ణువర్ధనుడు పరిపాలనలో చెఱుకూరు త్రివిక్రమస్వామివారికి అగ్రహారం యిచ్చినారు గ్రామం గుడికట్టు కుచ్చెళ్లు ౧3.

(6) నుదురుమాడు ఖండ్రిక :— ఈఖండ్రికలో 5 గ్రామాదులున్నవి ఒకప్పుడు ఈ 5 గ్రామాదులలోని రుసుము మాణిక్యరావు వసూలు చేయుచుండిరి.

(7) మంచూరు :— కూచిపూడి సర్కారు ముర్తున్నజాగరు రాచూరు తాలూకే :

ఇక్కడ మాండవ్యమహాముని కొంతకాలం తపస్సుచేసిన చోటు. ఇక్కడ శివలింగం ప్రతిష్టించిరి. దీనికి మాండలేశ్వరస్వామి అని పేరు. దీనికి దక్షిణభాగమందు వేణుగోపాలస్వామివారిని ప్రతిష్టించిరి ఇది అరణ్యము గనుక మునీశ్వరులే ఈ దేవాలయములను పూజించుచుండిరి.

౧౧౩౫. లోకొండసీమ ౧౪ వంట్లు చేసిపంచిపెట్టుటలో ఈ గ్రామం బరభద్ర పాత్రుని అప్పన వంతు వచ్చెను ఈయన ౧౭ం కుచ్చిళ్లు శ్రీస్వామివార్లకు యిచ్చి వుత్సవము యేర్పాటుచేసిరి. ఈయన తదనంతరం ఈయన కుమార్డు పాపన్న రాజ్యపాలన చేయుచుండగా మాణిక్యారావు వారు బలవంతముగా. ఆక్రమించి వొలివేరు యెడ్లపల్లి మండూరు చినగాడెలవట్లు అంగలకుదుసు కొండపాడు వగైరాగ్రామా దులు పాత్రునివారి మనోవర్తిక్రింద వుంచిరి.

౧౭౧౧. లోరాచూరు. తాలూక వేలం వేయబడుటవల్ల ఈ గ్రామం మల్రాజు వెంకటగుండారాయునింగారు కొనిరి గ్రామంగుడి కట్టుకు ౬.౦.

చినగాడెల వద్ద కూచిపూడి తాలూకా రాచూరు సర్కారు ఇదిమండూరుకు వాయవ్యమూల వున్న ఒకదిబ్బ, ఈప్రదేశ మందు మండూరు ప్రజలు చిన్న గాడెలు కట్టుకొని ధాన్యంనిలవ చేసుకొంటూ వచ్చి క్రమేణరయితులు నివసించుట వల్ల చినగాడెలవట్లు గ్రామమయి నది. ఇది బలభద్రపాత్రునివారిది. రాచూరుమాణిక్యరావువారు జయించి బలభద్రపాత్రుని వారికి మనోవర్తిక్రింద వుంచిన శ్రీ. గ్రామాదులలో యిది ఒకటి. మాణిక్యారావుజంగన్నరావు తిరుపతి రాయనింగార్లు ఆయన అన్నదమ్ములు భాగం పంచుకొనుటలో ఇది తిరుపతి రాయణింగారి వంతువచ్చినది. తిరుపతి రాయణింగారికి సంతానం లేకపోవుటచేత జంగన్నగారి కుమారుడైన భావన్నారాయణంగారు ౧౭౦౪ ఫసలో ప్రభుత్వమునకువచ్చి ౧౭౧౧ లో రాచూరు తాలుకా కుంఫిణీవారిచేత వేలంవేయనా ఈ గ్రామం రాజామల్రాజు వెంకట గుండారాయణింగారి పరిపాలన లోనికి పోయినది. గ్రామంగుడికట్టు ౨శ్రీ. కుచ్చెళ్లు.

జ్ఞానంచుండూడు:—ఇదిగుంటూరు వండురు తాలూకా:౧౧౭౨ ఫసవీలో మూడు వంతులుగా భాగించి నప్పుడు ఇది రేపల్లేతాలూకాలో చేర్చబడిరమణయ్య మాణిక్యరావు గారి పరంచేయబడగా క్రమముగా మల్లన్న సీతన్న గోపన్న జంగన్నగార్లు ౧౧౪౨ ఫసలీవరకు ప్రభుత్వం

చేసిన తరువాత అన్నదమ్ములైన జంగన్న తిరుపతిరాయనంగార్లు భాగం పంచుకొనుటలో | తిరుపతిరాయనంగారి వంతువచ్చుటవల్ల రాచూరు తాలూకాలోచేరినది. వీరికుమారులైన అప్పారాయనంగారు సీతన్నగార్లు ౧౭౦౮ వరకుపాలించి నిస్సంతువల్ల జంగన్నగారి కుమారులైన భావన్న గారు 3 సం॥ పరిపాలించిన తరువాత ౧౭౧౧ వేలంలో మల్రాజు వారికి పోయెను గుడి కట్టుకుచ్చుల్లు ౮౦

(10) పొత్తూరు సంతుగుంటూరు సర్కారు రాచూరుతాలూకా:- ఉత్తరం సోమేశ్వరస్వామి తూర్పు వేణుగోపాల స్వాములను ప్రతిష్టించిరి. ౧౧౮౨ లో పంచుకొనుటలో తిరుపతి రాయన్నాగారివంతులో వచ్చి రాచూరులో చేరినది. గుడి కట్టు 2½ మిగతా విషయములు పై దానిమాదిరి.—

(11) గారపాడుసంతు గుంటూరుసర్కారు రాచూరు తాలుకా:- ఇది అగ్రహారంగాసాలు 1కి ½వరహాలు ఇచ్చులాగున రమణయ్య మాణిక్యారావువారు ఏర్పాటుచేసి తిరుమల కృష్ణసోమయాజులం గారికి యిచ్చిరి ౧౧౮౨ లో కృష్ణసోమయాజులంగారు ఈ గ్రామం తూర్పున గంగాధర స్వామిని ప్రతిష్టించి కుం౧ం మాన్యంను దక్షిణభాగమందు శ్రీఆంజనేయ స్వామిని ప్రతిష్టించి కుం౧ం యిచ్చిరి మిగతది పై దానిమాదిరి. గ్రామం గుడికట్టి ౮3 పగ్గానికి ౧ కి ౬౮ కుంటలు ప్రాప్తి అయిన కుచ్చుల్లు ౨½

(12) సుద్దపల్లి:— సంతుగుంటూరు సర్కార్ రాచూరుతాలూకా గ్రామాన ఐదు పశ్చిమమున కాశీ విశ్వేశ్వరస్వామిని. మధ్యను వేణు గోపాలస్వామిని దంటు దేవరాయి దీక్షుతులు ప్రతిష్టించి కుదానంచేసి అగ్రహార మనుభవించుచుండిరి. ఇదిపై వారికి కృష్ణదేవరాయలచేత యివ్వబడిన అగ్రహారం: మిగతాకథ పై దానిమాదిరి గుడికట్టు. కు॥2½

కొండవీటికై ఫీయతులో మాణిక్యారావు వారికి ప్రసక్తమయిన గ్రంథభాగమిది:—ఉదయగిరి, అద్దంకి, వినుకొండ, బెల్లకొండ, నాగార్జున కొండ, తంగేడుకేతవరం మొదలైన దుర్గములు జయించి కొండవీడు వచ్చి అప్పుడు పరిపాలించుచున్న ప్రతాపరుద్ర గజపతి కుమారుడు

వీరభద్రగజపతిని జయించి అతనికి అభయమిచ్చెను...సింహాచలము వరకు సాధించెను, కటకం పర్యంతం జయించి గజపతివారి కుమార్తెను బలాత్కారముగా వివాహము చేసుకొనెను. సింహాచలం అవతలి దేశములు గజపతివారికి వదలి కొండవీటికి సాళ్వతిమ్మరుసు మేనల్లుడు నాదెళ్ల గోపమంత్రికి పట్టంగట్టెను. నాదెళ్ల గోపమంత్రిగారు దేవాలయము కట్టించి పరిపాలించుచుండెను. రాయల భార్య కంభంలో ఉండిపోయి తన స్వంతద్రవ్యముతో కంభం చెరువు త్రవ్వించెను. దేవాలయముకట్టించినది. ౧౫౫౫ వరకు కృష్ణరాయలు రాజ్యంచేసెను. తరువాత అచ్యుతరాయలు ౧౫౫౬ నుంచి ౧౫౬౭ వరకు ౮ సంవత్సరములు పరిపాలించెను. ఇతనికి ప్రధానియైన రామయభాస్కరునికి అధికారమిచ్చి కొండవీటికి పంపగా పూర్వము రెడ్డిరాజులు కట్టించిన సౌధములు గుళ్లు పడిపోవుటవల్ల ఆ రాళ్లుతెప్పించి యీ దుర్గానికి పశ్చిమ భాగమందు మావులకోట గట్టించి పట్నంనిర్మించి గోపీనాథస్వామివారిని ప్రతిష్టించెను. ఇక్కడ ఒక బావిత్రవ్వించి తిరుగుబాటుచేసిన పాలెగాండ్లను నమ్మకముమీద పిలిపించి స్వామివారికి ప్రదక్షిణం చేయవలసినదని చెప్పి అదివరకు పూర్వమే తగిన ఏర్పాటు చేయబడిన ఆబావిలోవారిని కూలద్రోసి చంపెనని ప్రతీతి. ఈ పట్టణమునకు కొండవీటి గోపీనాథపురమని నామాంకితము చేసిరి. ఈ పురం దగ్గరగా వెన్నముద్ద కృష్ణుడు మూలస్థానేశ్వరుడు. అంగడివీరభద్రుడు మొదలయిన దేవస్థానములు నిర్మించెను. ఈయన సహోదరి చిన్నమాంబ ఈ పట్టణానికి మూడుఘుడియల దూరాన రామచంద్రపురమనే అగ్రహారము కట్టించి పర్వతేశ్వరుడను ప్రతిష్టించి, గోపీనాథ అనే చెరువు త్రవ్వించి సాంతలూరు అనే అగ్రహారమును ధారాగ్రహితముచేసెను. ఇతను మొగలాయి పౌజును జయించి రాజ్యమునిర్విఘ్నముగా పరిపాలించెను. విజయనగరమందు సదాశివదేవమహారాయలు పరిపాలనము చేయుచుండి అత్రేయగోత్రులైన విఠలయ్య దేవసహారాజుగారిని ఈ దేశానికి పట్టం కట్టిరి. ఇతను కొండసింగయ్య అను దేవాలయమును ఈ దేవాలయమునకు ఉత్తరాన కొండపల్లి చెరువు పడమర వకతోట నిర్మించెను. ఇతను

౧౪౪౩ మొనలు ౧౪౭౦ వరకు ౨౭ సం॥లు పాలించెను. విజయ నగరంలో అప్పుడు పరిపాలించుచున్న రామరాజయ్య దేవమహారాయలను ౧౪౬౭లో తురకలు చంపి రాజ్యము స్వాధీనము చేసుకొని మల్కి రాయపాదుషావారు పరిపాలించుచూ ముర్త్యజ అనే తురకను ఈ దేశానికి పరిపాలనకు పంపిరి. అతను దేవాలయములు పడగొట్టి గోఫీ నాధ పురమునకు ముర్తుజానగరమని పేరిడి రాజ్యము చేయుచుండగా శ్రీ వీరప్రతాపతిరుమల దేవరాయలు కృష్ణయావలనున్న మొగలులను జయించి సామ్రాజ్యానికి వచ్చి ఆనెగొంది తిరుమల దేవరాయల పుత్రు లయిన శ్రీరంగరాజయ్యకు ఈ దేశానికి ప్రభుత్వం కట్టిరి. ఆయనే కృష్ణాతీరమందున్న మూరంపూడి అనే గ్రామమును గంగాధర రామేశ్వర స్వామివారికి దానంచేసిరి. ఇది ౧౪౭౪లో జరిగెను. అజరత్ విభురా పాదుషాహావారు కృష్ణా ఆవలిభాగం ప్రభుత్వం చేస్తూయుండిరి. కర్ణా టకపాదుషాహా శ్రీరంగరాయలను జయించి కృష్ణ దక్షిణదేశమందున్న వినుకొండ మొదలైన సాధించవలెనని రాయరావు అనే బ్రాహ్మడికి సేన ఇచ్చి పంపగా ఆయన వినుకొండ, బెల్లంకొండ, నాగార్జునకొండ, మాచెర్లసీమ జయించి వెలమవారు పరిపాలించుచున్న నేలకోట కొబ్బెర్ల తోట జయించి అద్దంకి, అమ్మనబ్రోలు, కందుకూరు, పొదిల, దరశి కంభం, కాకర్ల, తూపాడు, తంగేడు, గురజాల, కేతవరం, కోడెపూడి మొదలైన నేలకోటలను జయించి కొండవీటిని ముట్టడించగా రాయల వారి ముతాలీమతులై ? ముతాధిపతులైన ? వెలుగోటి తిమ్మన్నలోబడి రాయరావుకి అధీనుడైనాడు. ౧౫౧౦లో స్వాధీనపరచుకొని ౧౫౦౪వరకు పరిపాలించి గోల్కొండకువెళ్లెను. గోల్కొండలో ఉన్న అజరత్ గారు ఇక్కడ మన పూర్వీకుడు ముర్త్యజాచే గట్టపడిన పట్టణము బాగుగా కట్టించెను, వినుకొండ, బెల్లంకొండ మొదలయిన దుర్గముల వ్యవహార ములుగూడ ఇక్కడ జరుగునట్లు యేర్పాటు చేసి దీనికి ముర్తుజానగరు సర్కారని పేరిడి కొండవీటి సీమనంతయు ౧౪ సముతులుచేసినారు పాలడ్లు, పులివట్లు, ప్రతిపాడు, సంతరావూరు, నూత్తక్కి, చీరాల, పాణం, మంగళగిరి, మునిగోరు, నాడెళ్లు, రావిపూడి కూచిపూడి, గుంటూరు, తాడికొండ ఈ విధముగ ౪౪ గ్రామాదులను ౧౪ సముతులు చేసిరి.

కొండవీటి జిల్లాలో హుజూరు నాయకుడు ఖిల్లాదారు హోదాలో యున్న మాణ్యిక్యారావు స్వదేశిముఖి అనిన్నీ, మానూరువారికి మజుం దారనిన్నీ, పాత్రునివారికి దేశపాండ్యగిరిన్నీ సదరు సమతులను స్వాధీన పరచి నాడెళ్ల సమతుకు కమ్మవారిని నియమించి వారి పరంగా మాముల్లి యతు జరిగేటట్లుగా నిర్ణయించినాడు. తరువాత మహామదుపాదుషాహి రాయలంగాడు గోలొ్కండను రాజ్యంచేయుచు బందిపోట్లను అడచుటకై అమీనుముల్కును కొండవీటికి బంపగా అతను బందిపోటును అణచి గఱిగళలో ముల్లగూరి అగ్రహారమును పాడుచేసి తన పేర మల్కాచెర్వు, మల్కామాహాలు, మల్కాబావి కట్టించి ముల్లగూరిని యాబలూరి గ్రామంలో కల్పి అమీనుబాదా అను పేరుపెట్టి దుర్గం కట్టించిరి. ఒక బురుజు పేరు మల్కాబురుజని పేరుపెట్టి హిందువుల కట్టడముల పాడొనరించి గఱిగి నుంచి గఱిం వరకు 2 సం॥ పరిపాలించెను. కాలమందు సిగిలిన్ ఖాను ఈ పురమువచ్చి మహామ్మదు కుదుబ్ షావారి ఈ పురమునకు దక్షిణమున పేట, పురము కట్టించెను. తరువాత అబ్దుల్లా సుల్తాను, అబ్దుల్లాహుస్సేను, తానీషా అలంగీరు, పాదుషాలు రాజ్యము చేసిరి, వారి దినములలో అధికారము చేసిన హమీళ్ళుచితాపఖానుడు గఱిం నుంచి గఱిళ వరకు, గఱిళ నుంచి ఒక సం॥ అబినిసిది చిపులు ఖానుడు గఱిళ నుంచి గఱిం వరకు అప్పరస ఖానుడు ప్రభుశ్వం చేసిరి. వీరి తర్వాత యఖ్లాస్ఖానుడు గుంటుపల్లి ముత్తు రాజయ్యలు పరిపాలించి. తరువాత గఱిక్ళలో యఖ్లాస్ఖానుడు అమీలు అయి పూర్వము రెడ్లరాజులు చిన్నకొండమీద కట్టించిన విఘ్నేశ్వరాలయమును పడగొట్టించి ఈ దేవాలయానికి దక్షిణంగా కొంచెం నైరృతి మూలగా యఖ్లాస్ఖాను పేట కట్టించి, ఆవూరు గణేశ పేట అనికూడ పిలుస్తూ వచ్చిరి. పిమ్మట కుటిఖానుడు అమీను పదవికి వచ్చి గఱిక్ళ నుంచి గఱిక్క వరకు మూడు సం॥ పరిపాలించెను. తరువాత జూపల్లె రంగారావుగారి కుమారుడు రంగపతిరావు రాజ్యమునకు వచ్చి ఈ పట్నానికి నైరృతిమూలగా నాడెండ్లకుపోయే మార్గంలో ఈ ఊరి పొలం కొంత తీసికొని అందులో దేవాలయం కట్టించి ఈ పట్టణం

లోనున్న శ్రీరంగనాయకస్వామి వారిని జయవిజయలతో కూడ తెచ్చి ప్రతిష్టించి అక్కడ రంగపతి పేట కట్టించి సోల్లస మేతు శ్రీరంగనగర మని చుట్టు పొలి మేరి స్తంభములు వేయించి పై దుర్గానికి వాయవ్య మూలను మిరియాలచుట్టు? మీదను బురుజుకట్టించి మిరియాలబురుజు అని పేరుపెట్టించి ౧౫౩౮ నుండి ౧౫౬౦ వరకు మూడు సం॥ ప్రభుత్వం చేసెను. తానీశా, అలంగీరు వారి పరియంతం దుర్గములలో కిల్లేదార్లను ఉంచి హవేలీ గ్రామాలు వారి క్రింద ఉంచడమున్నూ, మిగతా సమ తులు అమిూళ్లు పరంగా ఉంచుతూ ౧౧౭౧ ఫసలీవరకు జరగినది, ౧౧౭౭ ఫసలీలో నవాబు ముచరాజ ఖాను.....మృత్తుజానగరు మూడు.....విభాగించెను. అప్పుడు ఈ జిల్లాక్రింద ౧౯ గ్రామాలు ఉంచి జమిూందార్లకు సావరాలు ముడుతూ ఉండేటట్లుగా ఏర్పాటు చేసెను. తర్వాత ఆషబ్ షా నవాబు నిజాముల్ముల్క్ బహద్దరుగారు సుభా అధ్యక్షులై జాజావాదుల్లా మొలతరము ఖానుడు బాలకృష్ణ మొదలయినవారికి అమిూలు యిచ్చిరి. వారు వచ్చి అల్లకల్లోలముగా రాజ్యమును సరిచేసి దేశముఖి దేశపాండ్యలవల్ల సుంకములు తీసి కొంటు వచ్చినారు. తరువాత సాహెబు జావాగారు పరిపాలంచిరి. తరు వాత వీరి కుమారులు నజర్ జంగ్ ప్రభుత్వం వహించి ౧౧౬౦ ఫసలీలో పరాసువారి పరంచేసెను. తరువాత బసాలద్ జంగ్ దివాను అయిన రాజాబలవంతు ఇంద్రజిత్తు బహద్దరుగారికి ఖిల్లాదారుపని ఇచ్చి పంపగా వారువచ్చి నల్గురు జమిూందార్ల వ్యవహారం తానే చేసికొంటూ ఉండగా ముశ్చఫీలు ముశ్నాభాముశే లాలి మొదలయిన పరాసువారు పెల్లూరి రామయ్యగారిని మంత్రిగా యేర్చరచి వ్యవహరించిరి. ఆరవీటి నుండి తద్దిఖానుడు మేస్తరుది వీలువచ్చి జమిందార్ల పరంగా వ్యవహరించిరి, ఇంతలో టిప్పుసుల్తాను తరపున గండికోటనుంచి మీరు సాహెబు గారు 6000 గుఱ్ఱాలతోవచ్చి దోపిడి జరిపెను. తరువాత గోలకొండ నుంచి పంపబడ్డ సాహెబు వచ్చి జమిందార్ల నేర్పాటు చేసి గుంటూరు సుబాచేసి ఏడు సంవత్సరములు పరిపాలించిరి. ౧౧౭౭ ఫసలీలో...వారు వచ్చి ౧౧౭౭ వరకు 3 సం॥ పరిపాలించిరి. ౧౨౦౦ ఫసలీలో ఈ

తాలూకా జమీందార్లు పరంచేసిరి అప్పుడు యీ ఓంటుకు మానూరి నరసన్నకు ఒప్పగింపబడెను. ఆయన ౧౭౧౯ వరకు ౨౦ సం॥ పాలించి వీరి తమ్ముని కుమారులు వెంకటకృష్ణునింగారు ౧౭౨౧వరకు పాలించెను.

(1) భీష్మకునినగరం కుండిననగరంపట్టున పోలయవేమారెడ్డి మరల పట్టణంకట్టించెను (2) దీనికి ఉత్తరం పుట్టకోట కట్టించిరి. (3) ఈగ్రామానికిఉత్తరదార్వాజాకు పశ్చిమంగా శివాలయంపడిపోయినది. (4) ఈ దేవాలయానికి తూర్పు లంకెల బావి ఉన్నది. (5) ఈ బావికి తూర్పున కైలాసరాయని కొండఉన్నది. ౧౦౮ దేవాలయాలను రెడ్లు పూజించేవి మ్లేచ్ఛులు పాడుచేసిరి (6) ఈ స్థలానికిఉత్తరం బార్లఆవీడు దేవాలయం దానికిక్రిందుగా బ్రహ్మగుండం కోనేరు ఉన్నది. (7) పట్నానికి ఆగ్నేయముగా వేంకటేశ్వరస్వామి - యీస్వామికి తూర్పు పుష్కరిణిఉన్నది. (8) ఈ స్వామికి ఆగ్నేయంగా కన్యకలబావి (9) ఈ పట్నానికి దక్షిణంగా గోపినాథస్వామి దేవాలయం - ఈ ఆలయానికి పశ్చిమంగా రంగనాథస్వామి వారిని గజపతివారు ప్రతిష్టించిరి. (11) నాగయయ్య దక్షిణముగాకోనేరు ఉన్నది. (12) ఈ కోనేరుకు దక్షిణంగా మాణిక్యారావు వారి కోనేరుకలదు, పూర్వం కర్ణాటక ప్రభుత్వంలో యీవెలుమవారు గోపీనాథపట్నం తురకలదని యిక్కడ రాజగృహములు కట్టించుకొని నివసించుతూ ఈ కోనేరు త్రవ్వించిరి. (13) ఈ కోనేటికి తూర్పుగా మాణిక్యారావు గుండాలని రెండుదద్దణాలున్నవి. పూర్వము యుద్ధాలలో మగవారు చనిపోతే స్త్రీలు సహగమనం చేసినారు యీగుండాలలో అని ప్రసిద్ధి. (14) ఈ గుండాలకు దక్షిణంగా రెడ్లు కట్టించిన పెద్దకోనేరు ఉన్నది. (15) ఈ కోనేటికి పశ్చిమమున గృహరాజు మేడదిబ్బ ఉన్నది. రెడ్లప్రభుత్వంలో కోమటి వేమారెడ్డిగారు శ్రీనాథుని ప్రభావంవల్ల నవులూరిపోతరాజు దేవాలయం వద్దనున్న యేడుతాళ్లపొడుగు యేడుమోకులుతిరిగే లావును గల తుమ్మచెట్టును తెప్పించి ఒంటిస్తంభము మేడ కట్టించి ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారికి సింహాసనముగ ప్రతిష్టించిరి. ఈ మేడ శిఖరానను బొల్లిమోర వేంకటేశ్వరస్వామివారి దేవాలయమునకు మకర తోరణం కట్టించిరి, ఇక్కడకు వెంకటేశ్వరస్వామివారి కొండ

తూర్పుగాఉండును. (16) ఈ కొండకుదగ్గిర జద్దిగాలబావి దీనికి దగ్గరగా రెడ్డివారి చెరువుగలదు. (17) పెదదాసరాయ, చినదాసరాయ తోటలున్నవి. (18) ఈ గ్రామానికి దక్షిణంగా స్వయంభువు అయిన కొండ శింగరయ్య అనే నృసింహస్వామి బిలంలో ఉన్నాడు. (19) ఈ స్థలానికి ఉత్తరం తిరుమల లక్ష్మీనృసింహ ఆలయమున్నది. (20) గ్రామమున పశ్చిమం శ్రీరామేశ్వరస్వామివారి దేవాలయంఉన్నది, (21) దీనికి దగ్గర రుక్మిణీ సత్యభామా సమేత గోపాలస్వామి దేవాలయం (22) దీనికి పశ్చిమంగా సీతాపతి అనేచెరువున్నది. (23) ఈగ్రామానికి ఉత్తరం వీరభద్రస్వామివారు, (24) దీనికి ఉత్తరంగా రెడ్లుకట్టించిన దేవస్థానములున్నవి. పెద్ద దర్వాజా ఉన్నది. (25) దీనికి ఉత్తరం పత్తేఖాను మశీదు ఉన్నది. (26) దీనికి ఉత్తరం ... అనే అత్తారు మశీదు ఉన్నది. (27) దీనికి ఉత్తరం పాడుబడ్డ మశీదు, (28) ఈ గ్రామానికిపశ్చిమం పేట మహమ్మదాపురం. (29) దీనికి దక్షిణం నల్లమశీదు. (30) దీనికి పడమట గుమ్మల్ మశీదు. (31) దక్షిణ జామత్ కానా మశీదు. (32) చిన్నమశీదు (33) దక్షిణమున రెండుదర్వాజా లున్నవి. (34) దీనికిదక్షిణం కొండవీటి గోపీనాథస్వామి పట్టణం అనే మధ్యార్జానగరు. దీనికి ఉత్తరపుపైపు కొండపల్లి దర్వాజా ఉన్నది. (35) దీనికి దక్షిణ గోపీనాథపట్నంలో నాదొడ్లదర్వాజాలు, (36) కుదుబ్ పాపేట. శ్రీవెన్నముద్ద కృష్ణస్వామి దేవాలయముగలదు. (37) కమాల్‌దీక్ వారి మశీదు ఉన్నది.

— గ్రంథార్థము —

ఈ గ్రంథమునఁ బ్రథానముగా ధనుర్నిర్మాణము మొదలొకని శరప్రయోగాంతముగాఁ గలధనుశ్శాస్త్ర విషయయములు, అనుభవ రూఢకములు ససిగా వివరింపఁబడినవి. కాని యీగ్రంథమునకంకెఁ దునిరాజాగారు ప్రకటించిన ధనుశ్శాస్త్రము విపులమయినది. విషయ విశేషములు గలది. సంస్కృతధను శ్శాస్త్రగ్రంథము లన్నింటను విషయ సామ్య మున్నది. వాని ననుసరించియే యీరెండు తెల్గుగ్రంథములు వెలసినవి. కాని యీయిర్వురుగూడ సంస్కృతమూల గ్రంథముల

బేరొక్కనరైరి. ఈ యిప్పుర గురువులును సంస్కృతమునన్న యా యాశాస్త్రగ్రంథముల నెఱుంగక తత్తద్విషయ విశేషములనే గురుసాం ప్రదాయానుసారమున నేర్చుకొని వానిని వారి వారి వ్యవహార భాషలలో వ్రాసికొనియుందురు. ఈగ్రంథమున కృష్ణమాచార్యుఁడు ''ఈలక్షణాలను కందాళ వెంకటాచార్యులుగారు చెప్పిన పద్యాలు''అని కొన్ని పద్యాలు చేర్చిరి. అతడు కృష్ణమాచార్యునికంటెఁ దర్వాతివాడు.

నేను కృతిపేరకుని వంశము వారగు రాచూరి జమీందారుగారికి జాబులువ్రాసి ముద్రణోపక్రమము తర్వాత నొకవ్రాత ప్రతిని వారివల్ల బడసితిని, కాళహస్తి వ్రాత గ్రంథములలో నొకప్రతీ తిరుపతి దేవస్థాన పుస్తకశాలకు లభించినది. ఈరెంటి సహాయము లేకున్నచో నేతద్గ్రంథ ముద్రణ మీతీరుననేని నెఱవేఱక పోయెడిదే.

రాచూరు జమీందారు గారగు శ్రీ కృష్ణానేని హయగ్రీవరావు గారు వారివ్రాత ప్రతినొసగియు, తమవంశ చరిత్రాది సాధనములను తమయుద్యోగి శ్రీ కోపల్లె రామకృష్ణరావుగారి ద్వారమున పంపియు, శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు తమదగ్గరనున్న ధనుశ్శాస్త్ర గ్రంథ ముల నీపీఠికా రచనకాలమున నొసగియు, ప్రతిదినము ఉదయము వచ్చిన ప్రూఫులను నాఁడే వానిని మద్రాసు పంపుటలో నాకు చిరంజీవి పంగనామముల బాలకృష్ణమూర్తి బి. ఓ. యల్ (ఆనర్స్) నా సహా ద్యోగ్యగి చాలదోడ్పడియు, విద్యాజన్మ వంశములందు సంతానమగు చిరంజీవులు శ్రీనివాస, సచ్చిదానందులు; సుందరమూర్త్యా నంద మూర్తులు నన్ననువర్తించి యుపకరించిరి.

విరోధి
మాఘపూర్ణిమ

వేటూరి ప్రభాకరశాస్త్రి.

విషయానుక్రమణిక.

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతాధ్యానము	1
సుకవిస్తుతి	2
కుకవినింద	3
కృతికథాకల్పక వంశావతార వర్ణనము	3
స్వప్న వృత్తాంతోపన్యాసము	15
కృతిపతి గుణకీర్తనము	22
కథారంభము	24
ద్రోణార్జున సమాగమము	27
ద్రోణుండర్జునునకుధనుర్విద్యా రహస్యంబుపదేశింపదొరకొనుట	28
విద్యా ప్రభావ సూచనము	29
గురు సంకీర్తనము	31
శిష్య వరణము	32
సఖండాఖండకోదండద్వయనామోద్దేశము	36
ధనుర్నిర్మాణ పరిమాణ ప్రముఖ విశేష వినిభాగము	36
మార్గణ పరిగణన ప్రణయనము	39
శరవిధాన మానప్రశంసనము	43
పక్షపరిమాణ ప్రశంసాదికము	54
పుంఖోప్య సంఖ్యానము	56

ద్వితీయాశ్వాసము

తూణీరలక్షణాదికము	60
మేఖలాబంధ లక్షణము	62

మూర్వీ నిర్మాణ కథనము 63

అంగుళి త్రాణప్రకీర్తనము 65

జ్యారోపణ ప్రకారము 68

ధనూర్ధ్వాధర భాగవినిభాగము 73

ముష్టిప్రకరణము 73

స్థానోప సంఖ్యానము 76

శరగ్రహణోపాయ ప్రతిపాదనము

సంధాన క్రమవివరణము 89

ఆకర్ణ హస్తప్రస్తావము 90

బాణహస్త క్షేత్రనిరూపణము 91

దృష్టి లక్షణాక్షణము

ధనురాకర్ణ కౌశలోపన్యాసము 94

పుంఖోద్వేజన విభజనము 98

చాపముష్టి ప్రేరణ వివరణము 99

శరమోచన ప్రకార ప్రవచనము 99

చాపోత్సరణ లక్షణవినిభాగము 99

శరాభ్యాసోచిత మాసోపన్యాసము 101

శరవ్యాపారయోగ్యతిథి వారతారకాయోగకరణ విస్తరప్రస్తావము 103

ఖురళికా రంగప్రసంగము 104

రంగప్రవేశలక్షణ నిర్దేశము 190

ధనుశ్శరపూజాయోజనము 112

గురుప్రమాణస్థేమము 116

శరశారాసనగ్రహణ పౌర్వా పర్యలోచనము 117

తృతీయాశ్వాసము

స్థానప్రతిష్ఠానములు 120

లక్ష్య శుద్ధిలాభము 124

లక్ష్యనేదికా విధానము	
నారాచమోచన ప్రకారము	128
చిత్రలక్ష్యభేద నోపాయము	131
శబ్దలక్ష్యశరాభ్యాసము	136
దూరనికట స్థలలక్ష్యభేదన	137
దృష్టిముష్టినియమనలక్షణము	
రథారోహణ శరాభ్యాసవిశేషము	138
గజారోపణ శరప్రయోగా వినిభాగము	143
హయారోహణ శరమోక్షణము	144
చిత్రయుద్ధ ప్రకారము దండకము	148
దూరపాతి శరాభ్యాస విస్తారము	150
నభోవిభజనము	151
శరప్రయోగ సమయాసమయ నిరూపణము	155
శరగమనగుణదోష వినిభాగము	157
నలువది కౌశలములు	159
దివ్యాస్త్రమంత్ర తంత్ర ప్రయోగోపసంహారము	169

ధనుర్విద్యావిలాసము

కృత్యవతరణిక.

శా. శ్రీవాణీగిరిజావిలాసనిధియై చెల్వొందు సీతామహా
దేవిం దక్షిణభాగమం దనుజు నర్థిన్ వామభాగంబునన్
శీవిం గైకొని చాపరోపధరుఁడై శేవన్ బిసాళించుల
క్ష్మీవంతు న్గుణవంతు నీవనిపురశ్రీరాఘవుం గొల్చెదన్. 1

సీ. ఏబాలికామణి హేలావతారంబు
మిథిలాధిపతి మేలు మేలుకొల్పు
నేభామపరిణయ శ్రీభాగధేయంబు
శివధనుర్దళన ముంకువ ఘటించు
నేమహాదేవీలలామంబు కరుణతో
నింద్రాది దివిజుల యిడుము లుడుపు
నేనధూత్తంసంబు హితలీల రాముల
వామాంకపీఠంబు వదలకుండు

తే. నే పరమసాధ్వి గుణము లీరేడు జగము
లందుఁ గులపాలికలకు నానందకరము
లట్టి సీతావధూటి నెయ్యంబు మీఱ
ప్రథనజయ మిచ్చు తిరుపతిరాయమణికి. 2

ఉ. కోసలరాజనందనునకుం బరిచారకుఁడై నివాసశ
య్యాసనపాదుకాంశుకసితాతపవారణ కల్పనావిధిన్
భాసిలి శేషభావ మనుబంధముగాఁ దగు లక్ష్మణుండు ధా
త్రీ సురపోషకుం దిరుపతిక్షితిపాలునిఁ బ్రోచుఁగావుతన్. 3

మ. వనధిం దాఁటి నిశాటఝాటకుటిల వ్యాపార ఘోరంబుగాఁ
జని సీతారమణిం గనుంగొనుచు నశ్రప్రాణవిధ్వంసనం
బును లంకాదహనంబుఁ జేసి రఘురాముం దేర్చి విశ్రాంతుఁడౌ
దినరాట్తేజు మరుత్తనూజుఁ దలఁతున్ ధీయుక్తికిన్ భక్తితోన్. 4

శా. శ్రీరాజిల్ల నిరంతరాయమునకై సేవింతు భావంబునన్
వైరిష్ణ్మాధరశంబులన్ భువన దీవ్యత్కీర్తికాదంబులన్
బారావార విడంబులన్ మునిమనఃపంకేజ రోలంబులన్
సారాచార కళావలంబులను విష్వక్సేన హేరంబులన్ 5

సీ. నక్రంబు కరినొంచు వక్రంబు వారించు
చక్రంబు పాలించు సరణి నెంతు,
దామోదరుని డెంద మా మోదమునఁ జెందఁ
గామోదకి నమందగతి భజింతు,
పరిచంచలాస్యమై పరికించ ధన్యమా
హరి పాంచజన్యంబు నభినుతింతు,
నానందభవభాసితా నందమునఁ జేసి
యానందకాఖ్యాసి నాశ్రయింతు,

తే. సుగుణకలనంబు మార్గణ సుగమవృత్తి
నక్రమభావంబు దనకు విన్నాణ మొసగ
నవని నవఖండ మండితంబై తనర్చు
శౌరి శార్ఙ్గంబు మదిలోన సన్నుతింతు. 6

ఉ. వాణికి హస్తముల్ మొగిచి వారిజగర్భమదిం దలంచి శ
ర్వాణికి నంజలించి వృషవాహు నుతించి మురారిపట్టపు
రాణికి ప్రమొక్కి చక్రధరు రాజితలీల భజించి సత్కవి
శ్రేణికి మోదముం బెనిచి చిత్తమునం బ్రమదం బెలర్పఁగన్. 7

క. భాసుర సూరి గ్రామణి
భూసురముఖపంకరుహనభోమణి వినమ

ద్దాసనిచయచింతామణి
నే సింగర గురుశిఖామణిం గణుతింతున్. 8

ఉ. రామని చెట్టఁబట్టి రహి రాజిలు కావ్యపురంధ్రి కగ్గమై
వేమరు మించనాడుట వివేకము గాదని యేలతోచనో
పామరులార సత్కవుల పాలిశనైశ్చరులార దుష్కవి
గ్రామణులార యిట్లు కొఱగా దనఁగా వినరా నరాధిపుల్. 9

శా. ఛందోలంకృతిభేద భావగుణదోష ప్రౌఢులం దెల్ల ని
స్సందేహ ప్రతిభావిభాసుర మనీషల్ గాంచు ధీరాత్మకుల్
నందింపం దగు నొక్కవేళ నెఱ సూనం గాఁ దగున్ గాక యే
సందుల్ రాని బిగాది పండితుల కెంచంబోలునే కావ్యముల్. 10

తే. కానిపని కాని గవగవఁ గవయఁ గవయఁ
గవులు కవులని కవులాడు కవులు కవులె
ఐన పనికైనఁ గలగలమనక వెనుకఁ
గవులు కవులని లాలించు కవులు కవులు. 11

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును కుకవినికరావమాననంబును సుకవి
సంకీర్తనంబునుం గావించి యెద్దియేనియు నొక్క ప్రబంధంబు ఘటి
యించి రఘుపతిచరణారవిందంబులకు సమర్పణంబు గావింపం దలంచు
నవసరంబున. 12

సీ. పెన్నురంబునఁ బొలమున్నీట నుదయించు
తరుణీలలామంబు దనరు వాఁడు,
అభినవజలధరశ్యామలంబగు మేన
రాణించు కనకాంబరంబు వాఁడు,
బొడ్డుదామరమీఁద భువనముల్ సృజియించు
నలుమొగంబుల ప్రోడ గలుగు వాఁడు,
ఆద్యంతశూన్యుఁడై యఖిలలోకంబుల
నిజదివ్యతేజంబు నెఱపు వాఁడు,

తే. కలశపాథోధి నడుదీవి కమ్రకనక
మణిమయంబైన భవ్యధామమున శేష
ఫణిగణాంగణ శయ్యపై బవ్వళించి
రహిగులుకుచుండు నాది నారాయణుండు. 13

శా. శ్రీ నీలారమణీమణీ కరతల శ్రీగంధ లే పార్వాపై
నానామౌని మనస్సరోజ పరమానందాను సంధాన మా
నా నారాయణునంఘ్రిఁ బుట్టిరి పవిత్రాచారులై విక్రమ
శ్రీ నిండార్మఁగఁ బదనాయకమణుల్ శ్రీగంగ సైదోడుగన్. 14

సీ. ధర్మానుకూల వర్తనమున సుగుణులై
వంశాను చరితంబు వదల రెందు,
సరసభాషారూఢిఁ జతురాననాథ్యులై
సత్యానుగతి వీడఁజాల రెందు,
తలఁకని ఘనతచే ధారాళవృత్తులై
శరణ మందిన వారి సడల రెందు,
పద్మనాయకలీలఁ బద్మానుకూలుర్వై
కువలయక్షోభంబు గూర్చ రెందు,

తే. నరయ గంగాసహోదరు లగుచు భూరి
జీవనమునకు నొడ్లను జెనక రెందు
శ్రీమహావిష్ణు చరణరాజీవ యుగళి
నవతరించిన పద్మనాయకులు ధరణి. 15

శా. అందుం డెబ్బదియైదు గోత్రములుగా ననోన్యమ్ బంధులై
చందంబుల్ విభజించి యేకసమయాచారంబునన్ ధీరులై
డెందంబుల్ దళుకొత్త మోదములతో ఢిల్లీశుఁ డౌపాదుశా
హుం దోరున్నతి మెచ్చఁ గొల్చిరి రణోద్యోగంబులం దాప్తులై. 16

ఉ. డెబ్బది యైదు గోత్రముల కీవి నెసంగెడు పద్మనాయకుల్
ప్రబ్బిన కూర్మ నాద్యుఁడగుపాదుషహా హిత మాచరింపుచుం

నిబ్బరపుఁ బ్రభావ సరణిం బురణించి ధరాధినాథులై
జొబ్బిలి వేడుకం దనరుచుం గనుచుందు రభీప్సితార్థముల్. 17

ఉ. పౌరుషశాలియై తనరు పాదుషహా హితమాచరింపుచుఁ
భూరితర ప్రభావమునఁ బొంపెసలారెడు పద్మనాయకుల్
వారికి వారికిం దగిన వైభవముల్ గని పెంపు మీఱఁగాఁ
గూరిమితోడఁ [1]బుణ్యాపలి గోత్రభవుల్ గని రీప్సితార్థముల్. 18

గీ. వారివంశంబు కృష్ణా[2]నివంశ మయ్యె
రఘుకులంబునఁ గోదండరాము లీల
నందుఁ బ్రభవించె నొక్క మహామహుండు
సాహసోత్సాహనిధి బంధుజనహితుండు. 19

శా. ఆధీరాగ్రణి జాగ్రదాగ్రహ కృతాహంకార హుంకార దు
స్సాధాయోధన వీథికాధిక రిపుక్ష్మాభృన్మహాసుచ్ఛటల్
క్రోధోద్యత్కరవాలకాల ఫణిచేఁ గ్రోలింపుచుఁ దుర్జన
ప్రాధాన్యం బెడలించుఁ దాఁ గుతుపశాపాచ్ఛాహితాపాదియై. 20

సీ. తనయాజ్ఞ నౌఁదలఁదాలిచి కోవెల
కొండ యేలిన యట్టి నిండుదనము,
పదిలుఁడై తాఁ బంప [3]మెదకు మ(వ?)లంగర
దుర్గంబు గాచిన దొడ్డతనము,
తనముద్రఁజెల్లించి ధనికుఁడై పెదకొండ
పలి దుర్గమునఁ జేయు ప్రాభవంబు
తనపంపు గని పెంపు దనరారఁగాఁ గొండ
వీటి దుర్గము నేలు విక్రమంబు

భావమున మెచ్చి కుతుపశా తీవి నొసగె
[4]తెలనిశానీ నగారా ప్రదీప్తధవళ

---

1. పుణ్యాపరి.
2. కృష్ణాతి.
3. మెదకువతో లింగ.
4. తెల....గారా.

చామరద్వంద్వమును జగజంపుగొడుగు
పంచఘంటాతలాటంబు భద్రగజము ॥ 21

వ. వెండియు. 22

శా. ఆజానేయము రత్నకుండలయుగం బొంనోళికారత్నముం
బ్రాజాపత్యము ముర్తుజాన్నగర సామ్రాజ్యంపుమన్నెర్కమున్
రాజామానికరా వటంచునభిధానం బిచ్చినం బ్రీతుఁడై
భ్రాజిష్ణుం డగుచున్ దగున్ గుతుపశాపాచ్ఛాసమక్షంబుగన్ ॥ 23

వ. ఇట్లమ్మహీమండలాఖండలుండు కుతుపశానుగ్రహంబున నేనూటయెనుబది నాల్గు [1](వక)వరగ్రామంబులం బ్రసిద్ధంబగు ముర్తుజాన్నగరంబునకుం దావలంబైన రాజ్యంబునకు మన్నెఱికంబును దకుఁంగల సన్మానంబులుం బడసి యప్పాదుశాపనుపున ముర్తుజాన్నగరంబు ప్రవేశించె నమ్మహారాజధాని వసుంధరాభరణంబై ప్రవర్ధిల్లుచుండు. 24

సీ. పసమించుభీష్మకప్రముఖావనీపాల
కులకు వజ్రపుజోడు కొండవీడు,
శత్రురాజాధిరాజవిరాజద్వైశ్వర్య
[2]కుదిరంబు ముకుట్రాడు కొండవీడు,
అఖలయాచకరాజహంస యూథములకు
క్రొందామరలకాడు కొండవీడు
దేవతాయత[3]నమై దీపించు కల్యాణ
కుధరంబుసై నోడు కొండవీడు.

తే. హరిహరవిరించిముఖదేవతావతంస
సంసదభిరామహేమవిశాల సాల
జాగ్రదగ్రమహోద్గ్రహుశ్చటుల పటహా
ఘుమఘుమధ్వానములగూడు కొండవీడు ॥ 25

---

1. వక. 2. కుళకంబు. 3, యతనైక.

గీ. పుట్టకోటగాక పొలుచుపైకోటకు
దండి బురుజులుండు రెండుపదులు
కొమలు రెండు నొక్క కొత్తడం బనఁదగు
నట్టికొత్తడంబు లాఱువేలు. 26

ఉ. ఎక్కడఁ [1]జూచిన న్మదపుటేనుగుగుగున్నలు చెన్నుమీఱు నే
దిక్కునఁజూచినఁ బసిఁడి తేరులబారులు సారుదేరు నే
వక్కమునం గనుంగొనిన వాజులరాజులు రాజిల్ సిరుల్
గ్రక్కెడు కొండవీటినగరంబున నద్భుతమావహిల్లఁగన్ ॥ 27

శా. అందుం దీర్ఘరి పెద్దయై ముకురనీహారామరబ్రహ్మదిన్
కుందోరస్సరరాజరాజ కలశాకూపారహారావళీ
మందారద్రుమగంధసార లవలీమాద్యద్యశశ్శాలి మే
లందున్ మానికరాయభూవిభుఁడు బాహావిక్రమా వక్రుఁడై ॥ 28

సీ. తనకున్నై కుతుపశా దయనిచ్చు విజయాంక
బిరుదముల్ దనయింటఁ బెనుపుసూప
తసపేరు తనసంప్రదాయంబు వారల
కన్వయాంకంబుగా నతిశయిల్ల
తా భక్తిఁ గొలుచు కోదండరామస్వామి
తనవారి కులదైవతంబు గాఁగ,
తన భుజాబలసముత్థానంబుచేఁ గొండ
వీటి దుర్గంబు భావితము గాఁగ,

తే. నమరె ముత్తుజాన్నగర సింహాసనమున
చామరచ్ఛత్ర వేణునిస్సాణ పణవ
ముఖ నిఖల రాజచిహ్నముల్ ప్రమోలఁదనర
ప్రథనజయశాలి మానికరాయమూళి. 29

ఉ. మండితమూర్తియై తనకు మానికరాయినికిం దనూజుఁడై
కొండలరాయభూవిభుఁడు కుండలిరాజశశాంక శంకరా

---

1. జూచిన్మరవు లేనువు.

ఖండలదంతి పాండుర వికాస వికస్వరకీర్తి కీర్తితా
జాండకటాహుఁడై తనరు నాశ్రితకల్పమహీరుహం బనఁ. 30

మ. బలిమిఁ గొండలరాయ భూరమణుఁడుఁ బాహార్గళోదగ్రుఁడై
సులతానబ్దులపాదుశాహునకు మెచ్చుల్ గూర్చుచుం గాంచెఁ బ
చ్చలహూదాగజరాజుగొడ్డు తెలనిశ్శ్వానీనగారాసము
చ్చలదశ్వంబును కాహళంబు సరిదేశాహీతనంబుఁ రహిఁ. 31

చ. అతనికిఁ దిర్మల ప్రభుఁ డుదారయశుం డుదయించెఁ దిర్మల
క్షితిపతి గాంచె నప్ప నృపసింహుని నప్పవిభుండు గాంచె వ
ర్ధితబలుఁ దిర్మల ప్రభునిఁ దిర్మలరాయఁడు గాంచె నప్ప భూ
పతి నతఁడాథ్యుఁడయ్యెఁ బరిపాటి మెయిఁ నిజరాజ్యలక్ష్మికిఁ. 32

క. తానుం దేశాహీపర
మానా కారంగజేబు మహిమ బఘార
ఖ్తానునిచే రోహిల్లా
ఖానునిచే నప్పవిభుఁడు గనియెఁ ఘనుఁడై. 33

మ. ప్రమదాపాదకవక్త్ర ముహూర్తమున నప్పారాయ మాణిక్యరా
య మహారాయనికిఁ రహిం దిరుపతి క్ష్మాధీశ మాణిక్యరా
య మహారాజ కులావతంసుఁ డుదయంబై యేలె నజ్ఞానకీ
రమణుం గొల్చుచు ముక్తజాన్నగరసామ్రాజ్యంబుపూజ్యంబుగఁ.

సీ. ఏమన్నె మదహస్తి హేలా విహారంబు
పర వాహినీ సరోవరము గలఁచు,
నే పద్మనాయకుం డెదుర వీరానీక
ఘూకావలోకంబు గుడుసు పఱచు,
నే రాజసింహుఁడు వైరిరాజ మదేభ
విసరంబు పాలికి వేఱు విత్తు,
నేరామ భక్తుండు ధీరుఁడై కొను నన్య
రజనీచరులు గొన్నరాజ్యలక్ష్మి,

తే. నతఁడు పాదుశహా లబ్ధ చతురతురగ
కరటి రథలు చామర చ్ఛత్ర కాహళధ్వ
జాది వరరాజ లక్ష్మణ శ్రీదలిర్ప
ప్రబలుఁ దిరుపతి మాణిక్యరాయశౌరి. 35

ఉ. హుమ్మని సంగరమ్ముల సముద్ధతిఁజూపిన మెచ్చియిచ్చె రా
రమ్మని గోలకొండ నగరమ్ము నవాబు మెఱుంగు లీను వా
హమ్మును నాల్గునేనుఁగులు నాప్తులపాలి సుధాంబుపూరపుం
దెమ్మగదా మహిం దిరుపతిక్షితిపాలుఁడు రాజమాత్రుఁడే. 36

వ. వెండియు నమ్మహీవల్లభుండు. 37

క. చెలఁగి ముబారజు ఖానుని
వలనం దొలుతటి నిజామవరఖాజాబా
దులఖానుల వలనం గొనె
నల దేశాహీ మిరాశి కనువిహితంబుల్. 38

వ. మఱియును. 39

గీ. భవ్యగుణపేటి చక్రమాంబావధూటి
ధర్మపత్నిఁగాఁబడసి యత్తన్వి వలన
కడిమి నార్యుఁడు దనయులఁబడసె నవ్వి
భుండు సంపత్పరంపరాపూర్ణుఁడగుచు 40

సీ. అాదగ్రజుండు సాహస విక్రమార్కుఁడై
రాణించు వెంకటరాయ విభుఁడు,
అతని తమ్ముఁడు సమార్జిత కళాపరిభూత
మదనుండు కృష్ణకుమావిభుండు,
అతని సోదరుఁడు బాహాబలాభీలుఁడై
భాసిల్లుచుండు నప్పుప్రభుండు,
అమ్మహాభాగున కనుఁగు దమ్ముఁడు మహా
బలశాతి రమణభూపాలకుండు,

తే. ఆయనయనుంగుఁ దమ్ముఁడై యలరుచుండు
రసికజనమాళి వల్లభరాయమాళి
తలప నందఱకును ముద్దుఁదమ్ముఁ డగుచు
ప్రబల సీతన్న మాణిక్యరాయ శౌరి. 41

గీ. ఇందు వెంకటరాయ ధాత్రీశు నాత్మ
భవుఁడు గోపాలక క్షమాపాలకుండు
తండ్రి తాతల కైవడి ధరణి యేలె
నర్థిజన కల్పభూరుహం బనఁగఁ బరగి. 42

శా. ఈగోపాలవిభుండు ముత్యపుతురాయా మేలిసిర్పేషముఁ
జాగీరుఁ మనసోజ[1] నాల్గునగలుఁ ఝుండా నగారా కర్ఱ
బ్రాగల్భ్యంబున గోలకొండ దొరచేఁ బ్రాపించి దీపించె రా
జాగోపాలకరావటంచు సవిశేషంబొ కిత్తాబందుచుఁ. 43

క్ష. సుతు లిరువు రప్ప ధాత్రీ
పతికిం ప్రభవించి రగ్రభవుఁడు రఘుపతి
క్షితిపతి రాజ్యము గైకొనె
నతని సహోదరుఁడు తిరుపతన్నయుఁ దనరెఁ. 44

మహాస్రగ్ధర. శూరుండప్పావనీభృత్సుతుఁడురఘుపతిక్షోణిపాలుండురాజ్య
శ్రీరూఢుండై నిజామక్షితిపతి హిత మార్జించుచుం గాంచెఁదా జా
గీరుఁ ఝుండా నగారా కెలకుల సిరులగ్గించు వింజామరమ్ముల్
స్ఫారత్కుంభిఁ దురాయీ బలుగొడుగు దెసల్ ప్రాకురాజాకిత్తాబుఁ

గీ. శ్రీరమణభూమిపాలుండు నారసింహు
వల్ల భేంద్రుండు శేషాఖ్య వాసి మీఱ
గాంచి కొండొక కాలంబు కలిమి బలిమి
గలిగి చెలఁగిరి శత్రుభీకర నిరూఢి. 46

క. అల తిరుపతి రాయనికిం
గులసతియెడ గలుగు నాఱుగురిలోపలఁదాఁ

---

1. మనసోబు.

గులవర్ధనుఁడై యిల విల
సిలు సీతారామ విభుఁడు జితశత్రువుఁడై. 47

సీ. పరవీర పరివార మదదేర నిదుదార
తరభైరవాకృతిఁ దనరుచుండు,
సుకుమారతకు మారునకు మారురక మేరు
పటుచు నొయ్యారంబు నెఱపుచుండు,
ఘనదానమున దీనజనమానస నిధాన
మన మాననీయుఁడై యలరుచుండు,
తనపంపు గని పెంపు గనుపింపు జను సొంపు
నెగయింపు సునయింపు పనులనుండు

గీ. నతఁ డనఘుఁ డాఢ్యుఁ డనవద్యుఁ డఖిల హృద్యు
డలఘుఁ డతిశూరుఁ డతిధీరు డత్యుదారుఁ
డనుపమస్వాంతుఁ డతికాంతుఁ డమితశాంత
రసుఁడు సీతన్నమాణిక్యరాయ శౌరి. 48

గీ. అతని పట్టపుదేవి భాగ్యముల దీవి
దీనజనకల్పవల్లి సాధ్వీమతల్లి
నమదభయదాత్రి సహనభావమున ధాత్రి
భవ్యగుణపేటి లక్ష్మణాంబా వధూటి. 49

సీ. ప్రాణేశుఁ గికురించి పరుల చాటునవీగి
జాణయై విహరించు చాన తెఱఁగు,
నీటుగాఁ గూర్చుండి నిజనాథు నాడించు
రాజేశ్వరీదేవి రాజసంబు,
పతి కొద్దిపడి యంత బలికినై చేసాఁచఁ
దనుకని సిరుల భామిని హొరంగు,
తలవాకిటను సిగ్గు తలఁగి యొయ్యారంబు
నెనయించు పలుకుమానినివిధంబు

తే. పరిహరించుచు సమధిక ప్రాభవమున
ప్రాతిమెయి నాత్మపతి భక్తి పాదు కొలిపి
యత్తవారింటఁ బూలచేరెత్తి నట్లు
భవ్యములఁగూర్చు నచ్చమాంబా వధూటి. 50

మ. స్తిమితారాతి విచేష్టితుండు ఘనుఁడా సీతన్న మాణిక్య రా
య మహారాజకులావతంసునకు నచ్చాంబా వధూటీ వతం
సమునందుం బ్రభవించి రిద్వారు సుతుల్ జంగన్నమాణిక్యరా
యమహారాజకులేంద్రుఁడుం దిరుపతి క్ష్మాధీశ్వరుండుఁ రహిఁ. 51

సీ. శ్రీ పున్నెపలికుల క్షీరాబ్ధిచంద్రుండు
బాంధవానన పద్మ పద్మహితుఁడు,
కృష్ణాని వంశవర్ణిత రాజతిలకుండు
శాత్రవ ద్విరద పంచాననుండు,
హంవీర వీరసాహస విక్రమార్క-ండు
కామిత ఫలదాన కల్పశాఖి,
పద్మనాయకవర ప్రాగల్భ్య మహితుండు
సంపత్పరంపరా సమహితుండు,

తే. లాలిత శ్రీవిలాసుండు లక్ష్మణాంబి
కాకలిత గర్భశుక్తి ముక్తాఫలంబు
మన్నెహంవీర బిరుద సీతన్నభూప
వరకుమారుండు జంగభూవల్లభుండు. 52

ఉ. ఆయుగధర్మ మాయుగమునంద యథావిధి చోదితంబుగాఁ
జేయగలేరు నాఁటినృపసింహులు మానికరావు జంగభూ
నాయక సార్వభౌముఁడు ఘనస్థితిఁ దా ఘటియించు దానదీ
క్షాయుతుఁడై కలిం గృతయుగంబున కర్హములైన ధర్మముల్. 53

శా. ఆర్జిత రాజిలి గుంటురీ పురవర ప్రాంతంబున న్నిద్దపుం
దేజీనెక్కి గుబాటునఁ దలుముచుఁ ధేయంచు బిట్టార్చినఁ

జేజే వెరెట్ట నీదుశత్రులు భళీ శ్రీమన్మహారాజ రా
జాజంగక్షితిపాల కోత్తమ బిడౌజా రాజతేజోనిధీ. 54

సీ. అని పద్యముఖముగా నభినుతుల్ గావించు
వరకవీశ్వరుల దీవనలు గాంచి,
దేవతాయతన సత్కృతి తటాక వనాది
సప్త సంతాన ప్రశస్తి గాంచి,
యాసేతు శీతాచలాంతరాళంబుల
నిజయశఃస్థేమంబు నెఱయఁగాంచి,
నలువురు సతుల విన్నాణంబు దులకించి
సీతావధూటితో సిరులఁగాంచి,

తే. ఆయురారోగ్య పుత్ర పౌత్రాభి వృద్ధి
గలిగి రేపల్లెనగర శృంగార సౌధ
రత్న సింహాసన స్థితి రాజ్యమేలు
భవ్యగుణశాలి జంగభూపాలమౌళి. 55

శా. ఆజంగక్షితిపాలు తమ్ముఁడలరుఁ హస్తాగ్రభాస్వద్ధనూ
రాజద్వ్రజముఖాది ఘోరశరధారా దారితారాతి సే
నాజంఘాల గజాంగ భూషణ భరానమ్రావనీ ధాగణే
హాజాగ్రన్నిజ బాహుఁడై దిరుపతి క్ష్మాధీశ్వరుండిమ్మలన్. 56

సీ. శ్రీరామపదపద్మ సేవాధురీణుండు
వరదుఁడాశ్రిత జన వత్సలుండు,
కలనైనఁ బలికి బొంకని మహాసరసుండు
సదమలాచార విశారదుండు,
నివార మనువారి నెఱవేర్చుధీరుండు
శూరుండు పరవధూసోదరుండు,
హరివాసర వ్రతాధ్యవసాయనిరతుండు
చేపట్టి వీడని సిరుల కొంకి,

తే. ఘనగగనగాంగ భంగ చక్రాంగపూర్ణ
శశిశిశిరశైల శారదా శంఖ వికచ
కాశనీకాశ విశద ప్రకాశ కీర్తి
రహిఁజెలగుచుండు తిరుపతిరాయమూళి. 57

క. తా నన్నమాటతప్పక
నానాఁట హితంబు గలిగి నడచిన కరణిఁ
దా నన్నమాట తప్పక
నానాట హితంబు గలిగి నడపుహితులకుఁ. 58

ఉ. రామునియందు లక్ష్మణుఁడు రాజితభక్తికళాధురీణుఁడై
ప్రేమ ఘటించులీల దలపించుచు నన్నయడుంగుఁ దమ్ములఁ
దామహనీయభక్తికలనావలనంబున దేహ మానసఃస్థేమము సందగుఁ దిరుపతి క్ష్మితిపాలుఁడలోలశీలుఁడై. 59

సీ. శ్రీమన్మహాదేవ సేవానుభావంబు
గొని ధనుర్ధరుఁడైన గుహునిలీల,
గాధేయు బోధంబు గాంచి కోదండ దీ
క్షాగురుండైన దాశరథిలీల,
పరశురాము భజించి శరశరాసన కళా
ఘనుఁడైన జాహ్నవీతనయులీల,
ద్రోణునారాధించి బాణాసనా భ్యాస
పటిమంబు గాంచిన పార్థులీల,

తే. శ్రీ మహమ్మదజాఫర నామధేయుఁ
డగు శరాసనగురువరు నాశ్రయంబుఁ
బడసి విలుదాల్చి కలియుగ పార్థుఁడనఁగ
ప్రౌఢిఁజెలువొందెఁ దిరుపతి రాయశౌరి. 60

సీ. అబ్ధిరాజన్య కన్యాలలామంబుతోఁ
గ్రీడించు హరికి ప్రమొక్కిన ఫలంబు,
ప్రాలేయగిరిరాజ బాలాసమేతుఁడై
చెలగెడు హరునిఁ గొల్చిన ఫలంబు,

భారతీలోలుండై పరిఢవిల్లెడు విరిం
చికిఁ బ్రియంబాచరించిన ఫలంబు,
జనకజా సహితుండై జగములఁ బ్రోచురా
ముని దయాభ్యుదయ మందిన ఫలంబు,

తే. మెఱయఁగా నప్పమాంబాసమేతుఁడగుచు
ధనకనకవస్తు వాహన ధాన్యపుత్ర
పౌత్రదీర్ఘాయురారోగ్యభాగ్యభోగ్య
మహిమ గనుచుండు తిరుపతిక్ష్మావిభుండు ॥ 61

వ. వెండియు నమ్మహీవల్లభుం డఖండితలక్ష్మీకటాక్షవీక్షణానుక్షణ
ప్రచీయమాన సంపత్పరంపరాభ్యుదయుండును సంపత్పరంపరాభ్యు
దయనిదానమై నందిన దానధారా ప్రవాహుండును, మైనందినదాన
ధారా ప్రవాహపరివా హావగాహన వినిర్మలహరి దంత దంతావళ
స్కంధబంధుర కీర్తిన ర్తకీ చరణవిన్యాసుండును, న ర్తకీచరణవిన్యా
సోద్భాసిత మంగళమృదంగ నిస్వనసముద్ఘోషిత కాలత్రయ లక్ష్మీ
పూజామహోత్సవుండును, మహోత్సవ సమయ సముజ్జృంభిత
కుతుపశాప్రముఖ పురాతన పాదుశాహగ్రహపితృపితామహలబ్ధ
పటుతర పటహతమ్మట భేరీ డిండిమప్రముఖ హృద్యానవద్యవాద్య
ఘుమఘుమ ధ్వాన పూరిత దిగంతరాళుండునునై, రాకాశశాం
కోదయంబున విజృంభమాణంబగు పయఃపారావారంబు కరణి
ప్రాజ్యంబగు రాజ్యంబు పాలింపుచు రాజరాజాభిరక్షితంబగు నలకా
నగరంబుకైవడి, ధన ధాన్య కరటిరథతురంగభటసముద్భటంబగు
రాచూరి పట్టణంబున యథేష్టభోగంబులం బ్రవర్తిల్లుచు నొక్క
నాఁడు హరివాసరవ్రతంబునడపుచుఁ గృష్ణకథాశ్రవణంబునఁ బొద్దు
గడపునప్పుణ్యరాత్రి చతుర్థయామంబున, 62

సీ. తొగఱేని జిగిఁబూని తగుమోము సొగసాము
కొనుమోవినునుకావి గలుగువాఁడు
మునుకారుననునుకారు కొనుమించు గనుపించు
చెలువమై చెలువమైఁ జెలఁగువాఁడు,

బలుసింగముల భంగపడ నూను నడుమాను
బంగారు రంగారు పటమువాఁడు,
జలజాతములభీతములఁ జేయఁగలచాయ
కనుదోయిఁ గనిహాయిఁ బెనఁచువాఁడు,
తే, పలుకు పలుకున నమృతంబుఁజిలుకువాఁడు
చాపరోపాభిరూప హస్తములవాఁడు
కనకభూషణభూషితాంగములవాఁడు
కలనొకమహామహుండు సాక్షాత్కరించె 63

సీ. శశిబింబమున సుధాసారమెచ్చిలుభాతిఁ
జిలుకువవ్వుమొగమునఁ జెలఁగువాని,
జలజాతములతేనె చిలుకులై కన్నుల
కరుణావలోకముల్ గలుగువాని,
నుదయాద్రినినులీల నుత్తమాంగమునందు
కనకకోటీరంబు దనరువాని,
జలధరంబునఁ దోచు శంపాలతికరేఖ
నొడలహేమాంబరం బొలయువాని,
తే. శరశరాసన కలితహస్తములవాని
జతనొకలతాంగిరాఁగూర్మి సలుపువాని
భువనమోహాను నమ్మహా పురుషుఁగాంచి
రాజతిలకుండు హృష్టాంతరగుఁడగుచు ॥ 64

ఉ. కించిదుపజ్ఞ నాత్మఁబరికించి తదూర్జితచిహ్నముల్ విలో
కించి మదంబునిమూఁదిలకించి రఘూద్వహుగా మదిన్వితఁ
డ్కించి భయంబుభక్తిగమకించి తదంఘ్రిసరోజయుగ్మమం
కించి భజింప మెచ్చి తులకించిన కూరిమి నవ్విభుండనున్ 65

మ. ధనురాచార ముదారతంబడసి నిత్యంబుఁ దదభ్యాసముం
గని రేయుంపగలుం దదేకనిరతిం గల్యాణ లాభంబుగై

కొని విన్నాణముగాంచి భావనలచేఁ గోదండదీక్షాగురుఁ
నను మెప్పించిన మేటివీవ ధరణీనాథావతంసాగ్రణీ ॥ 66

సీ. ఋగ్వేదమును యజుర్వేదంబు మఱిసామ
వేదం బథర్వణవేదమనఁగ,
నాల్గువేదంబులు నాల్గువిద్యలు తదీ
యాంగముల్ శిక్షాదు లాఱువిద్య,
లవల మీమాంసయు న్యాయవిస్తరము పు
రాణంబు ధర్మశాస్త్ర మివినాల్గు,
గాఁక నాయుర్వేదకార్మ్మకవేదగాం
ధర్వనీతిప్రబోధములు నాల్గు,

తే. వెరసి పదియునునెనిమిది విద్యలభవుఁ
డఖిలలోకైకహితముగా నాది నుద్ధ
రించె నీ విద్యలందు పార్థివుల కధిక
విభవముల నిచ్చు నిద్ధనుర్వేదమనని॥ 67

వ. అట్లగుటంజేసి, 68

క. అలయష్టాదశ విద్యలఁ
గల దిద్ధనురాగమంబు గణనీయంబై
బలువిడి నిది కావ్యముగా
వెలయింపుము నీదుగీర్తి వెలయుం దిరమై ॥ 69

ఉ. మానధనాగ్రణీ వినుము మాదృశహృద్యములైన సప్తసం
తానములందుఁగావ్యము సనాతనమై ఘనమై తనర్చుటఁ
మానవుఁడెవ్వఁడేని సుషమంబగు కావ్యమభీష్టదేవతా
ధీనముసేయ నాయతగతిం జగతిం బొలుపొందుఁబొందుగఁ ॥ 70

మ. నరుఁడాకుంభజువేఁడినట్లు గురుఁడానందనంబునంగ్రీడితోఁ
బరిపాటిఁ వినిపించినట్లుగఁ గథాభాగంబుభాగించి క్రొ
వ్విరులం దేనియగూర్చుకైవడి ధనుర్విద్యావిలాసాహ్వయం
బొరయం గావ్యము మాకు నర్పణముగా దోఁజింపుముత్సాహివై 71

సీ. ఎంతగాలము భానుహిమభానుదీధితుల్
జతనహోరాత్రంబు సలుపుచుండు,
నెంతగాలము ధాత్రిహేలావిలాసంబు
గాంచి లోకులనుద్ధరించుచుండు,
నెంతగాలము దివ్యదంతావళాష్టకం
బష్టదిక్కూలంబు లానియుండు,
నెంతగాలము భుజగేంద్రుఁ డీభువనంబు
నిజఫణాశక్తిపై నిలుపుచుండు,

తే. నంతదడవు దిగంతవిశ్రాంతముర్వి
జాన్నగరరాజ్యసింహాసనానుభావ
పృథులతరవంశపారంపరీనిరూఢిఁ
బ్రబలుఁడవుగమ్ము తిరుపతిరాయమౌళి ॥ 72

క. నీదు కృతిసేయు మీకృతి
నీదగురాజ్యమున నీవనీనగరమునం
గోదండరాముఁ డనగా
నేఁదనరుచునుండు నీకు నిలువేలుపనై ॥ 73

తే. అనిశరశరాసనములు నెయ్యమున నొసగి
కరుణ దళుకొత్త దీవించి గారవించి
యమ్మహాత్ముండు విచ్చేసినట్లు గాఁగ
మేలుకలగాంచి యంతట మేలుకాంచి॥ 74

వ. వెండియు నమ్మహీవల్లభుండు స్వప్నదృష్టంబులగు సమ్మహాపురుషుని
సౌశీల్యవాత్సల్యతారుణ్య లావణ్య గాంభీర్యాదార్యాది మహారాజ
లక్షణంబులకు భయవినయసంభ్రమంబులు రెట్టింప కొండొక తడవు
తదేకాయత్తంబైన చిత్తంబత్తమిల్ల మెల్లన నెత్తమ్మిఁదేకు విచ్చిన
కరణిం గనువిచ్చి నలుగడలుం గాంచుచు శయ్యామంది రోదరోపరి
విచిత్రతర చిత్ర సందానిత వితాన మతల్లికాంచలవిలంబిత గ్లానకు

వలయప్రసూనంబులను వికసద్బిసప్రసూన ముకుళవకుళగర్భ నిర్భర ప్రసార[1]స్ఫారి తారుణపరాగ పరిమళ పరిమేళన ఘుమఘుమత్సమీర కిశోర మంథర విహారంబులను, ప్రతిప్రభాత కరణీయ దేశాక్షి ప్రముఖ రసవిలసద్గానతానకగోష్ఠీవిధాయక గాయక నఖరముఖరద్వీణా నిక్వాణంబులను భవిష్యత్ప్రభావిరహశంకాపిచండిల పాండురస్వరూపంబులగు దీపంబులను, గృహారామసీమాంతరమహీతరు కుటకోటర తట ప్రబుద్ధ శుకపికశారికాకీకర కాకలీకలకలంబులను, ప్రభాతంబుగానెఱింగి దిగ్గనలేచి పావనంబగు శయ్యాభవనంబు వెలువడి కుఱంగటి కురంగశాబాక్షీలలామంబులనిలువంబట్టిన నిద్దంపుటద్దంపు టొఱపులం బిసాళంబుగాంచుచు ప్రాతఃకరణీయంబులగు కార్యంబులుయథావిధిం గావించి మజ్జనభోజనంబులాచరించి ప్రక్కొంద నాంగరాగంబుల నుపభోగం బవధరించి కనత్కనకమణిఖచితగ్రైవే యహారకేయూర కటకకాంచీ ప్రముఖంబులగు నాభరణంబుల నలం కృతుండై, సకల జన సభాజన భాజనంబులగు వీజనంబులును, రాకాశశాంక ప్రభా పాత్రంబులగు నాతపత్రంబులను పరితఃస్థగితకాంచన పట్టంబులగు నాలవట్టంబులును, శ్రుతి మధుర గంభీరస్వర కళా తరంగంబులగు మృదంగంబులును, రిపుశ్రవణ భీషణ నిర్ఘోష చండిమంబులగు డిండిమంబులును నినాద మేదుర సహృదయహృదయ దోహళంబులగు కాహళంబులును, లోనుగా నానావిధమహారాజచిహ్నంబులు ధరించిన వయ్యై వినియోగంబులవారు, నలుగెలంకులం గొలిచి నడవ, పసిండిపాదుకలెక్కి మదకల కంఠీరవరాజంబు చాడ్పున శుద్ధాంతని శాంతంబు వెలువడి మంజుల సాలభంజికాపుంజ రంజిత శాతకుంభ స్తంభ సంభృతంబును చల దుచ్చలాంచ లాముక్తముక్తాఫల శోభి తోల్లభంబును, సుదుశ్చితరకార్తస్వర భాస్వరాస్తరణంబును, సుగంధిలగంధవహాస్తసంధ్యమమంథరాగమసుగమ గవాక్ష లక్షితంబును చతుర్ద్వారస్ఫారితమరకత మణిగణకిరణప్రభాధగద్ధగితంబును నైప్రదీప్తప్తకార్తస్వరప్రభావిభాసిత సిత మణిరమణీ చకచక చ్చకిత

---

1. నాభివితారణ.

స్థూణకోణవిరచిత రుచిరవిచికిలధానికానికాయంబుల ననపాయంబు లగు మల్లికా వల్లికావితానంబుల ప్రతానంబుల సనూనంబులగు సూనంబులఁ బాదుకొను నామోదంబుల మోదంబుల నాస్వాదించుచు మేదురంబులై సయ్యాటల నలఁగెలకులందాఁటు తేఁటుల పాటల సబాటంబులకు నివాటంబు గులుకుచు పటుతరకటకతటని కటస్ఫుట ఘటితమహానీలజాలక రుచి రింఛోళికాభరంబులు జలధరంబుల తెఱంగున నింపు సంపాదింప సొంపునఁ దుంపెసలాడు సంవర్ధితమయూరంబులవయ్యారంబులు సంభావించు పంజరకీరంబుల ముగ్ధమధురాలాపంబుల నాకర్ణించుమదకలకపోతంబులకు నాటపట్టులగు మణివిటంకంబులను, ప్రతివాసరోద్భాసిత మృగమద ఘనసార కుంకుమాగరులేపంబులను, నిరంతరపరిస్ఫురిత సాంబ్రాణి ధూపంబులను, పరితఃపరిణద్ధ మణికలాపంబులను, రామణీయకంబు దాల్చుచు జలధిరాజకన్యకాకటాక్ష వీక్షణసుందరంబగు నాస్థాన మందిరంబు ప్రవేశించి భువనమోహనంబగు సభాలంకారపారమ్యంబు గనుంగొన సాంగసాయుధ సపరివారంబుగా నుపరిభాగంబునం దావిర్భవించిన దిక్పాలక నికరంబుల కరణిఁ బురణించు తత్తదాకారస్ఫారిత పాంచాలికా సంచయంబులం జిత్రంబులగు ముత్తియంపు జగజంపు మేల్కట్టు క్రింద మహార్ఘంబగు సింహాసనంబున సుఖాసీనుండై పంచశరసుకుమారులగు కుమారులును, సుదుచిర ప్రతిభావిచిత్రులగు పౌత్రులును, నిజకరుణా కటాక్షలక్షిత సంపత్పరంపరా నుబంధులగు బంధులును ధీమంతులగు సామంతులను, విన్నాణంబులఁగలుకుపలుకుల సంగడంపు గమికాండ్రగునల్లుండ్రును, సంధివిగ్రహాది షడ్గుణ యథానుగుణ ప్రయోగపరిహసిత సురరాజమంత్రులగు మంత్రులును, త్రయకుశల సూచక జ్యోతిష మనీషా సమాహితులగు పురోహితులును, సుధీనికరావతంసులగు విద్వాంసులును, ప్రాచేతసవ్యాస కాళిదాస ప్రముఖ పురాతన కవి కవితా ప్రశంసాను భవులగు మహాకవులును, పురాణేతిహాస కథా ప్రవచ నానుగుణ వాణీ శ్రేణికులగు పౌరాణికులను, నిజాన్వయ బిరుదావళీ సంకీర్తన కళానందులగు వందులును, శ్రుతి మధుర సంగీత గోష్ఠి విధాయకులగు గాయకు

లును, సకల వర్ణవర్ణన కథా యాథార్థ్యసూచకులగు పరియాచకు
లును, నిజవాహినీ ఘోష విడంబిత వాహినీపతులగు వాహినీపతు
లును, మహోదారులగు సరదాదులును, భుజబలోదాత్తులగు
రాహుత్తులును, ధనకనక వస్తువాహన ప్రముఖ భవ్యద్రవ్య ప్రవర్త
కులగు వర్తకులును, దక్కుఁగల వినియోగంబుల వారలు
యథార్హంబులగు నాస్తరణంబులం జేరి భయవినయంబులం గొలువ
దక్షిణభాగంబునం గూర్చుండి నిండుఁదనంబున నొండొరు లుపన్య
సించు పండితుల శాస్త్రోపన్యాసంబులకు వికాసంబు నొందుచు
వామభాగంబున నవరసాలంకార ఘోరణీ పరిణత గద్య పద్యంబుల
తాత్పర్యంబులు వక్కాణించు మహాకవుల వక్కాణంబులకు విన్నా
ణంబులు గులుకుచు, కుఱుంగట రాజకార్యపర్యాలోచనంబుల నా
మంత్రణంబు సలుపు మంత్రుల మంత్రంబులకుం దగిన తంత్రంబు
లాకలింపుచు పిఱిందిదెస మెఱుఁగు దీవియల తెఱఁగున బెణంగులు
కులుకు గణికానికరంబుల సాభిప్రాయ వచనంబు లాకర్ణింపుచు
నిరుగెలంకులం గులుకుఁ గుబ్బెతలబ్బురంబుగా నొలయంజేయు
పావడచెఱంగులం దళతళమను నెత్తళుకులం బెళుకుచూపుచు వెను
కొని వినయంబున నూడిగంపుఁజేడియ లందించు మూవడంపుం
గడాని పసిండితేకులంబోని తెలనాకుమడుపులకుం గటకాంగుళీయక
స్థగితమణికిరణప్రసారంబులం బ్రశస్తంబగు దక్షిణహస్తంబు సాచుచు,
పురోభాగంబునం గడింది వేలుపునాగవాసమ్ముల మెచ్చని విలాసం
బుల నెఱసీటుగులుకు కలికివెలయాండ్ర మొత్తమ్ములు నృత్తమ్ముల
చిత్తమ్ము లీవుడు లొత్తం జేయు జోహారు లవధరించుచు, మహేంద్ర
విభవమ్మునఁ బేరోలగంబుండి స్వప్నవృత్తాంతంబు పన్యసించిన వేద
విదులగు సభాసదు లిట్లనిరి ॥ 75

చ. శివుఁ డలఘుండు వింట శశిశేఖరుమించు నరుండు పార్వతీ
ధవసురరాజనందనుల ధాటికి మేలగు జామదగ్న్యుఁడా
భవకపికేతు భార్గవులపాటికి మేటి కుమారుఁ డీశవా
సవిజమదగ్నిరామశరజన్మ్ముల మీఱు రఘూద్వహుం డిలన్ ॥ 76

వ. మహారాజకులశిఖామణీ! చిత్తగింపుమా ! యట్టి జగదేకధనుర్ధరుండగు రఘుకులతిలకుఁడు స్వప్నంబున సాక్షాత్కరించుట నరిష్ట పరిహారంబును, నితోధికసామ్రాజ్యలక్ష్మీవిభవాతిశయంబునుం గలుగు. వెండియు నమ్మహాత్ముండు పనిచినకైవడి పద్యకావ్యంబుగా "ధనుర్విద్యా విలాసంబు" సంఘటించి యద్దేవునకు సమర్పణంబు గావింపుము. యుష్మద్ధనుర్విద్యాపరిశ్రమంబునకు నిది ఫలంబుగా మా మనంబునఁ దోచుచున్నయది యనినం బ్రహృష్టాంతరంగుండగుచు నజ్జనపాలతిలకుండు. 77

మ. ననురామానుజపాదపద్మయుగళీనవ్యావ్యయధ్యాన పా
వనహృద్భాగవతావతంసపదసేవాసక్త చిత్తుఁ మరు
త్తనయారాధనలబ్ధచారుకవితాధారుఁ సదాయూఢ భా
వను నాస్థానకవిఁ నిజాశ్రితునిఁ బిల్వంబంచి పల్కెఁ దయఁ॥ 78

క. శ్రీరామభద్రు పనుపున
ధారాళంబై తనర్చు ధనురాగమ మి
ద్ధారుణిఁ గావ్య మొనర్పఁగ
నారంభించితి భవత్సహాయము కలిమిఁ॥ 79

వ. వెండియుఁ గోదండదీక్షాగరుండగు రఘుపతి కటాక్షంబునం జేసి సద్గురులాభంబున నిద్ధనుశ్శాస్త్రంబు మాకు నధీతంబయ్యె, తల్లక్షణంబులు శాస్త్రసమ్మతంబులుగా నుపన్యసించెద, నీవును దత్తత్ప్రకారంబు లధికరించి గద్యపద్యాత్మకంబుగాఁ గావ్యంబు రచియింపు; మక్కావ్యంబు మత్కులదైవతంబగు నీవని కోదండరామునకు నంకితంబు గావించి యద్దేవునికరుణాకటాక్ష వీక్షణంబుల నాయురారోగ్య పుత్ర పౌత్రాతిశయ సంపత్పరంపరాభ్యుదయంబులం గృతార్థుండవయ్యెద వని పలికి మఱియును. 80

క. పాత్రుఁడవై మెత్తేయస
గోత్రుఁడవై నారసింహ గురువర్యనకున్

బుత్రుఁడవై వెలయుదువి
ద్ధాత్రిఁ మా పనుపు సేయఁదగుఁ గృష్ణకవీ॥ 81

క. అని యాన తియ్య నేఁ జ
య్యన జనితామోదరసమయాంతఃకరణం
బున నట్లకాక యని ప
ల్కిన విభుఁ డానంద కందళిత హృదయుండై॥ 82

వ. తాంబూలజాంబూనదాంబరాభరణంబుల నన్ను బహుమానితుం
గావించినం గృతార్థుండనై యిద్ధనుర్విద్యావిలాసంబునకుం గృతి
పతియగు రఘుపతి గుణకీర్తనంబు గావించెద. 83

సీ. ఏదయాపరమూర్తి యింద్రాదు లర్థింప
నర్కాన్వయంబున నవతరించె,
నేదేవదేవుండు వై దేహిఁ బెండ్లియై
పరశురాముని బోర భంగపరచె,
నేవీరవర్యుండు రావణాదులఁ ద్రుంచి
రహి నయోధ్యా నగరంబు సేరె,
నేమహాభాగుండు భామినీ సహితుఁడై
పట్టాభిషేక వైభవము గాంచె,

తే. నాఘనుఁ డెసంగు మందారహార హీర
గాంగడిండీర కర్పూర గంధ సార
రాజధర రాజతాచల రాజభుజగ
రాజసితకీర్తి కోదండరామమూర్తి॥ 84

శా. ఆరామప్రభుఁ డీవనీపురమునం దర్చాస్వరూపంబునన్
శ్రీరాజిల్లగ జానకీ సహితుఁడై కృష్ణానదీ తీరమం
దారూఢిన్ విలసిల్లుచుం దిరుపతి క్ష్మాధీశ్వరుండంచు మదిన్
గోరం గోరికలిచ్చుచుం గనఁదగున్ గోదండరామాకృతిన్॥ 85

సీ. సర్వసర్వంసహా సహతాహతారాతి
రాతి నాతిగఁ జేయు నీతిశాలి,
హరినీలనీలదేహకలాకలాపుఁ డా
పదఖర్వశార్వర భానుమాలి,
హారనీహాడిండీరపాండుర కీర్తి
కీర్తిత స్ఫూర్తి పొంగిన ఘనుండు,
హంవీర వీర సాహసహాసద్వదనుండు
మదన కోటివిలాస మననశాలి,
తే. శయకుశేశయశయశరాసన విరావ
కృశదకూపారపారంపరీపరీత
తిమితిమింగిలగిల కులోద్వీక్ష్యవిలస
దసమసమరామరారంభుఁ డవ్విభుండు॥ 86

షష్ఠ్యంతములు

క. ఏవంవిధచరితునకును
శ్రీ వైదేహీరతునకు జితదురితునకుఁ
సేవాశ్రితభరతునకుం
బావనగుణనిరతునకును భయవిరతునకుఁ॥ 87

క. మంజులగుణసంగతికిఁ
గంజాతభవాదిపుణ్యగతికిఁ గరుణా
రంజిత మతికిఁ రక్షో
భంజనరతికిఁ ధరాధిపతికిఁ గృతికిఁ॥ 88

క. ఇందుధరానందకరా
మందభరాజగవహరణ మహితాంగునకుఁ
సుందరమాకందరమా
మందిర [1]మానిత వసాభిమత ఖేలునకుఁ॥ 89

---

1. మానితరసాభి,

క. కుండల మణి మండల ఘృణి
గండలసనశాలి కమలకమలాతనునకుఁ
జండభుజాదండజితా
ఖండల వేదండ చండకరధోరణికిఁ॥ 90

క. జృంభిత మదగుంభిత బల
గంభీర నిశాట ఝూట ఘుసతరబాహా
రంభాకుచకుంభపరీ
రంభకళారంభకోద్ధురశరోద్ధతికిఁ॥ 91

క. అక్షాదిక రక్షోనిక
రక్షోభకరక్షుమాభిరక్షితసుమనో
రక్షకునకు భిక్షుకమద
శిక్షకునకు మాలికాలసితవక్షునకుఁ॥ 92

క. లోలాలస లీలాలస
దేలాడోలాచలాంగ హృదయంగమభూ
బాలాలిక బాలాలక
జాలబుజూకరణ కేళిచణనఖరునకుఁ॥ 93

వ. అంకితంబుగా నాయొనర్పంబూనిన "ధనుర్విద్యావిలాసం"బను లక్షణ
గ్రంథంబునకుఁ గథా ప్రారంభం బెట్టిదనిన. 94

కథారంభము.

సీ. శైలూషవృత్తికి శౌండిల్యభావంబు
ఘటియించు నేదిక్యకాననంబు
ఘనశాబరాళికిఁ గాలవోద్యానంబు
రహి నిచ్చు నేశుభారామ వాటి,
సొరిది జాతులకెల్ల సుమనోవిలాసంబు
భావితంబుగఁ జేయు నేవనంబు,
భూమి జంబుకమాత్రములకు నైరావతో
ద్ధతి గూర్చె నే మహోద్యాన మాళి,

తే వేయు నేటికి తనుఁజేరు విషములకును
అమృతభావం బొసంగునే యాశ్రమంబు
అవని నది శౌనకాదుల కనుదినంబు
నవనవాగమ ఫలదంబు నై మిశంబు. 95

క. ఆవన మతిపావనయతి
పావనమై రుచిర విచర దమర మరాళీ
తేవన వరజీవన భర
భావనమై పరగు ధర నభంగుర భంగిన్. 96

వ. అయ్యాశ్రమంబునందు. 97

క. సూత [1]ముఖోద్భూతకథా
స్వీత సుధామధురధోరణీలాలసులై
శీతలగుణపూతలస
ద్భూతలులై శౌనకాది మునికులతిలకుల్. 98

వ. నిఖిలపురాణవ్యాఖ్యాన గోష్ఠి గరిష్ఠుఁడైన రోమహర్షణివలన భారత కథాక్రమంబు వినుచుండి పాండవధార్తరాష్ట్రి సంభవంబును, కుంభ సంభవువలన నకుమారుల శస్త్రవిద్యాలాభంబును, నట్లు సతీ ర్థ్యులును, సవయస్కులును, నైయభ్యసించు వారలలోనఁ బార్థుం డు సమర్థుండగుటయు నాకర్ణించి యిట్లనిరి: 99

మ. అనఘా పార్థనకట్లు దివ్యమగు విద్యాకౌశలం బేమి నే
ర్పునఁ బ్రాపించెను తక్కునుం గల కుమారుల్ జోడునం జూడఁగా
వినఁగానీక గురుండు పార్థనకు నీవిన్నాణ మేయిక్కువ
వినుపించెఁ వివరింపు మీకథ కృపావిర్భావ భావోన్నతిన్. 100

వ. అనినం బ్రమోదంబునం బొదలుచు సూతుండు శౌనకాదులం జూచి యిట్లనియె. 101

గీ. కుంభసంభవుఁ డొనరించు కుంపపతిత
కందు కాకర్ణనమునకు గారవించి

---

1. సూత్రయథాజాత.

కృపుఁడు భీష్మాఁ డాచార్యు నగ్గించి విద్య
గఱప నునిచిరి పాండవ కౌరవులకు. 102

ఉ. పాండవ కౌరవుల్ పరమ పావనుఁడౌ గురు నాశ్రయించి కో
దండ కళానుభూతి సతతంబు పరిశ్రమ మాచరింపఁగాఁ
బాండవమధ్యముండు గురుభావము రంజిల భక్తియుక్తుఁడై
నిండుఁదనంబునం గొలిచి నేర్చుచునుండు ధనుఃప్రయాసముల్. 103

వ. అంత నొక్కనాఁ డాచార్యుండు విలువిద్యగఱచు రాజకుమారలో
కంబు నాలోకించి నామనోరథంబు సఫలంబు గావించు వాఁడెవ్వం
డనవుడు, తక్కుంగలరాజకుమారు లొండొరుల మొగంబులు సూ
చుచు నెద్దియుం బలుక కుండినం బార్థుండు యుష్మన్మనోరథంబు
సఫలంబు గావించెదనని పలుకుటయు, నతనిధైర్య స్థైర్యంబులకు మెచ్చి
యొక్కనాఁ డేకాంతంబున నతనికి ధనుశ్శాస్త్రంబు సవిమర్శకంబుగా
నుపదేశించు వాఁడై తనకుఁబ్రణామం బాచరించి సావధాన మన
స్కుండైన నుపయోగించు పార్థునితో వివరించినట్లు రామహర్షణిశౌన
కాదులకుం జెప్పె నని వైశంపాయనుండు జనమేజయునకిట్లనియె. 104

సీ. ఈ మహావిద్యాలలామంబుగల యిల్లు
పాలేటిరాచూలి పట్టుఁగొమ్మ,
యీ శరాభ్యాస సంహితగాంచుమేటికి
శాకినీఢాకినీ లోక మెదుఁగు,
నీ ధనుష్పాండితీ బోధంబుగలధీరుఁ
డతుల సామ్రాజ్యంబులనుభవించు,
నీ కళాపరిణతి కిరవైన ధారుణీ
భాగంబు లోకైక పావనంబు, .

ఇది మహానటనానటమిది గభీర
మిది కుమార [1](సమీరి) తమిది యుదార
మిది పరశురామ కామిత మిది యపార
మిది సకలధారుణీశ్వరాభీష్టదంబు 105

---

1. తమిది,

మ. ఖగవిఖ్యాతి శిలీముఖమ్ము దళముల్ గాంచె న్మధుశ్రేణికా
దిగుణోద్యత్సమనస్కమై ఫలదమై దివ్యాగమోత్తంసమై
జగతిక్ మంజులతాశ్రయంబగు ధనుశ్శాస్త్రంబు రాణించు ని
మ్మగమందారమహీరుహమ్మనఁగ నామోదమ్ము పుట్టించుచుక్ ॥106

పంచ. హరిం గుఱించి యంచి తోపహారమిచ్చి తెచ్చిరా
పురాణపూరుషుల్ ఋషుల్ తపోబలంబుడంబునం
ధరామరామరాభయప్రదంబు లస్త్ర శస్త్రముల్
ధరాధరుల్ ధరించి సంచిత ప్రతాపులై రిలన్. 107

వ. అనిన విని యర్జునుండు కుంభసంభవుం గనుంగొని మహాత్మా! యేమి కతంబున హరిం బ్రార్థించి మహర్షులు ధనుశ్శాస్త్రంబు వడసిరి. అట్లు పెద్దగాలంబు తపం బాచరించినం బ్రాప్తంబగు నిమ్మహాగమంబు భూపాలకులశ్రేష్ఠులకు నొసంగుటకుఁగారణంబేమి వినవలతు సవిస్తరంబుగా నానతీవలయునని పలుకు పాండవమధ్యముం గనుంగొని కలశభవుం డిట్లనియె. 108

శా. వేదాచారవిదూరగుల్ దనుజు లుర్విం దుర్విధిం బర్వఁగా
వేదాచార విశారదుల్ మునులు నిర్వేదింప సర్వేశ్వరుం
డాదిక్ మంత్రములుక్ ప్రయోగ ముపసంహారంబునుం గా ధను
ర్వేదం బిచ్చిన నమ్మహాత్మ్యలు దయావిర్భూత చేతస్కులై. 109

క. అపకారికి నుపకారికి
నపకారము ద్విజుల కహిత మగు నుపకారం
మ్ముపకారికి నపకార
మ్మపకారికిఁ జేయుటర్హ మగు నృపతులకుక్, 110

వ. అని తలంచి ధనురాగమంబు సాంగోపాంగంబుగా రూపలక్షణంబుల నుపలక్షితులగు నృపకుమారులకు నుపదేశించినం గృతార్థులై జగదుపద్రవంబు వారింపుచు లోకప్రవర్ధనకరులనం బ్రవర్థిల్లుచుండు రట్లగుట రాజులకు ధనుర్విద్యాకౌశలం బావశ్యకంబు. 111

క. తేజమున ధనము వడయం
గా జవమున నేగి మున్ను గాంచితి నంచ
ద్రాజధర భూరి కరుణా
భ్రాజితవిద్యాభిరాము భార్గవరాముక్. 112

వ. అమ్మహాత్ముండును మదాన్వంచితం బెఱింగినవాఁడై లోకరక్షణ విచ
క్షణంబులగు కటాక్ష వీక్షణంబుల నుపలక్షింపుచు నిట్లనియె. 113

క. ధాత్రిం గశ్యపమునికిని
బాత్రంబగు ధనమునెల్ల బ్రాహ్మణులకు లో
కత్రయ మెఱుంగ నిచ్చితి
గాత్రంబు మహాస్త్రశస్త్ర గణముం దక్కన్. 114

క. ధనమునకును వరవిద్యా
ధనమునకును ధైర్యమాన ధనమున కాయో
ధనమునకును బట్టగు సా
ధన మస్త్రము దీనిబోలు ధనముంగలదే. 115

వ. అనుచు సమంత్రకంబుగా నస్త్రశస్త్రంబులిచ్చినం బడసి కృతార్థం
డనైతి వినుమశ్వత్థామకంటె భక్తిస్నేహంబులం బెద్దయుం గూర్తువు
గావున నిద్ధనుశ్శాస్త్రంబు నీకు నుపదేశించెద భక్తియుక్తుండవై
యాకర్ణింపుము. 116

మ. సరసాచారకలాకలాపకలనాసంయుక్తిలక్ష్మీ మనో
హరునైనన్ హరునైన మానసమునం దశ్రాంతముం గొల్చి స
ద్గురు శుశ్రూషల నాచరింపుచు ధనుర్లోష్ఠి గరిష్ఠుండ నై
గురుభావంబు వహింతు వీవు నిఖల క్ష్మోణీపతుల్ మెచ్చగన్. 117

క. తండ్రి కొడుకునకన్నయుఁ దమ్మునకును
దెల్లముగ నస్త్రవిద్య బోధింపవలయు
నట్లుగాదేని సువిధేయుఁడైన యట్టి
శిష్యునకు నైన నఱలేక చెప్పవలయు. 118

సీ. అఖిలవస్తు సమృద్ధి ననితరాసంగమై
యుల్లాసమున భావ మొలయవలయు,
నుల్లాసమున భావ మొలయుచుండెడి వేళ
కార్మ్మకాగమవేది గలుగ వలయు,
ఘనుఁడైన కార్మ్మకాగమవేది సన్నిధి
సంతతాభ్యసంబు సలుప వలయు,
సంతతాభ్యసంబు సలుపుచుండెడి మేటి
కధిక బాహాబలం బమరవలయు,

తే. భాసురంబగు మానసోల్లాస మొకటి
లక్ష్యలక్షణ విద్దుర లాభ మొకటి
సంతతాభ్యాస మొక్కటి సత్త్వ మొకటి
శస్త్ర విద్యకు నాలుగు సాధనములు. 119

వ. మఱియు నొక్క విశేషంబు గలదు. 120

క. వారికి వారికిఁ దగు భుజ
సారము గలదనుచు దలఁచి సత్త్వము కొఱగా
ధీరులు తక్కిన మాటిని
గోరుదు రివి దక్క నేర్పు గొనకొనకునికిన్. 121

క. బంగారు పదిమళించిన
భంగిన్ బాహాబలాను భావోజ్వలుఁడై
పొంగి వెలువిర్యఁ బడసిన
సింగము వలె సభల నుల్లసిల్లు నధికుఁడై. 122

క. భావింపఁగ నుల్లాసము
జీవుండగు యత్న ముల్లసిలు దేహంబై
యీవసుమతి గురుబోధము
లావల నంగీకరించు టాహార్యమగున్. 123

క. ప్రాభవనిష్ఠయు సద్గురు
లాభం బభ్యాస మను కళాత్రితయమునన్

శోభిల దొక్కటి దక్కినఁ
దా భిత్తిక యిడక నిలుపు ధామము కరణిఁ. 124

ఏ. గురుబోధమునఁగాక కూలంకషంబుగా
నిల విద్య లరయువాఁ డీశ్వరుండు,
కావున విద్యాధికారంబు గోరిన
వసుధ సద్గురుఁడు కావలసియుండు,
సద్గురు బోధంబు సంధిల్ల ధీరుఁడై
బలు పరీక్షల భంగ పడకయుండు,
నసమసదభ్యాస మమరిన వానికి
నొరయుచో నుత్సాహ మొలయుచుండు,

తే. భావసంవేది శాస్త్రార్థపారగుండు
శాంతుఁడును దాంతుఁడును దయాసాగరుండు
సులభుఁడును సుస్థిరుండును సుముఖుఁడైన
శస్త్రధరుఁ డగు ధాత్రిపై సద్గురుండు. 125

క. తెలిసియుఁ దెలియని వాఁడును
తెలిసియు శిష్యునకుఁ గలఁతదీర్చని వాఁడున్
దెలియక తెలియుదునను చుం
బలు దెఱఁగులు చూపు గురువు బాలిశుఁడనఘా. 126

క. అటువంటి వేషధారుల
తటవిటముల నాలకింప దలఁపక విద్యా
పటిమంబు గాంచు సద్గురుఁ
డటుకున నంగీకరింపఁదగు నేర్పునకున్. 127

ఉ. ఆదట సద్గురుండు కరుణాతిశయమ్మునఁనిచ్చు విద్య యి
మ్మేదిని నెట్టివారలకు మిక్కిలిమేలు ఘటించుచుండు నే
పాదు ఘటించి నీరు పటిపాటిగ నించినఁ బట్టుగొమ్మలై
ప్రోది వహించుచుం జెలఁగి పూచి ఫలించు లతావితానముల్. 128

వ. ఉపదేశార్హుండగు శిష్యు నిరూపించెద నాకర్ణింపుము. 129

సీ. వినయమ్ము గురువరానునయమ్ము గలవాని
పలుకు విన్నాణంబు గులుకు వాని,
చెలువముల్ వెదచల్లు సింహమధ్యమువాని
వలమురి నోడించు గళము వాని,
స్వచ్ఛంబులగు కాయ కచ్ఛముల్ గలవాని
సమములౌ పీవరాంసముల వాని,
దృఢ నిస్తులంబులౌ ధీర్ఘ బాహుల వాని
సమ విభక్తాంగమ్ము లమరువాని,

తే. గాంచి తోషించి శిష్యునిఁగా వరించి
విల్లు పట్టించి నేర్పులు విస్తరించి
యలయికలు మాన్చి యభ్యాస మలవరించి
కూర్మి వాటించుఁ గీర్తిచే గురువరుండు. 130

సీ. ఊర్వి ద్వాత్రింశదాయుధములలోపల
నరయ బాణాసనం బధిక మంత్రము,
తాదృశంబగు విల్లుదాల్చిన చతురుండు
విభవాభిరాముఁడై వెలయు నంత్రు
గావున విలువిద్య గఱపువానికి శిష్య
వరుఁ డూర్జితుండు గావలయు నంత్రు,
జగతి నూర్జస్వలుఁడగు వాఁడు షణ్ణవ
త్యంగుళోత్సేధుఁడై యలయు నంత్రు,

తే. సంగడంబున షణ్ణవత్యంగుళములు
మాన ముత్తమ పురుష ప్రమాణమంత
ఖర్వుఁడును దీర్ఘుఁడును గాని ఘనుఁడు (చూవె)
మహిసముఁడు సార్వభౌముఁడై మలయునంత్రు. 131

వ. ఇట్లు సమపురుష ప్రమాణంబు నిరూపింపం దగు, నింక సమవిభక్తాం
గుఁ డగుటకు ఫలంబు వివరించెద నాకర్ణింపుము. 132

ఉ. ఘ్రాణపుటమ్ములుం బొమలు కర్ణయుగంబులు చూచుకంబులున్
బాణులు కన్ననోయి మణిబంధపుయుగ్మము కూర్పరంబులున్
శ్రోణులు జానులున్ బదసరోరుహముల్ వృషణావటు స్థలుల్
క్షోణి సమానవైఖరులఁ జొప్పడువాఁడు మహీశ్వరుండగున్. 133

ఉ. ఈ దృశరాజచిహ్నముల హెచ్చులు గులెక్కఁడు రాకుమారకుం
బోదన చేసి రాఁదిగిచి భూరి దయాభ్యుదయంబునన్ ధను
ర్వేదకళానిరూఢి వివరించిన నంచిత శౌర్య ధుర్యుఁడై
యాదట నక్కుమారుఁ డుదయారుక్కని కైవడిఁ బ్రోచు లోకమున్.

వ. అనిన విని యుధిష్ఠిరానుజుం డాచార్యుని కిట్లనెను, మహాత్మా! పురా
తన రాజకుమారులయందు శాస్త్రోక్తంబులగు మహాపురుష లక్షణం
బుల నుపలక్షితుండై ధనుర్విద్యా లాభంబునం గోదండదీక్షాగురుం
డును, సార్వభౌముండును నైప్రజాపరిపాలనంబునం దేజరిల్లువాఁ
డెవ్వండతని గుణలక్షణ ప్రకారంబులు వినవలతుం జెపుమనిన కుంభ
సంభవుం డిట్లనియె. 135

క. సోమద్యోమణి కులముల
క్షేమంబున నుదయమందు క్షితిపతి సుతులం
దీమహి శుభలక్షణముల
రాముఁడు పరిపూర్ణుఁడగుచు రాజిలుచుండెన్. 136

మ. విలసద్బుద్ధి విశేషశాలి శుభవాగ్విస్తారుఁ డాలోడితా
ఖలనీతి ప్రకరుం డుదారుఁడు దరగ్రీవుండు సుస్నిగ్ధుఁడున్
సులలాటుండు సువిక్రముండు సుశిరస్కుండున్ సుగాత్రుండువ
త్సలుఁ డాజానువిలంబిబాహుఁడు ఘనస్కంధోజ్జ్వలుండాదటన్.

శా. యోధాగ్రణ్యుఁడు గూఢజత్రుఁడు విశాలోరస్థలుండున్ సము
త్సేధుండున్ మృగరాజ మధ్యుఁడు సమాశ్లిష్టాంగుఁడుం దీర్ఘబా
హాధుర్యుండు మహాహనుండు నవపద్మాక్షుండు భాస్వత్కటి
ప్రోధుండుం శుభలక్షణుండు గుణ సంపూర్ణుండుదీర్ణుండిలన్, 138

సీ. ధర్మస్వరూపుఁడై తనరు సత్యమునందు
ధనదు నాక్షేపించు దానగరిమ,
కాలాగ్ని తేజంబు గాంచుఁ గ్రోధమునందు
విష్ణుసం కాశుండు వీర్యకలన,
కలశాబ్ధి సదృశుండు గాంభీర్యగుణమున
మేరుశైలనిభుండు ధీరవృత్తి
తిగ్మాంశుసమాతిశయుండు సహనభావంబునం
దమృతాంశుతుల్యుఁ డాహ్లాదనమున,

తే. సర్వదాభిగతుండు సత్సముదయమున
సర్వశాస్త్రార్థతత్వ నిస్సంశయుండు
సర్వలోక ప్రియుండును సర్వసముఁడు
వేద వేదాంగనిధి ధనుర్వేద విదుఁడు. 139

క. జ్ఞానానంద మయుండును
ధీనిధి వశ్యుఁడు యశః ప్రదీప్తుఁడు విజయ
శ్రీనిరతుఁడు సద్యః ప్రతి
భానుఁడు భానుకులజలజ భానుఁడు తలఁపన్. 140

వ. వినుమిట్లు మహాపురుషలక్షణంబులం ప్రసిద్ధుండు గావున దశరథరాజ నందనుండు వజ్రంబునకుం జోడు దొడిగినకరణి నిద్ధనుర్విద్యాలాభం బునఁ గోదండ దీక్షాగురుండను నామంబువడసి త్రిలోకశ్రీధరుండై వర్ధిల్లుచుండె వెండియు నిట్లు శరాభ్యాసంబునకుం గమకించు రాజ కుమారుల యం దుక్తంబులగు మహాపురుషలక్షణంబులం గొండొక శుభలక్షణంబు లేమియు నిరూపించి యక్కుమారునకు సమర్మకం బుగా నిద్ధనుశ్శాస్త్రంబునం గల విశేషంబు లుపదేశింపందగు. 141

శా. నీయందుఁ శుభలక్షణంబులు కడుం నిండారుటం జూప శి
క్షాయత్తంబయి చిత్తమిత్తటి మహోత్సాహంబు నొందెం బరీ
క్షాయోగ్యుండవు గమ్మ కొమ్మనిక ధనుశ్శాస్త్రంబు చిత్రంబు నే
వేయుం జెప్పగనేల ని న్నిఁక ధనుర్విద్యానిధిం జేసెదన్. 142

వ. వెండియు నిట్టి ధనుశ్శాస్త్రంబునం గురుసంకీర్తనంబును, శిష్యవరణంబును, విద్యాప్రభావ సూచనంబును, సఖం డాఖండకోదండద్వయనామోద్దేశంబును, ధనుర్నిర్మాణప్రమాణప్రముఖ విశేషవినివిభాగంబును, మార్గణ పరిగణన ప్రణయనంబును, తద్విధాన మాన ప్రశంసనంబును, పుంఖోప సంఖ్యానంబును, పక్షపరిమాణప్రశంసయు, నిషంగరచనాప్రవచనంబును, మౌర్వీవిధానకథనంబును, నంగుళిత్రాణప్రకీర్తనంబును, జ్యారోపణప్రకరణంబును, ధనురూర్ధ్వాధరభాగవినిభాగంబును, ముష్టిప్రకరణంబును, స్థానోపసంఖ్యానంబును, శరగ్రహణ హస్తప్రతిపాదనంబును, సంధానక్రమ వివరణంబును, నాకర్ణనహస్తప్రస్తావంబును, బాణహస్త క్షేత్రనిరూపణంబును, దృష్టిలక్షణానీక్షణంబును, ధనురాకర్షణ కౌశలోపన్యాసంబును, పుంఖోద్వేజన విభజనంబును, చాపముష్టి ప్రేరణ వివరణంబును, శరమోచన ప్రకార ప్రవచనంబును, చాపోత్సరణ లక్షణ వినిభాగంబును, శరాభ్యాసోచిత మాసోపన్యాసంబును, శరవ్యాపారయోగ్య తిథివారతారకాయోగ కరణవిస్తర ప్రస్తావంబును, ఖురళికారంగ ప్రసంగంబును, రంగప్రవేశలక్షణ నిర్దేశంబును, ధనుశ్శరపూజాయోజనంబును, గురుప్రణామస్థేమంబును, శరశరాసనగ్రహణ పౌర్వాపర్య పర్యాలోచన సూచనంబును, లక్ష్య శుద్ధిలాభంబును, లక్ష్యవేదికారచనా వివేచనంబును, నారాచమోచన ప్రకారసూచనంబును, చిత్ర లక్ష్యభేదనోపాయ ప్రతిపాదనంబును, శబ్దలక్ష్యశరాభ్యాస విలాసంబును, దూరనికటస్థల లక్షిత లక్ష్యభేదన దృష్టి ముష్ట్యంగుళనియమన లక్షణానీక్షణంబును, రథారోహణ శరాభ్యాస విశేషభాషణంబును, గజారోహణ శరప్రయోగ విభాగంబును, హయారోహణ శరమోక్షణ లక్షణ వివరణంబును, దూరాపాతి శరాభ్యాస విస్తర ప్రకీర్తనంబును, శరప్రయోగసమ సమయాసమయ నిరూపణంబును, శరగమనగుణ దోషవినిభాగంబును, దివ్యాస్త్ర మంత్ర తంత్రప్రయోగ విస్తర ప్రస్తావంబును, లోనుగా పంచచత్వారింశ ల్లక్షణంబులు ఘటితంబులైయుండు క్రమక్రమంబున వివరించెద నాకర్ణింపుము.

మ. ధను విప్వాసము ధన్వ కార్ముకము కోదండంబు బాణాసనం
బును చాపంబును నా సుధీప్రణిహితంబుల్ నామముల్ గాంచి స
య్యన శార్ఙ్గంబన వంశజంబయి సఖండాఖండ భావంబులన్
దనరున్ విల్లు గిరీశవిష్ణుపురహూతప్రోతమై ధారుణిన్, 144

గీ. స్థవిరమహిషశృంగ శకలయుగ్మంబును
బదరదారుఖండ పంచకంబు
శైలసంఖ్య గూర్చి శార్ఙ్గంబు సేతురు
ధీరమతులు కొన్ని దేశములను. 145

ఉ. రెండు విషాణఖండములు రెండును రెండును రెండు మూఁడ నొ
క్కండును గా గ దారుమయఖండములుం జతగూడి తొమ్మిదై
యుండఁగఁ గొన్ని దేశముల నొయ్యన గూర్తురు శార్ఙ్గచాపమున్
ఖండము లేక వంశభవ కార్ముకముం దగు సుప్రసిద్ధమై. 146

సీ. అటని కార్ముకశృంగ మాదండ గొనయమ్ము
సరవి నెక్కిడు చోట్ల సవరణములు,
సవరణంబుల దండ శవణించు గొటిమలు
గొటిమల కందమున్ గూర్చు కొమలు,
కొమలకు వెలిదండ కొమరారు పృష్ఠంబు
లోదండ వక్షమ్ము నాఁదనర్చు,
నన్నంపు గొను లస్తకము సంధించుచో
సాయకం బిడుచోట శరధియంత్రు,

తే. యిన్నియును విస్తరించితి నేరికైన
యిది శిరోభాగ మిది పుచ్ఛ మివ్వి విధంబు
చిరతరాభ్యాసవశమున చిత్తమెఱుఁగు
గాని యిదమిత్థ మని పల్కఁగాదు సుమ్ము. 147

వ. శార్ఙ్గవిధానంబు వివరించెద నాకర్ణింపుము. 148

సీ. గొఱియ కొమ్మ్నులు చీరి కుదురుగా సవరించి
పలక పాళములుగా నిలవరించి,
అగ్రభాగముల కైదాఱంగుళమ్మ్నుల
కొలఁది తక్కువలుగా గుఱుతుఁజూచి,
అదుకు మాఱట దాని యదుకు పట్టున ఁగాక
మెలకువ నటునిటు మించనదికి,
అదికిన ఖండమ్మ్ను లవి రెండు నొకటిగా
బొత్తి మోపున సరిహత్తఁ గూర్చి,

తే. యదుకుపై నొక్కటీవల నవలమూఁట
మూఁటదారు ఖండమ్మ్నుల మొసలి వాన
మర్చిలోపల గెఱలూని మస్సణరస వి
శేషముల రెండు నొక్కటి సేయవలయు. 149

వ. ఇట్లు కోదండ శార్ఙ్గఖండంబును, వెలిదండ దారుఖండంబునుంగా
నమర్చి మఱియును. 150

గీ. ఓడెగొంగనరము లురము పృష్ఠమ్మ్నును
గ్రమ్మ్ననటుల చటుల గతి నమర్చి
జేవురలఁది కొలదిచే నార్చి గెఱదీర్చి
యొరపు నెరపురంగు లునుపవలయు. 151

గీ. అదికినపుడు తిన్నని శలాకీలీల
చక్కఁదనము గులుకు శార్ఙ్గధనువు
ఎండ నెండనేని కుండల స్ఫురణంబు
నందు పెలికి వలయితాగ్రమగుచు. 152

సీ. పదియూఱు పిడియలఁ బరగు దీర్ఘంబైన
విల్లు యుద్ధార్హమై వెలయుచుండు,
పదియేను పిడియల బలు కార్ముకంబు దూ
రాపాతనంబున కలరు చుండు,

పదునాల్గు పిడియల బాణాసనము లక్ష్య
వేదికారూఢమై వెలయుచుండు,
పదుమూఁడు పిడియల పటుశరాసము చలా
చల శరవ్యములందుఁ జెలగుచుండు

గీ. నెఱి సొబగులారు బంగారు నీరుపూఁత
మెరుగు లిడుగడఁ దమతమ మెలపుదెలుప
పరగ కోసలదేశాదిభావములను
వాసికెక్కు-వ శార్ఙ్గశరాసనములు. 153

మ. రమణీయంబయి దూరపాతి విశిఖా ర్హంబై పిసాళించు శార్
ఙ్గము రెండుంగొమ లంగుళద్వితయ దీర్ఘంబుల్ సమంబుల్ సున
ఙ్రములుంగా దగునైన దూరమడలింపఁ మేలు వాలమ్ములఁ
ఱీమనివ్వింటికి నీవిశేష మెసగుఁ శార్ఙ్గమ్ములఁ నాల్గిటఁ. 154

గీ. ద్రోణయొకటి గూర్చుదురు వింటికనువుగా
నళికయంద్రు దానినామకంబు
నళికనేయు శరము నాళీక మందు వి
శేషవిధము లుండు జేనకొలఁది. 155

ఉ. ఈనళికఁ రచింపఁదగు నిత్తడిచే నయినంబసిండిచే
నైనను తామ్రఖండముల నైనను కంచుననైన వెండిచే
నైనను వంశనాళముననైన కొలం బదిముష్టులుండ గాఁ
జేసిది రజ్జులంబితము చేసి ధరింపఁదగుఁ ధనుర్ధరుల్. 156

మ. ఖగముఁ మార్గణముఁ కదంబము పృషత్కంబుఁ శూరఘ్రం బజి
హ్మగముఁ రోపము సాయకంబు శరముం బాణంబునుం గాండమూ
శుగముఁ బత్రియు నంబకంబు విశిఖేషుల్ కంకపత్రంబు నా-
దగు భాత్రిం బ్రదరాభిధానము లుదాత్తమ్ముల్ హితమ్ముల్ గృతిఁ.

సీ. కలికాముఖమ్ము్న చక్రముఖమ్మ్న దంష్ట్రాిము
ఖంబు వజ్రముఖంబు క్రకచ ముఖము,
గజపాదముఖమును కలశముఖం బర్ధ
చంద్రముఖంబును సర్పముఖము,
కుర్కు-ర ముఖమును ఘూకముఖంబును
సూచీముఖంబును శుకముఖంబు,
భేకీముఖంబును గాకముఖంబును
మకరీముఖంబు జంబుకముఖంబు,

తే. నారసము ఫల్లమును కూర్మ నఖము శూర్ప
ముఖ మిలీముఖ మంజలి ముఖము క ర్త
రీముఖ శిలీముఖ వరాటికాముఖములు
గలవు పెక్కు-విశేషముల్ గల శరములు. 158

సీ. ముక్తాఫలంబు డంబున మోాము చెలువమ్మ్న
గలయమ్మ్న ముక్తాముఖమ్మ్న సుమ్మ్న,
కోరకా కారకంబై రకంబగు మోాము
గలయమ్మ్న కలికాముఖమ్మ్న సుమ్మ్న,
ప్రోదిమై సూదిమై ఁబొలుపారు మొన సోారు
గలయమ్మ్న సూచీముఖమ్మ్న సుమ్మ్న,
కోరకైవడి నతిక్రూరమా వదనమ్మ్న
గలయమ్మ్న దంష్ట్రాిముఖమ్మ్న సుమ్మ్న,

తే. ఆడ యజ్జుల మొగము సోయగము గులుకు
మొనగలుగు సాయకము శిలీముఖము సుమ్మ్న
నళిన నాళాభరంధ్రితాననవిభాసు
రమ్మగు శరమ్మ్న నాళీముఖమ్మ్న సుమ్మ్న. 159

సీ. కలికిరాచిలుక చొక్కు-పు మోాముపలె మోాము
సొబగైన వాలమ్మ్న శుకముఖమ్మ్న,
మండూకవదనమ్మ్న మాడిక్ మోాము రహించు
బెడిదంపు వాలమ్మ్న భేకముఖము,

వాయసాననము కైవడి భీకరంబైన
కఱుకుమోము శరమ్మ కాకముఖము,
ఘోరంపు గూబముక్కు బెణంగు గలమోము
కొమరారు విశిఖమ్మ ఘూకముఖము

తే. కూర్మనఖరోపమానమై పేర్మిగాంచు
క్రూరపు టలుంగు విశిఖమ్మ కూర్మనఖము
గవ్వవలె మవ్వములు గాంచు కలుకు ములికి
గలిగిన కదంబము వరాటికాముఖమ్మ. 160

క. సాయకములలో నలఘు
ప్రాయంబులు నాల్గు గరుల భాసిల్లు రహిం
జేయలఁతి సైనికుల పై
నేయందగు మార్గణమ్మ లివి పదిరెండుక్. 161

సీ. అర్ధేందు సన్నిభంబగు మోము గలయది
తెగువ కిమ్మగు నజిహ్మగము సుమ్మ,
చేఱంపమనఁ జాలు చిత్రంపు మోముది
తెగువ కిమ్మగు నజిహ్మగము సుమ్మ,
కఠినంపుటనుసుట్రగపుఁబాఅవాతిది
తెగువ కిమ్మగు నజిహ్మగము సుమ్మ,
అంజలించిన మూడిక్ నాస్యంబు గలయది
తెగువ కిమ్మగు నజిహ్మగము సుమ్మ,

తే: కత్తెర తెఱంగు వదనంబు గాంచునదియు
తెగువ కనురూపమగు నజిహ్మగము సుమ్మ
గాఢతర మండలాగ్రజాగ్రన్ముఖంబు
తెగువ కనురూపమగు నజిహ్మగము సుమ్మ. 162

క. ధారావదయోవలయ
స్ఫారంబగు మార్గణంబు చక్రముఖ మనిం

దేరులపై వారణముల
బారులపై తెగువ కేరుపఱిచిరి ధీరుల్. 163

క. జంబుకవదనంబుసకా
శంబగు వక్త్రంబు గలది జంబుకముఖ మా
స్యం బాభషకంబానన
ముంబోలిన శరము శునకముఖమగు ధాత్రిక. 164

గీ. మకరికాముఖంబు మఱిజంబుకముఖంబు
కుక్కురాననంబు ఘోరలీల
మొసలి నక్కయేపి మొనసిన క్రైవడి
భండనమున రిపుల భంగ పఱుచు. 165

చ. యుగములు కార్ముకంబులును యుగ్యములుం బడగల్ గొడుంగులుం
నొగలును గంకటంబులును నుగ్గులుగా ధరణీతలంబునం
దెగి పడనేయఁబూనఁగ విధించిరి ఫల్గములం ధనుర్ధరుల్
తగు కరవీరపిప్పల పలాశనికాశములౌ నలుంగులక్. 166

సీ. గజపదాననమైన గజపాదముఖమది
బలితంపు టినుపతాపల నగల్చు
చిలువవా చెలువంబు గలది సర్పముఖంబు
మకుటాదిదళనోద్యమంబు దాల్చు
చారు పిప్పిల పలాశ ముఖంబు ఫల్లంబు
దూది జోడులు విండ్లు దుస్సిపాఱు
నళిన నాళోపమాననము నాళముఖంబు
కనదయఃఫలక భేదన మొనర్చు

తే. ప్రాకటంబుగ నడుమ శలాక గూర్చి
రంగుగా జేవు రలఁది నరంబు సుట్టి
గరులు నాల్గిడి కఠినంబుగా నమర్పి
నిట్టి విన్నాణములు సూపు నీశరములు. 167

చ. పలకలు మూడునాలుగును భాసిలుబెత్తెడలుం గమర్చియ
ప్పలక నుసుల్ గురిగఱులు పార్శ్వములందును రెండు పింజకుం
సెలవులు రెండుగా నదికి జేవ్ర రలంది నరంబుఁ జుట్టినం
దలమగు సాయకంబినుపతాపలలోపల గాఁడిపారెడిక్. 168

వ. వెండియు దూరాపాతి శరవిధానం బుపన్యసించెద నాకర్ణింపుము.169

క. ఈ మహి వరకార్ముకవి
ద్యా మహిమలు దూరపాత నా ర్హాములనుచుక్
నేమించిరి శరముల ము
క్తాముఖము శిలీముఖమ్ము కలికాముఖమున్. 170

వ. తద్విధానంబునకుం దగిన సాధనంబు లెవ్వియనినం బ్రశంసించెద
నాకర్ణింపుము. 171

క. కాండేక్షుకాండ మొకటి య
ఖండిత గిరికర్ణికారకాండ మొకటియుక్
దండిగ దూరాపాతన
కాండ విధానంబునకును గరిమ వహించుక్. 172

క. ఓలి గిరికర్ణికారము
మేలై యూరెంటిలోన మెచ్చుల్ గులుకుక్
వాలాయంబుగ సింగపు
వాలము వలె మీఁద మీఁద వలమై యునికిక్. 173

సీ. పైపయివలముగాఁ బ్రబలి పర్వము లేక
కోమలంబగు కొండగోరు కట్టి,
అచ్చునఁ దిగిచి తోయంబులలో నుంచి
మానక నచ్చున మరలఁ దిగిచి,
యీ టార్చి మొదలు బెత్తెఁడు దక్కఁ రెండుగాఁ
జీలిచి లోపల బూలవాపి,
యవల జేవురలంది యదికి దారముఁ జుట్టి
రెండు మూఁడు దినంబు లుండనిచ్చి,

తే. అపుడు సడలించి గరిదీర్చి హంసపాదిఁ
జేసి పుంఖంబులలుఁగులు చేసి గరులు
నేరుపున గూర్ప నిట్టిది దూరపాత
నంబుగల బాణముల విధానంబు సుమ్ము. 174

వ. మఱియు నొక్క విశేషంబు కలదు. 175

క. బెడఁగైన పులుఁగు చర్మము
గుడు సెడలిచి జేవురలఁది కురువిందపురా
వొడిసల్లి యార్చి దాతురు
కడిది శరాసనముల గఱి దీర్చుటకుఁ. 176

వ. ఇట్టి సంస్కారంబు హంసపాది యనందగు, మఱియును. 177

సీ. అలతులాదండాభ మగు శరంబు రచించు
విభము తన్మానంబు విస్తరింతు,
జిగిగల కఱ్ఱి దీర్చిన యోగ్యమైయుండు
చేవఁ జెక్కిన నతిశ్రేష్ఠతరము,
పుంఖ మగ్రము సన్నములు సేయగాఁ దగు
మధ్యంబు వలముగా మనుపవలయు,
మొదట పుంఖము దీర్చి ముఖము పుంఖముకన్న
సన్నంబు గావింప జను ధరిత్రి,

తే. గలుగు శరముల మానంబుకంటెఁ గొఱఁతఁ
గాంచు సార్ధాంగుళము వాని నెంచి చూడ
కొద్ది మెకముల ఖగములఁ గూలనేయఁ
దగు తులాదండ సన్నిభంబగు శరంబు. 178

వ. ఇంక నాళీకంబులను శరంబుల మానంబును, తదనుబంధంబులగు లక్షణంబులు వివరించెద నాకర్ణింపుము. 179

ఉ. తూకొను నన్ని బాణములు తూఁచినకై వడిఁ దూఁచ మానముఁ
దీకొనుచుండు జేన కొలదిం బయి నంగుళ మాత్రమేనియుఁ

బై కొను నంగుళద్వితయ మాత్రపు తొక్కలు నాల్గు నుర్వినా
ళీకములంచు పేరులు లలింగని దోనెలఁ దూగు బాణముల్. 180

చ. పలకలు నాఱు నెన్మిదియు భాసిలు మించుటలుంగు మోమునం
గలిగి శలాక గూర్పఁబడి గాఢపు లోహమయంపు కట్టులం
బలిమి వహించి పుంఖమున భాసిలి తొక్కలు మూఁడుదాల్చి ని
శ్చల దృఢలక్ష్య నిర్మథనసాధనమై తగు నారసంబిలన్. 181

వ. అట్టి నారాచంబునకుం బర్యాయ నామంబులును దద్భేదంబులును,
నేయందగిన కొలందులును, దద్వినియోగంబులును, దదనుబంధము
లగు విశేషంబులును, సవిస్తరంబుగా వివరించెద నాకర్ణింపుము- 182

సీ. ప్రక్షేపణంబు నారాచంబు నాఁజను
నారసంబునకును నామధేయ,
మందు శుద్ధము మిశ్రమన రెండు విధములై
ధీర సమ్మతముగాఁ దివురుచుండు,
నాయసంబగు శుద్ధమంతశ్శలాకంబు
మిశ్రభావంబున మెలపుగాంచు,
సారిది నేకవిధంబు శుద్ధనారాచంబు
మిశ్రకం బష్టధా విశ్రుతమగు,

తే. నలుఁగు లష్టాంగుళంబుల కొలఁదినుండి
కొలుచుటకు నంగుళము వాసి కొఱత గాఁగ
లాఁతి నేకాంగుళంబు కొలంది దనుక
ప్రబలు నెనిమిది మిశ్రనారాచములకు. 183

వ. అందు ప్రథమోద్దిష్టం బగు శుద్ధనారాచంబునకు ననుబంధంబు లగు
విశేషంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 184

ఆ. పలక లెనిమిదాఱు ప్రాపించుక్రొవ్వాడి
యలుఁగు గలిగి పుంఖ మూది గాఁగ

గనదయోమయంబుగాఁ దగునారాచ
మొక్కవింటికొలఁది నునుపవలయు. 185

వ. అట్టి శుద్ధనారాచంబునకు వజ్రపుటలుం గమర్చిన వజ్రముఖంబు నాఁ
బరగుఁ దత్పరిభావం బుపన్యసించెద నాకర్ణింపుము. 186

మ. ఆహితహేమదీప్తవలయావలితంబయి పుంఖ మాదిగా
లోహమయంబు వజ్రపుటలుంగును నై తగు నారసంబుచే
నోహరిసాహరిత్ గుధర మొయ్యన దూయఁగ నేయఁగాఁదగున్
వాహనములున్ రథంబులును వారణముల్ భరమే పగల్వగన్. 187

క. కాంచనగిరి నెంచని హరి
నొంచెను రాఘవుఁడు పూర్వ ముగ్రస్ఫూర్తిన్
గ్రౌంచము భేదించెను ని
ర్వంచనుఁడై షణ్ముఖుఁడును వజ్రముఖమునన్. 188

వ. వెండియు నిట్టి శుద్ధనారాచంబునకు నొక్కవింటికొలందిఁ గఠినంబులగు
నయశ్శిలాఫలకంబు లేనియు భేద్యంబులైయుండు ద్విత్రిచతుర్ధనుఃప్రమాణంబులఁ గఠినలక్ష్య భేదంబునకు సంధానంబుల నలవిగాకుండు
నని పలుకుదు రిట్లు శుద్ధనారాచప్రకారంబు వివరింపంబడుఁ దక్కటి
యష్టాంగుళ సప్తాంగుళషడంగుళ పంచాంగుళ చతురంగుళ త్ర్యంగు
ళాంగుళద్వితయైకాంగుళంబుల కొలందుల నలుంగులు గలుగు
నెనిమిది మిశ్ర నారాచంబులం గల విశేషంబులు క్రమక్రమంబున
నుపన్యసించెద నాకర్ణింపుము. 189

గీ. అంగుళాష్టకోన్నత మగు నలుఁగుగలుగు
నారసము రెండు తెఱఁగుల గూడుపఁదగు
నలుఁగున శలాకపుంఖంబు నాన నొకటి
మధ్యమున రెండవ శలాక మలయ నొకటి. 190

వ. అందు ప్రథమోద్దిష్టప్రకారం బుపన్యసించెద నాకర్ణింపుము. 191

చ అలుఁగు శలాక పుంఖమున నంటఁగ మధ్యమ మేకఖండమై
యలుఁగును పుంఖ మగ్రమును నాదిమమై పొసగ ద్రిఖండమై
యలుఁగున పిం జె నందదుకులై చెలువొంది పసిండి కట్టునం
దలమగు నారసంబు ద్విరదం బరదంబు నగల్చు నుగ్రత. 192

క. అలుఁ గష్టాంగుళమానము
గలనారాచంబునకును గదులిడ నదియున్
బలువిడి శార్ఙ్గము కొలఁదిన్
జులుకన కఠినంపు గుణీని జొరనేయుటకున్. 193

వ. వెండియు నొక్కవిశేషంబు గలదు. 194

ఉ. ప్రోడతనంబునం గనకపుంఖము దాఁక శలాక నేకమై
కూడ నమర్చుచున్ గదులు గూర్చక తీర్చిన నారసంబునన్
వీడని పన్నిదంబునను విశ్రుతి మీఱి నిషంగిరంగమం
దీడుగ మూఁడువిండ్లఁ గొలఁదిన్ నినుపఁదగు లక్ష్యవేదికన్. 195

వ. మఱియు నీయష్టాంగుళనారాచంబు సార్ధశార్ఙ్గత్రయంబు కొలదిని సార్ధశార్ఙ్గపంచకంబున కొలందినిం గఠినలక్ష్యంబున సబాటంబుగా నడిపిన ధనుర్ధరుండు ధనురాగమసాంప్రదాయజ్ఞుండని నిర్దేశింపంబడు, నిట్లు ప్రథమోద్దిష్టంబగు నీయష్టాంగుళాయోముఖనారాచంబునంగల విశేషం బుపన్యసించితి, ద్వితీయోద్దిష్టంబగు నయ్యష్టాంగుళాయో ముఖనారాచంబునంగలవిశేషంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 196

చ. అలుఁగుశలాకకున్ నడుము నానఁగ మాఱుశలాకఁ గూర్చుచో
నలుఁగును మూఁడుఖండములు నాదటఁ బుంఖముగా నమర్చినన్
నలువుగ నైదుఖండములు నాల్గదుకుల్ గనుపట్టుచుండు ని
మ్మిల నలుఁగంగుళాష్టకసమూర్జితమై తగు నారసంబునన్. 197

వ. వెండియు నిన్నారాచం బేకశార్ఙ్గంబు కొలందిం గఠినలక్ష్యభేద
నంబగు నదియునుంగాక. 198

గీ. అనిశ మష్టాంగులోత్సేధ మలుఁగు గలుగు
వెడఁదనారాచ మది లక్ష్యవేధి యందు,
సార్ధ శారంగత్రయాయతి సార్ధశార్ఙ్గ
పంచకాయతి నేయుట పౌరుషంబు. 199

వ. మఱియును. 200

గీ. ఆయసంబు నిశిత మష్టాంగుళాయతా
ననము గలుగునట్టి నారసంబు
లయిదు విండ్లకొలఁది నవల లక్ష్యంబున
గాఁడిపాఱ నేయఁగా భరంబు. 201

వ. మఱియు నొక్కవిశేషంబు గలదు; పూర్వోక్త ప్రకారద్వయలక్ష్యతంబు లగు నిట్టి మిశ్రనారాచంబుల కుభయపక్షంబులు నుపవలయు నంగుళాష్టకపరిమాణంబున నలుంగు లునుపుటయు, లక్ష్యభేదనంబునం గొలందియు నొక్కటియగుట నేకవిధంబుగా వక్కాణింపంబడియె, నిదియును శుద్ధనారాచంబు కరణి నత్యంతకఠినలక్ష్యంబేనియు శార్ఙ్గంబు కొలంది నడపిన నిరర్గళంబై భేదింపం జాలియుండు, వెండియు బహుప్రయోగకుశలుం డగు ధనుర్ధరునిచేతంగాని సార్ధశార్ఙ్గత్రయ సార్ధశార్ఙ్గపంచకదూరస్థం బగు లక్ష్యంబున నిర్వక్రంబుగా నడవకుండు ని ట్ల ష్టాంగుళనారాచ ప్రకారంబు నిర్ణీతంబగు, నింక సప్తాంగుళంబును, షడంగుళంబును, పంచాంగుళంబును, గొలందులుగా నలుంగు లమర్చిన నారాచత్రితయంబునుంగల విశేషంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 202

చ. ప్రదరరసాచలాంగుళ పరస్పరదీర్ఘములౌ నలుంగులఁ
బదపడి మూఁడుచందముల భాసిలుచుండెడు నారసంబులం
దదుకులు నాలుగుం దునుకలైదును మధ్యగమై శలాకయుఁ
గుదురుగ మూఁడుపక్షములు గూర్తురు కొద్దులు గొప్ప లేనియుఁ. 203

వ. మఱియు నిన్నారాచంబులందు, 204

గీ. అరయ సప్తాంగుళోత్సేధ మలుఁగు గలది
యనువుగ షడంగుళోత్సేధ మలుఁగుగలది
యవలఁ బంచాంగుళోత్సేధ మలుఁగుగలది
నికట దూరలక్ష్యంబుల నినుపవచ్చు. 205

వ. వెండియు నొక్కవిశేషంబుగలదు. 206

గీ. దూరమున నుండి లక్ష్యంబు దూయనేయు
నాణెమగు గొప్పతెక్కల నారసంబు
కదిసి లక్ష్యంబు కరకరి గాఁడనేయ
నలువ మగుఁ గొద్ది తెక్కలనారసంబు. 207

వ. ఇట్టి నారాచత్రితయంబునకుం గలినలక్ష్యభేదం బునం గొలంది యెట్టి
దనిన. 208

గీ. వినుము పదునొకండు వింట్లకొలందికి
నడుపరాదు మిగుల నారసంబు
మిగుల నడుపునేని మిక్కిలి నాటదు
నాటదేని జారు నైపుణంబు. 209

వ. మఱియు షడంగుళనారాచంబు సూచీసదృశంబుగా నలుం గమర్చిన
సూచీముఖంబునా బరగుఁ, దత్పరికారంబును, దద్వినియోగంబును
నిరూపించెద నాకర్ణింపుము. 210

చ. అదుకులు నాలుగుం దునుక లైదును మధ్యమునఁ శలాకయుఁ
గదియఁగ సూచికాకృతి ముఖంబు షడంగుళదీర్ఘమై తగుఁ
బదపడి మూఁడుతెక్కలును భాసిలుచుండెడు నారసంబునం
గదనమునందు శత్రువుల గాత్రముఁ గూర్తును సూచికాకృతిఁ. 211

వ. ఇట్లు సప్తాంగుళ షడంగుళపంచాంగుళంబుల కొలంది నలుంగులుగల
నారాచత్రితయంబులంగల విశేషంబులు వక్కాణింపంబడె, నింక
చతురంగుళ త్ర్యంగుళాంగుళ ద్వితయైకాంగుళంబుల కొలంది నలుం
గులు గల నారాచచతుష్టయంబునంగల విశేషంబు లాకర్ణింపుము. 212

ఉ. ఆగమవహ్ని దృక్చ్ఛశధరాంగుళదీర్ఘముతౌ నలుంగులన్
భాగయ మూఁడుపక్షముల భాసిలు నాల్గును నారసంబు లా
లాగున లోనమాఱుట శలాకికఁ గూర్పమి నాల్గు ఖండముల్
లోగడలందు మూఁడదుకలుందగి దూరము దూఁగునాజిలోన్. 213

వ. వెండియు నిన్నారాచాష్టకంబునం దష్టాంగుళ సప్తాంగుళ షడంగుళ పంచాంగుళంబుల కొలందినలుంగులు గల నాలుగు నారాచంబు లతి క్రూరంబులు, తక్కుఁగల చతురంగుళ త్ర్యంగుళాంగుళ ద్వితయై కాంగుళంబులకొలంది నలుంగులుగల నాల్గునారాచంబులు లఘు ప్రాయంబులును, దూరగంబులునై విభజింపంబడు, నిందు యుద్ధం బుల నియ్యెనిమిది నారాచంబులకు వినియోగంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 214

సీ. అష్టాంగుళం బలుం గమరు నారాచంబు
భార మంభారీల బారిసమరు,
నలుఁగు సప్తాంగుళం బమరు నారాచంబు
వడి నయోమయరథావళి నగల్చు,
నాఱంగుళములయ ల్గమరు నారాచంబు
స్ఫుటతరోరశ్ఛదంబులఁ బగల్చు
నలుఁగు పంచాంగుళం బమరు నారాచంబు
హయశాలఫలకంబు లాడిపారు,

న ట్లొకటి రెండు మూఁడు నాల్గంగుళముల
కొలఁదియలుఁగుల నారాచములను నాల్గు
భటతనూభేదకంబులై పరగు నిట్లు
వెలయు నెనిమిది నారాచముల తెఱఁగు. 215

మ. ముంగల నారసంబులకు ముష్టులు తొమ్మిది దూరపాతికే
కాంగుళ మంగుళ ద్వితయమైన కొదం బది ముష్టులుండుఁ ద
క్కుఁగల సాయకావళులకుం బదిముష్టుల మానముండు నీ
యింగిత మాకలింపఁదగు నెక్కువతక్కువ నిక్కువంబునన్. 216

వ. వెండియు నిట్టి సకలవిధంబులగు శరంబులకుం బ్రమాణంబులు నిరూ
పింప నుపాయంబుగల దాకర్ణింపుము. 217

మ. జ్యాలతమానమున్ మటియు శార్ఙ్గపు మానము రెండు నొండుగా
జేలిచి మూఁడుభాగములు దీర్చుచు నందుల నొక్కభాగమున్
హాలి శరప్రమాణమగునం చలభార్గవరాముతోడ గా
రీలలనావిభుండు వివరించె జగద్ధితకార్యధుర్యుఁడై. 218

వ. అ ట్లగుటం జేసి మార్వీశరాసనమానంబు లొక్కటిగాఁ గలయం
గూడి యాది మూఁడుభాగములుగా విభజించి యందొక్కభాగంబు
కొలంది శరంబుల మానంబు నినుపందగు ననిన విని పాకశాసనతన
యుం డాచార్యున కిట్లనియె. 219

క. నాలుగు కొలఁదుల శరములు
నాలుగు కొలఁదుల శరాసనంబులు గా ముఖ్
బోలించితి రేధనువున
నేలాగునఁ గూర్పవచ్చు నిషువుల కొలఁదుల్. 220

వ. అనిన నాచార్యుం డిట్లనియె. 221

సీ. పదియాఱుముష్టుల బాణాసనమునందు
తెగువ బాణంబులు దివియవలయు,
పదియేను ముష్టుల బాణాసనమునందు
దూరపాతిశరంబుఁ దొడగవలయు,
పదునాల్గుముష్టుల బాణాసనమునందు
నారాచనికరంబు నడుపవలయు,
పదుమూఁడు ముష్టుల బాణాసనమ్మునం
దిలఁ దులాదండేషు వేయవలయు,

గీ. నే కొలఁది బాణ మేవింట నేయవలయు
నా కొలఁది బాణ మావింట నాకలించి
కొలఁది వివరించినట్లుగాఁ గూర్తు రేని
తొడిగిన శరంబు చక్కఁగా నడుచుచుండు. 222

వ. వెండియు బాణాసనంబు కొలందికి ముష్టిమాత్రంబు కొలంది కొఱఁ తగా మార్విం గొలందిఁ గూర్పవలయుఁ; దత్ప్రకారంబు మార్వ్యుప్రకరణంబున వివరింపంబడు నట్లగుట పదునాల్గుముష్టుల శరాసనంబులును పదుమూఁడుముష్టుల మార్వ్వియును, నీరెండు కొలందులు కలయం గూడిన నిరువదియేడు ముష్టులగు నందు మూఁడవపాలు తొమ్మిది ముష్టులగుటంజేసి నారాచంబుల కొలంది తొమ్మిదిముష్టు లనం బరగు, నివ్విధంబున తక్కు-నుం గల బాణంబులకుం దగిన బాణాసన జ్యాయుగళంబుల మానంబులు కలియంగూడి పూర్వోక్త ప్రకారంబున కొలంది గూర్పవలయు, నట్లు కొలందు లేర్పరచిన నర్ధాంగుళమాత్రం బేనియు నంగుళమాత్రం బేనియు నెచ్చుతగ్గులుండిన నక్కొ-దువ యలుంగుల తారతమ్యంబునం బ్రాపించునని నిర్ణయింపందగు, నిట్లు సాయకంబులకుం గొలందు లేర్పఱించందగు మఱియును. 223

క. తులకుం దూఁగిన విశిఖము
తలఁచిన లక్ష్యంబు నడుమ దవులుఁదిరంబై
తులకుం దూఁగని విశిఖము
తలఁచిన లక్ష్యంబు నడుమఁ దవులదు చలమై. 224

వ. అట్టి శరతులనాకలనంబు వివరించెద నాకర్ణింపుము. 225

క. వాలాయమ్ముగ శరములు
పోలింపగ రెండు పాళ్ళు పుంఖము వైపుక్
బా లలుఁగు వైపు దూఁచిన
హాలిం దుల దూఁగవలయు నటునిటు సమమై. 226

వ. మఱియును. 227

క. అలుఁ గుండెడు భాగమ్మున
బల మునిచిన సాయకంబు పరగుం దిరమై
అలుఁ గుండెడు భాగమ్మున
బల మునుపమి సాయకంబు పరగదు జడమై. 228

గీ. అగుట నలుఁగు గలుగు నగ్రభాగమ్మున
పాలు పింజవైపు పాళ్ళు రెండు
గాఁగఁ గొలిచి తూఁచఁగాఁదగు బాణముల్
గురువు లఘువుఁ జూచి కూర్చు నపుడు. 229

సీ. కాండేతు విష్కాసికయు వాయసేతువు
కాకేతు వనగను గనప తెల్లు,
కాండ ప్రకాండముల్ గలుగు నాతెల్లున
నానత పర్వంబు లాయతములు,
కాండేతుకాండ ప్రకాండ ఖండంబులు
ప్రధనసాధనములై పరిఢవిల్లు,
నట్టి ఖండములు సోయగముగా నచ్చున
వడివంక దీర్ఘఁగా వలయు నండ్రు,

తే. ధృతి పసిఁడి తీవ లచ్చునఁ దిగిచినట్లు
తిన్నఁగా మూఁడు మారులు దిగిచి చూచు
నప్పుడు నొగులక కఠినంబు లగుచు నిలుచు
ఖండములు గూర్పఁగాఁదగు ఖగములందు. 230

వ. అని మఱియు నిట్లనియె. 231

క. అచ్చున దివియందగు శర
మచ్చున దివిచిన సవాటమై గుటికొఱికుక్
గ్రచ్చర నచ్చున దివియుట
విచ్చలవిడి నీకు నిపుడు వినిపింతుఁ గృపన్. 232

చ. అమరగ నైదు వ్రేళ్ళు చతురస్ర మయఃఫలకంబు నాల్గురం
ధ్రములదిగాగ ధారు వివరంబునఁ దార్చి యనిం దదీయరో
కముల శరంబు సేయఁదగుఁగట్టగమిన్ మెలిదీరఁ దీసినన్
గ్రమమున నంబకంబులు నరాళములై కనుహట్టు కారుణిన్. 233

వ. ఇట్లచ్చునం దివిచిన కాండేక్షుఖండంబుల నారాచంబులుం దక్కటి
బాణంబులుం గావింప వలయు, నట్లు దీర్చిన బాణంబుల నదుకు
లును ఖండంబులును విభజించెద నాకర్ణింపుము. 234

సీ. మొగి శుద్ధనారాచమును తులాదండాభ
మును నఖండాకృతిఁ దనరుచుండు,
నడుమ మూరు శలాక యిడని నారసముల
కాద్యంతములను రెం డతుకు లుండఁ,
నడుమ మూరు శలాక యిడిన వాగికి నెల్ల
నైదుఖండములు నా ల్గదుకులుండు.
తెఱఁగార దూరపాతి శిలీముఖములకు
నాద్యంతములను రెం డదుకులుండు

గీ. తక్కునుంగల విశిఖ వితానమునకు
ఖండములు నాలు గదుకులు గలుగు మూఁడు
వజ్రముఖ మగు నారాచవరమునందు
ఖండములు రెండు నదుకు నొక్కటియు గలుగు. 235

వ. మఱియు నలుంగుల తెఱంగు వివరించెద నాకర్ణింపుము. 236

గీ. అతి సునిశితాగ్రభాగమై యూఱు పలక
లష్టఫలకంబు లేనియు నధిగమించి
కజ్జలోనుండి మొలచిన కరణి నలుఁగు
రహి గులుకుచుండవలయు నారాచములకు. 237

వ. వెండియుఁ దక్కునుంగల బాణంబుల యలుంగుల ప్రకారంబు తత్ప్ర
త్ప్రకరణంబుల వక్కాణించితి నింక నీ యలుంగులకుం బద నిడం
దగిన శుద్ధద్రవ్యకూటంబు గలదు, వివరించెద నాకర్ణింపుము. 238

సీ. పటిగ ముప్పదియూఱు భాగంబు లలదుల
సాఁబాలుగా నవాసాగరంబు,
సైంధవలవణంబు జత గుల్లసున్నంబు
పది పది బాణముల్ పొదిపి నూఱి,

జలముల లెస్సగాఁ గలపి తజ్జలములఁ
గాండంపు టలుఁగులు గ్రాఁచి ముంచి,
వెడలఁగఁ దివియుచో విశిఖంపుటలుఁగుల
నెఱి మూఁడు వర్ణముల్ నిలుపవలయు,

గీ. అరసి తెలిచాయ కొన్నిటి యలుఁగులందు
నసిత వర్ణంబు కొన్నిటి యలుఁగులందు
నిటు లుభయమిశ్రమగు పాల యూఁకవర్ణ
మనఁ బదంబుగాఁ గొన్నిటి యలుగుఁలందు. 239

వ. వెండియు నిట్లు పద నునిచి వేర్వేఱ ధవళవర్ణంబులును, కృష్ణవర్ణం బులును, తదుభయ మిశ్రవర్ణంబులునుంగా విశిఖంపుటలుంగు లేర్ప అచుటకు ఫలం బాకర్ణింపుము. 240

చ. అలుఁగవదాత్తమైనఁ బద నండెడు బాణము ప్రాణిభేదకం
బలుఁగు వినీలమైనఁ బద నండెడు కాండము దారుభేదకం
బలుఁగుల పాలయూఁక విధమా పద నండెడు సాయకం బయఃఫలక విభేదనంబనుచుఁ బల్కుదు రాదిమచాపశిక్షకుల్. 241

వ. ఇంక పక్షిప్రకారం బుపన్యసించెద నాకర్ణింపుము. 242

క. పత్రమ్మును వాజమ్ము ప
త్రమ్మ గదు త్తనంగఁ బక్షిహ్వాయముల్
ధాత్రిం గనఁదగు శుభచా
రిత్రా గరి తొక్క యనఁగఁ బృథివిం దెనుఁగుల్. 243

గీ పృథివి నారాచములలోన రెండిటికిని
విను తులాదండ నిభశరంబునకుఁ దక్క
బాణముల కెల్ల గడు లేదు పర తు రవియుఁ
గంకగృధ్ర మయూర పక్షములు సుమ్ము. 244

వ. మఱియు నొక్క విశేషంబు గల దాకర్ణింపుము. 245

క. గరిగల బాణము కరణిఁ
గరిలేనిది నిశ్చలంబుగాఁ జన దగుటఁ
గరు లంబకంబులకు నే
ర్పరతురు విజ్ఞాన ఘనులు ప్రాక్తనులు మునుల్. 246

వ. శరంబుల గరు లునుపందగిన విన్నాణంబులఁ పన్యసించెద నా
కర్ణింపుము. 147

గీ. రెండుగాఁ బక్షములఁ దీర్చి రేఖవారు
పింజపై కజ్జయును జివ్వి పెనుపు మీఱ
గరు లదికి కత్తిరింతురు కౌశలమున
నాశుగంబుల తారతమ్యంబు లరసి. 248

ఉ. ఆచితపుంఖభాగమున కంగుళమాత్ర మెడంబు గాఁగ నా
రాచములందు పక్షముల రాజిల దీర్ఘట నాణెమండ్రు నా
రాచము దక్క తక్కిన శరంబులనన్నిట పుంఖ మానగా
సూచిత వైఖరిం గరులు చొప్పడఁ దీర్పఁదగున్ యథావిధిన్. 249

గీ. అధరముల రెండు సెలవులయందు రెండు
పక్షముల నాలు గిడఁ దగు బాణములకు
నధరముల రెండు సెలవిపై నమర నొకటి
గరులు మూఁడిడఁగాఁదగుఁ గాండములకు. 250

వ. వెండియుఁ జక్రముఖార్ధచంద్రప్రముఖంబులగు నీరంచుటలుంగుల
బాణంబులకుం గరు లునుప నుపాయంబు గలదు. 251

శా. పర్వగ్రంథి కదంబకంబు నడుమన్ భాసిల్లుఁ దద్గ్రంథికిన్
బూర్వల్ నాభికయంచుఁ బేరిడిరి మెప్పుల్ గూర్చు తన్నాభికిన్
నిర్వక్రంబుటలుంగు టీ రనుసుటీనెల్ నూలునం బట్టినం
బర్వంగాఁదగునయ్య పుంఖ ముఖపుం బైతెక్కకుం జక్కనై. 252

క. ఈరీతి పుంఖముఖమున
పైరాజిలు తెక్కగల్గు పైయనుసునకున్

దీరిక నాభికి సరిగా
గూరుచు నతఁడస్త్రశాస్త్రకుశలుం డనఘా. 253

క. ఇల నారాచంబులకును
విలసితగతి దూరపాతివిశిఖంబులకున్
గొలఁదిని దరతమములుగా
కలితనమున మూఁడు మూఁడు గరు లిడవలయున్. 254

క. దూరా పాతంబులకును
నారాచంబులకుఁ దక్క నాలుగు తెక్కల్
ధారుణి నిఖలాంబకముల
కారూఢిఁ గూర్చవలయు నార్యానుమతిఁ. 255

క. పక్షములు కలుగు బాణము
పక్షిగతి న్నభమునందుఁ బ్రాఁకు నచలమై
పక్షములు లేని బాణము
పక్షంబులు లేనిఖగము పగదిఁ బొదలున్. 256

వ. పుంఖోప సంఖ్యానంబు. 257

మ. నినుపం జూతురు పుంఖముల్ శరములఁ నీలంబు గోమేధికం
బును గాదుత్పలతమున్ ప్రవాళమును గెంపున్ వజ్రమున్ మౌక్తికం
బును వైదూర్యము పుష్యరాగశకలంబుల్ లోనుగా వన్నెకె
క్కిన రత్నంబుల దారు శృంగముల మాడ్కిఁ వాజివక్త్రాకృతిఁ.

క. కనకము వెండియు రాగియు
నినుమును దగరంబు సీస మిత్తడి కాంస్యం
బును సత్తు లోనుగా వసు
ధను గలలోహములఁ జేయఁదగు పుంఖంబుల్ 259

గీ. మల్లెమొగ్గ కరణి మఱి వాజివక్త్రంబు
కరణి సోయగంబు గల్గునట్లు
అలుఁగుకన్న సన్నమై తేజరిల్లఁగాఁ
దీర్చి పుంఖ మెలమిఁ గూర్చవలయు. 260

క. నారాచములకుఁ బుంఖము
లారయ మణిలోహమయము లతిభాసురముల్
దూరాపాతములకు సుకు
మారంబులు దారుశృంగమయపుంఖంబుల్. 261

గీ. ఫార్థ వేయునేల బాణంబు బలిమికిఁ
గొలఁదిఁజూచి పింజ గూర్చవలయు
కఠినములకు పింజ కఠినంబు గాఁదగు
లఘుశరముల పింజ లఘుతరంబు. 262

గీ. అలుఁగు గలుగు భాగ మగ్రభాగము దాని
కన్న సన్నమైన నదరు పుంఖ
మగ్రమునకు పుంఖ మధికమై యుండిన
గాఁడిపాఱు దంబకంబు గుటేని. 263

న. వెండియు నొక్కవిశేషంబు గల దాకర్ణింపుము. 264

గీ. ఆర్ద్రమహిషచర్మంబుచే నైనఁ జేప
పొట్టచే నైన జీవుఱ పుట్ట నవని
చాపములు సాయకంబులు సంఘటించి
సరవి నదుకుట కివి సుమ్ము సాధనమ్ము. 265

గీ, అనుచు నర్జునునకు నస్త్రగురుండు భా
వించి పలుకులీల విస్తరింప
నద్భుతముగ రామహర్షణఁ బ్రార్థించి
రవలి తెఱఁగు శౌనకాదు లెలమి. 266

మ. కరుణాసాగర సాగరాన్వయజనుఃకల్యాణ కల్యాణ సుం
దరసద్ధామక ధామకక్రమకలనా ధారాళ ధారాలస
చ్చరలీలాభర లాభరంజిత సుధీసంతాన సంతానవ
త్సురశోభావన భావనాతిగ మహ స్సూర్యాద సూర్యాదరా. 267

మాలిని. త్రిజగదవనదక్షా ధీరకోదండదీక్షా
విజయవిహితధాటీ విద్ధ నోపాటకోటీ
సజలజలదవర్ణా సంతతానందపూర్ణా
సుజనభరణశాలీ సూర్యవంశాబ్ధిహేళీ ! 268

గద్య, ఇది శ్రీమత్కౌసల్యానందన కటాక్షవీక్షణ పరంపరాసాదిత కవి తావిచిత్ర, సుకవిజనానుగ్రహపాత్ర, మైత్రేయసగోత్ర, నృసింహగురుపుత్ర, కృష్ణమాచార్యప్రణీతంబైన ధనుర్విద్యావిలాసం బను లక్షణగ్రంథంబునందుఁ గ్రమంబున నిష్టదేవతాధ్యానంబును, సుకవిభూషణంబును, కుకవి నికరావమానంబును, కృతికథా కల్పక వంశావతార వర్ణనంబును, స్వప్నవృత్తాంతోపన్యాసంబును, కృతిపతి గుణకీర్తనంబును, కథావతరణంబును, ద్రోణార్జున సమాగమంబును, ద్రోణుండర్జునునకు ధనుర్విద్యారహస్యంబు లుపదేశింప దొడగ కొనుటయు, విద్యాప్రభావనూచనంబును, గురుసంకీర్తనంబును, శిష్యవరణంబును, సఖండాఖండ కోదండద్వయనామోద్దేశంబును, ధనుర్నిర్మాణపరిమాణ ప్రముఖ విశేషవినిభాగంబును, మార్గణ పరిగణనాప్రీణనంబును శరవిధాన మాన ప్రశంసనంబును. పుంఖోప సంఖ్యానంబును, పక్షపరిమాణాది విశేష విభజనంబునుఁ లోనుగానేకోన వింశతిలక్షణంబులం దనరు ప్రథమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ.

ధనుర్విద్యావిలాసము

ద్వితీయాశ్వాసము.

క, శ్రీరఘుకులాబ్ధిసోమా
సూరిస్తుతదివ్యనామ శూరలలామా
మారీచమదవిరామా
నీరధరశ్యామ యీవనీరఘురామా. 1

వ. అవధరింపుము, అట్లు సావధానమనస్కులగు శౌనకాదులకుం బ్రమోదంబున కౌమహర్షణి చెప్పినట్లు వైశంపాయనుండు జనమే జయున కిట్లనియె నట్లు తొమ్మిది లక్షణంబులు సవిస్తరంబుగా విని తక్కుంగల లక్షణంబులు వినుటకుం గుతూహలంబునఁ బొదలు పార్థ నకుఁ గుంభసంభవుం డిట్లనియె. 2

క. ఆయోధన సమయంబునఁ
బాయక ధనురాశుగముల బలువిడి నూనం
దోయము లగు సాధనముల
నాయతగతి విస్తరింతు నాలింపు మిఁకన్. 3

ఉ. సాదికినిం బదాతికిని సంగరవేళల నొండు కార్ముకం
బూదగ దంతి దంతముల నొక్కటి లేడియడుంగు చాడ్పునన్
మేదురమైన చర్మమున మీనములీల పొడల్ దలిర్పగా
బోదనమీఱ నొక్కటియ ప్రోది ఘటింపుదు రద్భుతంబుగన్. 4

గీ. అట్టిసాధన యుగళంబునందు ధరణి
హరిణచరణాభ మేకచాపాశ్రయంబు

మీనముల మానములఁ గాంచి మెలపు గొలుపు
నది పదంపడి ద్విత్రి చాపాశ్రయంబు. 5

వ. మఱియును. 6

క. కంబళములనైనను ఁజి
త్రాంబరముల నైన ధర శరాసన రక్షా
ర్థంబుగ విరచింతురు సద
నంబుల డాఁచుటకు గవుసెనల నలువముగ్గఁ. 7

శ. వెండియు శరగోపనార్హాంబులగు తూణీరంబుల భేదంబులును, మానం
బులును తద్విధానంబులునుం బ్రశంసించెద నాకర్ణింపుము. 8

క. క్షోణి నుపాసంగంబును
తూణంబు నిషంగ మిషుధి తూణీరంబుఁ
తూణియు ననుఁ నామము లగుఁ
దూణీరంబునకుఁ బొదియు దొన యనఁ దెనుఁగునఁ. 9

వ. వెండియు. 10

మ. తనరుం దూణము లాఱుచందముల నందంబందు నందుం గవా
జిన బంధంబులు నాల్గు నాళఫలక స్నిగ్ధంబులై రెండు క్ర
న్నన సీయాఁటిలో గవాజినజముల్ నారాచభిన్నేషుల
న్ననుచుం నాళమయుంబు దారుభవముఁ నారాచ రక్షార్హముల్. 11

గీ. అగ్గవాజిన తూణంబులందు నాల్గు
శిఖరములు గల్గుదొన చతుశ్శిఖరమంద్రు
కణఁక నేకై కశిఖరంబు గలుగు నవియు
నేకశిఖరాభిధానంబు లిద్ధరిత్రి. 12

గీ. ఏకశిఖర మొకటి యాచతుశ్శిఖరంబు
నంగుళములు ముప్పదాఱు కొలఁది
అవల దొనల నొకటి యష్టాంగులోత్సేధ
మొకటి ద్వాదశాంగు లోచ్ఛ్రియంబు. 13

ఉ. సద్రసవద్గవాజిన నిషంగచతుష్టయ మాజితేజిపై
భద్ర గజంబుపై రథముపై ధరపైఁ గొనవచ్చు నాళికా
ముద్రితతూణముఁ ఫలకముద్రితతూణము యుద్ధరంగరం
గద్రథసామజార్వాములు గావు పదాతికి సాది కర్వాముల్. 14

సీ. షట్త్రింశదంగుళోచ్ఛ్రయముపై విప్పుగా
విలసద్గవాజినా వృతి నమర్చి,
అరవిప్పు సిరిగప్పు నరవిందముల చంద
మాకలింపుచు నాల్గు రేక లునిచి,
అతిమనోహరముగా నాశ్చర్య కరముగా
బంగారు జలపూఁత పాదుకొలిపి,
భర్మనిర్మిత చర్మ పట్టికా వలయంబు
తతమధ్య మేఖలాకృతి నమర్చి,

తే. చెలువ మమరఁ దీర్చునది చతుశ్శిఖరతూణ
మేకశిఖరంబులవిధాన మీదృశంబు
గాని శిఖరమానంబులఁ గలదు భేద
మమర నిన్నాల్గు కరికరాభములు సుమ్ము. 15

క. మూఁతలతోఁ బదిముష్టులు
బ్రాఁతిందగు నాళఫలక భవతూణంబుల్
మూఁతలగు రెండు ముష్టులు
మూఁతలుగా కెనిమిదేసి ముష్టులగు పొదుల్. 16

చ. ఎలమికొలందికై యిడిన యెన్మిదిముష్టులమధ్యనాళముఁ
వలగొని చుట్టునుం దిరుగువాఱఁగ మొగ్గల బంతికై వడిఁ
జెలువుగ వంశనాళముల జేవుఱు లందుచుఁ గూర్చి తీర్చి యి
మ్మ్మలఁ గదియింతు రా భరణిమూఁతవిధంబున మూఁత డానిపై॥ 17

క. ఒకనారాచమునకు వే
యొకనారాచంబు సోకకుండగ నినుపఁ

సుకరంబై నాలౌఘ
ప్రకట నిషంగంబు దనరు భవ్యంబగుచుఁ॥ 18

ఉ. రంజితలీల మేడమొగరంబు తెఱంగు తుఱంగలించుచే
ఖంజిగి గుల్కు దారు ఫలకంబులు జేవు అలంది కూర్చి పై
నంజలి కప్పు విప్పుల క్రియ న్మొగపుందెర పొప్పు మీఱు మూఁ
తంజెలు వాఱఁదీర్చునది దారుమయంబగు తూణ మిద్ధరఁ. 19

వ, ఈ యీఱు తూణంబులం గవాజిన తూణంబులు చతుర్విధయుద్ధార్హం
బులగునందు హాయారోహణంబులం దశ్రమంబులు పదక్రమంబులం
దూణంబులు గట్టాయితంబులుగా ధరియించుటకుం దగిన సాధనంబై
మేఖలాబంధంబుగలదు. ఆట్టి మేఖలాబంధంబునకు లక్షణంబును,
తద్ధారణంబును బ్రశంసించెద నాకర్ణింపుము. 20

ఉ. కొండి ధ్రువంబుగా మొదటఁ గూర్చిన బాఱెడు చర్మపట్టికా
ఖండము మధ్య రంధ్రితసుకాంచన పద్మచతుష్క మగ్రమం
దుండగ నంగుళద్వితయ మోలి వెడల్పు ఘటిల్ల నొప్పు నా
ఖండము జోడుగాఁ గురుచఖండ మిడం దగు మూఁడుజేనలఁ॥ 21

గీ. అట్లు సార్ధాంగుళము వెడ ల్పమరుచున్న
మూఁడు జేనలఖండంబు జోడుచేసి
తీర్చి తూణాసనము క్రిందఁ దిరిగిరా న
మర్తు రది మేఖలాలలామంబు ధరణి. 22

వ. మఱియును. 23

క. శిరమున సింహలలాట
స్ఫురణం బిడి జేనకొలఁది సుదీయవిధమునం
గరిదంతంబున ఖండము
మురువుగ రచియింతు రవల మొన వక్రముగాఁ॥ 24

గీ. దాని సింహలలాటంబు దరియ మూఁడు
వ్రేళ్ళకొలఁదిని నిడుపుగా వీడఁదొలఁచి

వివరమున పట్టికలు గూర్చి వెడలఁది గిచి
దక్షిణశ్రోణి దొన ప్రవేఁ దాల్చ వలయు. 25

వ. వినుమట్లు తూరికాకారంబునం దీర్చిన దంతశలాక శీర్షంబునం దన రెడు వివరంబునం గురుచపట్టికాఖండంబు మొన మరలం దిగిచి, కూర్చిన తూణీరంబు శ్రోణిస్థలంబున నిట్టట్టుం జలింపక దృఢసంహతం బగున ట్లవలగ్నంబున లగ్నంబగు కనకధట్టికాపట్టిక నట్టిదంతశలా కికం గీలించి దీర్ఘబగుచుం బసిండి జలపూఁతలం దశతశమను నెత్తళు కులు కులుకు వాటింపం దనతారు చర్మపట్టికాలలామంబు మధ్యం బునం దిరుగువారం ద్రిప్పి, యగ్రంబునం గల కమలచతుష్టయంబు నందొక్క కమలగర్భరంధ్ర గర్భరంధ్రంబున నయోమయంబగు కొండిం దవులించిన, దక్షిణ శ్రోణితలంబునఁ దూణీరంబును వలపి ఱుంద దంతశలాకయుం దనరు. నిద్ధారణం బాశ్వికుల కనుగుణం బగుఁ బాదచారులకుం దగిన కొలంది ధరియింపందగు నింక మౌర్వీ లక్షణ విధానంబు లేర్పరించెద నాకర్ణింపుము. 26

క. మౌర్వీజ్యాగుణశింజిను
లుర్వీ నామములు నారి కొనరించుటకుఁ
మూర్వాత్వర్ సూత్రంబు ల
ఖర్వంబగు పట్టుధమనికలు సాధనముల్. 27

వ. అట్టి గుణంబునకు యథాను గుణంబుగా విధానంబుగల దాకర్ణింపుము.

సీ. నరములచేఁ జాగ నారచే నైనను
గళుకుగా సూత్ర మొక్కటి ఘటించి,
వలముగాఁ జుట్టు దావలముగాఁబట్టు కే
వలముగాఁ దిరిగి రావలను పటిచి,
మెలిదీఱ సారించ మేలు వక్కాణించ
నలఁతి సంజ్ఞాసూత్ర మాకలించి,
వలకన్నువలెఁ జెన్ను గలకన్ను లలరార
నట్టిట్టుగా సూత్ర మలవరించి,

నవరణమ్ములఁ గూర్చగాఁ దివురు రెండు
గొనయముల రెండు కొలఁకులకొనల నాగ
బంధ మొనరించి మధ్యంబు పట్టుత్రాటఁ
గట్టఁదగు నంగుళీచతుష్కంబు కొలఁది. 29

క. ధనురాగమోదితంబులు
ధనువుల సవరణములందుఁ దార్పఁ హితంబుల్
గొనయము లనఁగా నవియును
ఘనతరధమనీలలామకములు కుమారా. 30

గీ. నరముచాగనార నాణెంబు గల పట్టు
వెదురుపేడు లోక విశ్రుతముగ
వంశభవశరాస వరశింజినీ విధా
నంబులకును సాధనంబు లండ్రు. 31

వ. మఱియు మూరాపాతార్హంబులైన శరాసనంబులకుం గూర్పందగిన
మూర్వీలలామంబులకు విధానంబు గల దాకర్ణింపుము. 32

గీ. పరువమై డాలుమేలగు పట్టునూలు
కొలఁది కగునట్లుగాఁ బోసి కుదురుచేసి
మైనమున దీసి కూర్చిన మఱియు వాసి
గులుకు దూరగవిశిఖానుగుణము గుణము. 33

వ. అట్లుం గాక మఱియును. 34

క. జలముల గోధూమము లిడి
సలసలమనఁ గాచి కాచి చాపము కొలఁదిన్
బలువిడి పోసిన పట్టా
జలముల నుడికించి తీవిచి సమ్మద మొదవన్. 35

సీ. పదియాఱుముష్టుల బాణాసనమునకు
పదియేను ముష్టులై పరగు మూర్వి,
పదియేను ముష్టుల బాణాసనమునకు
పదునాల్గు ముష్టులఁబరగు మూర్వి,

పదునాల్గుముష్టుల బాణాసనమునకు
పదమూఁడు ముష్టులఁ బరగు మార్వి
పదమూఁడు ముష్టులబాణాసనమునకు
పదిరెండు ముష్టులఁ బరగు మార్వి,

గీ. యేకొలందిని గార్ముకం బెసగుచుండు
నా కొలంది యథావిధి నాకలించి
కొలఁది కొక ముష్టి కొఱఁతగాఁ గూర్చవలయు
గుణము ధనురాగమజ్ఞానకుశలుఁ డగుచు॥ 36

వ. ఇఁక నంగుళీత్రాణంబుల లక్షణంబులును, తద్ధ్వనిదోషగంబులును, తత్సాధనంబులును, ప్రశంసించెద నాకర్ణింపుము. 37

క. ఈవిద్యకు సాధనములు
భావింపఁగ నాల్గు ముఖ్య భావము గాంచున్
భూవలయంబున గుణవ
ల్లీ విశిఖ శరాస నాంగుళీత్రాణంబుల్॥ 38

గీ. అందు శరధనుర్జ్యా త్రితయంబు కరణి
గాదు విను మంగుళీ త్రాణ మూదకున్న
దొడుగనగు బాణములు పెక్కు దొడుగరామి
నంగుళీత్రాణ మిడఁ దగు నండ్రు బుధులు॥ 39

వ. వెండియు, 40

గీ. బాతుముక్కు-రీతిఁ బటుహంసపక్షంబు
రీతి, నిమ్మబద్దరీతిఁబిప్ప
లచ్ఛదంబురీతి లలిదీర్ఘరంగుళీ
త్రముల నాల్గు తెఱఁగులమరునట్లు. 41

గీ. బాతుముక్కు-రీతి భాసిల్లుచుండెడు
నంగుళీత్ర మవని నరసిచూడ

భాతి నమరుచుండు నూతనాభ్యాసికి
విశిఖనిచయ మేయు వేళలందు॥ 42

చ. పదపడి హంసరోమ్మువలె భాసిలుచుండెడు నంగుళీత్రముల్
ముదమున లక్ష్యవేది శరముల్ నినుపం జను ధన్వికిన్ దగున్
గుదురయి నిమ్నబద్ధవలె గుండ్రనగాఁ దగు నంగుళీత్రముం
బొదువగు దూరపాతిశరపుంజసమాకలనానుకూలమై॥ 43

ఉ. ఏనుఁగు నెక్కి సాహిణము నెక్కి రథోత్తమ మెక్కి పోరులం
దైనను వేఁటలాడు నెడ నైనను బర్వ్వులువాఱుచున్ యదృ
చ్ఛానిరతిన్ ధనుర్ధరుఁడు చర్మవినిర్మిత మంగుళీత్రముం
బూని శరంబు లేయ నగు బొట్టనఁ ద్రోవేలు చలింపకుండుటన్॥ 44

శా. క్ష్మోణి న్మద్గువిషాణఖండమున సద్గోధాంగచర్మంబునన్
మాణిక్యంబున రూప్యకాంచనములన్ మత్తేభదంతంబునన్
నాణెంబుల్ వెదచల్లఁ దీర్చుదురు విన్నాణంబుతో నంగుళ
త్రాణం బంగుళ రక్షకం బగుట సిద్ధం బయ్యెఁ దన్నామమున్॥ 45

గీ. ఇందు మొదలిటి మూఁడును హేమరజత
మణి గజవిషాణ పాషాణ మద్గుశృంగ
ముల రచింతు రయ్యశ్వత్థదళముఁబోలు
నంగుళిత్రంబు గోధాజినార్జితంబు. 46

గీ. క్రౌంచచంచుపుటాకృతి గజవిషాణ
ముఖ్య పూర్వోక్తసాధనములను బొడవు
గా యథావిధి రచియింపఁగా నెసంగు
నంగుళిత్రంబు నూతనాభ్యాసములకు. 47

వ. ఇట్లు బాతుముక్కుకరణిం బురణించు నంగుళి త్రాణంబునకు విధా
నంబు నిరూపితం బగు, నింక హంసపక్షంబుకైవడిం దనరు నంగుళి
త్రాణంబునకు విధానం బుపన్యసించెద నాకర్ణింపుము. 48

క. పోఁడిమి గజదంత మరుణ
చూడాండమువలె నమర్చి చొరఁదొలిచి యసిం
గేడిం గోసినవియును
గేడిం దళుకొత్తు నొడ్డగెడవు మొగములఁ. 49

వ. ఇం దొక్క విశేషంబు గలదు. 50

గీ. గేడినట్టు లొడ్డగెడవుగాఁ గోసిన
యంగుళిత్రయుగళ మవల నవల
తూచిచూచు నెడలఁ దులకు నేకాకృతి
హంసరొమ్మురీతి నమరవలయు. 51

వ. ఇంక వర్తులంబగు నంగుళిత్రాణంబునకు విధానం బుపన్యసించెద
నాకర్ణింపుము. 52

గీ. పరిణతంబగు జంబీరఫలమురీతి
గజనిపాణాదులను గుండ్రగా నమర్చి
విడఁ దొలిచి రెండు సమముగా నడుమఁగోయ
దనరు వృత్తములంగుళిత్రములు రెండు. 53

వ. ఇంక నశ్వత్థదళాభంబగు నంగుళిత్రాణంబునకు విధానం బుపన్య
సించెద నాకర్ణింపుము. 54

చ. చతురస్రంబుగ నాలుగంగుళములుఁ చర్మంబు గోధాంగకో
ద్యతముంగోసి దినత్రయం బది శిలాధస్స్థంబు గావించి సం
గతి నశ్వత్థపలాశభావమునఁ జక్కం దీర్చి బాలక్షపా
పతి లీలఁ వివరం బమర్చి గర వాఫ? వ్యాఘ్రి వక్త్రాభమై
సతతంబుఁ విలుకాండ్ర కింపు నెఱపుఁ జర్మాంగుళీత్రం బిలఁ. 55

ఉ. జడ్డన హంసరొమ్మువలెఁ జక్కన గాఁదగు నంగుళీత్రముఁ
రొడ్డవలంబుగా నిడి గిరుక్కునఁద్రిప్పిన బొట్నవ్రేల మూ

. రొడ్డదు నిమ్మ్రబద్దవలె నొజ్జలు గులెఁడు నంగుళీత్రమం
దిడ్డను మేలురంధ్రీమది యిట్టిటు ప్రవేఁజ లించు నట్లుగఁ. 56

వ. మఱియు నీయంగుళిత్రాణంబులకు గుణలతార్ధాంశంబు లా వునుపం
దగు నంతకు నధికంబుగా నునిచిన జ్యాఘాతంబున నంగుళీ త్రాణంబు
వీడి పడు నంగుష్ఠంబునకు నొవ్వడరం జేయు వెండియుఁ జర్మాంగుళి
త్రాణంబు దక్కఁ దక్కినయంగుళిత్రాణత్రితయంబునకు వివరం
బులు రొడ్డవలంబుగా నోరుదెరచిన కరణిం దీర్చవలయు, హంసోర
స్సదృశంబులగు నంగుళిత్రాణంబులు కొన్ని దేశంబుల వలుకాండ్రకుం
బ్రియం బాపాదించు, వెండియుం గ్రౌంచచంచూపుటసముదంచి
తంబులగు నంగుళిత్రాణంబులు కొన్ని దేశంబుల వలుకాండ్రకుం
బ్రమోదం బాపాదించు, జంబీరఫలార్ధప్రతీకాశంబులగు నంగుళి
త్రాణంబులు కొన్ని దేశంబుల వలుకాండ్రకుఁ బ్రమోదం బాపాదించు,
వ్యాఘ్రాననంబు కరణిం బరిణద్ధంబగు చర్మాంగుళి త్రాణంబులు
నిఖలదేశంబులం గల వలుకాండ్రకు నాదరణీయంబగు, నట్లగుటఁ
జర్మాంగుళిత్రాణం బుత్తమం బగు నండ్రు మఱియును గల వి శే
షంబు లాకర్ణింపుము. 57

ఉ. చాపం బెక్కిడు నేర్పు లాఁటి తెఱఁగుల్ శాస్త్రానుకూలంబులై
ప్రాపించు న్వీను మందు రెండుదెఱఁగుల్ ప్రత్యగ్రచాపార్హముల్
దీపించుం బెఱినాలుగుం దెఱఁగు లర్థిఁ సంతతాభ్యాస వ
చ్చాపారోపణ సాధనంబు లగుచుఁ సభ్యంబులై ధారుణిఁ. 58

వ. అందు నూతనచాపజ్యారోపణప్రకారద్వయం బుపన్యసించెద
నాకర్ణింపుము. 59

చ. కుడితొడక్రింద వామపదగుల్ఫము నూనుచు వామభాగపుఁ
దొడకును గ్రిందుగా గరిమతోఁ గుడిపాదపు గుల్ఫ మూనినఁ
బుడమిని గోముఖాసనముఁ బోల్చి సుఖాసన సంజ్ఞగాంచు న
య్యెడ నుభయోరుపర్వముల నెత్తిన గోముఖనామకంబగుఁ. 60

ఉ. అటువలె గోముఖాసనము నందు నరుం డుభయోరుపర్వముల్
హాటమున లస్తకంబునకు నవ్వల నివ్వల నూడుచుం గొమల్
చిటుకున వేఱొకం డెడిరిచేతుల వంపఁ బిఱుంద వ్రాలి వి
స్ఫుటగతిఁ గ్రొత్త శార్ఙ్గమునఁ బూన్పదగున్ గుణమభ్రమంబునన్.

వ. వెండియు నెండల నెండినం గుండలాభంబగు నవీనశార్ఙ్గకోదం
డం బంగారంబులం గ్రాచి మెత్తఁదనం బాపాదించి తత్సదృశంబుగా
దారుఖండం బమర్చి యక్కాఁచిన శార్ఙ్గయష్టి సద్దారుఖండంబు
పై నిడి రజ్జువులం దృఢబంధంబు గావించినం దినత్రయంబు గడచను
నంతకుం దిన్ననై యుండు నట్లు సరాళంబైన శార్ఙ్గయష్టిం
బూర్వోక్త ప్రకారంబున నెక్కిడం దగు నదియునుంగాక శార్ఙ్గ
యష్టి మఱియుం గఠినంబగునేని కోమలవంపు లెదుర నొక్కండు
గ్రోచిపట్టినం దానును జానుపర్వంబుల నూని పిఱిందిదెసఁ మొగ్గ
వ్రాలిన నొండొకరుండు లాఘవంబున మూర్వినెక్కిడందగు ని త్తెఱంగు
నకు మువ్వురు గావలయు నైనను ప్రకారభేదంబు లేమింజేసి మొద
లింటి తెఱంగున నంతర్భావంబు ప్రాపించునని పలుకుదురు, మఱియు
నొక్కరుండు నవీన శార్ఙ్గంబెక్కిడం గోరిన నొక్క యుపాయంబు
గలదది యెట్లనిన, శింజినీ సదృశంబుగా నొక్క చర్మపట్టికా లలామం
బునకుం గొలకులం గూర్చి యక్కొలకుల శార్ఙ్గయష్టి కోమల
దోయం దవులించి యెక్కిడందగు, నదియును సవిశేషంబుగా వివరిం
చెద నాకర్ణింపుము. 62

క. అనహాయస్థితి నొక్కరుఁ
డెసకమున నవీనశార్ఙ్గ మెక్కిడఁ దలఁపన్
బ్రసభంబున నుప్పొంగుచు
నసమగతిం గోముఖాసనాసీనుండై॥ 63

చ. కొలఁకులమర్చి శృంగములఁ గూర్చిన పట్టిక యోగపట్టికా
వలయము కైవడిం దిరుగు వాఱఁగఁ దాలిచి రెండు పైపులం

దొలయఁగ నూఱుపర్వముల నూని పిఱిందికి బ్రొగ్గ్రొవ్వాలి ని
శ్చలగతి కేలునోయి నవశార్ఙ్గము సజ్యముసేయఁగాఁదగున్ 64

వ. ఇట్టి నవీనజ్యారోహణంబులనుం బూర్వోక్తంబైన మూర్వీలలామంబు
సమర్థకంబుగా నయోమయంబైన మూర్వీదామం బెక్కఁదండగు నది
యును సవిస్తరంబుగా వివరించెద నాకర్ణింపుము. 65

చ. ఇనుమునఁ గొంకియుం గొలుసు నీవలనావల దావలంబుగా
గొనయములం దమర్చి యటు గూర్చిన యగ్గొనయంపుదోయి క్ర
న్నన నవశార్ఙ్గపుం నవరణమ్ముల దారిచి యెక్కుపెట్టు వే
ళను గొలుఁదు కొంకితవులఁ దొలుదొల్త ఘటింపఁగాఁదగున్. 66

ప. ఇట్లు పేడెత్తకుండం దరతరంబునం బదిలంబుగా పైపై గొలుసులం
గొంకి దవులించి కొమలపట్టున సూత్రమ్ములు గుదురుగా గట్టి
కతిపయదినంబు లనిచినం దెఱంగువడి యుండు నట్టియెడ నయో
మయంబైన శింజిని సడలించి పూర్వోక్తంబైన మూర్వీలలామంబు
సేర్పందగు, నీ రెండువిధంబుల నవీనశార్ఙ్గంబులు సజ్యంబులు గావించి
యులవరించి డించిన శార్ఙ్గంబుల నెక్కుడుం దగిన నాల్గు తెఱంగులం
బ్రశంసించెద నాకర్ణింపుము. 67

చ. కడిమిమెయిం సుఖాసనము గైకొనుచుం గొమ వామభాగపుం
దొడపయి నూది లస్తకము తోడనె దక్షిణజంఘ క్రిందుగా
నిడివలచేత మూఱుఁగొమ నేర్తెఱ వంచుచు సవ్యపాణి నె
క్కిడుఁదగు మూర్వీశార్ఙ్గమున నిట్టితెఱంగు మహార్హమై తగున్ 68

చ. లలి సమపాదుఁడై నిలిచి లస్తకమున్ వలతొక్క నూనుచున్
వలతొడలోన నొక్క కొమవంపు ఘటింపుచు సొంపు మీఱఁగా
వలపలి కేలిమీఁది కొమ వంచుచు దాపలికేలు సాచి దా
నలి గొనయమ్ములన్ సవరణమ్ములఁ గూర్పఁదగున్ జవంబునన్ 69

ఉ. డాపలి ప్రక్కనొక్కకొమ డగ్గఱి దక్షిణకూర్పరంబునన్
జాపపు మధ్యమూని పెలుచం గొమ దాపలచేత వంచుచుం

డాపలికేలు సాచి ప్రకటంబుగ శార్ఙ్గము నెక్కిడం దగున్
మోపిడ నిట్టి మూఁడువిధముల్ విహితంబులు ధారణీస్థలిన్. 70

గీ. ఆఱువ తెఱంగు ధనురాగమార్థవిదులు
మెచ్చు రడుగున శార్ఙ్గము మెట్టుకతన
బెట్టిదంబైన విల్లెక్కిఁ బెట్టఁ దగిన
తెఱగుగావున వివరింతుఁ దెల్లముగను॥ 71

క. మోపుల వలతొడ కొమ నిడి
చాపము లస్తకము వామచరణాధస్థ్నం
బై పెలు చగ వలపలికిన్
డాపలిచేఁ ద్రోచి యెక్కిడం దగువలచేన్॥ 72

వ. ఇట్టి యాఱు తెఱంగులు శాస్త్రవిహితంబులై ప్రసిద్ధిగాంచు, మఱియు నింతకుం దమతమ ప్రజ్ఞావిశేషంబులం గొందఱు కొన్ని తెఱంగుల నెక్కిడఁ జూచినం జూచెదఱుఁగాక సకలధనుర్ధరాసాధారణంబులు గాకుండ నింక నిందొక్క విశేషంబు గల దాకర్ణింపుము 73

క, నిస్తుల మగువింటన్ గుణ
లస్తకములకును నవాంగుళము లెడగలుగన్
బ్రస్తుతి నెక్కిడఁగా దగు
శస్తముగా దీకొలంది సమకొననున్నన్. 74

గీ. ఈ తెఱంగున శార్ఙ్గంబు లెక్కపెట్టి
తత్ప్రకారముల్ భావింపఁ దగు నరుండు
భావ మది రెండువిధములఁ బరిఢవిల్లు
కనుబొమలతీరు బాలచంద్రుని విధంబు. 75

ఉ. బాలసుధాకరుండుఁ బలె భాసిలు శార్ఙ్గము లక్ష్యవేదికా
ఖేలనవేళ నారస మొగిన్ నిగుడింపగ నర్ధమై తగున్

భ్రూలతికా విలాసమున బోల్పగ నైతగు శార్ఙ్గచాపమున్
వ్రీలక చిత్రలక్ష్యముల వేడ్కలు గుల్కుచునుండు నందమై. 76

వ. అట్లగుట నెక్కిడిన బాలశశాంక భావంబునం బరిఢవిల్లు శార్ఙ్గంబు కఠిన లక్ష్యభేదనంబునకుం దెఱంగుపడియుండు, వెండియుఁ గను బొమల నలువంబునఁ జెలువంబు దాల్చిన శరాసనంబు దూరపాతన ప్రముఖ చిత్ర లక్ష్యంబుల శరంబు లరి వాపుటకుం దరంబై యుండుఁ గావున శార్ఙ్గంబు లెక్కిడి మనంబున నివ్విశేషంబు లరయం దగు నింక తక్కుంగల విశేషంబు లాకర్ణింపుము. 77

శా. చాపం బెక్కిడునేరుపుల్ దెలిసి యుత్సాహంబునన్ వింటికిన్
వైపుల్ గాంచఁదగున్ ధనుర్ధరుఁడు భాస్వల్లీలఁ జాపంబునన్
వైపుల్ గాంచి ధరించనేర్చిన ధనుర్వ్యాపారపారంగతున్
ప్రాపించున్ జిరకీర్తియున్ విజయమున్ భాగ్యోదయంబున్ మహిన్.

క. సకలకళా పరిణతుఁడై
రకమున శార్ఙ్గంబు నరుఁడు రచియించినచో
నొకవైపున మెత్తదనం
బొకవైపున కఠినభావ ముండుం దిరమై. 79

వ. ఇట్లు కఠినభాగంబు పుచ్ఛంబును, బులకనిభాగంబు శిరంబును గావిం చుట నొక్క విశేషంబు గలదు. 80

మ. మెఱయన్ ముష్టిశరాసనంబు నడుమన్ మేలైన తన్ముష్టిపై
జరగున్ బాణము లట్లుగా విశిఖముల్ సంధించుచున్ దీయుచో
బిఱుసయ్యున్ బొడవౌట క్రిందివలుపున్ జిట్టాన జబ్బయ్యునుం
గుఱుచౌటం బయివైపునుం గలసి వంగుం దుల్యభావంబులన్. 81

చ. సమత్వబలశృంగమై తనరు శార్ఙ్గముకోటులలోన నొక్కటై
యమరువసుంధరావలయ మందలిశైలసముద్రకన్యకా

రమణులహస్తపద్మముల రాజిలు శార్ఙ్గము సాటివచ్చు ని
క్కముగను రాజరాజులకుఁ గాని లభింపదు తాదృశం బిలఁ. 82

వ. అట్టి శార్ఙ్గధనుర్లలామంబున కూర్ధ్వాధర వివేచనంబు నలవదు, రెండువైపుల సంజ్ఞాసూత్రం బిడవలయు; నిర్ధనుర్శేష్ఠంబు సవ్యాపసవ్యంబుల నేయుటకుం దెఱంగుపడియుండు, వెండియు నెక్కిడితివియుచుం దారతమ్యంబులు భావించి కఠినభాగంబు పుచ్ఛంబునుఁజులకనిభాగంబు శిరంబునుం గావించి శిరోభాగంబునకుం గొమక్రింద జ్ఞాపకంబుగా సూత్రంబు చుట్టందగు, గొందలు గుఱుతులిడకయభ్యస్తంబులగు శార్ఙ్గంబులకు సూర్ధ్వాధఃకాయంబు నిరూపింతు రెట్టులనిన నాకర్ణింపుము. 83

క. బాణపు టూరయికచేతఁ
బాణితలం బలవరించి పట్టుటచేతఁ
ద్రోణితలంబున వింటికి
నాణె మెఱుఁగివైపు దెలియ నైపుణ మెసగుఁ. 84

వ ద్వంద్వసంకులసమరంబులను నిశాసమయంబులను శరసంధానంబున కూర్ధ్వాధర భాగవినిభాగంబు దుర్లభం బగుట సంజ్ఞాసూత్రంబునంజుట్టవలయు నిట్లు నైపులు భావించి శరాసనంబు వామముష్టిందాల్పందగు, నట్లు దాల్ప నుచితంబులగు ముష్టులు వివరించెద నాకర్ణింపుము. 85

క. ఋతి శార్ఙ్గము దాల్పఁగ వ
ర్ణితమై ముష్టిత్రయంబు నెలకొను శాస్త్రో
చితమై వర్తుల మనఁగా
చతురస్రం బనఁగ దీర్ఘచతురస్ర మనఁ. 86

వ. క్రమంబున ఁదల్లక్షణంబులు నిరూపించెద. 87

క. అంగుష్ఠము వెలిగా ఁజతు
రంగుళముల విల్లు దాల్చి యన్నాల్గిటిపై

యంగుష్ఠము వాచినయెడ
లంగనుపడు ముష్టివర్తులంబన బరగున్. 88

క. అంగుష్ఠాగ్రంబు ద్వితీ
యాంగుళ శిఖరంబు సోకునట్లుగ నెబెమూఁ
డంగుళు లవి దాల్చిన
సంగతమై దనరు ముష్టి చతురస్రమనన్. 89

క. అంగుష్ఠాగ్రమున ద్వితీ
యాంగుళనఖరంబు మూయునట్లుగ నిడి మూఁ
డంగుళముల పిడికిటఁ గొన
సంగతమగు ముష్టిదీర్ఘ చతురస్రమనన్. 90

మ. ఇలపై బాణము లేయ నిశ్చలముగా నేస్థానమందైన రా
జిలుచో వర్తులముష్టి మేలు రథవాజిస్యందనస్థుండు సం
కులయుద్ధమ్ములవేటలం దమిఁ బరుంగుల్ వాటుచుక్రవేయు నొ
జ్జలు గుల్కుఁ జతురస్ర దీర్ఘచతురస్రంబుల్ మనోజ్ఞాకృతిన్. 91

వ. వినుమిందుల నొక్కవిశేషంబు గలదు దూరాపాతన ప్రముఖంబు
లగు కొన్ని విన్నాణంబులు సమస్థాన ప్రముఖస్థానంబుల నచలుండై
సంధానంబుసేయుంగావున శరంబు సడలక ధారాళంబుగా నడుచు
ద్విరదరథప్రముఖ వాహనంబుల నారూఢుండై సంధానంబు సేయు
నప్పుడు వాహనవల్గనంబులఁ జెల్లించుంగావున, వర్తులముష్టి నాశుగం
బునకుం బట్టు లేమిం జేసి సడలిపడుం గావున వాహనారూఢులకు
చతురస్రదీర్ఘ చతురస్రంబులు యోగ్యంబు లిమ్నోష్ణుల మధ్యమ
ప్రముఖాంగుళ త్రితయంబున శార్ఙ్గమధ్యంబుఁ బట్టి తక్కినం
ప్రథమ ద్వితీయాంగుళంబుల నంగుష్ఠంబు మీఁదుగాఁజుట్టినవ్రేలి
క్రింద శరంబు సడలకుండునట్లుగా నరివోయం దరంబై యుండు,
మఱియు నిట్టి ముష్టిత్రితయంబునం గుణగోషంబు లేర్పరచెద
నాకర్ణింపుము. 92

క. ముంజేయ్యెడచేయు సగముకొ గుప్రదుఁ బంకజ మిడకొ
శింజిని ఘాతంబు దారసిలనీక రహిన్
రంజితముష్టిత్రయమున
మంజులగతి శార్ఙ్గమధ్యమము పూనఁదగున్. 93

క. కరతలము సగము ముంజే
యరయ గుణాఘాత మొందు నట్లుగఁ దాల్పం
ధరణీస్థలిఁబంచానన
చరణాభం బంద్రు తగదు శార్ఙ్గము ( )కిక్. 94

వ. వినుమర్ధచంద్రహస్తంబున వంశభవకార్ముకంబు ధరియించినం
బంచాననచర పరిణాహంబునం బురణించు నిప్పట్టు శార్ఙ్గంబులకుం
గాదని కుమారపరశురామ ప్రముఖులగు ధనుఃకళాపరిపూర్ణుల నిర్ణ
యంబు గలదు, మఱియును. 95

గీ. తనబలిమి కెక్కు డగు విల్లు దాల్చునేని
పట్టుగా రాని పట్టునఁ బట్టునేని
పొడవు సింజిని గలవిల్లు పూనునేని
యతనిముంజెయి గుణఘాత మందుచుండు. 96

సీ. అరచేయి నవకోరకాశ్రయంబునఁ బొక్కు
బలువిల్లు వదలుగాఁ బట్టునేని,
ముడుతవాఱును జర్మమును జారుపట్టులో
దృఢత చాలక విల్లుదిరిగినేని,
యభ్యాసదుస్సహం బగు విల్లు సముబలం
బైనను జబ్బుగాఁ బూనునేని,
యంగుళంబులకు నొవ్వుడరు వైపులఁగ్రిందు
మీఁదు గా వీడ్వడ నూఁదునేని,

తే. యనుగుణం బైనకార్ముకం బమరఁ బట్టి
మొదటి నదటున మణిబంధమునకు సోక

నీక శింజిని మొరయించి నిలుపుఁగాక
కాక కరతలమున కంటనీక శరము. 97

వ. ఇవ్విధంబున కార్ముకముష్టిప్రకారంబులు బ్రవర్తిల్లుచుండు, నింక స్థానప్రతిష్టానలక్షణ వినియోగంబు లుపన్యసించెద నాకర్ణింపుము.

శా. ఈశానుండు గుహుండు భార్గవకులాధీశుండు రామక్షమా
ధీశుండుం మొదలౌ ధనుర్ధరకులాధీశుల్ శరాభ్యాసముం
దా శంకింపుదు రైదు నిల్కడలు ప్రత్యాలీఢ మాలీఢముల్
వైశాఖంబు సమంబు మండల మనఁ నామంబు లై దింటికిఁ. 99

సీ. ఎడమపాదము లక్ష్య మెదురుగా మున్నిడ
నవనిఁ బ్రత్యాలీఢ మైతనర్చు,
గుఱికిఁజక్కఁన గాఁగఁ గుడికాలు మున్నిడ
నాలీఢ మారూఢ మై తనర్చు,
పుడమి మూరకొలంది యెడముగా నంఘ్రిద్వ
యము నిల్ప వైశాఖమై తనర్చు,
నడుమ సంగుళయుగ్మ మెడముగా నిలిచిన
నది సమస్థానకం బై తనర్చు,

తే. నల సమస్థానమున నుండి యడ్డముగను
దోరణాకృతి నడుగుల దోయి ద్రిప్పి
యుభయ పార్ష్ణిముఖంబులు నొరయ నిలుప
మహిఁ దనరుఁ దోరణాకృతి మండలంబు. 100

వ. వెండియు ధనుర్ధరుం డవ్యస్థానంబుల నిలుచు విన్నాణంబులును దత్తద్వినియోగంబులు నుపన్యసించెద నాకర్ణింపుము 101

మ. తెఱఁగారం గుడి పాద మడ్డముగ ధాత్రిఁ నిల్పి తద్గుల్ఫముం
గుఱిగా మూరెఁట వామపాద మిడి యంగుష్ఠంబుపైఁ జక్కఁగా
గుఱికిం గార్ముకముష్టిసాచి శర మక్షోభంబుగా నేయున
త్తటి నీస్థాన మధీనమై తనరుఁ బ్రత్యాలీఢనామంబునఁ. 102

మ. తనరారుక్ విను మాఱుచందములఁ బ్రత్యాలీఢమందాద్యమై
ననుచుక్ వైష్ణవ మాంతరం బగు విధానంబై తగుక్ స్వస్తికా
సన మీరెండునుగాక నాల్గు తెఱఁగుల్ సంధిల్లు వామాంఘ్రి తి
స్రనగా రెండును మూఁడు నాల్గయిదు జేనల్ జంగలక్ సాచినక్.

సీ, జగతిపై మూరెఁడుజంగగా నిలిచిన
పొరిది హెచ్చున నేయు సుగమ మంద్రు,
బలువిడి మూఁడుజేనల జంగసాఁచిన
యదిసమలక్ష్యార్హమై తనర్చు,
నత్యంత కఠిన లక్ష్యముల దూయఁగ నేయ
నాల్గుజేనల జంగ నాఁకె మందు
రైదుజేనలజంగ నంగయష్టిక డాఁచి
మిగులఁ దగ్గున నేయఁ దగు ధరిత్రి,

తే. నిత్తెఱంగుల నాల్గిట నెడమ పిఱుఁదు
గానరా సవ్యజాను భాగంబు క్రమాల
వంచుకతమున దృఢసౌష్ఠవంబు గలుగు
నందమైన ప్రత్యాలీఢ మందు వినుము. 104

వ. మఱియు నొక్కవిశేషంబు గల దాకర్ణింపుము. 105

సీ కుడికాలు వెనుకనుంకువ నైదుజేనల
జంగగా సాఁచి సారంగమునకుఁ
బొంచిన బెబ్బులిపోలిక డాకాలి
మీఁదఁ గూర్చుండి బిట్టూదునపుడు
కొంచెము భూమికై కుదురుగా నొఱఁగుచు
గళ్ళుకైన డాపలి కాలిమీఁద
నంచగా వలెఁగాను వంచుటయెట్లన్న
తన వామభాగ నితంబదేశ,

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

తే. మెలమి గనుపడు నిట్లుగా నివ్విశేష
మస్త్రవిద్యార్థ పారగులై నయట్టి
ఘనులసన్నిధి నభ్యాసమున ఘటించు
చాపధరుఁడు ధనుఃకళాసమధికుండు. 106

వ. విను మిందువైష్ణవంబును స్వస్తికాసనంబునుం గాక శుద్ధప్రత్యా
లీఢంబునం దాఱుభేదంబు లంగుళీభేదంబుల నేర్పరింతురు అట్లైనను నేక
భేదంబు లేర్పడు నాఱు తెరంగులనుటకుం గొలఁది గాకుండు గావున,
వితస్తిద్వితయంబు, వితస్తి త్రితయంబు, వితస్తి చతుష్టయంబును
వితస్తిపంచమంబును, గొలందులుగా నడుగుల విన్యాసంబుల నాల్గు
తెఱంగు లేర్పరించి, వైష్ణవ స్వస్తికాసనంబులతోడ నాఱు తెఱంగు
లనుట సుగమంబై యుండు, వైష్ణవస్థానంబు శరప్రయోగ్యంబు గాకుం
డియు, స్థానంబుల నగ్రగణ్యంబగుఁ బ్రత్యాలీఢంబునకుఁ బ్రథమ పరిక
రంబగుటం దత్ప్రతిష్ఠానంబ నాఁ బరగుచుండు స్వస్తికంబు భిన్న
ప్రకారంబయ్యునుం బ్రత్యాలీఢంబునం బట్టుటం దత్ప్రతిష్ఠానంబ
నాఁబరగు, నిట్లు ప్రతిష్ఠానయుగళంబునకు లక్షణంబు ప్రతిష్ఠాన ప్రకర
ణంబున వక్కాణింతు, నింక నాలీఢస్థానంబున ధనుర్ధరుండు నిలు
పందగు విన్నాణం బుపదేశించెద నాకర్ణింపుము. 107

వ. ఆలీఢస్థాన విభాగము. (ఎ.) 107

మ. కడిమిఁ వామపదంబు భూత్రి పయిఁజక్కఁ నిల్పుచుంమూఁరేటఁ
గుడిహజ్జమ్మును జంగసాఁచి యుభయాంగు ష్టాగంముల్ లక్ష్యమం
దిడి పార్ణిద్వయ మిట్టటుఁ గదలఁగానీకఁ ధృతిఁ నిల్చి తూ
పడరింపఁ వశమా ధనుర్ధరుల కయ్యాలీఢ మాహూఢమై. 108

వ. ఈలక్షణానకు కందాళవెంకటాచార్యులుగారు చెప్పిన పద్యాలు. 109

సీ. కుడికాలుజంగ మూ రెఁడెడంబుగా సాఁచి
కుడికాలు వంచక కుదురపఱచి,
పద్ద్వయాంగుష్ఠముల్ పటుశరవ్యంబున
కెలమి ఁజక్కనగాఁగ నిలిపిఁనిలిచి,

గోధాంగుళిత్రముల్ కొమరారఁ గాఁ బత్రి
మార్వాని సంధించి మగటిమిగను,
చాప మాకర్ణాంత మేపారఁగాఁ దివ్చి
తటినిఁ గాల్గదలింపఁ దగదు కదలి,
తే. శార్ఙ్గమున నేయుధన్వికి సత్త్వ మెడలఁ
బార్ష్ణి చలియించు నదిగాన పార్థ వినుము
కాలు గదలింప దోషంబు గల దటంచు
చాపధరులందు రాలీఢసరణులందు. 110

వ. వైశాఖస్థాన విభాగము. 111

మ. పుడమిన్ మూరెఁ డెడంబుగాఁ బదయుగంబున్ నిల్పి వామాంఘ్రికిన్
గడుత్రవేలుం దుదలై శరవ్య మెదురుంగాఁ జూపముష్టింగడున్
బెడిదంబై తనరార సాఁచి యపు డాభీలస్థితిన్ బాణముల్
వడి నేయందగు తానకంబు దనరున్ వైశాఖనామంబునన్. 112

వ. ఈస్థానకంబునకు లక్షణవినక్షు. 113

గీ. రెండుపదములనడుమ మూరెఁడువెడల్పు
విడిచి నిలుచుండవలెఁ దనయెడమకాల
నమరు చిటికెనవ్రేల లక్ష్యమున కెదురఁ
దనరు వైశాఖనామకస్థానమునను. 114

వ. సమస్థానవిభాగము, 115

గీ. అంగుళద్వయ మెడ ముండునట్లుగాఁగ
సొరుఁగాఁ బాదయుగళంబు సరస నూఁది
యూర్ధ్వలక్ష్యంబుపైఁజూడ్కి-లొలయ నిలుచు
తానకం బగు ధర సమస్థానకంబు. 116

క. పాదద్వంద్వము నడుమను
మేదిని రెండంగుళములు మితమిడి నిలుపన్

గాఁదగు నూర్ధ్వశరవ్యని
పాదనమున ఁజూడ్కి దనరు సమపాదమునఁ. 117

వ. మండలస్థాన విభాగము. 118

గీ. పదము లిరుగడలును ద్రిప్పి పార్శ్వములను
మండలాకృతి జానుయుగ్మంబు వంచి
తగ నధోలక్ష్యమునఁ జూడ్కి దవుల నిలుచు
తానకంబగు మండలస్థానకంబు. 119

వ. ఇట్టి స్థానపంచకంబునకు వినియోగంబులు వివరించెద నాకర్ణింపుము.

శా. ఆశంసార్హములై ధరం బరగు ప్రత్యాలీఢ మాలీఢముల్
వైశాఖంబు సమానలక్ష్యముల భవ్యంబుల్ సమం బూర్ధ్వగం
బై శోభిల్లెడు లక్ష్యముం గడప నర్హంబౌ సధోలక్ష్యము
ద్దేశింపం దగు మండలంబున ధరిత్రీ రాజతేజోనిధీ. 121

వ. ఊర్ధ్వాధస్సమానలక్ష్యవినిభాగము. (ఎ.) 121

గీ. పార్థ వినుపాదచారికి పాదచారి
తొడరు నాధోరణునకు నాధోరణుండు
రథికి రథి సాదికిని సాది రహి సమాన
లక్ష్యములు గాఁగఁ బలికిరి లక్ష్యవిదులు. 122

చ. తరుశిఖరస్థలీఫలపతంగవితానము శైలకూటగో
చరహరిచిత్రకాయముఖ సత్వనికాయము శస్త్రభృన్నభ
శ్చరనికరంబు కృత్రిమరుషప్రముఖాంబరయంత్రముల్ వసుం
ధర నిని యూర్ధ్వలక్ష్యము లనంబడు నో భరతాన్వయాగ్రణీ. 123

గీ, ఉన్నతస్థాయి కడుగున నొనరుచుండు
నిభము పంచాననము భటుండెద్దియేని
తగ నధోలక్ష్యభావంబు దాల్చునట్లు
లవని చాతుషలక్ష్యత్రయంబు దనరు. 124

గీ. ధరణి మీఁద భద్రదంతావళము మీఁద
రథము మీఁద సలుపు రణములందు
స్థానపంచకంబు దనరు వైశాఖ మొ
క్కటియె సాదులకును గరిమ నెఱపు. 125

వ. వెండియు నీస్థానపంచకంబున కనుబంధంబులై ప్రతిష్ఠానంబు లనేకం బులు గలవు. అందు ధనుర్ధరాను గుణంబులై వైష్ణవంబును, స్వస్తి కాసనంబును, దోరణంబును, గతాగతంబును, హంసలలితంబును, భార్మ్యగంబును, డోలాపాదంబును, వివర్తనంబును, నేకపాదంబును, మయూరలలితంబును, వ్యత్యస్తపాదంబును భ్రమరీమండలంబును, జక్ర మండలంబును, నర్ధమండలంబును, జిత్రంబును, లోనుగాఁ బంచదశస్థానంబులు ప్రవర్తిల్లుచుండు, నందు వైష్ణవంబును, స్వస్తి కాసనంబును, దోరణంబును, గతాగతంబును, ప్రత్యాలీఢాను బంధంబును హంసలలితంబును, భార్మ్యగంబును, డోలాపాదంబును, వివర్తనంబును, వైశాఖంబున కనుబంధంబులైయుండు, నేకపాదం బును మయూరలలితంబును, వ్యత్యస్తపాదంబును, సమస్థానకంబున కనుబంధంబులైయుండు, మఱియు భ్రమరీమండలంబును జక్రమండ లంబును నర్ధమండలంబును, బూర్వోక్తంబులగు ప్రతిష్ఠానంబుల కరణి మండలస్థానంబున కనుబంధంబులు గాకుండియు నామానుబంధం బునం దత్ప్రతిష్ఠానంబులనాఁ బరగుచుండు, నిట్టి ప్రతిష్ఠానంబులకు లక్షణ వినియోగంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 126

వైష్ణవస్థానకము.

గీ. కుడియడుం గూని డాపలిగుల్ఫమందు
సవ్యపదపార్ణి గీలించి సగము ధరణి
పార్శ్వముఖముగా సూనుచు భాతి నిలచు
స్థానకం బగు వైష్ణవస్థానకంబు. 127

స్వస్తికాసనము.

క. ప్రత్యాలీఢపదస్థితి
సత్యము వలజంఘ వామజంఘకుఁబై ఁగా

నత్యంతముఁ గూర్చున్నఁ
బ్రత్యయమున స్వస్తికాసనం బనఁబరగుఁ. 128

గతాగతము.

క. వారక ప్రత్యాలీఢప
దారూఢి శరవ్యమెదిరి యరిమురినడవఁ
దోరణ మగుఁ దోరణమున
ధారుణిఁబోరాకలను గతాగత మమరుఁ. 129

హంసలలితము, పార్శ్వగము, డోలాపాదము, వివర్తనము.

సీ. హంస మేఁగిన రీతి నడుగు లూనుచు నేఁగు
నది హంసలలితాఖ్యమై తనర్చుఁ
గుడికేల ధనువూఁది గుఱికినై యాననం
బటు ద్రిప్ప పార్శ్వగంబై తనర్చు,
మోకాళ్ళఁజిఱుదొడల్ మును వంచి శర మేయ
నవని డోలాపాదమై తనర్చుఁ
గాల్దిప్పక పిఱింది కడకు వఱుము ద్రిప్ప
నది వివర్తాహ్వాయం బై తనర్చు,

తే. మానితం బగు నీప్రతిష్ఠానమునకు
నాలుగింటికి జనకమై నలువ మగుచు
జగతి సవ్యాపసవ్యలక్ష్యముల నేయఁ
దనరు వైశాఖనామక స్థానకంబు. 130

ఏకపాదము.

మ. కమనీయాకృతిఁ జాపరోపముల జాగ్రల్లీలచేఁ బూనుచున్
సమపాదస్థితి నందమా నెడమహజ్జ్ఞ దక్షిణోరుప్రదే
శమునం దూనుచు దూరపాతనములన్ సంధానవిద్యాపరి
శ్రమముం జూపెడు ధన్వి నిల్కడ ప్రశస్తం బేకపాదంబునన్. 131

మయూరతిలకము.

మయూరతిలకం బగుఁ మదమయూరభావంబునం
బ్రయత్నమునఁ బాదముల్ పయిపయిఁ గడు నొప్పుచుఁ
జయంబు గొని సంగరక్షమ సమస్థితిఁ ధన్వి దా
వియచ్చరులు మెచ్చుఁగా విదివి మీఁఱఁ గ్రీడించుచోఁ. 132

వ్యత్యస్తపాదము.

మ. గళమందుఁ గటియందు వామచరణస్కంధంబు నందుం ద్రిభం
గుల భగ్నంబగు మేనుతోఁ గుడియడుంగుం ధాత్రిపై నూని డా
పలిజంఘఁ వలజంఘపై నిడుచుఁ దత్పాదాగ్ర మిప్పాద మీ
వల నూనఁ సమపాదసంస్థితులకుఁ వ్యత్యస్తపాదం బగుఁ. 133

భ్రమరీమండలము. చక్రమండలము. అర్ధమండలము.

మ. భ్రమరీ మండలమా భ్రమభ్రమర విభ్రాంతిఁ భటుండేకపా
దమునఁ ధారుణి దిర్ధిరం దిరుగ మాధ్యల్లీలఁ గ్రీడించుచో
సమపాదభ్రమి చక్రమండల మగుఁ జక్రాకృతిఁ జుట్టిరా
నమరుఁ మేదిని నర్ధమండలము చంద్రార్ధంబు కాల్చిప్పినఁ. 134

వ. వినుమిట్టి ప్రతిష్ఠానంబులకు వినియోగం బుపన్యసించెద. 135

సీ. ఇల నుంచు కందుకాదుల దూయ నేయఁగా
నాయితం బగు స్వస్తికాసనంబు,
పరచుచుండెడు ఘోర భల్లుకాదులఁ గూల్ప
నారూఢమై యుండుఁనోరణంబు,
జిరజిరపైకి వచ్చిన వరాహాదుల
నలయింపఁదనరు గతాగతంబు,
హ్రస్వాడ్డయహితుఁ డే యఁగఁ దాను హ్రస్వాడ్డి
లి నేయఁదనరు డోలాపదంబు,

ఘనసమానలక్ష్యంబుపైఁ గదిసి కదిసి
యాశుగము లేయఁగా దగు హంసలలిత

మిరుగడలఁ గ్రమ్మ శత్రుల నేయుటకును
భాసురం బగు ధన్వికి ఁబార్శ్వగంబు. 136

ద్రుతవి. ఒరుని మార్కొని యొండొకరుండు దా
శరము లేయుచు సారెకు వెనక్కొన
మరలి యేయుచు మార్తుర నొపఁగా
ధర పివర్త ముదారత వర్తిలుఁ. 137

ఇంద్రవ. సత్యంబుగాఁ బల్కుదుఁ జాపహస్తం
డత్యంత మభ్రంబున నభ్రగం బౌ
ద్ధత్యం బునం బర్వగఁ దాని నేయఁ
వ్యత్యస్తపాదంబున వాసి గాంచుఁ. 138

క. వియదావరణపదస్థితి
భయదుండై దనుజుఁ డేయు బాణంబులు దాఁ
బయిఁబొరయనీక మెలఁగఁగ
మయూరలలితంబు దనరు మహనీయంబై. 139

తే. దూరపాతి శరంబులఁ దొడఁగుటకును
సముచితం బగు ధర సమస్థానకంబు
ధర సమస్థానకములీల దవ్వు నడువ
నేకపాదంబు జోకల నాకలించు. 140

క. కుతుకమున నేకపాద
స్థితిఁ గుమ్మరసారెభంగి దిర్దిరఁ దిరుగఁ
బ్రతివీరాభీలరణో
ద్ధతిభ్రమరీమండలమనఁ దనరు భటునకుఁ. 141

చ. పలువురు పన్నిదంబులను బైకొని బాణము లేయ ధీరుఁడై
వలఁగొని చుట్టునుం దిరుగువారుచు నందఱ కన్నిరూపులై
చిలుకుటలంతిబాణములఁ జిందరవందర లాడుచుఁ మహిఁ
మెలఁగఁగఁజక్రమండలము మేలు ఘటించు ధనుర్ధరాళికిఁ. 142

క. కోరి సమప్రత్యాలీ
ఢారూఢుల విశిఖ మెడలి యర్ధశరధరా
కారముగ నడుగు మార్చుక
శారసికత కర్ధమండలము దనరు మహిక్. 143

చిత్రగతి.

మ. నమపాదప్రముఖాదిమస్థిరచరస్థానప్రతిష్ఠానతా
నములక్ నాలుగడుంగులన్మెలఁగుచుఁ దద్భం బవభ్రంబు ప్రా
స్వము దీర్ఘంబును వే నదృశ్యమును దృశ్యంబై పిసాళించు గా
త్రముతో రాజిలు ధన్వి చెయ్దమిలఁ జిత్రస్థానమాఁబోరుల్. 144

వ. మఱియును. (ఎ.) 144

సీ. హస్త్యశ్వరథభూములందు ధనుష్మంతుఁ
డతిభయంకరవృత్తి నడరి నిలిచి,
ధనురాశుగంబులు ధరియించి నాల్గడుం
గుల కొలంది మెలంగి కుడియెడమలఁ
దిరుగుచు దిశలందు దివియందు భువియందు
శరములు సవ్యాపసవ్యములను,
ద్రవేయుచు రిపులను డాయుచుఁ బరివేష
గతుఁడైన చండభాస్కరుని కరణి

హ్రస్వుఁడన దీర్ఘుఁడన సూత్ర్ముఁడనఁగ మెఱసి
శూరవరులెల్ల వెఱఁగంది చూడఁ జక్ర
వలయమున సంచరింపుచు వెలయు జగతిఁ
జిత్రగతి యన నొప్పుఁ బ్రసిద్ధముగను. 145

వ వెండియు నొక్క విశేషంబు గల దాకర్ణింపుము 146

క. స్థిరములు చరములు నై భా
త్రి రహించుక్ స్థానములు ప్రతిష్ఠానంబుల్
స్థిరమగు చతురంగా ర్హ్మము
చరము పదాతికిని దక్కఁ జన దన్యులకుక్. 147

వ. అందుఁబ్రథమోద్దిష్టంబగు ప్రత్యాలీఢాది స్థానపంచకంబును వైష్ణవ స్వస్తికాసన డోలాపాద పార్శ్వగ వివర్తవ్యత్యస్త పాదైకపాదం బులు లోనుగా సప్తప్రతిష్ఠానంబులుం గూడ ద్వాదశస్థానంబులు స్థిరంబు లనంబరగుఁ జిత్రంబు స్థిరచరస్థానసంకీర్ణంబు గావున నుభయ సంకీర్ణం బనం బరగు, వెండియు స్థిరస్థానంబులు చతుర్విధయుద్ధా ర్హాంబు లనియు, గతాగతంబును, దోరణంబును, హంసలలితంబును, మయూరతిలకంబును, అర్ధమండలంబును, జక్రమండలంబును, భ్రమ రమండలంబును, లోనుగా సప్త ప్రతిష్ఠానంబులు చరంబులనం బరగుఁ బత్రంబు స్థిరచిరస్థాన సంకీర్ణంబు గావున నుభయసంకీర్ణం బనం బరగు, వెండియు స్థిరస్థానంబులు చతుర్విధయుద్ధార్హాంబు లనియుఁ జరస్థానంబులు పదాతి సుగమంబు లనియును, స్థిరచరస్థాన సంకీర్ణంబగుటఁ జిత్రంబు చతురంగార్హాం బనియును నిర్దిష్టంబయ్యె, నిం దాశ్వికులకు వైశాఖం బొక్కటి విధేయంబు గావునఁ దత్ప్రతిష్ఠా నంబులగు పార్శ్వగవివర్తనంబులు విధేయంబులై యుండు, మఱి యును జిత్రస్థానకంబు పాదచారులకు విధేయం బగు నట్లు హయ గజస్యందనారోహకులకు విధేయంబు గాకుండియు వాహనచిత్ర వల్ల నంబులం జిత్రస్థానకంబునాఁ బరగు, నిట్టి వింశతిస్థానకంబుల లక్షణ వినియోగంబు లెఱింగినధనుర్ధరుండు లోకోత్తరుండై వర్ధిల్లు ననిన నాచార్యం గనుగొని పాండవమధ్యముం డిట్లనియె. 148

శా. స్థానంబుల్ వినియోగలక్షణపరీక్షారూఢి బోధింపగా
నానందంబునఁబొందు డెందము మహాత్మా ధన్వికిఁ భవ్యమై
స్థానం బెయ్యది యాదిమంబు నిఖిలస్థానంబులం దత్తదా
ఖ్యానంబుల్ వినఁగోరు నాహృదయ మోకారుణ్యపాథోనిధీ. 149

వ. అని యడిగిన నాచార్యుండు పార్థుని భక్తిస్నేహంబులకుం దద్దయు నంతసిల్లి యిట్లనియె. 150

క. నీవడిగినట్ల యడిగితి
భావంబిగురొత్త మున్ను భార్గవరాముఁ

నావినతికిఁ బరితుష్టుం
డావిబుధకులావతంసుఁ డానతి యిచ్చెన్ 151

వ. తత్ప్రకారంబు వినుపించెద నాకర్ణింపుము. (ఎ.) 151

శా. ఏయే లక్ష్యములందు శాస్త్రనియతం బేస్థానకం బుర్వీలో
నాయాలక్ష్య విభేదనంబు వివరం బాస్థానకంబైన మే
లై యుండుం జిరకాలసంస్థితికి బ్రత్యాలీఢ మిప్పాసదీ
ప్తాయుక్తి సమ మూదిమంబు నిఖిలస్థానంబులం దారయన్. 152

క. శ్రుతులకు నోంకారము వలెఁ
గృతులకు శ్రీకారమెసఁగురీతి సమపద
స్థితినిఖిల స్థానములకు
హితగతి ప్రథమాంగ మగుచు నిల విలసిల్లున్. 153

వ. అని యానతిచ్చి తత్సమయసమాపాదితప్రమోదపరాయత్తచిత్తుండై
వెండియు, 154

మ. క్షితిజాగ్రంబునఁ గృత్రిమం బయిన పక్షిన్ లక్ష్యముంగా సమ
స్థితి సంధానముసేయు కౌశలము కీర్తించెన్ మహాకూపపా
తితకార్తస్వరకందుకంబు దృఢశక్తిన్ మండలస్థానక
స్థితి బాణమ్ముల దిప్పుచేర్పును బ్రబోధించెన్ రహస్యంబునన్. 155

వ. మఱియు నీదృశంబులగు విన్నాణంబులు పెక్కు లుపదేశించినం గృతా
ర్థుండనై వచ్చి భవాదృశరాజకుమార సమక్షంబునం గూపపతితంబగు
కందుకంబును, మణిమయం బగు నంగుళీయకంబునుం దిగిచితి, నది
గారణంబుగాఁ గృపగాంగేయానుమతంబున భవత్పార్శ్వముఖ కుమార
వర్గంబున కాచార్యకం బొనర్చుచున్నవాఁడ, మద్భాగ్యంబు పెంపున
నీయట్టి శిష్యునిం బడసి యీ దృశంబులగు ధనుఃకళా వైదగ్ధ్యంబు
లుపదేశింపం గాంచితి, నీవలన నామనోరథంబు సఫలంబు గాఁగల
దని మృదుమధురభాషణంబులం బ్రబోధించు నాచార్యం గాంచి
వినయావనతవదనుండై పుత్రుం డిట్లనియె, 156

క. సమమూర్ధ్వలక్ష్యగంబై
తుములంబున మండలం బధోలక్ష్యగమై
యమరంగ నవసర మెయ్యది
విమలాత్మా, తెలియంబల్కవే వినవలతున్, 157

ప. అనిన నాచార్యుండు పార్థున కిట్లనియె, 158

సీ. హరిదంత దంతావళావళుల్ సరివచ్చు
మదకలస్తంబేరములమీదం
గనకాద్రిశిఖర సంకాశంబులగు మణి
ఖచిత కాంచన శతాంగములమీదం
జక్రవాళంబు మెచ్చని హేమ వరణంపు
ఘనగోపురాట్టాలకముల మీద
జలధరంబుల భాతి సకలదిక్కులంగామ
గంబైన వర పుష్పకంబు మీద,

తే. నిలిచి క్రిందికి శరములు నిలుపునపుడు
మండల స్థానకంబున నుండవలయు
నున్నతస్థాయిపై శరం బొలయఁ జేయఁ
దరియఁ జనువేళ నగు సమస్థానకంబు. 159

వ. వెండియు వాహనారూఢుం గదిసి శరంబులు నినుచు పాదచారికి సమస్థానకంబును, నట్లు కదియంబడి శరంబులు నినుచు పాదచారిపై శరంబులు నడుపు వాహనారూఢునకు మండలస్థానకంబును దక్కుం గల సమలక్ష్యంబుల నాలీఢ ప్రత్యాలీఢ వైశాఖంబును బ్రతినియతం బులై యుండు నిట్టి విన్నాణంబు లెఱింగిన ధనుర్ధరుండు త్రిలోకీతిల కుండగు, నింక ధనుర్ధరాకర్షణ హస్తవిశేషంబులును, దదను కూలం బులగువిన్నాణంబులు నుపన్యసించెద నాకర్ణింపుము 160

సీ. కర్తరీహంసముఖంబు లరాళంబు
కటకాముఖం బన గణుతింగాంచు,
హస్తముల్ బాణాననాకర్షణంబున
కలరు నిన్నాలుగు నరయ నందుఁ

కర్తరీహంసముఖములు వంశజశార్ఙ్గ
కోదండయుగళానుగుణము లంద్రు,
శార్ఙ్గ మరాళహస్తమున వంశభవంబు
కటకాముఖంబునఁ గడిమి నెఱపు,

తే. నలపతాకాఖ్యహస్తమునందు జుట్ట్న
ర్వేలి వెలిఁ బెట్టనగు కర్తరీకరంబు
కొలఁది తర్జని మధ్యమాంగుష్ఠనఖర
శిఖరములు గూర్పఁదగు హంసముఖకరంబు. 161

గీ. మహిత తర్జని మధ్యమా మధ్యమమున
బుంఖ మంగుష్ఠ మొరయంగఁ బూనఁదగిన
హస్తమగుఁ కటకాముఖం బదియు వంశ
గుణగుణితవంశధను వనుగుణ సుమ్మ్ము. 162

చ. బొటమున ర్వేలిమీఁది కణుపుం బయిఁ జుట్టనర్వేలు వాంచి ప
ట్టుటయె యరాళ హస్తము కడుఁ బెడిదంబగు శార్ఙ్గచాప ము
త్కటరభసంబునం దివియఁగాఁదగు సాధన మిందునారిది
వ్వుటకును మూఁడుచందములు చొప్పడు నిప్పుడ విప్పి చెప్పెదఁ. 163

చ. శర మరిదోసి పింజె సగసం బెనుర్వేలు గుణంబు మీఁదుగా
నరుదుగ వాంచి తర్జని శరాధర మూనఁగ బొట్నర్వేలిపై
పరువము మీఁదుగా గుణముపై నెడమం గుడి మూఁడు దిక్కులం
బరువడి నూననయ్యె సరిపట్టును లోవెలిపట్టు లిద్ధరఁ. 164

క. రెండవకణు పంగుష్ఠము
రెండవకణుపుపయిఁ దేజరిల శింజినిపై
నుండును జుట్టన ర్వే ల్తుదఁ
జండతర స్ఫూర్తిగలుగు సరిపట్టునకుఁ. 165

గీ. గుణము పెనుప్రవేలి మొదలిటి కణుపుమీఁదఁ
గూర్చు కతమునఁ గొలఁది కంగుళము వాసి
పొడవుగల సాయకం బిట్లు దొడఁగవలయు
పదిల మగు నంగుళిత్ర మిప్పట్టునందు. 166

క. అంగుష్ఠాగ్రంబు ద్వితీ
యాంగుళ మధ్యమున మధ్యమాంగుళ మెడఁగా
సంగత మగు జుట్టిన ప్రే
లుం గొన గుణ మివలఁ దనరు లోపట్టునకున్. 167

గీ. వసుధ వెలిపట్టు లోపట్టువలె నెసంగుఁ
గాని యంగుష్ఠనఖరంబు గానుపించు
నించుకేనియు తనకున్నై యిది విశేష
మరయ నకలాంగుళిత్ర మోగ్యములు రెండు. 168

చ ఇట్టు లరాళహస్తమున నేడ్తెఱ న మ్మరివోసి తీయుచున్
జుట్టిన ప్రేలి కవ్వలన సొంపులు గుల్కెడు నంగుళిత్రయం
బిట్టుల మొప్పు మీఱ నిసుమేనియు రాలక యుండునట్లుగాఁ
బట్టఁదగున్ శరంబు తెగఁబాపిన గుప్పున విప్పఁగాఁ దగున్. 169

వ. కర్తరీహస్తంబున ధనురాకర్షణం బెట్టిదనిన. 170

గీ. ఖగ మదికి మధ్యమాంగుళాగ్రంబు పింజె
వలపలిగ నాఁటిలోపల వాంచి గుణము
మీఁదుగా నంబు తర్జని మెట్టఁ దనరు
కర్తరీహస్తమునఁ దదాకర్షణంబు. 171

క. సరిపట్టున నంగుష్ఠో
పరిభాగము సరస గుణముపై తర్జని మో
మరవాంచి మోపఁగా నగు
నరయఁ దదాకర్షణంబు హంసముఖమునన్. 172

మ. అనురాగమ్మున నీకు నీగతి సఖండాఖండభావోల్లస
ద్ధనురాకర్షణ సుప్రశస్తములు హస్తమ్మల్ నిరూపించితిన్
వినువా లమ్మరివోయు మూలము ధనుర్వే దానుకూలంబుగా
వినుపింతున్ జమదగ్ని రామకరుణావిర్భూత బోధంబునన్. 173

వ. బాణగ్రహణహస్తనిరూపణము. 174

గీ. హంసముఖము శిఖర మను హస్తయుగళంబు
తూణముఖమునుండి బాణ మెడలఁ
దివియుటకును ధాత్రిఁ దివుచు హస్తము లంచు
నస్త్రశాస్త్రవిదుల కభిమతంబు. 175

వ. అందు హంసముఖహస్తలక్షణంబు నిరూపితం బయ్యె. శిఖర హస్తం
బునకు లక్షణంబు నిరూపించెద నాకర్ణింపుము. 176

క. అంగుష్ఠం బెడగా నిత
రాంగుళులన్ వాంచి పట్టి యన్నాల్గిటిపై
శృంగాకృతిఁ జక్కనఁగా
నంగుష్ఠము నిలుప శిఖరహస్త మనఁ దగున్. 177

గీ. హంసముఖహస్తమున దొన నమరుచున్న
కాండ మెడలంగ దివుచుట కలము పట్టు
సమధికస్ఫూర్తి శిఖరహస్తమున విశిఖ
మిషుధివెడలంగఁ దివుచుట యీ యెపట్టు. 178

మ. కనదూర్ధ్వాధరభావముష్టికలనాకర్షంబులన్ రోషముల్
గని విన్నాణమునన్ శరాసనము జాగ్రల్లీలచే వామము
ష్టిని గీలించి శరంబు లాఘవమునం జే నొయ్యనం బూని శిం
జిని యొక్కించుక లాగి పుంఖ మదుకన్ జెల్వొందు సంధానమున్.

గీ. అదికి గుణముపైఁ బింజకు నవల నివలఁ
దర్జనీ మధ్యములఁ బట్టు దార్చవలయు

నట్లు గానింప గుణము నో రారఁ బింజ
గఱచుఁ గఱచి నశరము ప్రొంకముగ నడచు. 180

క. ఈరీతిఁ బుంఖ మదుకక
బీరమ్మున నదికెనేని పింజ గుణమునఁ
జారుఁ జారక నిలిచిన
వారక తెగగొనిన శరము వడవడ వణఁకుఁ. 181

క. పింజమొగమ్మున కొలఁదికి
శింజినిలో వెలితిఁ జూప జిరజిర దిరుగుఁ
రంజనసెడి లక్ష్యంబున
కుం జొరక కదంబకంబు గుణరత్ననిధీ. 182

గీ. కణఁక బాలుండు బిట్టున బెణక నీక
కాండ మరివోయఁగా నగు గాఢలీలఁ
బోతుటేఁగయు వ్రాలిన పుంఖమెడలి
సడలి పడనగుఁ దెగవాపు సమయములను. 183

క. సాయక మదికెడువేళ ను
పాయంబునఁ బుంఖ మెడమభాగంబునకుం
బాయక త్రిప్పిన విశిఖం
బాయతుకున గుటికి నుఱుకు నటునిటు సారకఁ, 184

క. ఎడమకు నటువలెఁ ద్రిప్పిన
కుటికే ల్పృథమాంగుళమునకుం దర్జనికిఁ
నడుమను నెడ మిమ్మడి గు
మ్మడివిత్తుం బోలి హాలి మలయఁ వలయుఁ. 185

క. దాపలి ముష్టిని నెలకొను
చాపము ల స్తకము నడుమ సరవిఁ జూడ్కులో

ప్రాపింపఁగ వలపలిచెయి
లోపలికిం ద్రిప్ప శరము లోలత నడుచున్. 186

క. ప్రక్క-లు చెక్కు-లు దృక్కు-లు
చక్క-నగా నిలుచునేని చాపము నడుమన్
గ్రక్కున విశిఖపుఁదాఁకున
మొక్క-లమున మూఁపు దోషములు ప్రభవించున్. 187

గీ. పింజ సోకినఁ మచ్చఁ బ్రాపించియుండు
కజ్జసోకిన రాపిడిఁ గలిగియుండు
ఘోరపుటలుంగు సోఁకినఁ గోఁతగలుగు
తివిచి వలచెయ్యి లోనికిఁ ద్రిప్పరాదు. 188

వ. మఱియు నీయాకర్షణహస్తచతుష్టయంబునకు సప్తస్థానంబులు గల
వాకర్ణంపుము. 189

మ. బొమ లిమ్మ్నా నధరాధరాధరతలంబున్ దక్షిణశ్రోత్రమూ
లము వఱుం బపసవ్యజత్రుభుజమూలద్వంద్వమున్ మీసముల్
సముదారస్థితి బాణహస్తనియత స్థానంబు లందున్ నితాం
తము రాణించు ధనుర్ధరాభిమతమై స్థానత్రయం బిమ్ములన్ 190

క. వలజత్రువు వలవీనున్
మలయక చిబుకాధరముల మధ్యంబును రా
జిలుచుండు బాణహస్తపు
నిలుకడకున్ ధాత్రి మాననీయములచుగున్ 191

క. ముష్టిత్రితయంబున నొక
ముష్టిన్ వంశభవచాపముం దాల్తుఱు స
ద్దృష్టిన్ దక్షిణజత్రుస
మష్టిం గటకాముఖాఖ్య మగు హస్తమునన్ 192

మ. కర్ణాభ్యర్ణము సోక గాఢధనురాకర్షంబు గావించుచో
నిర్ణీతస్థితి దక్షిణేక్షణతటిక్ నిల్పం దగుక్ నిల్పి త
త్కర్ణప్రాంగణ మంగుళిత్ర మొలయంగా న మ్మరిం బాపినం
దూర్ణంబై నడచుం శరవ్యమునకుం దూరం బుదారోద్ధతిక్ 193

క. ఆకర్ణాంతంబుగ ధను
రాకర్షణమునఁ గదంబ మగ్రము వెలిగా
నాకృష్ట మగుట నగుదూ
రాకలనంబునకుఁ జూడ్కి- యమరుం దిరమై 194

గీ. వామభుజకూర్పరంబున వంపు దీర్చి
గాఢముష్టి ధనుర్లస్తకం బమర్చి
దృష్టి కార్ముకముష్టిపై ధృతిని గూర్చి
రహి నిలుప నొప్పుఁజుబుకాధరముల నడుమ. 195

క. విను చుబుకాధరమధ్యం
బున శింజిని నిలుప దీర్ఘములు హ్రస్వములై
తనరెడు బహువిధ శరములు
నిలుపందగుఁ బగలు రేలు నెలకొను హాయిక్. 196

వ. వెండియు దక్షిణజత్రుస్థానంబువంశభవ ధనురాకర్షణంబునంబాణ హస్తక్షేత్రంబై యుండు కర్ణాభ్యర్ణంబును, చిబుకాధరమధ్యం బును, శార్ఙ్గాకర్షణంబున, బాణహస్తక్షేత్రంబై ప్రవర్తిల్లుచుండు వెండియు, నాకర్షణంబున గుణదోషంబు లేర్పరించెద నాకర్ణింపుము.

సీ. పలుమొన లధరంబు్పై నూనగా రాదు
మునుకొని కనుబొమల్ ముడువరాదు
మెడ వంచుకొని గ్రుడ్లు మిణకరించఁగ రాదు
దీమసంబున నోరు దెఱవ రాదు

హాయలుగా వక్షమ్ము బయలు చూపఁగరాదు
గడ్డంబు వెలిగడ నిడ్డఁగాదు
నిశ్వాసపవనంబు నిగుడింపఁ గారాదు
చిత్త మొండొకచోటఁ జేర్ప రాదు

గీ. కీళ్ళనరములు బిగువు సోకింపరాదు
వామభుజకూర్పరంబును వంపరాదు .
నిలిచి తివుచుచు నెడ నెడ నిలుపరాదు
నరుఁడు బాణాసనాకర్షణమ్మ్నలందు. 198

మ. శరసంధానవిధానతానకములఁ సంధిల్లు నిర్దోషముల్
పరిభావించి ధనుఃకళానుకలనాభాస్వస్మనోవృత్తియై
శరసంధానవిమోచనమ్ముల విశేషంబుల్ పిసాళింపుచున్
నరుఁ డానందము నొందుచుండు ధరణీనాథుల్ ప్రశంసింపఁగాఁ. 199

వ. ఇట్లు శరసంధానంబునుం ధనురాకర్షణంబునుం బసమించు నింక శరం బాకర్షించుచో వామముష్టిపై నాఱుచందంబుల నిలుపందగు. నట్టి నిలుకడలకుం దగిన స్థానంబులును అట్టి స్థానంబుల విలిపినం దనరు విశేషంబులును విఱించెద నాకర్ణింపుము. 200

సీ. అలుఁగు లస్తకమున కవలఁ జిక్కఁగఁ జూప
మోజ నాకర్షించు టూకవిధంబు,
ఒకపాలు వెలిని లస్తకములో నలుఁగు గా
నోజ నాకర్షించు టూకవిధంబు,
సాబాలు వెలిని లస్తకములో నలుఁగు గా
నోజ నాకర్షించు టూకవిధంబు,
శరముఖం బవల లస్తకమంతయును జిక్క-
నోజ నాకర్షించు టూకవిధంబు,

గీ. కణఁక బెనుప్రేలి రెండవ కణుపు మూఁద
నొకట నలుఁ గూనగా దిప్పు టూకవిధంబు

ఆకఱుపు లోనుగా నలుం గమరఁ దివిచి
మోలి శరమోచనము సేయు టొకవిధంబు. (ఎ) 200

సీ. క్రందుకయ్యములందుఁ గడిఁది వేఁటలయందుఁ
బ్రథమ ద్వితీయముల్ పరగుచుండు,
ద్వంద్వయుద్ధములంచుఁ దరల కేయుటలందు
బాగై తృతీయంబు ప్రబలుచుండు,
దూరపాతములందుఁ దూఁగ నేయుటలందు
మించు తురీయంబు పంచమంబు,
దూరలక్ష్యములందు దూయ నేయుటలందు
సముచితంబై షష్ఠమమరియుండు

గీ. తెగువ బాణముల్ ప్రథమ ద్వితీయములను
దక్కఁ దక్కిన నాల్గిటఁ దగదు తెగువ
బాణములు దక్కఁ దక్కటి బాణసమితి
యాఱు దెఱఁగులఁ దెగ వాపనగు నరుండు. 201

వ. వినుమియ్యాఱు తెఱంగులం దృతీయంబగు విధంబు శరాగ్రంబునకు లక్ష్యకంబు సాబాలు వెలి నుండుటం జేసి పురఃప్రేరణంబున కనుగుణంబగుట శరంబు సత్వరంబై నడచుం గావున ధనుర్ధరభావజుష్టంబై యుండుఁ దురీయపంచమ ప్రకారంబులు పురఃప్రేరణార్హంబులు గాకుండియు నలుంగు లక్ష్యకంబులోఁ బడంగాండంబు నిండారం దివియం బడుం గావున దూరాపాతనంబున కనుగుణంబులై యుండు షష్ఠప్రకారం బంగుష్ఠంబు రెండవ పర్వంబులోనికి నలుంగు దివియం బడుటం గొండొకసమయంబున, లక్ష్యకాంగుష్ఠంబులకుం ప్రమాదం బాపాదించుం గాని సరకుఁగొనక యభ్యాసబలంబునం గుశలుఁడగు నరుండు దూరస్థంబగు లక్ష్యంబు భేదింపఁ దమకించునెడ నిత్తెఱం గునం దివిచి తెగవాపంజూచు నీయాఱు తెఱంగుల మెఱుంగు లంత రంగంబునఁ దరంగితంబులుగాఁ బరిగ్రహించి ధనుర్ధరకులావతంసుండ వగు, మన పలికి మతియు నిట్లనియె. 202

సీ. కడిమి నూర్ధ్వాధరాంగములు కార్ముకమున
కెఱిగి వక్కాణింప నేమి ఫలము,
ముష్టిభేదముల నిమ్ముగ శరాసనమధ్య
మెడపక ధరియింప నేమి ఫలము,
స్థానప్రతిష్ఠాన తానకంబుల లక్ష్య
మెడపక నెదిరింప నేమి ఫలము,
సాయక మరివోసి చాప మాకర్ణాంత
మెలమి నాకర్షింప నేమి ఫలము,

గీ. ఆత్మమానసవృత్తితో నాకలించి
మానసము చూడ్కితో నేకధా నయించి
కదలఁగానీక చూడ్కి లక్ష్యమున నుంచి
మొసి విశిఖమ్ము గుఱుతుపై నిలుపఁజేని. 203

సీ. కలశమధ్యగదీపకలికాంకురము లీలఁ
దలపు నిశ్చలముగా నిలుప వలయు,
నంతకంతకు నంతరాంతరాళంబున
నింపు దీపింప రాణింపవలయు,
గజముపై గమకించు కంఠీరవము భాతి
చాపయష్టిని మేను డాప వలయు,
సారిది డాపలి కంటి చూడ్కి కార్ముకమధ్య
మము దాల్చు ముష్టిపై మనుపవలయు

గీ. కడిఁది కుడికంటిచూడ్కి పుంఖమున కలుఁగు
నకును లక్ష్యప్రదేశంబునకును సమము
గాఁగఁ బరగింపఁగాఁ దగుఁ గౌశలమున
శరము లరివాపు నెడలందుఁ జాపధరుఁడు. 204

క. సాదులకు నిషాదుల కరి
భేదులకు మృగాదులకును బెనుపుగ నిలుపం

గాదట్టిచూడ్కి యచలము
భేదిల నేయుటకుఁ దక్కి భీషణమూ ర్తి 205

గీ. మాట లిఁక వేయు నేటికి మానసంబు
చంచలించినఁ జూడ్కియుఁ జంచలించుఁ
జూడ్కు-లు చలింప లక్ష్యంబు సారదు శరము
శరము లక్ష్యంబు సారదేని జాలు యశము. 206

వ. ఇట్లగుటఁ దదేకధ్యానంబున నిశ్చలమనస్కుండై పూర్వోక్తప్రకారం బున యథాస్థానంబులఁ జూడ్కు-లు నిగుడింపుచు దృఢముష్టి సంధా నలాఘవంబుల శరమోక్షణం బాపాదించి లక్ష్యశుద్ధిం గాంచి శర దిందుచంద్రికాసుందరంబులైన యశఃకందళంబులు హరిల్లతాంగు లకు మేలుముసుంగులై మెఱుంగులు తుఱుంగలింప నుభయకుల వర్ధనుండవై వర్ధిల్లుము. 207

క. శరపుంఖో ద్వేజనమును
శరమోక్షణ లక్షణంబు శరమోక్షానం
తరమునఁ జాపోత్సరణం
బరయం దగు మూఁడు తెఱఁగు లవి యెట్లనినఁ. 208

శా. ఆకర్ణాంతము కాండమున్ దివియుచో నర్ధాంగుళం బాశుగం
బేకన్మూ ర్తిని లోనికిం దిగిచి లా వెక్కిం చి యిట్టట్టునుం
బైకిం క్రిందికిఁ దీక పుంఖము బిగింపఁ నిశ్చలంబై రయో
ద్రేకం బొప్పఁ గదంబకంబు నడచుఁ ధీరుల్ ప్రశంసింపఁగాఁ. 209

ప. అందొక్క విశేషంబు గలదు. 210

క. ఎడనెడ నెడమకుఁ గుడికిఁ
బెడబెడ నుబికించు నేని శిఖము నడుమఁ
దడఁబడి సుడిఁబడి బడిబడి
వడిసెడి యెడపడనిజడిమ వడవడ వడఁకున్ 211

చ. అటులు బిగించి పుంఖమున కావలి యీవలియంగుళంబు లొ
క్కట వదలం దగుం జులకగా వదలం గమకింపకున్న చో
బొటమనవ్రేల నందముగఁ బొంపెసలారెడు నంగుళిత్రయం
దటుకున జాఱు మార్వ్యబలుతాఁకున వీడి ధనుఃకళానిధీ. 212

క. ముష్టిం బ్రథిమము తానస
ముష్టిం జక్కందనంబు మానక ధనురా
కృష్టిం గాఢోల్లసనము
దృష్టిఁ నిలుకడయు భాగధేయము లనఘా. 213

వ. అట్లు ప్రథమోద్దిష్టంబులగు పుంఖోద్వేజనంబు వివరింపంబడు నింక
ద్వితీయోద్దిష్టంబగు శరమోచనలక్షణంబు వివరించెద నాకర్ణింపుము.

క. శరమోక్షణసమయంబున
నురుశక్తిం జాపముష్టి నుబికింపఁ దగున్
బొరిబొరి నిరుగడ తెక్కలు
తరతరమున నొకటి కొకటి తఱిఁదటి నొరయన్. 215

గీ. సంతతాభ్యాసవశమున శస్త్రధరుఁడు
చాపముష్టియు బాణహస్తంబు నొకటి
నెమ్మి నుబికించి యేసె నేనియు శరంబు
దూరతరలక్ష్యముల మీఁదఁ దూఁగు నిజము. 216

వ. తృతీయంబగు చాపోత్సరణంబు వివరించెద నాకర్ణింపుము. 217

క. ప్రబలు శరమోక్షణంబున
నుబికించిన చాపముష్టి నొగి జాడింపన్
సబలంబై మార్గణముల్
నిబిడతరస్థిరశరవ్య నిర్మథనమగున్. 218

క. బాణ మరివాపి తోడనె
బాణాసనముష్టి ననువుపడ ఝాడింపక
బాణము లక్ష్యంబున వి
న్నాణంబుగఁ దెంపుసేయు నయవినయనిధీ 219

వ. విను మిత్తెఱంగులు మూఁడునుం ద్విరదరథపదక్రమశరమోక్షణ లక్షణానుగుణంబులు తురగారోహణంబునం ద్వితీయతృతీయ కృత్యంబులు గావింప నలవి గాకుండిన నుపాయంబున నిందొక్కటి యైన నాచరింపఁదగు శరప్రయోగంబుల నిత్తెఱంగు లావశ్యకంబులై యుండు మఱియు నిందుల కనుబంధంబైన విశేషంబు గల దాకర్ణింపుము. 220

ఉ. మానితముష్టి కార్ముకము మధ్యముఁ బట్టిన నేమి సూచిత
స్థానవిశేష భావములఁ దప్పక నిల్చిన నేమి బాణసం
ధాన మొనర్చి మార్వి విహితంబుగఁ దీసిన నేమి పుంఖమం
దూనినయంగుళుల్ తెగువ నొయ్యన విప్పఁగలేని వానికిన్ 221

క. శరమోక్షణ సమయంబున
వరుసన్ బెనుప్రేలు లాఘవంబున వదలన్
గర మర్థి శరవ్యమునకు
నురుతరగతిఁ గాండ మొయ్య నొయ్యన నడచున్. 222

గీ. కణఁక నంగుష్ఠ నఖర మాకసముఁ జూడ
రూఢిఁ దర్జనీ నఖరమ్ము రొమ్ము సూడ
నురుక శాఘాతమునకు బిట్టులికి నట్టు
లోలి శరమోచనము సేయు టుచిత మండ్రు. 223

వ. వెండియు నొక్కవిశేషంబు గలదు. శరాభ్యాసంబు సేయు విన్నాణులకుం దక్షిణహస్తాంగుష్ఠనఖరంబు మాంసంబునకుం బొడ వునుపఁ దగ దట్లునిచినన్ జ్యాఘాతంబున నఖరం బురియు నట్లగుట సమం

బుగా నిడవలయు నింక శరాభ్యాస మాసవాసర తారకాయోగకరణ
ప్రకరణంబు నిరూపించెద నాకర్ణింపుము. 224

మ. మును ముఁ గార్తిక మార్గశిరముఁ బుష్యంబు మాఘుంబు ఫా
ల్గునముఁ జైత్రము మాధవంబు రహి కెక్కఁ జ్యేష్ఠ మాషాఢముం
ధనురభ్యాసకళాకలాప కలనాధారంబులై ధాత్రి నొ
య్యన నిమ్నాసముల న్నవాభ్యసన యోగ్యం బంద్రు మాఘుంబిలఁ. 225

శా. హాలిబ్రాతర ధీతికిఁ హిమజలవ్యాస క్తిచేతోమలం
బై లావూనక శార్ఙ్గముం దివియ నవ్యాభ్యాసికెన్నఁ శర
త్ప్రాలేయంబుల నిమ్ము గాదు ప్రథమారంభోత్సవోత్సాహముఁ
వాలాయంబుగ శీతలోష్మ సదృశవ్యావృత్తి మాఘుంబునఁ 226

సీ. పన్నిదంబున భంగపరచవచ్చినవాని
పన్నిదంబులు దీర్చి భంగపరచు,
కాలత్రయాభ్యాస కలనానుకూలమై
సాహసోత్సాహముల్ సంఘటించు,
కల్పవృక్షము భాతి గామధేనువు రీతిఁ
గామితార్థంబులు గలుగఁ జేయు,
నాఁడు నాఁటికిని విన్నాణంబు దులకించు
ప్రతిభావిశేషంబు పాదుకొలుపు,

తే. నోలిఁ దిథివార తారకాయోగకరణ
వివరణస్ఫూర్తి సుముహూర్తవిహితమహిత
మాఘువాసరభాసుర మంత్రతంత్ర
కలితలలిత ధనుఃకళా కౌశలంబు. 227

వ. వెండియుఁ బురహర స్కంద పరశురామ ప్రముఖులగు మహాపురుషు
లిమ్నాఘుంబున ధనుర్విద్యా ప్రథమరంగోత్సవంబు యథావిధిం
గావించి దుష్టనిగ్రహ జాగ్ర దవగ్రహ సమగ్రోద్యోతిత హృద్యా

నవద్య ధనుర్విద్యా సముద్యమంబున. మా ద్య జ్జృంభా ర్తస్తంబేరమ
రమాజనక వీచికావిచికల కలహంస హంసరథసతీసతికాముకము
కురబింబానబింబ యశోవిడంబాడంబర నిరంతర పాండుర ప్రసార
ఘనసార పేటికాయిత దశశిశాభ్యంతరుల్లై దిగంత విశ్రాంతిం
బరిఢవిల్లుటం జేసి మాఘం బమోఘం బని ధనుఃకళానియామక
నికరావతంసులగు విద్వాంసులు ప్రశంసితు రింక ధనుశ్శరవ్యాపార
సమయాసమయంబులు నిరూపించెద నాకర్ణింపుము. 228

క. కార్తికమాది దొమ్మిది
కీర్తింపఁగ శార్ఙ్గనిరతికిం దగు నెలలై
వర్తిల్లు వంశభవ మఖి
లర్తు ప్రతిపాద్య మగుచు లాలింపఁబడున్. 229

క. తక్కిన మాసత్రయమున
నక్కజమున శార్ఙ్గచాప మాకర్షింప
జొక్కము గా దలవంశజ
మొక్కటి సకలర్తువిలసనోచిత మనఘా. 230

గీ. సకలబుతుయోగ్య మయ్యు వంశజశరాస
మంబుదాగమ సమయంబులందు శరము
నడపఁ జాలదు తామున్న నడపినట్టు
లరసి తగువేళ ధను వూనఁగను నరుండు. 231

క. నిద్రాసక్తుని కైవడి
నుద్రేకము సూప దంబుదోదయముద్రా
ముద్రితమై శార్ఙ్గం బను
పద్రవమునఁ బూనఁదగదు ప్రాజ్ఞుల కవనిన్. 232.

క. మొక్కల మానిన వంశజ
మొక్కిడి పన్నిదము తీర్పు మెనసినకినుక

మిక్కిలి నడువకయును శర
మక్కఱ నెఱవేర్చు నంబుదాగమవేళ. 233

మ. చను నాషాఢము జ్యేష్ఠమాసమును వైశాఖంబు దూరాభిపా
తనయోగ్యాశుగ సుప్రయోగకలనాధారంబులై చైత్రఫా
ల్గునమాఘంబులు నారసంబులకుఁ జెల్లుం దక్కనుం గల్గుబా
ణనికాయంబులు తొమ్మిదింట నడపన్ నాణెంబులై వర్తిల్ల. 234

వ. మఱియు ధనురభ్యాసప్రథమకరణంబులగు తిథినారతారకాయో
గకరణంబులు వివరించెద నాకర్ణింపుము. 235

గీ. మాఘశుద్ధపక్షంబున మలయు నాఱు
బహుళమున నాల్గు దిథు లివి పది శరాస
నాతనాభ్యాసములకు సన్నుతము లయ్యె
వాని వివరింతు వినుము భావజవిరోధి. 236

గీ. శుద్ధమున ద్వితీయ శుద్ధతృతీయయు
శుద్ధపంచమియును శుద్ధసప్త
మియును శుద్ధదశమి మీఁది త్రయోదశీ
యరయ భావుకంబు లైన తిథులు. 237

గీ. బహుళమున ద్వితీయ బహుళతృతీయయు
బహుళపంచమియును బహుళసప్త
మియును వరము లనుచు నియమించి రిద్ధను
రాగమజ్ఞులైన యస్త్రగురులు. 238

గీ. వారములను మూఁడు వారము ల్కూర్మక
ధారణానుగుణము లై రహించు
భానువాసరంబు భార్గవవారంబు
గురునివాసరంబు గుణపయోధి. 239

సీ. ధీరసమ్మతమైన తిథిని విల్లుధరించు
వారికి నసమాన్నైభవంబు
ప్రతిహితంబైన వారమున నారంభించు
వారికి నాయుష్యవర్ధనంబు
శుభతార నిష్పాసము భజింప గమకించు
వారికిఁ గలిదోషవర్జనంబు
సద్యోగమునఁ గార్మ్మకోద్యమంబు ఘటించు
వారి కామయవినివారణంబు

తే. నమరు శుభకర కరణంబులందు రంగ
మంగళస్థానతానకాసంగచంగు
లగు మగల డెందముల కందమై తనర్చు
గాఢతరసౌఖ్యలాభంబు గలుగు చుండు. 240

వ. ఇట్లు తిథివారతారకాయోగకరణంబులు ప్రవర్తిల్లు నింక రంగప్రకా
రంబునుతదనుబంధంబులగు విన్నాణంబు లుపన్యసించెద నాకర్ణింపుము.

క. ఈ విలువిద్యకు సాధన
మై విబుధ జనాభినంద్యమై యస్త్రపరీ
క్షావిలసన విహితంబగు
నావరణము రంగ మనఁగ నవనిం బరగున్. 242

ఉ. రంగముఖానుకూల చతురంగము రాజిత రాజరాజసా
రంగము దర్శనోత్సవత రంగము కార్మ్మక వేదసారపా
రంగము విస్ఫురచ్ఛర కురంగము ధారుణిపై ధనుఃకళా
రంగము విద్యకుం బ్రథమురంగము రంగు లెసంగ నర్జునా. 243

వ. అట్టి రంగంబునకు నంగంబులై ప్రమాకరణంబును, మదుత్తరణం
బును, సమీకరణంబును, విరజీకరణంబును, బరిష్కరణంబును
నా బ్రసిద్ధంబులైన నామంబులం బంచసంస్కారంబులు ప్రవర్తిల్లు

చుండు, నట్టి సంస్కారపంచకంబునకు లక్షణప్రపంచంబు వివరించెద
నాకర్ణింపుము. 244

సీ. దక్షిణపశ్చిమోత్తరపూర్వదిగ్భా
గములు గూర్చుట ప్రమాకరణ మంత్రము
అస్థికంటకశిలాహతి దీఱ ధారుణీ
స్థిరశోధనము దురుత్తరణ మంత్రము
పల్లముల్ మెఱక లేర్పడనీక చదరంబు
గావించు విధి సమీకరణ మంత్రము
అడుగుతాఁకున రజం బదరకుండఁగ ధరా
ఘట్టనము విరజీకరణ మంత్రము

గీ. ద్వారసీమలఁ బచ్చలతోరణములఁ
గూర్చి ముత్యాలసరుల ప్రుగ్గులు ఘటించి
ప్రతిదినము ధూపదీపాదిబలివిధాన
కల్పనానల్పవిధి పరిష్కరణ మంత్రము. 245

క. రంగవిధానంబున కివి
యంగోపాంగంబు లని శరాసనగురుశి
క్షుం గల శాసన మిట వీ
నిం గూర్పక మెలఁగవచ్చునే రంగమునన్. 246

గీ. అన వినుచుఁ బార్థుఁడిట్లను నతనితోడ
కలశభవ పంచసంస్కారములు ఘటింప
కున్నచే మేమి దోషంబు లొదవుచుండు
ననఁగ నతనితో నిట్లను నస్త్రగురుఁడు. 247

ఉ. ఆయము లేని గేహము సహాయము లేని చిరప్రవాస మా
దాయము లేని బేర ముచితజ్ఞత లేని ప్రధాని యూహన
ప్రాయము లేని లేమ రతిభావ మెఱుంగని పల్కు విక్రమో
పాయము లేని రాజు సిరిఁ బాటికి నెక్కునె వత్స ధారుణిన్ 248

క. ప్రప్తారలక్షణక్రమ
విస్తారంబై దిగంత విశ్రాంతధను
ర్వాస్తుప్రమాకరణవిధి
శస్తంబై తనరు సకలజనసమ్మతమై. 249

గీ. కంటకాస్థిశిలావళీకలితమైన
ధరణితలమున నడుఁ గూన దరముగామి
గని దురుత్తరణాఖ్యసంస్కార మెలమి
నిర్ణయించిరి కార్మ్మకనిగమవిదులు. 250

వ. అదియునుం గాక 251

ఉ. కీకస లోష్ట లేశములఁ గిల్బిషభావముఁ గాంచు రంగధా
త్రీకటకంబు దాన నియతిం గొనరాదు మహోస్త్రశస్త్రముల్
దీకొని యస్థిలోష్ట వితతిం దెమలించిన రంగ ముజ్జ్వలం
బై కనుపట్టు దానఁ గొనునస్త్ర మభీష్టఫలప్రదం బగున్. 252

గీ. ఒడ్డగెడవైన రంగమధ్యోర్వి ధన్వి
స్థానపంచకమున నడు గూన కునికి
గని సమీకరణాఖ్యసంస్కార మవని
నామతించిరి ధసురాగమార్థవిదులు. 253

గీ. అడుఁ గుతాకున భూరజం బడలి మేన
సోఁకెనేనియు ధన్వికి సాలపు పుట్టు
గాన విరజీకరణపరిష్కార మవని
నెఱపి రస్త్రశస్త్రాగమనిగమవిదులు. 254

క. జగతి నరిష్టనివారక
మగుటఁ బరిష్కరణవిధి మహార్హం బనుచున్
నిగదించిరి వరకార్మ్మక
నిగమపరిజ్ఞానఘనులు నేర్పుదలిర్పన్. 255

వ. అట్టి ధనుఃకళారంగంబునకుం దగినవిధానం బాకర్ణింపుము. 256

గీ. ఎలమి నిన్నూఱుబారలకొలఁదిఁ బావ
నావనీస్థలిఁ జతురస్ర మాచరించి
కిరణపరిణతమణిగణఘృణివిచిత్ర
కనకవరణంబు నలుగడఁ గడలుకొలిపి. 257

క. పంకరుహానాభ శంకర
పంకరుహానన కళానుభావోజ్జ్వలమై
పొంకము గులుక యథావిధి
శంకుస్థాపనము సేయఁ జను మధ్యమునన్. 258

వ. తదనంతరంబ 259

గీ, హరిహరహిరణ్యగర్భుల నభినుతించి
ధరణిఁ బూజించి దిగ్దేవతావతంస
ములకు నంజలిఁ గావించి మొదలిచాప
ధరులచెలువంబు హృదయపద్మమునఁ దలంచి. 260

సీ. వల్మీకతరులతాగుల్మము ల్మాయించి
కుద్దాలముల ధాత్రి గుద్దలించి
కంటకాస్థిశిలాప్రకాండంబు లెడలించి
గరిమతోఁ జదరంబుగా ఘటించి
కోటిశమ్ముల ధాత్రిఁ గొమరార ఘట్టించి
చెన్నారు పన్నీరు చిలుకరించి
ప్రేక్షాలయమ్ములఁ బెలుచ శృంగారించి
సింహాసనములు సజ్జీకరించి

గీ. కడిది గొడుగులు పడగ లుగ్రంపుటాల
వట్టములు చామరంబులు వఱలఁజేసి
మేలిబంగారు రంగారు మెలపుఁ గొలుపు
కంబములడంబముల మంచకము లమర్చి. 261

క, ద్వారములు నాలుగును బం
గారపు గడపలను వలను గరగరికల శృం
గారములు గులుకఁ బచ్చల
తోరణములు గూర్చవలయుఁ దొలుతొలుత రహిఁ. 262

మ. ప్రకటస్ఫారగభీరనీరపరిఖా ప్రాకారముఁ హైమపుం
చకముల్ కాంచన చిత్రవప్రవలయాంచత్పేక్షణాగారముఁ
సకలాశాధిగమాతివిస్తరవిరాజద్గోపురాట్టాలక
ప్రకరంబుల్ సుకరంబులైన ఖురళీరంగం బెసంగుఁ రహిఁ. 263

వ. ఇవ్విధంబున నంగప్రత్యంగసంగతంబుగా ఖురళీరంగంబు నిర్మింపం జేసి
చందనాగరు పరిమళ ఝులఝులంబులగు జలంబులు కలయుం జిలుక
రించి ముక్తాఫలరంగవల్లికావిన్యాసంబుల భాసమానంబు గావించి
శాంతికబలివిధానహోమంబుల రామణీయకం బా పా ది ం చి గంధ
పుష్పాక్షత ధూపదీపాదిసంస్కారంబులఁ బరిష్కరణంబుఁ గావించి
దేవతాయతనంబులకుం బోలె నసంస్కృత సంపర్కంబు దొరలనీక
దౌవారికులవలన నహోరాత్రంబును సురక్షితంబుఁ గావించి యథా
సూచిత మాస వాసరాది స్ఫార్తంబగు సుముహూర్తంబు నిశ్చ
యించి యిష్టదేవతానుస్మరణ పూర్వకంబుగాఁ బర్యంకంబు డిగ్గి
దంతధావనజిహ్వానిర్లేహనగండూషముఖప్రక్షాళనతైలాభ్యంగోద్వర్తన
గంధామలకసురభిళ జలావగాహనంబులఁ బరిశుద్ధుండై ధౌతకాశే
యంబులు ధరియించి మణిగణ స్థగిత కటక కాంచీ ప్రముఖంబుల
నలంకృతుండై కస్తూరికాతిలకంబు లలాటంబున వాటంబు గులుకఁ
గాలాగరుధూపంబులును మాల్యాంగరాగ ధారణలేపనంబులును
లోనుగా సుచితాధివాసనంబుల భాసమానుండై మహోత్సాహంబున.

సీ. కలధౌతజలజాత లతితాతరళితాత
పత్రంబు లొకచాయఁ బరిఢవిల్ల
కలనాదముల భేదముల మోదముల నూద
గలవాదకులవాదికలు ఘటిల్ల

పగడంపు జగజంపు నిగరంపు జిగిపెంపు
లొగి నింపు మేలుకట్టు లుల్లసిల్ల
పటువీరభటవార చటులారభటి మీఱి
పటహారవము లోలిఁ బరిఢవిల్ల

గీ. చోళనేపాళపాంచాల గౌళమాళ
వాంగవంగ కళింగ కర్ణాట లాట
పాండ్యకొంకణచేంకణ ప్రముఖ సుముఖ
నరవరకుమారకులు గొల్వ నగరు వెడలి. 265

సీ. సవయస్కులాత్మ హసహితులై యొకచాయ
భావరంజనముగాఁ బలుకరింప
భూసురాగ్రేసరుల్ భాసురోల్లాసులై
సమధికస్వస్తి ఘోషము ఘటింప
వందివై తాళికవ్రాతముల్ కెలఁకుల
విజయాంకబిరుదముల్ విస్తరింప
గణికావతంసముల్ గానమానంబుల
గరగరికలఁ గుఱంగట నటింప

గీ. పణవకాహళతమ్మట పటహశంఖ
వేణువీణామృదంగాది వివిధవాద్య
ధీరఘుమఘుమధ్వానంబు దిశల నిగుడ
రమణ నరుదేరఁగా నగు రాజవీథి. 266

వ. వెండియు నాఖండల శుండాలశుండాదండసముద్దండతర భుజాగ్రజాగ్ర
న్మండలాగ్రమహోగ్రధారాభారాళధారాధరధారానంపాతభీ
తరిపు వ్రాతచేతస్సరోజాతులగు పదాతుల మొత్తమ్ముల చిత్త
మ్ము లనునెత్తమ్ము లుత్సవరసాయత్తమ్ములై క్రొత్తలగు నుత్త
లమ్ముల సరిహత్తిన కత్తళమ్ముల ఘుణఘుణత్కారమ్ములు ధీర
మ్ములై శ్రవణమ్ములకుం బ్రవణమ్ములుగా రవణించిన నురవణిం

చుచుం బరవాహినీమదకల కలభావలగ్న పరివారిత ఘంటికా
నిక్వాణంబులను బుద్ధిం దలంగక చెలంగెడు మాతంగమ్ముల యంగ
మ్ములం గడలుకొను మదసలిల ధారాపూరమ్ముల రొంపులగు నిలా
తలంబులం జిలిబిలి నలమికొను ప్రత్యగారద్వారస్ఫారితసురచిర తర
మరకత మణిగణకిరణకలా కలాపమ్ములు సురూపమ్మలై చూపట్టినం
బచ్చికలను మచ్చికలను నిచ్చల విచ్చలవిడి మెచ్చులం గూర్చుచుఁ
గబళింప సంభ్రమించు ప్రతిగృహ సంవర్ధితసారంగ కిశోరమ్ముల
విహారమ్ములకు లోచనకుముదమ్ములు వికసింప, భర్మ నిర్మిత నిర్మల
హార్మ్యాగ్రమ్ములనుండి యట్టులెత్తి చూచు పురపురంధ్రీతిలక
మ్ముల ముఖమ్ములు సాంద్రతరచంద్రికావికాసమ్ముల కనుప్రా స
మ్ములగు హాసమ్ముల భాసిల్లుచు, నిష్కలంక శశాంక సహస్రశంకా
స్పదమ్ములగుటకుం గనుకనియనేకభావమ్ముల మూర్తి భవించి
యంతరంగమ్ములం దరంగితమ్ములగు నానందరసంబులం బొంగి
పొరలు వాహినీ పతులును, వాహినీపతుల కనుసన్నలం గ్రన్ననం
గాంచి కాంచన నేత్రమ్ముల శ్రోత్రమ్ములకు మిత్రమ్ములగు వాదిత్ర
మ్ములఁ జిత్రమ్ములు గులుకు పాత్రమ్ముల నలుగెలఁకులం బలుపలుకులఁ
గొలకొలమను కలకలం బాపాదించు పామరనరవ్యూహంబుల మోహా
రమ్మున నోహారిసాహారి నెడనెడ నెడఁగలుగం జడియువేత్రపాణులును,
వేత్రపాణుల ధిక్కారంబులకుం గక్కసంబుల వెక్కసం బందుచు,
నొక్కటుం ద్రొక్కటపడి మక్కువకాండ్ర దిక్కుమొగమ్ములుగా
స్రుక్కి నంగ్రక్కుననక్కునం గదియించినంజొక్కు చక్కెరబొమ్మలును,
చక్కెరబొమ్మల విహారమ్ములకు నిమ్మగుప్రతిభవనపావనవనవాటి
కాంతరశ్రాంతాతాంత లతాంతకాండ కుటజోటజ మరువక కురువక
మల్లికావల్లికా సమంజస నికుంజ పంజర పరివృత పరిసర సరోవర
వరాంభస్సంజాత కంజాత మంజుల కింజల్కపుంజ రంజిత పింజర రజో
వ్రజంబులఁ గడారంబులగు సమీరకిశోరంబుల విహారమ్ములఁ జంచ
లమ్ములగు నూతనప్రోతనికేతన కేతన పటాంచలంబుల యనుకూల
ప్రేరణమ్ములకుం గారణమ్ములగు సమీకరణమ్ములఁ గుశలసూచ

కమ్మలకుం బ్రహర్షించుచు వేదానువాదమ్మ్మల మోదమ్మ్మలు గూర్చు సాంగవేదులును సాంగవేదుల కుఱుంగటి కిసలయసేవంతికా లవలీ కువలయారవింద నానావిధ కుసుమ విసరంబులును, వివిధ వర్ణంబులగు హరిద్రాది భద్రచూర్ణంబులును, బొంకంబులగు సాంకవ కర్పూరకర్పూర కుంకుమాది సురభిళ భవ్యద్రవ్య దివ్యాహ్వా చందనపంకంబులును, నూతనంబులగు వజ్రైడూర్యాది రత్నంబులును, శ్రీలంబులగు కాంచనదుకూలంబులును, బరిమళోదారంబులగు జలపూరంబులును, లోనుగాఁ బ్రశస్తవస్తు సంఘాతంబులకుం బాత్రమ్మ్మలగు కనకపాత్రమ్మ్మలు కరతలంబుల నమర్చికొని, మాంగల్యగానంబుల వీనులకు వినోదంబులు గూర్చు భూసురపత్న్మలాక్షీ నికరంబులకుం దరణికిరణప్రసారంబులు సోకనీక శరచ్చంద్ర చంద్రికాభంబులగు నుల్లాభంబులం బట్టిన పరిచారక నివహంబులును, బరిచారకనివహంబులకుం బురస్సరుఁడై సమవయస్కులగు రాజనందను లిరుగెలంకులం గొలువ నగ్రభాగంబున మాల్యాంబరాభరణ భూషితుండును, శిరస్త్రాణ తనుత్రాణతలత్రాణ కలితుండునునై కనత్కనకమణిగణ కలాకలాపంబులగు శరచాపంబులు ధరియించి, మదకలశుండాలంబు లీల మందయానంబునఁ ధనురాచార్యుండు నడువ నుదంచితోత్సాహంబునం బొదలుచు, నఖండితాఖండల వైభవంబున ఖురళికారంగద్వారంబుఁ జేరంజని, పరిఖాపరివారిత తప్తకార్తస్వర భాస్వర వరణంబును, మరకతమణిఖచితమంచక శ్రేణీ సముదంచితంబును, లంబమాన ముక్తాఫల మంజరీ సమంజసోల్లాభ శోభితంబును, తరుణారుణ కిసలయతోరణ స్ఫారిత చతుర్ద్వారంబును నిరంతరాలేపిత ఘనసార చందనాగరు పరిమళ ఘుమఘుమితంబునునై, విలసిల్లుచు సదాశివస్థేమంబు లీల సర్వమంగళాభిరామంబై, రామవిజయంబు లీల సుమిత్రానందనాశ్రయంబై, సరోవరంబు లీలఁ బద్మరాగోపశోభిత భువనంబై, శింశుమారంబు లీల సూర్యావరణీయంబై, యలకానగరంబు లీల రాజరాజాభిరక్షితంబై, మెఱుంగులు తుఱుంగలించు రంగమధ్యంబుఁ బ్రవేశించి వేదవేదాంగాది

హృద్యానవద్య విద్యానుద్యోతిత ప్రశంసులగు విద్వాంసులును, గావ్యనాటకాలంకారధోరణీ పరిణతానల్పకల్పనానుభవులగు మహాకవులును, భాసురేతిహాసోపన్యాస వ్యాసోద్భాసిత వాణీ శ్రేణికులగు పౌరాణికులును, నిరతిశయరాజ్యలక్ష్మీ సమాగమ కళానుబంధులగు బంధులును, ధీమంతులగు సామంతులును సంధి విగ్రహ యానాసన ద్వైధీభావ సమాశ్రయణాభిధాన షడ్గుణ యథాను సంధాన పరికర పరతంత్రులగు మంత్రులును, ఘననయదేశీయ భేదాపాదిత హృద్యంగమ సంగీతగోష్ఠీ విధాయకులగు గాయకులును, నానావిధ జాతీయకథాసూచకులగు పరియాచకులును, శ్రోత్రపుటైకపాత్ర కథాస్పందులగు వందులును, సముచితాస్తరణంబులం బరివేష్టింప నగ్రభాగంబున మణిఖచిత కాంచనపీఠంబున నాచార్యు నాసీనుం గావించి తానును బవిత్రాస్తరణంబునం బ్రాఙ్ముఖంబుగా నాసీనుండై కల్పోక్త మంత్రతంత్ర ప్రయోగకలనా సమాహితులగు పురోహితు లిరుగెలంకులం గలసి పూజోపకరణంబులగు చందన కుసుమతాంబూలాది భవ్యద్రవ్యంబు లుచితప్రదేశంబుల నమర్చి, పవిత్రాస్తరణంబున శరశరాసనంబు లునిచి వినాయక ప్రార్థనా పూర్వకంబుగాఁ బుణ్యాహవాచనంబు సలుప దానును సమాహిత మనస్కుండై మతియును. 267

ఉ. వాసవుఁ డాదిగా ఖచరవర్గ మనర్గళభక్తి నిన్నుఁ గై
సేసి నిరంతరాయమునఁ జేకొనుచుండుదు రీప్సితార్థముల్
దోసిలియొగ్గి నిట్ట బ్రియముతోఁ దలతుఁ గొలుతుఁ ధనుఃకళా
భ్యాస మనంతరాయముగఁ బాటిలఁ జేయఁగదే గణాగ్రణీ. 268

గీ. అని వినాయకుఁ బ్రార్థించి యష్టదిశల
నమయ నింద్రాగ్ని యమ నైర్ఋ తాబ్ధిరాజ
పవన యక్షేశాటక్కలాసపతుల నామ
తించి కల్పోక్తవిధులఁ బూజించి మతియు. 269

సీ. ప్రతిభానుభావ మేర్పఱచుమీ సురరాజ
భవ్యముల్ గూర్చుమీ హవ్యవాహ,
ధర్మానుకూలచింతన లిమ్ము సమవర్తి
యవయోగములఁ బాపు యాతుధాన,
యొడల మహోత్సాహ మునుపు మంబుధిరాజ
కౌశలం బొసఁగుమీ గంధవాహ,
నవనవోల్లాసంబు ననుచు మీ నరవాహ
వాంఛితార్థము లిమ్ము వామదేవ,

తే. వకుళవంజుళ లవలీ లవంగ లుంగ
కనకకల్హార కరవీర కమల కుముద
ముఖనిఖిలసూన సంతాన ముద్రితో ప
హారము ఘటించి మీకు జోహారు సేతు. 270

వ. అని యష్టదిక్పాలకుల నారాధించి కల్పోక్తప్రకారంబున హోమ గుండంబుఁ గావించి యందు వీతిహోత్రుం బ్రజ్వరిల్లం జేసి యథా విధి ధనుర్యాగంబు గావించి, యగ్నిప్రదక్షిణంబును బలివిధానం బులు నిర్వర్తించి ప్రదక్షిణజ్వాలాకలాపంబుల వెలుంగున నగ్ని భట్టారకున కభిముఖంబుగా నిలిచి నిటలతట ఘటితాంజలి పుటుండై యిట్లని వినుతింపం దగు. 271

సీ. నీ సఖ్యమునఁ గదా నీరజబంధుండు
శిశిరావరోధంబుఁ జెందకుండు,
నీముఖంబునఁ గదా నిర్జరావళులకుఁ
జన్నంపు టామెతల్ సంభవించు,
నీకొసంగును గదా నీహారకిరణుండు
మునుమున్ను నిజకళా మోదకంబు,
నీతేజమునఁ గదా నిఖిలలోకంబుల
కాహారపరిపాక మనుగమించు,

గీ. పావనాకార సంశ్రితభయ విదూర
హారనిటలచక్షురుపగేహ హవ్యవాహ
విఘ్నము లడంప విలువిద్య విస్తరింప
వరదుఁడవు నీవు నీకును వందనంబు. 272

వ. అని యగ్నిభట్టారకు నారాధించి తత్ప్రసాదంబునఁ గృతార్థుండై యర్ఘ్యపాద్యాది షోడశోపచారంబుల ధాత్రీ దేవిం బూజించి కరంబులు మొగిచి. 273

ఉ. అమ్మతపోనుభావనిధి వమ్మ సమస్తము దాల్చు పేటి వీ
వమ్మ జగంబుల మ్మనుతు వమ్మ రమాదులు నీదుసాటి రా
రమ్మ రథాంగపాణి సతి వమ్మ మనంబున నీకు మ్రొక్కినా
నమ్మ దయోదయాంబునిధి వమ్మ పదాహతి నోర్చు ధారుణీ. 274

వ. అని ధరిత్రిం బ్రార్థించి శరశరాసనావయవంబుల నిష్టదేవతా వాహనంబు గావించి. 275

సీ, విరివిగా విరిసిన విరజాజి పువులతో
నెఱిదీర నెఱయు గన్నెరులతోడఁ
జెంగావిరంగైన క్రొంగల్వ విరులతో
సౌగంధ్యమెసగు గొజ్జఁగులతోడ,
ఘుమ్మన నెత్తావిఁ గ్రమ్మ గేదఁగులతో
బరువంపుసిరుల తామరలతోడఁ,
బొలుపు సంపాదించు పున్నాగములతోడఁ
బ్రియములౌ బొడ్డుమల్లియలతోడ,

గీ. కలితమృగమద కర్పూర గంధసార
కుంకు మాగరు కర్పూర సాంకవాది
సురభిళాలేపములతోడ సొబగు మీఱ
శరశరాసనపూజలు సలుప వలయు. 276

వ. ఇవ్విధంబునఁ బూజించి మఱియును. 277

సీ. వామశృంగం బల వామదేవుండును
దక్షిణశృంగంబు తమ్మిచూలి,
గొటిమలు గుహుఁడును గొమలు హేరంబుఁడు
వక్షస్థలంబు జైవాతృకుండు,
లక్ష్మీవినోదుండు లస్తకస్థానంబు
పృష్ఠంబు పద్మినీప్రియతముండు,
వూర్వీలలామంబు గీర్వాణనాథుండు
కుండలిశ్రేష్ఠుఁడు గొనయములను,

గీ. చక్రహస్తుఁడు సతతము శరముఖంబు
మహిమ నీశుండు సాయకమధ్యమంబు
పుష్కరభవుండు మార్గణపుంఖ మెలమి
సదమల ప్రౌఢిఁ గాచుచుండుదురు గాత. 278

వ. అని యివ్విధంబున శరశరాసనంబులకు నంగరక్షకులు గావించి. 279

సీ. పాదద్వయము తీర్థపాదుఁడు రక్షించుఁ
బ్రపదముల్ పాలించు భవహరుండు,
గుల్ఫముల్ గాచు రజోవిభేదనశాలి
జానుజంఘుల నేలు సర్వమయుఁడు,
నూరువుల్ గాచు వందారు మందారుండు
గుహ్యంబు గాచు సద్గుణపయోధి,
జఘనంబు రక్షించు జగదేకనాథుండు
నాభి నేలును నిత్యశోభనుండు,
శ్రోణిద్వయం బేలు సురుచిరాకారుండు,
మధ్య మేలు తమోవిమర్దనుండు,
జఠరంబుఁ బాలించు సర్వాంతరాత్ముండు
వక్ష మేలును భక్తవత్సలుండు,
స్కంధముల్ రక్షించుఁ గరుణాలవాలుండు
జత్రువుల్ గాచును శత్రుహరుఁడు,

బాహువుల్ ప్రోచు గోపాలక శ్రేష్ఠుండు
కూర్పరంబులు గాచుఁ గుశలదాయి,
మణిబంధముల నేలు మణిమయాభరణుండు
కరతలంబులఁ గాచు ఖరవిరోధి,
గళము సంరక్షించు గంభీరవాహుండు
చుబుకంబుఁ గాచు యశోధనుండు,
గండయుగ్మము బ్రోచుఁ గల్యాణశీలుండు
శ్రుతులఁ బాలించు విశ్రుతయశుండు,
ఘ్రాణ మేలు బహుప్రకారఖేలనశాలి
నయనముల్ గాచు దుర్నయవిదారి,
భ్రూయుగ్మ మేలు సంపూర్ణ తేజోనిధి
ఫాలస్థలముఁ గాచుఁ బావనుండు,
మూర్ధంబు పాలించు మునిమనస్సదనుండు
పృష్ఠభాగము నేలుఁ బృథుబలుండు

గీ. అగ్రభాగముఁ గాచు సర్వాగ్రగణ్యుఁ
డుభయపార్శ్వంబులను బ్రోచు నూర్జితుండు
ప్రోచుబహిరంతరము లాదిపూరుషుండు
మదిని బాయక నిలుచును మాధవుండు. 280

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబులు పఠింపుచు మంత్రకవచంబున నవ
యవంబులు సురక్షితంబులు గావించి యథావిధిఁ ధనురాచార్యుం
బూజించి పండ్రెండు మారులు ప్రణామం బాచరించి యానతపూర్వ
కాయంబుగాఁ దత్సన్నిధి భయవినయంబులు రెట్టింప నిలిచి యిట్లని
ప్రార్థింపం దగు. 281

సీ. ఏవిద్య పెంపున నీశాన దేవుండు
త్రిపుర సంహారంబు ధృతి ఘటించె,
నేనేర్పు పెంపున సేనాధినాథుండు
శూరపద్మాదుల బీర మణఁచె,

నేకళాపరిణతి నెసగ భార్గవరాము
డరిలోకభీకరుండై చెలంగె,
నేకౌశలంబునఁ గాకుత్స్థతిలకుండు
దశముఖాదులఁ ద్రుంచి ధరణి నేలె,

తే. నట్టి విలువిద్య నయమున నభ్యసింపఁ
గోరి మి మ్మాశ్రయించితిఁ గూర్మి పేర్మి
ననుఁ గృతార్థునిఁ గావించి కనుము కీర్తి
యరినికరభేది ధనురాగమార్థవేది. 282

వ. అని వినుతించి సమూహితమనస్కుండై నిలువం దగు నట్లు కరం
బులు సాచి వినయావనతవదనుండై ప్రార్థించు శిష్యునకు నాచా
ర్యుండు శరశరాసనంబు లొసంగుటకుం దగిన విన్నాణంబు గల
దాకర్ణింపుము. 283

క. బాణాసన తిలకంబును
బాణత్రితయంబు సవ్యపాణి నొసఁగి వి
న్నాణంబు మీఱి దక్షిణ
పాణి నభయ దాన మిచ్చి భావం బలర్క. 284

సీ. శ్రీరస్తు రాజ్యలక్ష్మీసమూర్జితధామ
సౌభాగ్య మస్తు సజ్జనలలామ,
ఆరోగ్య మస్తు గంభీరభావవికాస
విజయోస్తు విజయకా యజ విలాస
కీర్తి రస్తు బుధప్రకీర్తితామలశీల
శుభమస్తు శత్రుతేజోవిఫాల,
అష్టపుత్రాప్తి రస్తు ధైర్యవిధాన
దీర్ఘాయు రస్తు సుస్థిరనిధాన,

గీ. అని యిటుల మాగధులగాన మనుదినంబు
వీనులకు సోఁకగాఁ దగు విభవ మంది
మను కుమారాగ్రణీ ధనుర్మహిమఁ దెలిసి
యనుచు నాశీర్వదింపఁగా నగు గురుండు. 285

వ. అని యివ్విధంబున నాశీర్వదించి యిచ్చు ధనుర్బాణంబులు కరయుగళంబున నంగీకరించి కృతార్థుండై క్రమ్మఱి నొక్క ప్రణామం బాచరించి యనఘుంబులగు మణికనకపట్టాంబరంబు లర్పించి, యాచార్యుం బరితృప్తుం గావించి గోభూహిరణ్యప్రముఖ వాంఛిత మహార్హవస్తు ప్రదానంబుల ధాత్రీసురులం దనిపి, వారలవలన దీవనలం బడసి బంధు మిత్ర పరివారసహితంబుగా నానాపదార్థ సంపన్నంబులైన యన్నంబులు గుడిచి చందన కుసుమాంగరాగం బుల నలంకృతుండై మహోత్సవంబున నయ్యహోరాత్రంబునం బ్రొద్దుపుచ్చుచు వినోదింపందగు నిట్టిది ప్రథమారంభంబు మఱియు నుంగల విశేషంబు లాకర్ణింపు మని యాచార్యుం డర్జునునకుం జెప్పినట్లు రామహర్షణి శౌనకాదులకుం జెప్పె నని వైశంపాయనుండు జనమేజయులకుం జెప్పుటయు నవ్విభుండు ప్రమోదంబునఁ బొదలుచుం దదుపాతి చరితంబు వినవలతుఁ జెప్ప మనుటయు. 286

మ. వరదోపాటవిభంగ భంగభవదీవ్యద్దివ్య కల్లోలినీ
శరజత్కృత్తరంగ రంగదలికాసక్తాలకశ్రీవిభా
స్వరసోమాంబుదసంగ సంగరకళా సజ్జీభవత్కౌశికా
ధ్వరనానాగమగాంగ గాంగ పులినోద్యత్తాపసేంద్రాకృతీ. 287

భుజం. ఇలాకన్యకాహార్ద్ర హేలాభిరామా
బలారాతిజిత్సార్వ భౌమాతిభీమా
కళానాయకస్మేర కల్యాణ సీమా
కులశ్మాధరస్థేమ కోదండరామా. 288

గద్య. ఇది శ్రీమత్కౌసల్యానందనకరుణాకటాక్షవీక్షణపరంపరాసాదిత కవితావిచిత్ర, సుకవిజనానుగ్రహపాత్ర, మైత్రేయసగోత్ర, నృసింహ గురుపుత్ర కృష్ణమాచార్య ప్రణీతంబైన ధనుర్విద్యావిలాసంబను లక్షణగ్రంథంబునందు ధనుర్బాణగోపనార్హనిచోళనిషంగ రచనా ప్రవచనంబును, మౌర్వీవిధానకథనంబును నంగుళిత్రాణ ప్రకీర్తనం బును, జ్యారోపణప్రకరణంబును, ధనుర్మధ్యాధరభాగవిని భాగం బును, ముష్టి ప్రకరణంబును, స్థానోపసంఖ్యానంబును, శరగ్రహణో పాయ ప్రతిపాదనంబును, సంధానక్రమ వివరణంబును, నాకర్ణనహ స్త ప్రస్తావంబును, బాణహస్తక్షేత్ర నిరూపణంబును, దృష్టిలక్షణా న్వీక్ష ణంబును, ధనురాకర్ష కౌశలోపన్యాసంబును, పుంఖోద్వేజన విభ జనంబును, జాపముష్టి ప్రేరణవివరణంబును, శరమోచన ప్రకారప్రవ చనంబును, జాపోత్సరణ లక్షణవినిభాగంబును శరాభ్యాసోచితమా సోపన్యాసంబును, శరవ్యాపారయోగ్యతిథివారతారకాయోగకరణ విస్తర ప్రస్తానంబును, ఖురళికారంగ ప్రసంగంబును, రంగప్రవేశ లక్షణ నిర్దేశంబును, ధనుశ్శరపూజాయోజనంబును, గురుప్రణామ స్థేమంబును, శరశరాసనగ్రహణ పౌర్వాపర్యపర్యాలోచనంబు లోను గాఁగలుగు విశేషంబులం దనరుద్వితీయాశ్వాసము. 289

ధనుర్విద్యావిలాసము

తృతీయాశ్వాసము

క. శ్రీరవికుల కలశాంబుధి
పూరణహిమధామ నిఖిలభువనస్తేమా
ధారశ్రుతిసుఖనామా!
నీరధరశ్యామ! యీవనీ రఘురామా? 1

వ. అవధరింపు మట్లు రామహర్షణి శౌనకాదులకుం జెప్పినట్టు జనమేజ
యునకు వైశంపాయనుం డిట్లనియె. 2

ఉ. ఆమఱునాఁటి వేకువ హితానుమతిం జలకంబు లాడి ధౌ
తామలచేలగంధ కుసుమాభరణాంచితుఁడై శిరస్త్రమ్ము
మైమఱు వంగుళిత్రము సమస్థితి రాజిలగా ధనుర్ధరు
గ్రామణి మున్నుగా ఖురళికావరణంబునఁ జేరి ధీరుఁడై 3

శా. విద్వద్వ్యాపకు నాదిదేవుని మనోవీథిఁ బ్రశంసింపుచుఁ
విష్వక్సేను వినాయకుం దలఁచి పృథ్వీదేవి కానమ్రుఁడై
యిష్వాసమ్మున కంగరక్షు లిడి తా నేకాగ్రభావంబుతో
దుష్పాపప్రతిరోధి నస్త్రగురుఁ జేతుల్ మోడ్చి భావింపుచున్ 4

క. కోదండపృష్ఠభాగము
మీఁదరయఁగ తద్గుణంబు మేదినిఁజూడన్
బ్రోదిఁ వర్తులముష్టిని
గోదండము పూనఁగాఁదగున్ సమపదుఁడై. 5

వ. ఇట్లు సమపదస్థానకంబున నిలిచి పూర్వాధఃకృత పృష్ఠమూర్వికంబుగాఁ
జాపంబు వర్తులముష్టిం దాల్చి మఱియును 6

సీ. అవల నరాళాఖ్య మైనహస్తంబుచేఁ
బ్రోదిమై శింజిని పూనవలయు
నట్లుశింజినిఁబూనియాదట వైష్ణవ
స్థానకంబున బిట్టు దనరవలయు
చాపశృంగము సవ్యజానుపర్వగముగా
సవ్యాంఘ్రి మును జ్ఞంగసాచవలయు
నట్లుప్రత్యాలీఢ మమర నాకుంచిత
ప్రేరితంబుల నేర్పుఁ బెనుపవలయు

గీ. సమధికాకుంచితప్రేరితములయందు
హ్రస్వుఁడును దీర్ఘుఁ డగుచు సవ్యాంఘ్రిజంఘ
మీఁదఁగూర్చుండి లేచుచుఁ బ్రోదిమీఁది
ధీరుఁడై విల్లు మెల్లనఁ దివియవలయు. 7

క. అలుకని శౌర్జ్ఞం బనుచును
జులకనగా మార్వి తివియఁ జూడక ఘనుఁడై
బలుశౌర్జ్ఞము దివిచినగతి
బలిమిం దివియఁ దగు బాహుబల మధికముగన్. 8

క. ఈరీతి విల్లు దివియుచు
నారిం జిబుకాధరములన డుమును బదిలుం
డై రహి వలకనుఁగొలికిన్
వారక నిలుపంగ వలయు వలచెవిమ్రోలన్. 9

క. ఆకుంచితమున హ్రస్వుఁడు
దీకొని ప్రేరితమునందు దీర్ఘుం డగుచున్
జేకొని వెనుక న్మ్రొంగల
నాకర్ణవేళఁ బదిలుఁడై వీఁగఁదగున్. 10

క. శర మరిగోసినకైవడి
స్థిరతరగతి మార్వి దిగిచి తెగవాపి పోరిం

బొరి నర్ధమండలంబున
మరలి సమస్థానకమున మలయ్ వలయ్. 11

ప. ఇవ్విధబునఁ బ్రత్యాలీఢస్థానకంబున సంస్థితుండై ద్వ్యత్రిచతుఃపంచ
వితస్తి ప్రమాణంబుల జంగసాచి తత్తదనుకూలంబులగు పూర్వోక్త
లక్షణంబుల నుపలక్షితుండై డాపలముష్టి దృష్టి నెలకొనం జేయుచు
చుబుకాధరమధ్యంబునను దక్షిణలోచనాపాంగ ప్రదేశంబునను
దక్షిణకర్ణాభ్యర్ణంబునను వామ్యని నిలుపుచు నెడనెడఁ బుంఖోద్వే
జనశరమోచనంబు లాచరించుకరణిం గుణంబువదలి సింహగర్జనంబు
సేయుచు నర్ధమండలంబున సమస్థానకంబునకు వచ్చి ధనురాలింగ
నంబు సేయుచుం గ్రమ్మఱ వామ్యి తివియం దగు. 12

క. ఈ చెప్పినచందంబుల
వాచాలుం డగుచుఁ బెక్కు వరుసల దివియ్
జూచిన చాపము బరువై
సూచితగతి గాత్రమునకు సొలపు ఘటిల్లున్. 13

ఉ. అంతట మాని సారతమై బెడిదంబగు ద్రోణముష్టిచేఁ
గొంత పరిశ్రమంబు గని కొండొక సాముల నారితేరి యు
ద్భ్రాంతము లిట్లు శస్త్రగురుసన్నిధి రంగమునఁ వినీతుఁడై
యెంతయు సావధానమతి నేర్తెఱ నభ్యసనంబు సేయుచున్. 14

వ. వెండియుఁ జతురస్రదీర్ఘచతురస్రంబులగు ముష్టివిశేషంబుల ధను
ర్గ్రివాణ ప్రకారంబులును, కటకాముఖ కర్తరీహంసముఖ నామకం
బులగు హస్తంబుల గుణాకర్షణ ప్రకారంబులును, యథావిధి నభ్య
సింపుచుఁ దక్కంగల్గు నాలీఢసమవైశాఖమండల స్థాన చతుష్టయం
బునం బేర్చేఱ నాకుంచితప్రేరితప్రముఖంబులగు విశేషంబుల నభ్యా
సంబు సలుపందగు మఱియును. 15

సీ. పరగఁ బ్రత్యాలీఢపదభావము లభించి
యాలీఢపదభావ మందవలయు,
నాలీఢపాదవిన్యాసంబు భావించి
సమపదాభ్యాసంబు సలుపవలయు,
సమపదాభ్యాసంబు సలిపి విన్నాణియై
వైశాఖమున బిట్టు వఱలవలయు,
వైశాఖమున మహాకౌశలం బార్జించి
మండలావస్థితి నుండవలయు

గీ. మండలస్థానకంబున గండు మిగిలి
తత్ప్రతిష్ఠానములఁ బెంపు దనరవలయు
తత్ప్రతిష్ఠానములఁ బెంపు దనరునేని
చిత్రగతుల నభ్యాసంబు సేయవలయు. 16

వ. ఇట్లు స్థానప్రతిష్ఠానంబుల మెఱుంగు మెఱిచినకైవడి మెలంగుచు, చరణజానుజంఘోరు వక్షో గళనయనభ్రూలలాటకరతల మణిబంధ కూర్పర ప్రముఖంబులగునంగకంబుల దృష్టిముష్టి సంధానస్థానా కర్షణాకుంచితప్రేరితపుంఖోద్వేజన శరమోచన ముష్టిప్రేరణసింహా గర్జన కార్ముకోత్సరణార్ధమండల సమస్థానక ధనురాలింగన ప్రము ఖంబులగు విశేషంబులం దగిన విన్నాణంబుల యథోక్తప్రకారంబున నలవరించుచు, నెడనెడ నాచార్యుండు బోధించు దృష్టి ముష్టిసంధాన స్థాన కౌశలంబులు మఱవక యేకాగ్రచిత్తుండై కొన్నివాసరంబు లభ్యాసంబు సలిపి వెండియు. 17

క. నాలుగు జేనల కొలఁదిక్
కూలిక నెలవంకలీల నమఱిచి కుడ్యం
బాలో నలుకనగా నిసు
మోలిక నిండార నునిచి యుత్సాహమునన్. 18

క. ఆకుడ్యమ్మున లక్ష్యము
సైకమ్మున జేనకొలఁదిఁ జతురస్రముగాఁ
బ్రాకటగతి నమరిచి విలు
గైకొని గురువునకు మ్రొక్కి కౌశల మెసగన. 19

శా. ప్రౌఢిన్ దూ పరివోసి లక్ష్యమున దృక్పాతంబు గావించుచున్
రూఢిన్ గాత్రము వింటిమ్రోలఁ గలికారూపంబునం గ్రుచ్చుచున్
గాఢాకర్షణ మాచరించి కుసుమాకారంబున న్వ్యక్రమా
గూఢంబై మయి విస్తరిల్ల శరముల్ గూర్పందగున్ లక్ష్యముల్. 20

వ. ఇవ్విధంబున సమపదస్థానకంబున నిలుచుటయు నూర్ధ్వధఃకృత
పృష్ఠ మార్ద్వికంబుగాఁ జాపంబు వర్తులముష్టిం దాల్చుటయు శరం
బరి నమర్చుటయుఁ గార్ముకాధశ్శృంగంబు వామోరుపర్వాగ్రం
బుగా వామచరణంబు సాచి ప్రత్యాలీఢంబున నిలుచుటయుఁ దోడనే
వామముష్టి సాచి గాఢాకర్షణంబు గావించుటయుఁ బుంఖోద్వేజన
శరమోచనముష్టిప్రేరణసింహగర్జనార్ధమండలసమస్థానకధనురాలింగ
నంబులు లోనుగా నభ్యాసక్రమంబున నాచార్యుండు బోధించిన
కరణి నిరంతరంబు శరంబుల లక్ష్యంబున నడపుచు. 21

సీ. తొలుదొల్త నొకవింటికొలఁదిలక్ష్యంబున
కెదిరించి సాయకం బేయవలయు
నొకవింటికొలఁది తప్పక తాఁకె నేనియు
రెండువిండ్లకొలంది నుండవలయు
రెండువిండ్లకొలంది కాండంబు నడచిన
మూఁడువిండ్లకొలంది మొనయవలయు
లక్ష్యంబు మూఁడువిండ్లకొలంది నందిన
నాల్గువిండ్లకొలంది నడపవలయు

గీ. విక్రమంబున నొక్కొక్కవింటికొలది
విస్తరింపుచు నిరువది విండ్లమీఁద

నొక్కవింటికొలందిని మొక్కలమున
నిలిచి గుఱిమీఁద విశిఖమ్ము నినుపవలయు. 22

క. ఒప్పుగ బాణత్రితయము
తప్పక లక్ష్యంబునడుమ దవులఁగ నేయన్
జొప్పడు ధీరుఁడు ధారుణి
మెప్పులు గను విల్లుదాల్చ మేటిమగలలోనన్. 23

క. వెంబడి వెంబడి బలువా
లంబులు మూఁ డేకముష్టి లక్ష్యము సారన్ నే
యం బరగిన పిమ్మట వివి
ధంబు లగుశరమ్ము లేయఁ దగు లక్ష్యముపై. 24

క. నానావిధవిశిఖంబులు
పూనిశరవ్యంబుమీఁదఁ బొరిఁబొరి నేయం
బూనుచుఁ బ్రతివాసరమును
మానక కడిమిన్ బరిశ్రమము సేయఁదగున్. 25

క. అంతదడవు రంగస్థలి
సంతతము పరిశ్రమంబు సలిపెడునతఁ డ
శ్రాంతం బాయుష్యంబు ని
తాంతస్థితి వృద్ధి నొందఁ దనరు ధరిత్రిన్. 26

వ. ఇవ్విధంబునం బరిశ్రమంబు గావింపుచు, 27

గీ. అవల నైదునూఱు లైనను ననూనాట
యఱువదైనశరము లనుదినంబు
నేయుచుండవలయు నెడపక కడపట
శతశరంబులైనఁ జాపధరుఁడు. 28

క. ఈరీతి నభ్యసింపుచు
వారక యభ్యాస మొక్కపాగర ముడుపన్

ధారుణి నలువది దినముల
నేరుపు గొనకొనదు చాపనిరతున కనఘా. 29

వ. ఇట్లు జ్యారోపణకార్ముకగ్రహణశరసంధానసమాకర్షణగాత్రాకుంచన దృష్టిప్రసరణపుంఖోద్వేజనశరమోచనముష్టిప్రేరణకార్ముక్ష్మ కోత్సరణ సింహగర్జనాదిలక్షణంబులను శిక్షితుండై చెలంగ వలయు నింక లక్ష్య వేదికావిధానంబును దదనుబంధంబు లగు లక్షణంబులునుం గల వవియును యథానుకూలంబుగా నిరూపించెద నాకర్ణింపుము. 30

గీ. లలి శరవ్యంబు లక్ష్యము లక్షమనఁగ
నమరు నామత్రయంబు లోకమున గుఱికి
వేదిపై లక్ష్య మిడ లక్ష్యవేది యండ్రు
అదియు నారాచవిలసనార్హమ్ము సుమ్ము. 31

క. ద్విరదరథాదిక నిష్ఠుర
తరలక్ష్యవిభేదనంబు తనచే నగు సు
స్థిరలీల లక్ష్యవేదిక
నిరతిక్ నారసము సానుప నేర్చినసిదపఁ. 32

వ. అట్లగుట లక్ష్యవేదికావిధానంబును దదాయామోత్సేధపరిణాహంబుల ప్రమాణంబులను, అందలిపరిశ్రమంబును, దదనుకూలంబు లగు విన్నాణంబులునుం దెలియవలయుఁ గ్రమక్రమంబున వివరించెద నాకర్ణింపుము.

సీ. రహి నుదఙ్ముఖమైనఁ బ్రత్యఙ్ముఖంబైన
భిత్తివేదిక లీలఁ బెంప వలయు
నది చతుష్పంచదశాంగుళోత్సేధంబు
కోమరార షట్పంగుళముల నిడుపు
నమరఁ జత్వారింశదంగుళ పరిణాహ
మును గల్గు మూఁడు వైపుల ఘటించి,

నడుమ గోధూమచూర్ణంబేని కార్పాస
చూర్ణమేనియు నించి సొబగు మీఱి
మెత్తగా వల్మీకమృత్తిక మర్దించి
గోక్షీరతైలముల్ గూర్చి మెదపి,
సలిలంబు లెడనెడఁ జల్లుచుఁగఠినంపు
ముద్దపాకంబుగా నద్దళించి
ఆ కుడ్యముఖమున నది ద్విత్రి చతురంగు
ళములకొలందిఁ గుడ్యము ఘటించి
తనబలంబును శరాసనబలం బూహించి
వెయి రెండువే లూఁడువేలు నాల్గు

గీ. వేలు ఘట్టనములు చేసి హళిఁదీర్పి
నధర మూర్ధ్వంబు మార్దవ మాకళింప
వక్షుమతి కర్కశస్వభావంబుఁ దాల్పఁ
దనరు నిది లక్ష్యవేదివిధాన మవని. 34

వ. వెండియు నట్టి లక్ష్యవేదిక కూర్ధ్వభాగంబు శిరంబనియును, మధ్యంబు వక్షస్థలంబనియును, నధోభాగంబు పుచ్ఛంబనియును, ధనుఃకళాని పుణుల పరిభాషణంబు గలుగు, నట్టి వేదికాముఖంబున నెంత ఘట్టనంబు సలిపిన నంత నూర్ధ్వాధర ప్రదేశంబుల మార్దవంబును మధ్యంబునఁ గాఠిన్యంబునుం గలుగుట నిక్కువం బీ యింగితం బెఱింగిన పరీక్షాసమయంబుల నభ్యాసికి భంగంబు దొరకొనకుండు, మఱియు నిట్టి వేదికావిధానంబు ప్రతివాసరకరణీయం బగు నని పలుకుదు రది యట్లుండె వెండియు నాకర్ణింపుము. 35

క. గురుభృగురవివాసరముల
నరయగ నొకవాసరంబునం దీగతి సు
స్థిరలీల లక్ష్యవేదిక
సరవిం బచరింపవలయు సమ్మద మొదవన్. 36

వ. మఱీయును. 37

ఉ. వాసరనాథజీవభృగువారములం దొలుదొల్త నూతనా
భ్యాసికి లక్ష్యవేది పటిపాటి నమర్పఁదగున్ నిరంతరా
భ్యాసికి సౌమ్యవార మశుభంబగుఁ దక్కటి యాఱువారముల్
భాసిలు లక్ష్యవేది నిలుపఁ ధనురాగమసమ్మతంబులై. 38

వ. ఇట్లు నూతనాభ్యాసి పూర్వోక్తంబులగు రవిగురుభార్గవవారంబులఁ
బంచాంగసంగతంబగు నొక్కవాసరంబున లక్ష్యవేదికావిధానంబు
పూర్వోక్త ప్రకారంబున నాచరింపం జేసి. 39

సీ. ఆవేళ వేకువ నవలీల మేల్కాంచి
యఘమర్షణస్నాన మవధరించి
భవ్యమాల్యాంబరాభరణముల్ ధరియించి
తిలకంబు నుదుటఁ జిత్రీకరించి
ఆగమోక్తుల ధనుర్యాగంబు గావించి
యగ్నిప్రదక్షిణ మాచరించి
ధాత్రీసురులకు సంతర్పణల్ గావించి
వార లొసంగు దీవనలు గాంచి

గీ. భూమిడికం బుత్తమాంగకంబున ధరించి
కంచుకము గూర్పరమ్మున మించఁ దొడిగి
అవల గోధాంగుళిత్రాణ మవధరించి
రంగమధ్యంబుఁ జేరి ధీరత రహించి. 40

సీ. రహి నిష్టదేవతాప్రార్థన గావించి
శరశరాసములపూజలు ఘటించి
మ్రొక్కుచు గురునాజ్ఞ ముదమున భావించి
యవల ధాత్రీదేవి నభినుతించి

యేపుమై చాపంబువైపులు భావించి
గరిమతో నరిఁజక్కఁగా ఘటించి
ప్రోదిమై విల్లు వర్తుల ముష్టిఁ గీలించి
యాలక్ష్యవేదిక నధికరించి

గీ. దవ్వులను లక్ష్యవేదికఁ దనరు శక్తి
యమరుచోట సమస్థానకము ఘటించి
కాష్మకగుణంబు పృష్ఠభాగంబు క్రిందు
మీఁదు గనునట్లుగా ముష్టినూఁది మఱియు. 41

గీ. క్రమోల నొరుఁ డూను తూణపుముఖమునందు
నీఁచె పట్టున నారస మెడలఁ దిగిచి
సాఁచి నారాచమధ్యంబు చాపయష్టి
నడుమ డాపలిముష్టిపై నిడఁగ వలయు. 42

క. అటు లూనిననారాచం
బిటునటులుం గదలనీక యిట్లు పదిలుఁడై
దిటమున జుట్టనవ్రేలం
బటుతరగతి నూదవలయుఁ బాటవ మెసఁగన్, 43

క. మొదలిటి నియమము దప్పక
సదమలగతిఁ బుంఖ మదికి సమధికధైర్యా
స్పదుఁడై డాపలిపార్ష్ణిన్
బదపడి యిడవలయు సవ్యపదగుల్ఫమునన్. 44

వ. ఇవ్విధంబున వైష్ణవస్థానకంబుననుండి తోడన ధనుశ్శృంగంబు వామోరుపర్యగ్రగంబుగా శరాసనంబు వంచి యిరువదినాలు గంగుళంబుల కొలఁదిం బదయుగళంబునకు నెడ గల్గునట్లుగా వామపదంబు జఱపుచు బెట్టిదంబుగా నిలువరించి పూర్వోక్తప్రకారంబుగా నరాళ హస్తంబున గాఢాకర్షణంబుఁ గావించుచుఁ జుబుకాధరమధ్యంబు

శోకం దిగిచి పదజానుజం ఘోరకటిమధ్యవక్షోగళచుబుకాధరనయన భ్రూలలాట భుజకూర్పర మణిబంధకరతలాంగుళంబుల నార్జవంబా పాదించుచు దక్షిణభుజకూర్పరంబు నారాచపుంఖంబునకును, నారా చపుంఖంబువామజత్రుస్థానమునకును వామజత్రుస్థానంబు ధనుర్ల్లస్తక సంహతంబగు వామముష్టి ప్రదేశంబునకుం జక్రనగా నూలునం బట్టిన యట్టు లమర్చి యట్లు బెడిదంబగు వామముష్టిప్రదేశంబు ననుసరించి నిశ్చలంబుగా దృష్టిప్రసారంబు నిగుడింపుచుఁ గోరకంబు కరణిఁ జాప యష్టిమఱుంగున గాత్రం బాకుంచితంబుఁ గాఁంచి యూర్ప్వగాడ్పుల నెడగలుగం జడియుచుఁ గర్ణాభ్యర్ణంబునకుం దిగిచి తోడనే వలపట డాపటం బ్రకటంబులగు తెఱక లక్కజంబుగా నొండొకటి నొరయం బుంఖోద్వేజనంబును, నారాచమోచనంబును, ముష్టిప్రేరణంబునుం జాపోత్సరణంబునుం గాంచి పుంఖంబు లస్తంబు వెడలునంతకుం బంచాననంబునకుం గమకించు శరభంబులీల సరభసంబుగా మలయా నిలశీతలవలనంబులం జలిబిలివికసించు మల్లికాముకుళంబు కరణి వెలి కుఱికి కడికరణిం గరకరి నర్ధమండలంబునం దక్షిణచరణంబు వామాంఘ్రిసదృశంబుగా సమపదస్థానకంబున నిలిచి యూర్ధ్వాధఃకృతగుణపృష్ఠంబగు కార్ముకంబు వక్షంబునకుం దెచ్చి పౌరుషంబు నకుం బరిరంభణంబునుఁ గావించుచు, సింహగర్జనంబుతోడన దక్షిణ హస్తప్రథమాంగుళనఖరంబు గగనభాగంబును, ద్వితీయాంగుళనఖ రంబు వక్షఃస్థలంబునుం జూచునట్లుగా నమర్చి నిలుపం దగు నిది వేదికాలక్ష్యంబున నారాచనమోచనప్రకారంబు, మఱియు నిందు లకుందగిన విన్నాణంబులు గలవు క్రమక్రమంబున వివరించెద నాకర్ణింపుము. 45

క. ఇమ్ముగఁ బ్రత్యాలీఢప
దమ్మునఁ గూర్చుండి యేయఁ దలచినఁ బదయు
గ్మమ్మునకు నడుమ నెడముస
సి మ్మనుపఁగవలయు నైదుజేనల కొలఁదిక్. 46

క. ఏయదుకున దానదుకునొ
యాయదుకున నదియు లక్ష్యమం దెడసొచ్చుక
బాయక నుబికింపుచు వల
చేయించుక లోపలికి ససిం ద్రిప్పినచోక. 47

గీ. ఎడమపార్శ్వంబు గ్రక్కున నించుకంత
వంచి పుంఖంబు వడి నుబికించె నేని
పుట్ట నురగంబు సొరంబాఱుపోల్కి నార
సము ఖచికున్కనం జొక్కు లక్ష్యంబునందు. 48

సీ. మున్నుగా నొకశార్ఙ్గముకోలంది నడపించి
యిరుశార్ఙ్గములదూర మిడంగవలయు
నిరుశార్ఙ్గములదూర మిడి నేర్పు వాటించి
సార్ధత్రయంబుగా జరగవలయు
సార్ధశార్ఙ్గత్రయాయతికృతాభ్యాసుండై
నాల్గుశార్ఙ్గము లెడ నడపవలయు
నాలుగింటికొలంది నారాచ మడరించి
సార్ధపంచక మెడ జరగవలయు

గీ. సార్ధశార్ఙ్గపంచక మితస్థలమునందు
చతురుండై మీఁద నొక్కొకశార్ఙ్గ మాన
మెసగునట్లు నానాఁటికిఁ బదునొకండు
శార్ఙ్గములదూర ముద్ధతి సలుపవలయు. 49

గీ. పదునొకండుశార్ఙ్గమ్ముల పదునొకండు
సరణు లభ్యాసపరిణతిస్థలమునందు
సార్ధశార్ఙ్గత్రయాయతి సార్ధశార్ఙ్గ
పంచకాయతి నేయుట భరము సుమ్ము. 50

క. ఈలీల నీస్థలంబుల
ప్రీలక నారసము లక్ష్యవేదిక నిలుపఁ
జాలినధీరుడు విజయ
శ్రీలాలితుఁడగుచు నుల్లసిల్లు నధికుఁ్డై. 51

క. తెక్కలుగల నారసమే
యక్కజముగ రెండుచోటులందు నడపఁగా
తెక్కలు లేనిది నూఱుల
నొక్కఁడు నడపుఁ బహుప్రయోగనిపుణుఁ్డై. 52

ఉ. తెక్కలనారసంబులు గుఱి న్నినుపందగు లక్ష్యవేదికఁ
తెక్కలులేనినారసము తివ్వున నైదిటిమీఁదిచోటులఁ
రెక్కొనఁజేసెనేని యది రింగున నడ్డముఁబ్రాకు నిట్టులీ
చక్కటు లన్నియుం దెలయఁ జాపధరుం డలరుం జగంబులఁ. 53

క. ఏకాదశస్థలంబుల
దాకొని ప్రథమస్థలంబు దక్కఁ బయిపయిఁ
దీకొని నారస మదికినఁ
బ్రాకటముగ రెండుగఱులు పైనిడవలయున్. 54

క. ఒకశార్ఙ్గము కొలఁదిం బా
యక నారాచంబు సరవి నదికెడుచోఁ ద
ప్పక రెండు తెక్క లడుగున
నొకగరిపై నమరునట్లు లూనఁగవలయున్. 55

క. ఒకశార్ఙ్గము కొలఁది కిల
స్తకమున నారాచ మూనఁ జను మటి పైపై
నొకశార్ఙ్గమాన మెదిగిన
నొకదారమువాసి మించ నూనఁగ వలయున్. 56

గీ. మూఁడు లక్ష్మీకరించినమూఁడ నదికి
క్రిందు లక్ష్మీకరించినఁ గ్రింద నదికి
నడుమ లక్ష్మీకరించిన నడుమ నదికి
నారసము లక్ష్యవేధ్యపై నడుపవలయు. 57

సీ. కుడియోర నగ్ర ముంకువమూఁటి సోఁకిన
నెడమయోరకుఁ బుంఖ మెడలరాదు
ఎడమయోరనలుఁగు కడిఁదిమై నాటినఁ
గుడియోరకై పిండ సడలరాదు
అగ్రంబుమూఁడ నవ్యగ్రమై సోఁకిన
వడిఁ బుంఖ మడుగున వ్రాలరాదు
అగ్రం బడుంగున నవలీలగాఁడిన
పుంఖంబు మూఁదికిఁ బొరయరాదు

గీ. నారసము లక్ష్యవేధ్యపై నాటునపుడు
వఱలుపుంఖంబు వడవడ వడఁకరాదు
కావున యథానుసంధానకౌశలమున
నలుఁగునకుఁ బింజ సమముగా నడపవలయు. 58

గీ. నారసములక్ష్యవేధ్యపై నడపు నపుడు
నస్త్రధరుఁ డెంతతగ్గిన నంత మేలు
తగ్గి నారాచ మెత్తునఁ దవులనీక
నలువు దీపింప సమముగా నడపవలయు. 59

వ. మఱియు నొక్కవిశేషంబు గల దాకర్ణింపుము. 60

సీ. ఏవిల్లు తనబుద్ధి కెలమి నాపాదించు
నావిల్లు హితముగా నందవలయు
నేముష్టి తనపేర్మి కామోదము ఘటించు
నాముష్టి నిష్వాస మందనలయు

నేస్థానకము మది కింపు సంపాదించు
నాస్థానకంబున నమరవలయు
నేహస్త మాత్మకు దోహళంబు ఘటించు
నాహస్తమునఁ దివియంగవలయు

గీ. లక్ష్యలక్షణాభిజ్ఞుఁడై లక్ష్యవేది
నారసము లేకవిధముల నడపఁజూడ
ననుదినంబు చిరాభ్యాసమునఁ జెలంగి
నారసము లన్నివిధములు నడపవలయు. 61

వ. అని యిట్లు కొందఱు ధనుర్ధరు లుక్తలక్షణంబుల నతిక్రమించి లక్ష్యభేదనంబు ఫలంబుగాఁ గార్ముకముష్టిసంధానస్థానాకర్షణంబులు మార్పడ శరంబులు నినుపఁజూచిన సంప్రదాయజ్ఞులగుధనురాచార్యుల కభిమతంబు గాకుండు. మఱియును విశేషంబు గల దాకర్ణింపుము. 62

సీ. అఖలదేశభవంబులైన శార్ఙ్గములలో
ననఖండశార్ఙ్గమ్ము నాఱె మండ్రు
ముఖ్యంబులగు మూఁడుముష్టుల పర్తుల
నామకంబగు ముష్టి నాఱె మండ్రు
స్థానప్రతిష్ఠానసరణిఁ బ్రత్యాలీఢ
నామకస్థానంబు నాఱె మండ్రు
ఆకర్షణములైన హస్తంబులు నరాళ
నామకహస్తంబు నాఱె మండ్రు

గీ. భవభవోద్భవ జమదగ్నిభవదిలీప
కాశికరఘూద్వాహాదిక కార్ముకాగ
మార్థనిర్ధారణా గరీయఃప్రబోధ
సంశ్రితశ్రీపరిశ్రిత శస్త్రుధదులు. 63

వ. అట్లు కఠినలక్ష్య భేదన కౌశలంబునకుం బ్రభ్రమస్థానంబగు లక్ష్యవేది కాభేదనంబునం గుశలుఁడై చిత్రలక్ష్యంబుల శరప్రయోగనైపుణ్యంబు సంపాదింపవలయు నదియును విఁదించెద నాకర్ణింపుము. 64

సీ. గుణలంబితంబైన గోవిషాణంబున
నిషుపంచకము గాఁడ నేయ వలయు
పళ్ళేరంబుల నీటిపై యంత్రములఁ జూచి
యేపుమై తెగి పడ నేయ వలయు
నారికేళఫలంబు ధారుణిపై నుంచి
యెసగంబుమై దూయ నేయ వలయు
ధాత్రిపైఁబరచిన చిత్రకంబళముల
నెలమిఁ గూర్చినభంగి నేయ వలయు

గీ. రజ్జులంబితచషకంబు రథము మీఁద
సాహిణముమీఁద పథమునఁ జౌకళించి
వాఁడిశరమునఁ దెగనేయువలయు ధన్వి
తత్తదనుకూలబాణసంధాన మరసి. 65

క, కృత్రిమతరుశాఖాగ్ర
పత్రిం బడ నేయ వలయు భాసురదృష్టిన్
ధాత్రీశుఁ డొక్కశరమున
చిత్రశరవ్యముల నచల చ్ఛేతస్కుండై. 66

వ. వినుమొక్కవిశేషంబు వివరించెద, లక్ష్యంబు చాక్షుషంబును, శాబ్దంబును, మానసికంబునను భేదంబులఁ ద్రివిధంబులై యుండు చక్షుర్గ్రాహ్యంబగు లక్ష్యంబు చాక్షుషం బనియును, శబ్దగ్రాహ్యం బగు లక్ష్యంబు శాబ్దంబనియు, మనోగ్రాహ్యం బగు లక్ష్యంబు మానసికంబనియును, ప్రఖ్యాతంబులై యుండు నం దూర్ధ్వాధస్సమ విని భాగంబుల నింతవట్టుఁ జాక్షుషంబు వివక్షితం బయ్యె, ద్వితీయంబగు శాబ్దలక్ష్యంబున శరాభ్యాసంబున కుపాయంబు గల దాకర్ణింపుము.

సీ. జల్లెడ కొలఁది లక్ష్యము రాత్రిఁ బచరించి
యాలక్ష్యమున ఘంట ప్రవేలఁ గట్టి,
యెలమి నాఘంటకు నిరువది బారల
సన్నంపు సూత్రంబు సంఘటించి,
కుడియోర నొకరుఁ డాగుణము లాఁగుచు ఘంటఁ
గదలింపఁ దానును గనులు మోడ్చి,
మొదల లక్ష్యమునకు మూఁడు విండ్లకొలంది
శబ్ద మాలింపుచు శరము నడపి,

గీ. యవల నభ్యాసమున నాలు గైదు నాఱు
విండ్ల కొలఁదుల నొక్కొక్క వింటి కొలఁది
నాఁడు నాఁటికి దూరంబు నడపవలయు
శాబ్దలక్ష్య శరాభ్యాస సరణులందు. 68

గీ. అట్టి శాబ్దలక్ష్య మధికరించుచు లక్ష్య
మొకటి క్రింద మీఁద నొకటి నుంచి
యేయుచుండవలయు నిది ధనురాగమ
సంప్రదాయవిదుల శాసనంబు. 69

క. అల ఘంటాధ్వని మానస
నలినంబునఁ బాదుకొలిపి నయనాంబుజముల్
బలువిడి మొగిచి శరంబుల
సలలితగతి నడుపవలయు సతతమురాత్రిన్. 70

వ. ఇట్లు చిరాభ్యాసంబున శాబ్దలక్ష్యభేదనంబున విన్నాణంబు సంపాదింపం దగు నింక మానసిక లక్ష్యభేదనోపాయంబు సమీరప్రేరణంబున దీపం బదృశ్యంబైనం దొల్లింటి యభ్యాసంబున భుజియించియది కతంబుగాఁ బగలింటి యభ్యాసంబున నిశాసమయంబున శరంబులు లక్ష్యంబునం జొనుపుటం జేసి భాగ్యవశంబున నప్రయత్నంబుగా నీకు లక్ష్యం బయ్యె, నిట్టిది మానసిక లక్ష్యభేదన ప్రకారంబు.

వెండియు నిట్టూర్ధ్వాధస్సమభాగంబులం దనరు చాక్షుషశాబ్దమాన
సిక లక్ష్యంబులం జిత్రలక్ష్యంబుల విచిత్రంబుగా లక్ష్యశుద్ధిమంతంబు
లైన శరంబులు నడపుచుఁ జిరాభ్యాసంబునం గృతహస్తుండై
పురంబు వెడలి మృగయావినోదంబులు సలుపుచు నెగసెడు విహం
గంబులను బరుంగులిడు కురంగంబులును పైకుఱుకు వ్యాఘ్రిం బు
లును, గదలెడు విహంగంబులును, నడ్డంబు సను భల్లుకంబులును,
గిరికూటస్థంబులగు సింహంబులును బడలుపడ నేయుచు ననవరతా
భ్యాసంబున నైపుణ్యంబు సంపాదింపవలయు నభ్యాసబలంబులేని
ధనుర్ధరుండు యుద్ధంబుల నపరాద్ధ పృషత్కుండగు, నట్లగుట మఱి
వక యభ్యాసంబున నప్రమత్తుండు గావలయు నింకనుం గల విశే
షంబు లాకర్ణింపుము. 71

సీ. అరి యేడునూఱుచిన్నంగల నిలఁ జూడ్కిఁ
దగు ననామికమూఁద నిగుడఁజేయ
నరి యాఱునూఱు చిన్నంగల నిలఁ జూడ్కిఁ
దగు ననామికమూఁద నిగుడఁజేయ
నహితుఁ డేనూఱు చిన్నంగల నిలఁ జూడ్కిఁ
దగు మధ్యమాధిష్ఠితంబు సేయ
గొంగ ననూఱు చిన్నంగల నిలఁ జూడ్కిఁ
దగుఁ దర్జనీసంస్థితంబుసేయఁ,

గీ. జెలఁగి శత్రుండు మునూఱు చిన్నయంగ
లందు నిలిచిన శర మగ్రమందుఁజూడ్కి
సేర నరివాపఁదగు నట్టి చిన్నయంగ
బారకొలఁదికి మూఁడవపాలు సుమ్ము. 72

వ. మఱియును. 73

క. ఇనూఱు చిన్నయంగలఁ
జెన్నారెడు నహితుపై నజిహ్మగ మేయం

గ్రన్ననఁ దన్మకుటంబు ప
యి న్నెలకొనఁజేయవలయు నీక్షణ మనఘా. 74

గీ. అట్లు నూఱు చిన్నయంగల దిపుఁ డున్న
నిటలసీమఁ జూడ్కి నిలుపవలయు
నింక చిన్నయంగ నేఁబదియెడఁ గల్గ
దృష్టి చిబుక మనుసరింపవలయు. 75

వ. ఇట్టి కొలంది లక్ష్యభేదనంబునకుం గొందఱు ధనుర్ధరు లుపన్యసించిన విశేషంబు గల దదియును వివరించెద నాకర్ణింపుము. 76

చ. ఎనుబది చిన్నయంగ లెడ మేఁ ట్లొఱఁ గల్గినవేళ లక్ష్యముం
బనుపడ మధ్యమాంగుళముపై నిడు మర్వది చిన్నయంగలం
దనరెడు వేళ లక్ష్యములఁ దర్జనిపై నిడు మంతలోపల
మొనసిన వేళ మార్గణపు మోమున లక్ష్యము నిల్పు ముద్ధతీ. 77

గీ. మఱియుఁ గదిసినఁ బుంఖంబు మధ్యమంబు
నలుఁగు నేకాకృతిని శరవ్యంబునడుమ
చక్కనగ నట్లు దివియుచు సాయకంబు
లక్ష్యమున నొప్పుగాఁదగు లక్ష్యవేది. 78

వ. ఇట్లు పాదచారియై ధనురభ్యాసంబు సలుపు నభ్యాసికిం దగిన విన్నాణంబులుం బ్రవర్తిల్లుచుండు నింక రథగజాశ్వంబులనుండు శరాభ్యాసికిం దగిన విన్నాణంబు లుపన్యసించెద నాకర్ణింపును. 79

సీ. చామరధ్వజసితచ్ఛత్రాది పార్థివ
వ్యంజనంబుల భావరంజనంబు,
స్థానపంచక సముత్థానంబు గలుగు నా
యోధనంబులకును సాధనంబు,

పరశుపట్టిసగదా ప్రముఖాయుధోత్తమ
ప్రేరణంబులకును గారణంబు,
ఘనచిత్రలక్ష్యభేదనబాణ వేణికా
యోజనంబునకును భాజనంబు.

గీ. మొదలి హరిహరపురహూత ముఖధనుర్ధ
రావతంసుల కభిమతంబై తనర్చు
నరదము తురంగ మాతంగకాది వివిధ
వాహనంబుల నుత్తమ వాహనంబు. 80

వ. వెండియు రథారోహకులకుం దగిన దృష్టి ముష్టిసంధానస్థాన శర
మోచనప్రకారంబులు మున్ను వక్కాణించితి రథారోహణంబుల
నట్టి విన్నాణంబులు మఱువక యాచరింపుచుం బ్రతివాసరంబును
రథారోహణంబు గావించి విలంబమధ్యమ తీవ్రయానంబుల నచంచ
లంబుగా శరసంధానమోచనంబుల లక్ష్యశుద్ధిఁ గాంచి ఠాణించం
దగు నింక సంగ్రామసమయంబుల రథారోహణంబు చేసి రథికుం
డాచరించు విన్నాణం బుపచరించెద నాకర్ణింపుము. 81

సీ. బాణంబు గల శిరస్త్రాణంబుఁ గీలించి
ఘనతనుత్రాణ మొక్కటి ధరించి
ఠాణించు నంగుళిత్రాణంబుఁ గదియించి
కవదొనల్ పదిలంబుగా బిగించి
విద్యాగురూత్తంసు విభవంబుఁ గీర్తించి
విలుగొని రథమెక్కి విస్తరించి
రథముపై నొగలపై రథ్యంబులను భువి
నెలకొని శరములు నిగుడఁ జేసి

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.

గీ. కిరణపరిదాహ పరిణతస్ఫురణతరణి
కరణిఁ బురణింపుచును రణాంగణమునందు

హ్రాస్వుఁడును దీర్ఘుఁడును సూక్ష్మాఁ డలఘుఁ డగుచు
మెలఁగు రథికుండు క్రొక్కా-రు మెఱుఁగు పగిది. 82

సీ. తనమేను రథము రథ్యముల సారథిఁ గాఁచి
యని సేయువాఁడు మహారథుండు
మును పన్నిదములాడి మొనసిన విరథుఁ డై
యందంద పఱచువాఁ డర్ధరథుఁడు
విరథుడయ్యును బోవవెన్నిక యచలుఁ డై
యాలంబు సేయువాఁ డతిరథుండు
రథముఁ వీలినఁ బాసి రథికుఁ డై క్రమ్మఱఁ
జావ మొత్తెడువాఁడు సమరథుండు

గీ. హ్రుందని హయంబు లుడివోని మార్గణములు
కందని రథంబు విఱుఁగని కార్ముకంబు
పడని సారథి సడలని పడగగలుగు
సింహవిక్రముఁ డతిరథశ్రేష్ఠుఁడనఘ. 83

వ. మఱియును. 84

చ. బలముల నీవలావలను బాయవడం జొరనోలి నడ్డమై
నలువము మూఱుగా నడపి నాలుగు పాయలు జేసి మూలలఁ
వలయములఁ వడిఁ దెరపివారగ నుద్ధతి సూపి ఘోరపుం
దళములతోడఁ బార్థివుఁ డుదారతఁ బోరఁ దగుఁ రథస్థుఁ డై. 85

వ. మఱియు నొక్క విశేషంబు గల దాకర్ణింపుము. 86

క. కేవలమగు రథికునకుం
దావలమగు పోరులందు దశలక్షణముల్
భావజ్ఞుండగు సారథి
భావింపగ పలయుఁ గార్యపరతంత్రుం డై. 87

క. సారథి రథికునకంచె ను
దారుండగునేని మిగుల ధైర్యస్థైర్య
శ్రీగూ ఢుండై రథికుడు
వీరాహవకేళులందు విజయము నొందున్. 88

వ, అనిన నర్జునుం డాచార్యునితో నిట్లను మహాత్మా! యుద్ధరంగంబున రథికునకుం బొడమ దశలక్షణంబులకు నభిధానంబు లెవ్వి యివ్వి రథంబున రథికుం బ్రబోధించినసారథి యెవ్వండు. అట్టి విన్నాణంబు లెవ్వరివలనం బ్రసాదితంబులయ్యె నిట్టి విధానంబు పురాతనరథికనికరంబులం బ్రవర్తిల్లెనేని యు వినవలతుం జెప్పు మనిన మెప్పు నప్పా కశాసనతనయుని పాణితలం బప్పళించుచుఁ గుంభసంభవుండిట్లనియె.

గీ. రామరావణ సంగ్రామరంగవీథి
రఘుకులేంద్రుని ఘోరనారాచనిహతి
రాక్షసవిభుండు సొగయ సారథి రథంబు
దొలగఁ దోలెడు నంతలోఁ దెలసి యతఁడు. 90

వ. రోషారుణలోచనుండై సారథివదనంబు చుఱచుఱం జూచి యిట్లనియె.

సీ. చెఱసాల వడెసునాసీరుఁ డధీరుండై
చకితుఁడై పఱచె వైశ్వానరుండు
బలిమి చాలక మాటుపఱచె మైశమనుండు
పఱచె భీతిలి కోణపాలకుండు
పాశముల్ వమ్మైన భయమొందె వరుణుండు
కాందిశీకుం డయ్యె గంధవహుఁడు
పుష్పకం బొసఁగి పెంపుఁ దొఱంగె ధనదుండు
సత్వంబునకు మెచ్చె శంకరుండు

గీ. మచ్చరాసన నిర్ముక్తమార్గణాగ్ని
కణులజగములు సతక్షోభ మందుచుండు

మనుజమాత్రుండు గెలుచునె ననుఁ గడంగి
మఱిలఁ దోలితె రథ మభిమాన మెడలి. 92

వ. అని కటకటంబడి పలికిన నులికిపడి సూతుండు భీతుండై చేతులు మొగిచి నిటలతటంబునకుం దిగిచికొని, కొనియాడుచు మున్ను పుర త్రయభేదనంబునకు నుత్సాహంబున సన్నాహంబు సేయుచుం బుర హరుండు సారథ్యంబునకుం జతురాతను నొడంబఱచుటకునై యొక్క విశేషం బుపవ్యసించెద నది శుక్రుండెఱింగియుండుటం జేసి యేక తంబున మహాత్ముండు యోగనిష్ఠాపరాయత్తచిత్తుండై యుండు నవసరంబున దండప్రణామం బాచరించి నిటలతటఘటితాంజలి పుటుండనై వినయంబునం గొలిచియున్న ననుం గాంచి ప్రస న్నుండై యిట్లనియె. 93

క. సారథివై రథికునకుం
బోరుల విజయంబుఁ గూర్పఁబూనెదు నీకున్
సారములగు విన్నాణము
లారూఢి నుపన్యసింతు నవి యెట్లనినన్. 94

మ. సమరోత్సాహము దర్ప మింగితము హర్షంబున్ బురఃపారవ
శ్యము భేదంబు బలాబలంబులును దైన్యంబు న్నిమిత్తంబు భా
వమునం దీ పది లక్షణంబులను భావస్ఫూర్తి భావించి యు
ద్ధములన్ సూతుఁడు మేలుగూర్చి రథికుం దాఁబ్రోచుటొప్పున్ భువిన్.

వ. అని యిత్తెఱంగున సురగురుం డుపదేశించిన విన్నాణంబులు మఱువ కుండుదుం గావునఁ దత్తత్సమయంబుల భవన్ముఖలక్షణంబు లరసి తగిన విధానంబు లాచరింపవలసె, యుష్మద్విజయంబుఁ గోరిన నా యెడలం బ్రసన్నుండవగుమని ప్రార్థించు సారథింగాంచి ప్రసన్నుండై యుద్ధంబునకు సమర్థుండయ్యెనని పురాణేతిహాసంబున వినంబడు నట్లు గుట రథికు నుత్సాహదర్పేంగిత హర్షభేదదైన్య పారవశ్యబలాబల

నిమిత్తంబులను నామంబులం బరగు దశవిధలక్షణంబు లరయం జాలు
సారథిం గైకొనునేని రథికుండు సకలలోకాధికుండై ప్రవర్తిల్లు
చుండుఁ దక్కుంగల విశేషంబు లాకర్ణింపుము. 96

మ. రణదాయోధనసాధనంబు రిపుజిద్రాజాధి రాజాధిరో
హణలీలాసుగమంబు శత్రుభయదండాభీలశుండా విజృం
భణదుస్సాధము సర్వతోముఖము భూపాలైకసామ్రాజ్యల
క్ష్మణమా వారణమందుఁబోరఁదరమా స్థానంబులం దైదిటన్. 97

గీ. పాదచారియైన భద్రేభ మెక్కిన
రథము మీఁదనైన రణములందు
నాశుగముల నడప నగు శరవ్యంబుల
హయము మీఁద నడుపు టరిది సుమ్ము. 98

వ. అట్లగుట సంగ్రామ సముచిత లక్షణలక్షితంబులగు హయంబులును,
దదనుకూలంబులగు నలంకారంబులును, వలయు సాధనంబులును,
వేఱువేఱ నిరూపించెద నాకర్ణింపుము. 99

సీ. కళదేహ పీవరస్కంధంబు గలదాని
మెఱుఁగారు వెన్నున మెఱయుదానిఁ
గ్రమభావముఁ దాల్చు కర్ణముల్ గలదాని
యెఱుపుదేహ కడింది యురముదాని,
గంభీరహేషా విజృంభణంబుల దాని
గుళుకు గిట్టుల సొంపుగలుగుదాని
గుఱిమట్టమైన లాంగూలంబు గలదాని
మెఱుఁగారు వెన్నున మెఱయుదాని,

. సముచితములైన శుభలక్షణములదాని
గరుడపవమానవేగంబు గలుగుదాని
ఘోరరణముల విజయంబుఁ గూర్చుదాని
భవ్యమగు నుత్తమాశ్వంబుఁ బడయ వలయు. 100

వ. వినుమీదృశంబగు నుత్తమాశ్వంబుఁ బడసి ధనుర్ధరుండు యుద్ధంబుల
నారోహణంబుఁ జేయందగు, వెండియుం దదనుకూలంబులైన యలం
కారంబులు నిరూపించెద నాకర్ణింపుము. 101

సీ. హాటకస్థగితసింహతలాటబిరుదంబు
ససిదేహుదిష్టి పూసల సరంబు
మెడనాణిముత్యాలబెడఁగు లీనెడుచెండ్లు
పరిధవిల్లుకడాని పసిఁడిగుండ్లు
కమనీయమణికనత్కనక పల్యాణంబు
నీలంపుటంకెవన్నియలడంబు,
చతురంకముల చలచ్చామరంబులదోము
సతమౌహుమానిజాంశాతురాయి,

గీ. చలివెలుఁగుతోఁగవాగె వజ్రపుఖలీన
మందములఁ గుల్కునందియ లటీదివాలు
తళుకుగల సింగిణుల్ మేలితరకసములు
భర్మమయకార్ముకవలగ్నబంధనంబు. 102

వ. వెండియు నీదృశంబగునలంకారంబు భాండంబు నాఁ బరగు నిత్తెఱం
గునఁ దురంగంబునకు నలంకరణంబు గావింపవలయు, నింకనాశ్వికులకు
నశ్వారోహణంబులం దగినసన్నాహం బుపన్యసించెద నాకర్ణింపుము.

సీ. భూరిగైరికచారుహీరకోటీరంబు
రమణీయమణిమయోరశ్ఛదంబు
భర్మనిర్మిత చర్మపట్టలలామంబు
శ్లిలితాభీల కౌష్టేయకంబు
కరతలోజ్జ్వలహైమకార్ముకోత్తంసంబు
స్థగితగోధాంగుళిత్రద్వయంబు
బాణావళీ పూర్ణతూణీరయుగళంబు
భదితకార్ముకమధ్యబంధనంబు

గీ. రహి ధనుశ్శాస్త్రచోదితక్రమనిరూఢిఁ
దాల్చి వరభూషణంబులు తళుకు లొలుక
నంగముల సంగరోత్సాహ మావహిల్ల
హయముపై నెక్కుదగు నుత్తమాశ్వికుండు. 104

వ. వెండియు నశ్వారోహకుండు శరసంధానమోచనంబుల నాచరింపందగిన
విన్నాణంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 105

క. కట్టాయితముగ నిలువం
బట్టినహయ మెక్కి కదలి పార్ష్ణితలములన్
ధట్టింపుచు బలుచబుకునఁ
జిట్టాడం గొట్టవలయుఁ జిఱుప్రక్కలపై. 106

ఆ. అట్టి తాడనమున నతిశయం బొక్కటి
గలదు కరము శిరము గడచునట్టు
లెత్తి కొట్టవలయు నేడ్తెఱఁ జిఱుప్రక్క
లటమి కొట్టరాదు పిఱుఁదులందు. 107

వ. అట్లుకశాఘాతంబులన సత్వరంబు గావించియు సజ్యంబగు శరాసనంబు
వామహస్తంబున నలవరించి క్రమ్మఱఁ గశాభిహతి నశ్వంబున కుద్వే
గంబు సంపాదించి తోడనవాఁడిగలుగు బాణంబు తూణంబును
దివిచి గుణంబున యథావిధి సంధానంబు గావించి చతురస్రముష్టిం
బ్రథమద్వితీయాంగుళమధ్యంబునను స్థిరంబుగా నిలువంబట్టి వెండియుఁ
జబుకునఁ జుబుకనం గొట్టి ధట్టించి హయంబునకు రయంబు సంపా
దించి మటియును, 108

సీ. తనకొలందికి నేయఁదగిన దూరంబున
మూఁడు భాగముల నిమ్నోగ విరోధి,
మలయ డాపలికాలి మడమ నంకెనమీఁద
సదృశంబుగా నూది చాపయష్టి,

వామాంఘ్రి సమముగా దీమసంబునఁ బట్టి
దృఢలీల నిండారఁ దిగిచి శత్రుఁ
డా మూఁడు భాగమ్ములందును మూఁడు భా
గంబులకొలఁది డగ్గఱిన పిదప

గీ. నడచు గుట్టంబు చెవిప్రమాణంబు గాఁగ
మానస మచంచలంబుగా మనిపి శరము
తీవి నడపించి కేలు ఝాడింప వలయు
నసమసమరాంగణమ్ముల నాశ్వికుండు. 109

గీ. హయముఁ నదలించినదిమొద లంచితముగ
నాశుగోత్తంస మరివాపు నంతదడవు
లక్ష్యమున దృష్టి నతినిశ్చలంబు గాఁగ
నప్రమత్తుఁడై యిడఁదగు నాశ్వికుండు. 110

క. తురగంబుం బరగింపుచు
శరసంధానమ్ము సేయ సమకొనుచోఁ జె
చ్చెఱ నెడమకాలియంకెన
పొరిఁబొరి నంగుళముపాసి పొడ విడవలయున్. 111

గీ, ఎడమపాద మూన నించుక హెచ్చుగా
నిడక యంగుళంబు లేకరీతి
ననిచె నేని బాణ ముబికింప నూనుచో
మ్రొగ్గతిల్లు సాది ముంగలికిని. 112

వ. మఱియు నొక్క విశేషంబు గలదు. 113

క. అంకెనపై దాపలి యడు
గుంకువగా మిగుల భార మూనఁగఁ దగ ద
య్యంకనబంధము వీడును
సంకటమున టంగువాఱు జాఱు శిథిలమై. 114

క. ఆవిధమున నడ రొదవుం
గావున భారమ్ము సముగా నిడవలయుఁ
దా వామాంఘ్రితలంబున
కావలితంబై తనర్చు నంకెనమీఁదఁ. 115

వ. అనిన నాచార్యునకు నర్జునుం డిట్లనియె. 116

చ. దురమున నుగ్రపుఁ ద్విపుల ఘోరపు ఘూరపు టంపవెల్లి వి
స్తర మదదేర వారలకుఁ జాలి శరాలి నొగి న్నిగుడ్చుచుఁ
బరిగొనుచుఁ బిఱిందిదెసఁ బైకొను శాత్రవు నేయ గుఱ్ఱముల్
మరలుపరామి నాశ్వికుఁడు మార్గణముల్ నిగుడింప నెట్లగున్. 117

వ. అదియునుం గాక, 118

క. కరిరథసంబాధంబై
తురఁగము మఱలింపరానిత్రోవఁ బోవఁ
బరవీరులు వెనుకొనఁగా
శర మెట్లరివాపవచ్చుఁజాపధరుఁ డిలఁ. 119

వ. అనిన నాచార్యం డిట్లనియె. 120

గీ. అంకెనల మీఁదఁ బాదంబు లూని లేచి
వెనుమఱలి రొమ్మ్మిపల్లపు వెనుకఁ గోటి
సముగా వాంచి తిర్యగిప్వానుఁ డగుచు
మెఱపు మెఱసినగతి నమ్మఁ బఱపవలయు. 121

వ. వినుమట్లు చాపంబు తిర్యక్సమశృంగంబుగా నాకర్షింపక తొల్లింటి
తెఱంగున నాకర్షించిన శృంగంబునకు భంగంబు సంప్రాప్తంబగు
నీదృశంబగు శరప్రయోగనైపుణ్యంబు చిరాభ్యాసంబున నధికరింపం
దగు. వెండియు నాశ్వికునకుం దగిన చిత్రయుద్ధ ప్రకారం బుపన్య
సించెద నాకర్ణింపుము. 122

—: దండకము :—

శ్రీ జానకీమానసాంభోజమిత్రా సుమిత్రాసుతానూ్దిత స్తోత్ర పాత్రా, సుపాత్రానిశప్రాపితామేయగోత్రా, సుగోత్రామరశ్రీ పరిత్రాణ చిత్రా, అహో రామ ధాత్రీకళత్రా, సతం బీవనీపట్టణాస్థానసింహాసన స్థాయివైయున్న నిన్నుం బ్రకీర్తించుచుం గుంభజుం డర్జునుం గూర్చి బోధించు నీయాశ్వికాభంగ సంగ్రామరంగ ప్రసంగంబులఁ వాక్పిసూనంబులం దండకాకారమూ చిన్నిపూదండ గావించి మీ దివ్యపాదారవిందంబులందుఁ సమర్పించి సేవించెదఁ సత్కృపార్ద్రైకభావంబునం బ్రోవవే, సాదరుండైగురుం డానరుం గాంచి తోషించి భాషించి వేడ్కఁ బెడంగైన చెన్నుల్ విడంబించుకన్నుల్ మెఱుంగారుమేనుఁ తెఱంగైన కౌనుఁ ససింధేరునిమ్నుఁ బిసాళించు రొమ్మున్ సిరుల్ గూర్చువాహంబు పైపచ్చడా లంకెవన్నెల్ రవాళించుబంగార పున్నీరులఁ సారులఁ దేరు పల్యాణముఁ మేలిముత్యాలచెండ్లుఁ సొబంగారు బంగారు గుండ్లుఁ జిరా కెంపురాసొంపురాణింప నింపొఖలీనంబు నీలాలడాలై విరాళించుమేల్వాగ బాగా నిజాంశాతురాయీ చలచ్చామరంబుల్ లసన్మండలాగ్రంబు తూణీరముల్ మేనిసింగాణివిండ్లుఁ ధనుర్మధ్యమాధారబంధంబునుఁ లోనుగా యుద్ధరంగోచితాడంబరంబుల్ విడంబంబునం గూర్చి తేరం గిరీటంబునుఁ గంటకంబుఁ దిటంబైన గోధాంగుళిత్రాణముం దూణముం బాణబాణాసనంబుల్ న్నేఖలాబంధముఁ మెచ్చఁగా సద్ధనుర్మధ్యమాధారబంధంబు సమ్యగ్వలచ్చర్మపట్టీలలామంబు సేమంబునం తాల్చి సన్నద్ధుఁడై యుద్ధతిఁ వాహ ముత్సాహముల్ మీఱఁగాఁ దీరుగా నెక్కుచుఁ గ్రక్కునఁ నిక్కి- యేదిక్కునం దానయై యాశ్వికాగ్రేసరుం డశ్వముఁ విశ్వముఁ మెచ్చఁగా హెచ్చి రానిచ్చుచుం గ్రచ్చుఁ మెచ్చుచుఁ డాయుచుఁ బాయుచుఁ గ్రేయుచుఁ గ్రోయుచుఁ గైరులం బోరులంజీరికిం గోక వెన్నీక మున్నావలం దావలంబై చలంబాఁ బోరాడబేర్వాడిక్రొవ్వాడివాలమ్ములాలమ్మునఁ నాటి ధాటిఁ విరోధిఁ నిరోధించుచుఁ ఘోరమై నీరధిఁ దూరు పెంజోరలీలఁ సఖేలంబుగా

శాత్రవవ్యూహ ముత్సాహియై చొచ్చి యొక్కొక్కచోఁగాలఁదాటించి చౌదాటుదాటించి బాణంబు తూణంబునం దీసి పెల్లేసి యుల్లాసియై యట్టహాసంబు భాసిల్ల మల్లాడుచుఁ బారెటఁ నిల్పుచుఁ మూరెటఁ మల్పుచుఁ కోపులఁ ద్రిప్పుచుఁ తూపులఁ గ్రప్పుచుఁ శత్రు లుద్యాత్రులై నెట్టనం జుట్టునం జుట్టినం దిట్టయై ముట్టి ధేయంచు వేయంచు వాలంబులఁ దత్తడిం దిర్దిరం ద్రిప్పుచుఁ విల్లు చక్రాకృతిఁ బర్వఁగా దుర్వ్యూహైకసంధాన పారీణుఁడై నూఱు నిన్నూఱు మున్నూఱు ననూఱు నేనూఱు నారున్నూఱుగాఁ దూపులఁ వీపులఁ వైపులఁ బ్రక్కలఁ జెక్కులఁ మేనులఁ వీనులఁ ద్రొక్కటం జక్కఁగా డుస్సి పాఱం బ్రయోగింపుచుఁ ద్రుంపుచుఁ సొంపుగాఁ బెంపుగావింపుచుఁ డాయ వేచాయలఁ మాయలఁ సాయకంబుల్ రకం భార నేయం జయోదారుఁడై ధీరుఁడై పైకి రానీక క్రొక్కారు మేఘుంబునఁ దోచు విద్యుల్లతాధోరణిఁ దారుణాధోరణప్రేరణశ్రీరణద్వారణోత్సారణక్రూరనారాచధారాళధారా ప్రసారంబు ఘోరంబు గావింపుచుఁ, బారులై తేరు లొక్కుమ్మడిఁ గ్రమ్మినఁ హుమ్మురంచుఁ హయంబుఁ రయం బారగాఁ జుట్టుపేరెంబులఁ ద్రోలుచుఁ దారథిఁ సారథిఁ యుగ్యముఁ బగ్గముఁ జాపముఁ రోపముఁ దండియై ఖండముల్ సేయుచుఁ జిత్రసంచార దుర్వారుఁడై శూరుఁడై లోకముల్ మెచ్చగా శత్రుసంమోహముఁ నోలి భాస్వజ్జయశ్రీ సమారూఢుఁడై హారనీహారడిండీరపాటీరకర్పూర మందారగోక్షీరవిస్ఫారకీర్తిస్ఫురన్మూర్తియై భాసిల్ల రేకల్కితేజీ అయా రేహుమా మేల్బళీ సత్కులీనాశ్వరత్నంబ నీఢాటికిఁ విద్విషత్కోటి పేరోటమిఁ గూటమిఁ బాసి రంచుఁ జెవు ల్మ్లాట్టుచుఁ గంథముఁ దట్టుచుఁ బెంపు వాటింపగా నొప్పు నంచుఁ గురుం డశ్వ్యయుద్ధప్రకారం బుదారస్థితిం జెప్పినఁ మెప్పునం గాంచి వ్యూజించి పార్థుండు సంతోష వార్ధిఁ వెసం దేరుభావంబుతోఁ దక్కునుం గల్గు విన్నాణముల్ సెప్పు మంచుఁ బ్రకాంక్షించె యుష్మత్పదాబ్జద్వయీచిహ్నితంబైన యీ దండకం బిట్టు లాచంద్రతారార్కసంస్థాయి గావించుచుఁ మేలు రావిం

చుచుఁ బ్రోవవే దేవ దేవాధిదేవైక విశ్రామసీమా శుభస్థేమ కోదండ
రామా నమస్తే నమస్తే నమస్తే నమః. 123

వ. చిత్రయుద్ధప్రకారం బుపన్యసించి మృగయావినోదంబుల నానావిధ
సత్త్వంబుల నధికరించి శరంబు లేయం దగిన విన్నాణంబు లాకర్ణింపం
దగుఁ గుతూహలాయత్తచిత్తుండగు పార్థనకు నాచార్యుం డిట్లనియె.

క. ఆకాశంబునఁ బక్షులఁ
బ్రాకటముగ నడవులందు బహువిధగతులం
దీకొను మెకములఁ జేయ వి
వేకమ్మునఁ గలవు సుమ్ము విన్నాణంబుల్. 125

సీ. వీను లక్ష్యము చేసి విశిఖ మేసిన గాఁడి
పాఱు వీపున్నైన బ్రక్కలైన
నురము లక్ష్యము చేసి యరివాప నోనాటు
శరము రొమ్మున్నైన జబ్బలైన
మొగము సూపిన గళంబున సోకుగళము ల
క్ష్యంబు జేసిన నాటు జంఘలైనఁ
ద్రోటి లక్ష్యముసేయఁ బాటవమ్మునఁనాటు
గళమునైన వక్షమునలైనఁ

గీ. పఱచెడు మెకంబునకు నెదుర్పడినకిటికి
కుడియెడమ లడ్డముగఁ బ్రాఁకు క్రోలుపులికి
గగనమున నేఁగు పక్షికి గ్రమముతోడ
నభ్యసింపఁగ నగు నేర్పు లాశ్వికునకు. 126

వ. వీను మొక్కవిశేషంబు గలదు. కార్ముకంబుల సారంబును బరచెడి
మృగంబులవేగంబును శరంబుల తారతమ్యంబును భావించి లక్ష్యిక
రించిన యవయవంబునకుం గురంగట మనోభావంబునకుం దగిన
దూరంబున లక్ష్యం బిడి శరంబు నినుపం దగు నిట్టియోజానా వైద

గ్ధ్యంబు చిరాభ్యాసబలంబునం బ్రాపించు నింక దూరాపాతన శరా
భ్యాసంప్రశంసం బుపదేశించెద నాకర్ణింపుము 127

సీ. దూరపాతనమున కారూఢి నొందిన
మాఁటిలోపల శిలీముఖము లెస్స
ఆశుగంబులలోన నది సుకుమారంబు
సంధానమున నేర్పు చాలఁ గలుగు
దిరుగు నడ్డము ప్రాఁకు నరచెయ్యి నగలించు
వలకేలు చులకగా వదలకున్న
గాలివాటముఁ జూచి గగనంబు పంచుట
సంధిల్లు దీనికి సాధనంబు

గీ. వణఁకగానీక చెంగట వ్రాలనీక
విరిగి పడనీక నటు నిటు వ్రీలనీక
నలిశిలీముఖ మొప్పుగా నడప నేర్చు
జనుఁడు కోదండదీక్షావిశారదుండు. 128

వ. వినుమిట్టి దూరాపాతన ప్రయత్నంబునకు సమీరప్రేరణగ్రహణ పూర్వకంబుగా నభోవిభజనంబు గావించ నేర్పు గలుగుట ప్రథమాంగంబగుటం దద్విభజనోపాయం బుపన్యసించెద నాకర్ణింపుము.

క. ఏదిక్కున కనుకూలం
బై దొరకొను పవనవేగ మాదిక్కునకున్
మోదంబున నభిముఖుఁడై
ప్రోది సమస్థానకంబు పూని నిలుచుచున్. 130

గీ. తనశిరోమధ్యమునను నుండి ధరణి నంటి
నట్లు ముందరఁ గనుపడు నాకసంబు
మూఁడు భాగములుగాఁ బంచి ముష్టిక్రింద
భాగములు రెండు పై నొక్కభాగ మునిచి. 131

క. ఆయెత్తుననె శిలీముఖ
మేయం దగు నించుకంత హెచ్చును దగ్గున్
జేయక నైపుణ్యంబునఁ
బాయక దూరాభిపాత పరిచయమునకున్. 132

క. పగ లాకాశము పంచుట
సుగమము గాదేని రేయిఁ జుక్కలు గుటిఁగా
గగనంబు మూఁడు పాళ్ళగ
విగణింపఁగ వలయు భావవీథి నిపుణుఁడై. 133

గీ. అట్లు భావించి భాగద్వయాయతముగ
వేణుదండంబు గుఱుతు గావించి నిలిపి
దానిపైఁ గార్ముకపుముష్టి నూని దూర
సమభిపాతనాభ్యాసంబు సలుపవలయు. 134

క. కోటల పేటల తోటల
మాటుల విభజింపఁ జనదు మన్నున్ మిన్నున్
గూటమివలెఁ గనుపడుటకుఁ
జాటున నాలోకనంబు సమకొన కునికిన్. 135

క. కావునఁ బంచుట బయలునఁ
గావింపగవలయు సుమ్ము గగనము బుద్ధిన్
భావించియుఁ దారావళి
భావించియుఁ బగలు రేయి పరిపాటి మెయిన్. 136

వ. వెండియు నొక్కవిశేషంబు గలదు. 137

గీ. ఆకసంబు కొంద త్రైదు భాగములుగాఁ
బంచి రెండు పాళ్ళ పై ఘటించి
మూఁడు పాళ్ళ చాపముష్టిక్రింద ఘటించి
లీల నడుపుదుర శిలీముఖంబు. 138

వ. ఇట్లు సమీరప్రేరణపూర్వకంబుగా గగనంబు విభజింపం దగు నింక దూరాపాతనంబున కభ్యాసక్రమంబు గల దాకర్ణింపుము. 139

సీ. మును ప్రమాణంబుగాఁ గొనిన దండము మీఁదఁ
జాపముష్టి ఘటించి శరము దొడిగి,
తెగవాపి శరము మేదినికి వ్రాలు కొలంది
భావించి యది మూఁడు పాళ్ళు చేసి,
భాగ మీవల రెండు భాగంబు లవలఁగా
నభమున నాఱు జేనల కొలంది,
పిటకంబు రజ్జులంబితముగాఁ గీలించి
యాపిట్య లక్ష్యమై యమరఁ జేసి

గీ. మునుపు దాను శిలీముఖ మొనరఁ దొడగు
వజ్ర గొలగట్టిపై ముష్టి పాదుకొలిపి
పదపడి శిలీముఖంబులఁ బఱపవలయు
దినదినంబున నభ్యాసమునఁ జెలంగి. 140

వ. వెండియు నొక్కవిశేషంబు గలదు. 141

సీ. ఆలక్ష్యపిటకంబునందు గోధుమపొట్టు
నిండార నేర్పున నినుపవలయు,
పెనుపొందఁ గార్పాసబీజముల్ నించిన
నంతకంటెను లెస్సయై తనర్చు,
నదియుఁ జతుష్కోణ మైనను యోగ్యంబు
వృత్తమైనను బరమోత్తమంబు,
మృదులతావలయనిర్మిత మైనమే లగు
వైణవం బైనను వాసికెక్కు,

గీ. కడిమి నాలక్ష్యపిటకంబు గాఁడిపాఱఁ
జాలు దూరాభిపాతనశరచయంబు

మొదలఁ గొలగజ్జపైఁ జూపముష్టి నిలిపి
నిరత మభ్యాసమునకు నై నిలుపవలయు. 142

గీ. తొలుత నభము పంచి కొలగజ్జి యార్జించి
యిట్టి పరిచయంబు లేచటనైనఁ
జేయవచ్చుఁగాని చెలఁగి యాకాశంబు
పంచరాదు బయలు గాంచఁడేని. 143

వ. ఇవ్విధంబున నభోవిభజనప్రమాణంబగు వేణుదండంబుపై ముష్టి నిలిపి యభ్యాసంబు సేయుచుం జిరాభ్యాసంబున లక్ష్యశుద్ధిం గాంచి బయలున శరంబులు నడపుచు ముష్టిగతంబులైన తారతమ్యంబులు భావింపుచు నైపుణ్యంబు సంపాదింపం దగు నిందు పురాతనధనుర్ధరసంప్రదాయవేద్యంబై సుధీజనహృద్యంబైన చోద్యంబు గల దాకర్ణింపుము. 144

సీ. కొలగజ్జిపై ముష్టి నిలిపి మున్నేసిన
యభ్యాసపరిచయం బాత్మ నిలిపి,
బయలున గగనంబు పంచి భాగద్వయ
మడుగున విలసిల్లునట్లు గాఁగ,
కార్ముకముష్టి పొంకముచేసి విశిఖంబు
నిగుడించి చూడ్కులు నిగుడఁజేసి,
రూఢియై శరము ధారుణి గాఁడి యుండిన
చోటున కరుదెంచి చూడవలయు,

గీ. ముష్టి గగనంబు పంచినదృష్టితోడ
నుచితవైఖరి నచలమై యుండెనేని
జానుపర్వంబునకుఁ బింజ సముగాఁగ
లీల ధర గాఁడియుండు శిలీముఖంబు. 145

వ. వెండియు నట్లు ధరం గాఁడిన శిలీముఖపుంఖంబు జానుపర్వంబునకు దల కడచి, కార్ముకముష్టిభాగద్వయంబున కతిక్రమించిన దనియును

శిలీముఖపుంఖంబు జానుపర్వంబునకు దిగువం దోచిన భాగద్వయం బునకు దిగువంబడిన దనియసు భావంబునం దెలియుచు నుభయ మధ్యగంబుగా ప్రమాణంబున ముష్టి నలవరించి విన్నాణం బార్జింపం దగు మఱియును. 146

సీ. ప్రాక్సమీరంబు నిర్భరలీల విసరుచోఁ
బ్రత్యఙ్ముఖంబుగాఁ బఱపవలయు,
దక్షిణానిలడింభ మక్షీణమైనచో
నెఱి నుదఙ్ముఖముగా నినుపవలయు,
ప్రత్యక్సమీరంబు భాస్వరంబైనచో
నలిని బ్రాఙ్ముఖముగా నడపవలయు,
నొగి నుదజ్ఞారుతం బూర్జితంబైనచోఁ
దఱి నవాఙ్ముఖముగాఁ దార్పవలయు,

గీ. ప్రోది జలములపై నేయరాదు మొయిలు
నభముఁ బ్రాకెడువేళల నడపరాదు
గాడ్పు నెదిరించునట్లుగాఁ గడవఁజనదు
సాయకము గాళుపుల కడ్డ మేయరాదు. 147

వ. ఇట్లు సమీరప్రేరణగుణదోషవినిభాగంబును, గగనవిభజనోపాయం బును, దూరాపాతనంబుల నభ్యాసంబుల తెఱంగును, వెండియు నయ్యెయెడలం గలుగు విశేషంబులు నేర్పరించితి ననవుడుఁ పార్థుండు కృతార్థుఁడై యాచార్యునకు వందనం బాచరించి వెండియు నిట్లనియె. 148

క. అనఘా దూరాపాతం
బునకుం దానకము దృష్టి ముష్టియు వేర్వే
ర నిరూపింపందగు నన
ననిమిషపతిసుతునితోడ నాచార్యుఁడనున్. 149

సీ. చెలఁగు నాలుగుకోలందుల శరాసనముల
పదియేను పిడియలై పరగునిట్లు,
వెలయు దూరాపాతివిశిఖద్వయంబులో
లీల రాజిల్లు శిలీముఖంబు,
సంధిల్లు సూచితస్థానపంచకములో
మానితం బగు సమస్థానకంబు,
ముదము సంపాదించు ముష్టిత్రయంబులో
వర్ణనీయంబైన వర్తులంబు,

గీ. నైకమగుదృష్టులందు నుల్లోకితంబు
నలరు ఋతువులలోన గ్రీష్మాగమంబు
లలినిగార్ష్మకవిద్యావిలాసకలనఁ
దనరు దూరాభిపాతనంబునకు ధరణి. 150

సీ, అంగయష్టిక తిన్ననైయుండఁగావలె
నూరువుల్ చక్కనైయుండవలయు,
తనపూన్కి కుడియడుంగున నూనవలె విల్లు
హాయముపల్లము భాతి నమరవలయు.
శరము సాదితెఱంగుఁ బురణింపఁగావలెఁ
దివియుచో డాకేలఁ దివురవలయు
సమకొల్ప నెడమకేల్ జూడింపఁగావలెఁ
నరివాప శరము బిట్టడరవలయు.

గీ. నాకసము పంచి దృఢముష్టి నధిగమించి
విశిఖపుటలుంగు మొనమీఁద వి స్తరించి
నడచు బాణంబుతోఁగూడి నభముఁ బ్రాఁకి
దృష్టి లక్ష్యప్రదేశంబు దివురవలయు. 151

వ. వెండియు నభ్యాసంబున సర్వసాధారణంబుగా ధనుర్ధరులు శరంబులు నడపందగిన కొలందులు వివరించెద నాకర్ణింపుము. 152

గీ. పరపు నిన్నూటయేఁబది బార లొకఁడు
పరపు మున్నూటముప్పదిబార లొకఁడు
పరపు మున్నూటయఱువదిబార లొకఁడు
పరపు విశిఖంబు నన్నూఱుబార లొకఁడు. 153

వ. మఱియు నిరంతరాభ్యాసబలంబున నేనూఱుబారలకొలంది విశిఖరబు నడుపందగు నిదియును సకలజనసాధారణంబు గాకుండు నైనను నొక్కవిశేషంబు గల దమూల్యంబులగు శరాసనంబులును నసహ్యంబులగు శిలీముఖంబులును ననుకూలంబులగు సమూరప్రేరణంబులు కలిమించేసి కొన్ని దేశంబుల ధనుర్ధరులుకొలంది నతిక్రమించి యేయుం జాలియుండుదు రదియును సాధనబలబునం గాని యభ్యాసబలంబునం గాదని నిర్దేశింపందగు నవియును వివరించెద నాకర్ణింపుము. 154

సీ. నడుపుదు రీహస్తినగరంబు వారలు
ప్రదర మేనూఱుబారల కొలంది
బాణంబు సౌవీరపతు లేతు రేనూట
నలువదినాల్గుబారల కొలంది
పరగింతు రంబు నేపాలభూపాలకుల్
రహి నాఱునూఱుబారల కొలంది
సాగింతు రంబు కోసలదేశవాసులు
లలి నేడునూఱుబారల కొలంది

గీ. సలిలములగాఁపు లేవేళ నొలయు చుంట
శార్ఙ్గము శిలీముఖంబును జబ్బు వారి
తలగ దిన్నూఱుబారల కొలదిమీఁటి
యిషువు బంగాళభూపతు లేయునపుడు. 155

వ. వెండియు నేడునూఱుబారల కొలంది శిలీముఖంబు లతిక్రమింప నేయుం జాలిన కౌశలంబు మంత్రబలంబునంగాని సాధనాభ్యాసబలంబులం గాదని నిర్దేశింపం దగు మఱియును. 156

సీ. కొన్ని జాంగలములు కొన్ని యనూపముల్
జాంగలానూప మిశ్రములు కొన్ని
గిరిశిలాగహనసంకీర్ణంబులైన దే
శంబులు గణుతింప జాంగలములు
పాథఃప్రవాహసంబాధంబు లైన దే
శంబు లనూపాహ్వయంబు లయ్యె
కుధరాంబుపూరసంకుచిత దేశంబులు
జాంగలానూప మిశ్రములు సుమ్ము

గీ. సత్వరం బగు జాంగలస్థలములందు
నతివిలంబ మనూపంబులందు నుభయ
మిశ్ర మగు జాంగలానూప మిశ్ర దేశ
ములశిలీముఖగమనమ్ము తలఁప నవని. 157

గీ. వృషభమిథునములను వినుము దూరాపాత
విలసనంబు సలుప విహిత మంద్రు
అట్టివేళ నైన నంబువాహంబులు
నింగిఁ బ్రాఁకె నేని నినుపవలయు. 158

క. బలువిడి శార్ఙ్గమ్మునకును
జలి సోఁకిన నూలుకొలుపఁజాలదు జడమై
యలకనిబాణం బైనను
జలు బానిన దూర మరుగఁ జాలదు వలమై. 159

గీ. శార్ఙ్గ మొకవత్సరము గడచనిన రెండు
వత్సరంబులయది మూఁడువత్సరముల
యుదియు దూరాభిపాతనార్హంబు లైన
శరము లరివోయుటకుఁ జూవె సముచితంబు. 160

క. ఒకవత్సరంపు శార్ఙ్గము
వికటంబగు పన్నిదమున విశిఖము దొడుగఁ
సుకరంబగు విలుకాండ్రకుఁ
బ్రకటాభ్యాసంబునకును బనుగొన దనఘా. 161

చ. గణుతికి నెక్కు-చుండు విలుకాండ్రు శరం బడరించువేళ స
ద్గుణములు మూఁడు పాటిలఁ దగుఁ విశిఖంబునఁ దీవ్రవేగముఁ
దొణకమి లక్ష్యభేదనము తోరపుటంపర వెల్లినిట్టులీ
గుణములు గల్గునట్లుగ నిగుడ్చనివాఁ డొకధన్వియే మహిఁ 162

సీ. మది నిష్టదేవతామననంబు సలుపుట
విద్యాప్రదాయకు వేడికొనుట
ధనురాగమప్రబోధమున రాణించుట
శస్త్రాస్త్రమంత్రవిస్తరము గనుట
శరశరాసనవిశేషములు భావించుట
సంతతాభ్యాసంబు సలుపుచుంట
శరయోజనార్హమా సమయం బెఱుంగుట
కుశలుఁడై లక్ష్యంబు కొలఁది గనుట
సమబలం బైనట్టిచాప మార్జించుట
గుణము యోగ్యంబుగాఁ గూర్చికొనుట
మఱి ధనుశ్శరముల మంత్రముల్ ధ్రువాయుట
వైపులు భావించి వలను గనుట
యేపుమై దృఢముష్టిఁ జాపంబు దాల్చుట
సముచితస్థానసౌష్ఠవము గనుట,
తగులీల నంగుళిత్రాణం బమర్చుట
పదనైన బాణంపుహాదను గనుట,
సమధికస్థితిఁ బింజ సమముగా నదుకుట
యాకర్ణమున సోయగము గనుట,

చక్కగాఁ జూడ్క లక్ష్యమునందు నిల్పుట
చి త్త మాయ త్తంబు చేసికొనుట,
గదమలస్థితి వీపు గదలనీకుండుట
ధనువుచాటున రొమ్ము దాచుకొనుట,
కొమలు వంగినముష్టి గుఱుతుగా నిలుపుట
మునుకొని కనుబొమల్ ముడువకుంట,
పలుమొన లధరంబుపై నూనకుండుట
సరవిపై గడ్డంబు సాచకుంట,
నరములకీళ్ళతిన్నఁదనంబు సూపుట
యంగంబు లచలంబు లైతనరుట,
నిట్టూర్పు సలుపక నిండారఁ దివియుట
తివియుచున్నెడ నోరు దెఱవకుంట,
యాకుంచితమున నర్ధాంగంబు కుంచుట
ప్రేరితంబున వి స్తరిలి వెడలుట,
యుద్రేకమునఁ బుంఖ ముబికింపఁ జూచుట
చాపముష్టి నలుంగు నసిఁబఱుచుట,
సారిదిమ్మిఁ బుంఖంబు చులకఁగా వదలుట
సింహంబులీల గర్జిల్లుచుంట,
తీవి డాకేలు జాడింపఁగా నేర్చుట
ప్రౌదిమై సమపదంబున నిలుచుట,
పౌరుషంబునకుఁ జాపము కౌఁగిలించుట,
తెగవాపి విశిఖమ్ము తెఱఁగు గనుట,

గీ. బాణములు సత్వరములుగాఁ బఱపుటకును
దొణఁకక నలోలవైఖరిఁ దూఁగుటకును
కఠినలక్ష్యంబు భేదింపఁగలుగుటకును
ఘువత పాటించు నలువదికౌశలములు. 168

వ. వెండియుని న్నలుబదికౌశలంబుల నప్రమత్తుండై శరంబును నడపిన ధనుర్ధరుండు లక్ష్యశుద్ధిం బడసి కృతార్థుండగు, మఱియు నిష్టదేవతానుస్మరణంబునుం గురుస్మరణంబునుం గాక తక్కుంగలుగు నీయష్టత్రింశత్కౌశలంబులం బండ్రెండుచోటులం గరణీయంబులై నాల్గు విన్నాణంబులు ప్రవర్తిల్లుచుండు నని సంక్షేపరూపంబుగా ధనురాగమసంప్రదాయజ్ఞులగు కొందఱు విన్నాణం బుపన్యసించుదురు. అత్తెఱంగు వివరించెద నాకర్ణింపుము. 164

ఉ. పోడిమి నంబకంబు నరివోసి వడిం దెగవాపువేళలన్
మూఁడిట మార్దవంబు మఱి మూఁడిటిలోనఁ గఠోరభావముల్
మూఁడిట నార్జవం బవల మూఁడిటిలోన సమానభావముల్
జూడఁగ నాల్గు చైద్యములు సొన్పఁ దగున్ బదిరెండుచోటులన్. 165

క. శరసంధానంబున భా
సురకార్ముకముష్టి నమరు జుట్టనఁ బ్రవేలన్
గర మర్థి నెడమప్రక్కకు
నిరుపమగతి మార్దవంబు నినుపఁగవలయున్. 166

చ. హృదనునఁ జాపముష్టి వలహస్తపుజుట్టనఁ బ్రవేల సవ్యపున్
బదముఖమున్ దగున్ గఠినభావము గైకొనఁగా లలాటమున్
వదనము కూర్పరంబులును వాసి గనందగు నార్జవంబునన్
బదకరనేత్రయుగ్మములు పాటిల మేలు సమానవైఖరిన్. 167

వ. వెండియుఁ బండ్రెండుచోటుల నిన్నాలుగు విన్నాణంబులు గావించుతెఱంగు ప్రకరణానుసారంబుగా నయ్యెవేళల విస్తరంబునం బ్రస్తాపించితిం గావున సంగ్రహంబుగా నుద్దేశించితి నింకనొక్క విశేషంబు గల దిన్నాల్గు విన్నాణంబులం బరిఢవిల్లు నిన్నలువది కౌశలంబుల నసాధారంబున నెవ్వండేని శరంబులు నడపిన నతనియుపేక్షం జేసి శరగమనంబున నసేకదోషంబులు గలుగు నవియును వేఱువేఱ వివరించెద నాకర్ణింపుము.

సీ. తమి దేవతా గురుధ్యానములో మఱచినఁ
బన్నిదంబుల విద్య భంగపరచు
ధనురాగమ ప్రబోధంబు సంధిలదేని
విద్యాపరీక్షల వెఱపుఁ దోచు
శస్త్రాస్త్రమంత్ర విస్తరము చేకుఱదేని
పరభయానక లీల పాదుకొనదు
చులకని బాణంబు బలు శతాసనమునఁ
దూఁగించ జబ్బుగా నేగుచుండుఁ
జలకనివింట నగ్గలమైన విశిఖమ్ము
సమకొల్పఁ గ్రక్కున సనక మాను
సతత మభ్యాసంబు సలుపఁజూడనిచోట
లాఘవంబునఁగాదు లక్ష్యశుద్ధి
సమయం బెఱుంగక చాపంబు బూనిన
నేపుమై పంత మీడేరకుండు
కుశలుఁడై లక్ష్యమ్ము కొలఁదిఁ గన్గొన కేయు
తటి శరవ్యమునందుఁ దవుల దమ్ము
దుస్సహంబగు వింటఁ దొడిగిన శరము చెం
గట వ్రాలు గాత్రంబు కంప మందు
గుణము యోగ్యంబుగాఁ గూర్చనిచో విల్లు
నాడ మీదు శరంబు నడుమ వ్రాలు
ధనురాశుగములు మంత్రము లోలి వ్రాయక
తాల్చునేని సురక్షితములు గావు
వైపు లిట్టటుగాఁగఁ జాపంబు దాల్చిన
శృంగముల్ సమముగా వంగ కుండుఁ
గొమలవంపులు సమానములు గామిని గార్మ్ము
కంబులో మెలి యున్నఁ గదలు శరము
దృఢముష్టిఁ గొనఁడేని తిరుగు బాణాసనం
బరచెయ్యి నొచ్చు సాయకము సడలు

స్థానంబునందు సౌష్ఠవమున నిలువక
నరివాడ శరము లక్ష్యమునఁ దప్పఁ
దగులీల నంగుళిత్రము బూన కరివాప
విశిఖముల్ విసరు మాఖ్వియును సడలు
నంగుళిత్రము వట్రనై రంధ్ర మున్నచో
జాఱు బాణము పింజ సడల విసరు
బిగువుగా వివరమ్ము తగు నంగుళిత్రాణ
మంగుష్ఠమునకు నొప్పడరఁ జేయు
మృదువైన పెళుసైనఁ బదపడి గుణఘాత
మున నంగుళిత్రాణ మనువు దప్పఁ
బదను మిక్కిలి లేని బాణంబు తెగవాప
చెలఁగి లక్ష్యము తెంపు చేయకుండు
కట్టి తిన్ననగాని కాండంబు నడపిన
దూరంబు చని చని తొణఁకుచుండు
గణులు మెత్తనివైన కణుకు లైనను బాగు
గాఁ గూర్చకుండినఁ గదలు శరము
నిండారఁ గుసికట్టినుండు రంధ్రమ్ములో
నలుఁ గూనకున్న సాయకము విఱుగు
వక్ర మైనను కట్టి వలమైన విశిఖమ్ము
చాపమధ్యము సోఁకి యేపు దఱుగు
సమముగా నరి సమర్చక శర మ్మరివాప
వెడలి క్రిందును మీఁదు విసరుఁ బింజ
యాకర్షణమ్ము జబ్బె తనర్చిన మార్గ
ణము సబాటమ్ముగా నడవకుండుఁ
జక్కగాఁ జూడ్కి లక్ష్యమునందు నిలుపక
తెగవాప విశిఖంబు దవులదందు
భావంబు చూడ్కితోఁ బ్రాకకున్నెడ లక్ష్య
భేదనోపాయంబు పాదుకొనదు

యేపుమై తగవాపునెడ వీపు గదలిన
కాండంబు చని చని కదలుచుండు
ధనువుచాటున రొమ్ము దాఁచకుండిన పోర
నరిమార్గణం బోలమాస గొనదు
కొమలు వంగిన ముష్టి కుదురుగా నిడఁడేని
జాఱు శింజినియు ను జాప మెడలు
బొమముడి కఠినచాపము దీయునెడఁ గల్గు
నది సులక్షణము గాదంద్రు బుధులు
పలుమొన లధరంబుపై నూని తివియుచో
ముఖ మార్జవంబున మొసయకుండు
గడ్డంబు వెలిగడగా సాచి తివియుచో
శింజిని ఘాతంబుఁ జెందు చుండు,
నరములు కీళ్ళు తిన్ననఁగాక తివియుచో
నొక్కవేళ భరంబు నొందు మేను.
సకలాంగకంబులు చలియింప నరివాప
బాణంబు చంచలభావ మందు,
నిండారఁ దివియుచో నిశ్వాస మొలసిన
కఠినలక్ష్యము దూయఁగాన దమ్ము,
తివియుచున్నెడ నోరు దెఱచునేని కదంబ
కంబు లక్ష్యమునందు గాడ కుండు,
నాకుంచితమున నర్థాంగంబు కుంచక
తెగవాప విశిఖమ్ము తేలి నడచు,
ప్రేరితమ్మున విస్తరిలి క్రోలుపులితీతి
పెరుగఁడేని పరుండు భీతి గొనఁడు,
నెఱివుంఖము బిగించి నినుపఁడేని శరంబు
దూరలక్ష్యములందు దూయ కుండు,
చాపముష్టి నలుంగు సమకొల్పఁడేని తూ
పడరి క్రిందును మీఁదు బడుచు నుండు,

వడిఁ బింజ సులకగా వదలఁడేని శరంబు
నడువ బుంఖముఁ బ్రాకుఁ గుడియెడమల,
సింహబులీల గర్జిలఁడేని పదిలుఁడై
తన బాణగమనంబు గను పరుండు,
తీవి డాకేలు గ్రూడింపడేని శరంబు
పరుషలక్ష్యము డుస్సి పాఱకుండు,
తెగవాపి సమపరస్థితిఁ బూనలేనిచో
ధర ధనుర్ధరసమ్మతంబు గాదు,
సమపదంబున నుండి చాప మక్కువనఁ జేర్చి
కొగిలింపఁగ రాదు కౌశలంబు
తెగవాపి విశిఖంబు తెఱుగుఁ గన్గొనఁడేని
తద్గుణాగుణదీక్ష దగులకుండు,

గీ. ఘనతవాటించు నలుబది కౌశలముల
సంప్రదాయంబు దెలుపు నాచార్యునొద్ద
సతత మభ్యాసమునఁ జేసి చాపధరుఁడు
నలువు దీపింప విశిఖముల్ నడుపవలయు. 169

వ. వెండియు నిష్టదేవతాధ్యాన ప్రముఖంబులగు నిన్నలువది లక్షణంబు లకుం దగిన విన్నాణంబు లాచరింపమిం బరగెడు బాణంబుల దోషం బులు మనంబున నాకలింపుచు వేర్వేఱ నయ్యెలక్షణంబులకుఁ దగిన కౌశలంబుల నయ్యెదోషంబులు పరిహరింపుచు, నలోలంబులును సత్వ రంబులును, లక్ష్యశుద్ధిమంతంబులునుం గా శరంబులు నడుపందగు మఱియు శరగమనంబున దోషంబు ప్రాపించినం గాంచి యా లక్షణంబున నిక్కౌశలం బాచరించిన నిర్దోషంబులు బాయు ననిపన్నిదంబునం దల్లక్షణంబునం దత్కౌశలం బాచరించి నిర్దోషంబుగా శరంబు నడుపం జాలిన ధనుర్ధరుండు భండనంబులం ప్రచండమదకరి శుండాలం బుద్దండశుండాదండంబునం గమలషండంబుఁ దెమల్చిన కరణిం బరవాహినీపతుల నతుల గతులం గుతలంబున శరక్షతుల

నుపహతులం జేయుచు సామ్రాజ్యపూజ్యుండై వ ర్తిల్లు మతీయ నుం
గల విశేషంబు లాకర్ణింపుము. 170

సీ. తగనివేగంబునఁ దెగవాప తెక్కల
మొదలు గాళుపు సోఁకి మ్రోయుచుండు,
నవుడు పుంఖము సోఁక నంగుళిత్రాణంబు
మును మున్ను తిరుగుచు మొరయుచుండుఁ,
దటీదటి నంగుళిత్రంబట్లు విటిగిన
బాణంబు తిరుగుడు బడుచునుండు,
నాలీల మెలివారు వాలమ్ముఁ గడిదిల
ట్యవిభేదనము సేయఁ జాలకుండు,

గీ. గావున యథార్హమగు వేగ మావహించి
రూఢిఁ దర్జని నఖరమ్ము రొమ్ము సూడ
సరవి నంగుష్ఠనఖ మాకసమునుఁ జూడ
నోలి శరమోక్షణము సేయు టుచిత మంత్రము. 171

క. అతివేగమ్మున మొరసెడు
గతి దెలియక శరము జబ్బుగా నడచినచో
వితతముగ మొరయు ననుచును
గొతుకక పలుకుదురు ధరణిఁ గొందఱు ధన్వుల్. 172

గీ. సంప్రదాయంబు దెలియని చాపధరుని
గాంచి విలువిద్య నేర్చిన కారణమున
తెలియ కీలీల మిగుల వారింతు రనుచు
నెలమి దళుకొ త్తగా నిర్ణయింపవలయు. 173

గీ. పింజసెలవులందుఁ బెలుచనొక్కటి వలం
బొకటి సన్న మగుచు నుండెనేని
యుడరఁజేయువేళ నెడమకుఁ గుడికిని
నడుచు శరము పింజ సడలుచుండు. 174

వ. తాదృశవ్యపాయంబు పాయనుయపాంబు గలదు. 175

క. సన్నంపుసెలవియొారం
గ్రన్నన లక్కయిడఁ జక్కగాఁజను మటెయ్యెఁ
బెన్నగు మారట సెలవిం
జెన్నారెడుఁజెక్క సడలిచిన మెలిదీర్పఁ. 176

క. సూత్రంబు జుట్టి కొంద ఱి
పాత్రంబగు శరపుమెలిని బాపుదు రదియుఁ
జిత్రంబై విలసిల్లును
ధాత్రీసుర శుభనిదాన ధైర్యనిధానా. 177

వ. మటియుఁ దులాదండాభంబైన కాండంబునకు నియోగం బుపన్యసించెద
నాకర్ణింపుము. 178

మ. ఇలపైఁ గ్రుమ్మరు కొద్ది సత్వములపై హేరాళపుంధాటి మి
న్నులకుం బ్రాకు పులుంగుమొత్తముపయిఁ భూజాగ్రశాఖాంతరం
బులఁ గూర్చుండెడు నండజంబులపయిఁ బ్రోదిఁ బ్రయోగింపఁ దా
వలమై యుండు ధనుర్ధరాళికిఁ దులాదండాభకాండం బిలఁ. 179

వ. అదియునుం దత్తల్లక్ష్యంబుల నరి నమర్చు తెఱంగు లెఱిఁగించెద.

సీ. అఖిలాంబకములలో నల తులాదండాభ
మరికి బెత్తెడు మించ నదుకవలయ,
దూరలక్ష్యంబునఁ దొడగ బెత్తెంటిలో
నర్థాంగుళము తగ్గ నదుకవలయ,
నతిదూరలక్ష్యమం దడలించుచో వింటి
నడిరేఖమీఁదుగాఁ దొడగవలయ,
గుఱినిఁబుంఖముఁ దాకఁ గోరిన నంగుళ
ద్వితయమాత్రము క్రింద నదుకవలయ,

గీ. నవని వ్రాలెడు ఖగము లక్ష్యముగ విక్ర
మించఁగోపులు సరిగాఁగ వాంచి వింట
నమరిచి తరాజుకైవడి నడరఁజేయ
నగుఁ దులాదండసన్నిభంబగు శరంబు. 181

క. తరుల వ్రాలెడు పక్షి
బరసున నాకసమునందు బఱచు ఖగంబుఁ
బొరయఁ దులాదండశరం
బికవందగ నేయు ధన్వి యిల నధికుఁడగుఁ. 182

చ. హరిణవిషాణమధ్యనిభమౌ నెడముంగల వృక్షశాఖలం
దిరమగు పత్రిపై జతను దిన్ననగాఁ దగువృక్షశాఖలం
దిరవగు పత్రిపైఁ గణక నేయగఁ బూనిన పృష్ఠభాగ మం
భరము గుణంబు భూతలము పాదుకొనఁ ధను వ్రూనగాఁ దగున్.

క. తిన్ననగాఁ జను తరుశా
ఖ న్నెలకొను ఖగము నేయఁగాఁ బూనినచోఁ
బన్నిన నెడ గలుగం జని
క్రన్ననఁ దెగవాప విఱుగక ససి న్నడచున్. 184

క. ఒకశాఖ మీఁదుగా వే
ఱొకశాఖ పొసంగ నడుమ నుండెడు పులుగున్
రకమున నేయందగు తల
గక విలు తిర్యక్ప్రమంబుగా నిడి శరమున్. 185

గీ. అట్లు క్రింద మీఁద నమరెడు కొమ్మల
వంక లుండెనేని వలను జూచి
ధనువు వాంచి సినుపఁదగుఁ దులాదండాభ
మగు శరంబు నినుచు నపుడు ధన్వి. 186

వ. అవి యివ్విధంబునఁ జతుశ్చత్వారింశల్లక్షణంబులు క్రమంబున వివరించి బ్రహ్మశిరంబును, నైంద్రాస్త్రంబును, నైశికంబును, బ్రహ్మాస్త్రంబును, వరుణాస్త్రంబును, నాజ్ఞేయాస్త్రంబును, శిఖరాస్త్రంబును, వాయవ్యాస్త్రంబును, హయశిరంబును, క్రౌంచాస్త్రంబును, వైద్యాధరంబును, బ్రస్థాపనంబును, బ్రశమనంబును, సౌరాస్త్రంబును, దర్పణంబును, శోషణంబును, సంతాపంబును, విలాపంబును, మదనాస్త్రంబును, గంధర్వాస్త్రంబును, మోహనంబును, వైశాచంబును, సౌమనసంబును, సంవర్తంబును, మూసలంబును, సత్యాస్త్రంబును, మాయావంతంబును, తేజఃప్రభంబును, తేజఃకర్షణంబును, సోమశిరంబును, త్వష్టృశుధామయంబులును, భగాస్త్రంబును, నారాయణాస్త్రంబును, వైనాకాస్త్రంబును లోనుగా ననేకదివ్యాస్త్రంబులునుం, దత్ప్రతిసంహారంబులు నుపదేశించి, కరుణార్ద్రంబులగు కటాక్షవీక్షణంబు లొలయం బాండవమధ్యముం గనుంగొని యిట్లనియె. 187

శా॥ శ్రీదంబుల్ .సతతాభయప్రదము లశ్రీ వారకంబుల్ జయ
ప్రాదుర్భూతికి హేతుభూతములు సౌభాగ్యప్రదంబుల్ ధను
ర్వేదోక్తంబులు దేశికానుకలనావేద్యంబు లాద్యంబు లి
ట్లీ దివ్యాస్త్రము లన్నియుం బడసి తీ వేకాగ్రభావంబునన్. 188

సీ. బాణబాణాసనప్రకరంబు లునిచిన
వేశ్మంబు చొరఁజూచు వేళలందు
సభలలోఁ జిత్రలక్ష్యముల పన్నిదమున
విశిఖ మేయఁగఁ జూచు వేళలందు
ధృతి లక్ష్యవేదికాదిక శరాభ్యాసముల్
వెలయింప విలుకొను వేళలందు,
సంగ్రామరంగప్రసంగసంగతులందు,
వెస నస్త్రమడరించు వేళలందు,

V.R NARLA D.P.R.I. Acc. No.

గీ. చరణసంక్షాళనం బుపస్పర్శనంబు
గురుపరంపరాధ్యానంబు గురుతరాస్త్ర
దేవతావందనము మహాదేవకీర్త
నము నరుండు యథావిధి నడుప వలయు. 189

మ. బలభిన్నీలనినీలదేహ వినమత్రాణావనోత్సాహ ని
శ్చలకారుణ్యరసప్రవాహ కపిరాజన్యాహవవ్యూహ ని
స్తులదానోద్యనువర్తివాహ విశిఖక్షుబ్ధారిసంమోహ ది
గ్వలయాయూథయశఃప్రరోహ విగతవ్యామోహ భావోన్నతీ. 190

మా. సదమలచిరకీర్తీ! సంనిదానందమూర్తీ!
మృదువచనవిచిత్రా! మేఘసంకాశగాత్రా!
వదనవిజితచంద్రా! వర్ణితాటోపసాంద్రా!
విదితకుశలధామా! వీరకోదండరామా! 191

గద్య. ఇది శ్రీమత్సౌకసల్యానందన కటాక్షవీక్షణపరంపరాసాదిత కవితా
విచిత్ర, మైత్రేయసగోత్ర, నృసింహగురుపుత్ర కృష్ణమాచార్య ప్రణీ
తంబైన "ధనుర్విద్యావిలాసం" బను లక్షణప్రబంధంబునందు,
లక్ష్యశుద్ధిలాభంబును, లక్ష్యవేదికారచనావివేచనంబును, నారాచ
మోచన ప్రకారంబును, చిత్రలక్ష్యభేదనోపాయప్రతిపాదనంబును,
శబ్దలక్ష్యశరాభ్యాసవిలాసంబును, దూరనికటస్థలలక్ష్యభేదన దృష్టి
ముష్టినియమన లక్షణానీక్షణంబును, రథారోహణశరాభ్యాసవిశేష
భాషణంబును, గజారోహణశరప్రయోగవినిభాగంబును, హయా
రోహణశరమోక్షణలక్షణంబును, దూరపాతిశరాభ్యాసవి స్తరప్రకీర్త
నంబును, శరప్రయోగసమయాసమయనిరూపణంబును, శరగమన
గుణదోషవినిభాగంబును, దివ్యాస్త్రమంత్రతంత్రప్రయోగోపసంహార
విస్తరప్రస్తావంబును, లోనుగా గల విశేషంబుల సర్వంబును గల
తృతీయాశ్వాసము. 192

Printed at the Rathnam Press, 11, Badrian Street, Madras—1.

ముసుము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపత్రిక

పుస్తకం సంఖ్య	AOUA105B130
పుస్తకం పేరు	ధర్మ్యాధికారము
తారీఖు	31 December 2025
ముందు లట్టు	
వెనుక లట్టు	
మొత్తం పేజీలు	225
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	anusha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good